18-03Pg1exHMNWJQEBPR:Layout 1 3/18/23 12:20 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
18-3-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 46, పేజీలు : 10+6 వెల : 6.50

అవినాష్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు 2లో
ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో ఫలించిన వైఎస్సార్సీ వ్యూహం 13లో

## పారదర్శక పాలనే జగన్ లక్ష్యం



### రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన

### బడ్జెట్‌పై అసెంబ్లీలో చర్చ ప్రారంభం

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** విశిష్టమైన విధానాలు,పారదర్శక పాలనా పద్దతులతో అడుగులు ముందువేయడమే సీఎం జగన్ లక్ష్యమని ఏపీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. జీవనోపాధి,సామర్థ్య అభివృద్ధి, సాధికారత, సామాజిక భద్రత,మౌలిక సదుపాయాల, పారిశ్రామి కాబివృద్ధిఅనే అంశాల ద్వారా అన్ని ప్రభుత్వ కార్యక్రమాలను సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు అనుసంధానం చేస్తున్నా మన్నారు. ఏపీ శాసనసభ సమావేశాల్లో శుక్రవారం 2023-24 ఆర్థిక బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైంది.ఈ సందర్భంగా పలువురు మంత్రులు,ప్రజాప్రతినిధులు బడ్జెట్‌పై మాట్లాడుతున్న సందర్భంలో టీడీపీ సభ్యులు ఆందోళన దిగారు, వారిని స్పీకరు సస్పెండ్ చేసారు. ఈ సందర్భంలో బుగ్గన పిట్టకథలతో రక్తికట్టించారు. టీడీపీపై పలు వ్యంగ్యోక్తులు విసిరారు.తాను ఇంకా భోజనం చేయలేదన్నారు.తెలుగుదేశం నాయకులు శుభ్రంగా భోంజేసి పడుకుని ఉంటారు. ఆర్థిక ప్రణాళికపై చర్చ జరుగుతుంటే ఎవరైనా అల్లరి చేసి వెళ్ళిపోతారా! అంటూ విమర్శించారు. 35 యేళ్ళ వయస్సులో ఎవరైనా బయోగ్రఫీ రాసుకుంటారా? మనసులో మాట అని చంద్రబాబు రాసుకున్నాడు. అప్పటినుంచి అల్లాడి పోతున్నాడు. మనం పుస్తకం తీయటం చదవటం,ఆ పుస్తకంలో సేవల కాలం పోయిందన్నారు.ఇప్పుడు ప్రజల నుంచి డబ్బు సేకరించాలని చంద్రబాబు పుస్తకంలో రాసాడన్నారు. రూ.2కిలో బియ్యంఇచ్చినా ఎన్టీఆర్ ఓడిపోయారని రాసాడు. ప్రాజెక్టు కడితే లాభం ≫2

# పోలవరానికి సహకరించండి

### రూ.10వేల కోట్ల అడ్‌హాక్ నిధులివ్వండి

### రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించండి

### ప్రధాని మోడీతో సిఎం జగన్ భేటీ

### ఎపి అభివృద్ధికి సహకరిస్తామన్న ప్రధాని



శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీతో భేటీ అయిన సిఎం జగన్

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యాన్ని అన్ని విధాలుగా సహకరించాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని నరేంద్రమోడీకి విజ్ఞప్తి చేసారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి మరింత వేగవంతంగా ముందుకు తీసుకునివెళ్ళడానికి రూ.10వేల కోట్లు మంజూరు చేయాలని కోరారు.ఏపీకి ప్రత్యేక హోదాను కల్పించాలని కోరారు.ఢిల్లీ పర్యటనల్లో భాగంగా గురువారం రాత్రి సీఎం జగన్ ఢిల్లీ చేరుకున్నారు.శుక్రవారం ఉదయం సీఎం జగన్ వైకాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సభ్యులతో సమావేశమయ్యారు,వారికి పలు అంశాలపై మార్గదర్శనం చేసారు.అనుసరణగా సీఎం జగన్ పార్లమెంటు భవనంలో ప్రధాని నరేంద్రమోడీ కార్యాలయంలో ఆయనను కలుసుకున్నారు. రాష్ట్ర సమస్యలపై ఆయన వినతి పత్రం అందజేసారు.ఈ క్రమంలో లాంఛన ప్రాయ మర్యాదల అనంతరం ప్రధాని నరేంద్ర మోడీతో సీఎం జగన్ బేటీ అయ్యారు.ఈ సందర్భంగా విజ్ఞాపన పత్రంలోని పలు అంశాలతో సహా పలు విషయాలను ప్రధాని దృష్టికి తీసుకుని వచ్చారు సీఎం జగన్,పోలవరం ప్రాజెక్టు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత సంకల్పంతో ముందుకు సాగుతొందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చేదిశగా ప్రాజెక్టు నిర్మాణం కొనసాగుతుందన్నారు.ఈ ప్రాజెక్టు విషయంలో కేంద్రప్రభుత్వం తగిన సహకారం అందిస్తే కొద్దికాలంలోనే ఇది వాస్తవరూపంలోకి వస్తుందన్నారు. ఫలితాలు ప్రజలకు అందుతాయన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి రూ.2600.74 కోట్ల ఖర్చు చేసిందన్నారు.గడిచిన రెండు సంవత్సరాలుగా ఇవి పెండింగ్‌లలో ఉన్నాయన్నారు.ఈ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నానన్నారు.మంచినీటి సరఫరా అంశాన్ని కూడా పోల ≫2

# మళ్లీ టిడిపి సభ్యుల సస్పెన్షన్

### వారి ప్రవర్తనపట్ల ఆగ్రహించిన స్పీకర్ తమ్మినేని



**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో వరుసగా నాలుగవ రోజు టీడీపీ శాసనసభ్యులు సస్పెన్షన్ గురయ్యారు.సభలో టీడీపీ సభ్యుల ప్రవర్తన పట్ల స్పీకరు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఏపీ శాసనసభలో శుక్రవారం బడ్జెట్‌పై చర్చా కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా స్పీకరు తమ్మినేని సీతారామ్ చర్చలో మాట్లాడేందుకు సంఖ్యా బలాన్ని అనుసరించి టీడీపీ సభ్యులకు 10శాతం కేటాయిస్తామని తెలిపారు.దీంతో టీడీపీ సభ్యులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తమకు పరిమితం లేకుండా అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు,కనీసం 60 నుంచి 70 నిమిషాలు ఇవ్వాలని కోరారు.దీంతో స్పీకరు సంఖ్యాబలాన్ని అనుసరించే ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. అధికారపార్టీ శాసనసభ్యులు కూడా తమకు కేటాయించిన సమాయాన్ని మించి మాట్లాడటానికి అనుమతిని ఇవ్వమని స్పష్టం చేసారు. దీంతో టీడీపీ సభ్యులు బిగ్గరగా నినాదాలు చేస్తూ సభలో ప్రసంగిస్తున్న మంత్రులకు, ఎంఎల్ఎలకు అడ్డుతగిలారు. బడ్జెట్ కాగితాలు చించి గాల్లో విసిరారు. స్పీకరు పోడియం దగ్గరకు వెళ్లి గందరగోళం సృష్టించారు. ఈ ≫2

## ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు

### వేపాడ చిరంజీవిరావు విజయం


**విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త :** ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపొందడంతో పట్టభద్రుల్లో ఆనందాలు వెల్లివిరిసాయి. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు ఎంతో కృషి చేసినా ఫలితం లేకపోయింది. ఈ ఎన్నికల పోరులో వైసిపి, టిడిపి,జనసేన వామపక్షాలు ఇతర అభ్యర్థులకోసం ఎవరి స్టయిల్‌లో వారు ఓటర్లను ≫2

# బొలెరో వాహనం, ఆటో ఢీ

### అక్కడికక్కడే నలుగురు, ఆర్డీటిలో ఒకరు మృతి

### మరో ఇద్దరి పరిస్థితి విషమం

**బత్తలపల్లి, మార్చి 17 ప్రభాతవార్త:** శ్రీసత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలకేంద్రం సమీపంలో బత్తలపల్లి ధర్మవరం రహదారిలో బొలెరో వాహనం, ఆటో ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో నలుగురు ప్రమాద స్థలంలోనే మృతిచెందగా ఆర్డీటి ఆసుపత్రిలో మరొకరు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. బత్తలపల్లి పోలీసులు తెలిపిన వివరాల మేరకు బత్తలపల్లి నుండి ప్రయాణీకులతో ఆటో ధర్మవరం వెళుతోంది. ఆటో తహశీల్దార్ కార్యాలయం దాటగానే ధర్మవరం వైపు నుండి వస్తున్న బొలెరె వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలోని నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా, మరో ముగ్గురిని ఆర్డీటి ఆసుపత్రికి 108 వాహనంలో తరలించారు. అయితే ఆసుపత్రిలో మరొకరు మృతిచెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమయివుంటుందని ప్రమాదస్థలంలో ఉన్న వారు భావిస్తున్నారు. అయితే మృతి చెందిన వారిలో ఒకరు ముదిగుబ్బ మండలం నల్లాయకుంటపల్లికి చెందిన గాలి నారాయణస్వామి కాగా, మరొకరు పోట్లమర్రి గ్రామానికి చెందిన మల్లేషుగా తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



18-03Pg2exHMNWJQE:Layout 1 3/18/23 12:21 AM Page 1





శుక్రవారం న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీని సత్కరిస్తున్న సిఎం జగన్

# పోలవరానికి సహకరించండి

>> వరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిరా ్మణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తి చేసారు. పోలవరం బాధితులకు వీలైనంత త్వరగా పరిహారం ఇవ్వాలన్నారు. ఆలస్యం అవుతున్న కొద్ది ప్రాజెక్టు వ్యయం పెరిగిపోతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నానన్నారు. రాష్ట్ర విభజన జరిగి తొమ్మిది ఏళ్ళు కావొస్తొందన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి నేరవేర్చాల్సిన అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ఏపీ తెలంగాణా రాష్ట్రాలకు సంబంధించిన చాలా ద్వైపాక్షిక అంశాలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. వీటిపై వెంటనే దృష్టి సారించమని కోరుతున్నామన్నారు. గతంలో ప్రస్తావించిన ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలపై కేంద్ర ఆర్థిక కార్యదర్శి నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసారు. ఈ కమిటీ ఇప్పటికే పలు ధపాలుగా చర్చలు జరిపి కొంత పురోగతి సాధించిందన్నారు. కీలక అంశాలన్ని ఇంకా పెండింగులోనే ఉన్నాయన్న విషయాన్ని ప్రధాని దృష్టికి సీఎం జగన్ తీసుకుని వచ్చారు. 2014–15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రిసోర్సు గ్యాప్ ఫండింగ్ కింద రూ. 36.625 కోట్లు రూపాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రీసోర్సు గ్యాప్‌ఫండింగ్ చేస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్ర ప్రభుత్వం చెప్పింది. ఈ నిధులను వెంటనే విడుదల చేయాల్సిందిగా, సంబంధితశాఖలకు తగిన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నానన్నారు. గతంలో ఉన్న ప్రభుత్వం పరిమితికి మించి రుణాలు వాడిందన్న కారణంతో ఇప్పుడు రాష్ట్ర రుణాల పరిమితులపై ఆంక్షలు విధించారు. ఈ ప్రభుత్వం తప్పులేక పోయినప్పటికి నిబంధనల ప్రకారం ఇచ్చిన రుణ పరిమితిని కూడా తగ్గించారు. 2021–22లో రూ. 42,471కోట్ల రుణ పరిమితి కల్పించింది. తదుపరి కాలంలో రూ. 17,923కోట్లు తగ్గించారు. కొవిడ్ మహమ్మారి సృష్టించిన ఆర్థిక విపత్తు సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో జోక్యం చేసుకుని సానుకూల నిర్ణయం తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నానన్నారు, తెలంగాణా డిస్కంల నుంచి ఏపీ జెన్కోకు రావాల్సిన బకాయిలు అలానే ఉన్నాయన్నారు. 2014 జూన్ నుంచి 2017 జూన్ వరకు సరఫరా చేసిన విద్యుత్తుకు సంబంధించి రూ. 7,058 కోట్లు రావాల్సి ఉందన్నారు. వీటిని వెంటనే ఇప్పించాల్సిందిగా కోరుతున్నానన్నారు. జాతీయ ఆహర భద్రతా చట్టం కింద లబ్దిదారుల ఎంపికలో హేతుబద్ధత పాటించకపోవడం వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. దీని వల్ల పీఎంజీకేఏవై కార్యక్రమం కిందకు రాని, 56లక్షల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా రేషన్ ఇస్తొందన్నారు. దాదాపు రూ. 5,527 కోట్ల భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ చేసిన విజ్ఞప్తి సరైనదేన్నారు. నీతి ఆయోగ్ కుడా నిర్ణయించిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం వినియోగించని కోటాను రాష్ట్రాన్ని కేటాయించాల్సిందిగా సీఎంజగన్ ప్రధాని నరేంద్రమోడీని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంటు సాక్షిగా కేంద్రం హామీ ఇచి ్చందన్నారు. ఈ హామీని అమలు చేయడం వలన రాష్ట్రంలో అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. రాష్ట్రానికి గ్రాంట్లు, పన్ను రాయితీలు లభిస్తాయన్నారు. ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వానికి మేలు జరుగుతుందన్నారు. పెద్దఎత్తున పరిశ్రమలు రావడమే కాకుండా, సేవారంగం విస్తరిస్తుందన్నారు. స్వయం శక్తి దిశగా రాష్ట్రం అడుగులు వేసేందుకు తొడ్పాడుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో 13జిల్లాలను 26 జిల్లాలుగా చేసామన్నారు. ప్రతి జిల్లాకు సుమారు 18లక్షల మంది జనభా ఉన్నారు. కొత్తగా కేంద్రం అనుమతి మంజూరు చేసిన మూడు మెడికల్ కాలేజీలతో కలిపి మొత ్తంగా 14 వైద్య కళాశాలలు మాత్రమే ఉన్నాయని సీఎం జగన్ ప్రధాని నరేంద్రమోడీకి వివరించారు. జిల్లాకు ఒక్కటి తగ్గకుండా మిగిలిన 12 కాలేజీలకు వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరుతున్నానన్నారు. ఈ కాలేజీలకు సంబంధించి కేంద్రం తగిన విధంగా సహాయపడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తామని ఏపీ పునర్విభజనచట ్టంలో కేంద్రం హామీ ఇచ్చిందన్నారు. ఈ ప్లాంట్ నిలదొక్కుకోవాలంటే ఖనిజ కొరత లేకుండా ఏపీ ఎన్ఎండిసీకి గనులు కేటాయించాలని సీఎం జగన్ ప్రధానికి విజ్ఞప్తి చేసారు. సీఎం జగన్ పార్లమెంటు పార్లమెంటు భవానికి వెళ్ళిన సందర్భంలో ఆయనకు కేంద్రమంత్రి పియూష్ గోయిల్ స్వాగతం పలికారు. ప్రధానితో బేటీ అనంతరం సీఎం జగన్ కేంద్ర అంతరంగిక శాఖా మంత్రి అమితషాను కలుసుకున్నారు. సీఎం జగన్ నిన్న పార్లమెంట్‌లో బడ్జెట్ సమావేశం అనంతరం సాయంత్రం ఢిల్లీ బయలుదేరి వెళ్ళారు.

అక్కడ ఆయనకు వైకాంగ్రెస్‌పార్టీ పార్లమెంటు సభ్యులు విమానాశ్రయంలో ఘనస్వాగతం పలికారు. రాత్రి సీఎం జగన్ జనపద్‌లోని నివాస గృహంలో బసచేసారు. సీఎం జగన్‌తో బేటీ సందర్భంలో ఈ నెల నాలుగవ వారం విశాఖలో జరగనున్న జీ20 దేశాల సదస్సు గురించి కుడా చర్చించినట్లు సమా చారం. ఆయనను ప్రధాని ఏపీలో రాజకీయ పరిస్థితులపై ఆరా తీసి నట్లు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. ఆయాపథకాల అమలు సీఎం జగన్ అనుసరిస్తున్న తీరు, సంక్షేమంపై ప్రజాప్రతినిధులను గడప, గడపకు పంపడంపై ప్రశంసించినట్లు సమాచారం.

కేంద్రంనుంచి తప్పనిసరిగా కొన్ని కీలకం శాల్లో ఏపీ సహకారం ఉంటుందని ప్రధాని నరేంద్రమోడీ సీఎం జగన్ కు వాగ్దానం చేసినట్లు సమాచారం! పీఎం మోడీతో బేటీ సందర్భంగా ఆయనను ముఖ్య మంత్రి జగన్ సత్కరించి, జ్ఞాపికను అందజేసారు.



శుక్రవారం న్యూఢిల్లీలో అమిత్‌షాను కలుసుకున్న సిఎం జగన్

# కేంద్రమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

**విజయవాడ, మార్చి 17, ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రహోం మంత్రి అమితషాతో ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కలుసుకున్నారు. ఆయనను ఏపీ ప్రభుత్వం తరపున ఉచితరీతిన సత్కరించారు. అనంతరం ఆయనతో అర్ధగంట పాటు సీఎం జగన్ భేటీ అయ్యారు. రాష్ట్రాభ్యున్నతికి సహకరించాలని సీఎం జగన్ అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర విభజనకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ, ఏపీ నడుమ ద్వైపాక్షికంశాల పరిష్కారం చేయాలన్నారు. తమకు గత ప్రభుత్వం తప్పిదం వలన తగ్గించిన రుణపరిమితిని పెంచాలని సీఎం జగన్ అమిత్‌షాను కోరారు. తమ రాష్ట్ర ్ట జీవనాడి పోలవరం విషయంలో సహకరించాలని కోరారు. సీఎం జగన్‌తో అమిత్‌షా అర్ధగంటకుపై చర్చించిన అమిత్‌షా ముఖ్యమంత్రి జగన్ ప్రస్తావించిన అంశాలను పరిష్కరిస్తామన్నారు. ఏపీలో పరిపాలనంశాలపై అమిత్‌షా జగన్‌ను అభినందించారు. జాతీయ విదా ్యవిధానం ముసాయిదా ఏపీలో అమలు కావడం పట్ల అమిత్‌షా సీఎం జగన్ ప్రశంసించారు. కేంద్రం ఏపీ పట్ల పూర్తి సానుకూల దృక్పథంతో ఆలోచిస్తుందని తెలిపారు. విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీఎం జగన్ అమిత్‌షాకుధన్యవాదాలు తెలిపారు. అంతకు ముందు సీఎం జగన్, పార్లమెంటరీ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డితో కలిసి నరేంద్రమోడీని కలిసారు. ప్రధాని మోడీతో సమావేశ సందర్భంలో ఇచ్చిన వినతిపత్రాన్నే సీఎం జగన్ అమిత్‌షాకు అందించారు. అమిత్‌షాతో చర్చలు అనంతరం సీఎంవిజయవాడకు బయలుదేరారు.

# పారదర్శక పాలనే జగన్ లక్ష్యం

>> లేదని చంద్రబాబు రాసాడు, 60శాతం ఉద్యోగులు అవినీతపరులే అన్నాడు, టీడీపీకి మాటర్ వీక్, పబ్లిసిటీ పీక్ అన్నారు. అసంతృప్తివాదులకు అసెంబ్లీలో పిట్ట కథ చెప్పానే. పాలనల కావాల్సింది వేగం కాదు స్థిరత్వం అన్నారాయన, పోలవరం పూర్తికి అత్యధిక ప్రాధాన్యం తమ ప్రభుత్వం ఇస్తోందన్నారు. విశాఖపట్టణంలో నిర్వహించిన పెట్టుబడిదారుల సదస్సులో రూ. 13.42 లక్షల కోట్ల పెట్టు ్టబడులకు సంబంధించి 6లక్ష్యాలకుపైగా ఉద్యోగాల కల్పన లక్ష్యంతో 378 అవగాహన ఒప్పందాలు కుదిరాయన్నారు. జగన్ మోహన్మోరెడ్డి వినూతన్న పాలన అందిస్తున్నారని ఎంఎల్ఏ వరప్రసాద్ అన్నారు. చర్చ అనంతరం ఏపీ అసెంబ్లీ రేపటికి వాయిదా పడింది. మంత్రి బొత్స సత్యనారాయణ ఆర్కెరోజా, తానేటి వనిత, విడదల రజని, జోగి రమేష్‌లు బడ్జెట్‌ను సంక్షేమ బడ్జెట్, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా ఉందని మీడియాతో వ్యాఖ్యానించారు.

# ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి వారధిలా పని చేస్తా: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 17 ప్రభాతవార్త :** ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు, ప్రభుత్వానికి వారదిగా పనిచేసి వారి సమస్యలపరిష్కారానికి కృషి చేస్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఎంపికైన రామ చంద్రారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి అయిన కలెక్టర్ నుంచి ఎన్నికల డిక్లరేషన్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయుల సహకారంతో తాను ఎమ్మెల్సీగా ఎన్నికయ్యానన్నారు. గత ఆరు నెలలుగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులతో మమేకమై ప్రభుత్వానికి, ఉపాధ్యాయులకు వారధిగా ఉండి సమస్యలు పరిష్కరిస్తానని వారిలో నమ్మకం కలిగించామన్నారు. వారికి ఇచ్చిన మాట మేరకు దశలవారీగా ఆయా సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గతంలో ఎమ్మెల్సీలుగా ఉన్న వారు ఉద్యమాల పేరిట ఉపాధ్యాయులను రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని విమర్శించడానికి పరిమితం అయ్యారని విమర్శించారు. గతంలో ఉన్న ఎమ్మెల్సీలు ఏనాడూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదన్నారు. అంతేకాకుండా రెండు సంఘాలు తమ స్వార్థం కోసం ఉద్యోగులకు, ప్రభుత్వానికి దూరం పెరిగేలా దోహదం చేశారని ఆరోపించారు. ప్రభుత్వంతో చర్చలు జరిపి వారధిగా ఉండి మీ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని, తాను ఇచ్చిన హామీలను ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు విశ్వసించారన్నారు. అంతేకాకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా, రాష్ట్రంలో విద్యా విధానంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మార్పులు తీసుకొచ్చారని వేల కోట్ల రూపాయలు వెచ్చించి, పాఠశాలలను అభివృద్ధి చేశారని, ఇలాంటి ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. అయితే ఉపాధ్యాయులకు గత ఎమ్మెల్సీలు రాంగ్ గైడెన్స్ ఇచ్చి తమకు ప్రభుత్వం వ్యతిరేకమన్న భావనను తీసుకొచ్చారన్నారు. ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరించడమే కాకుండా ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి సమన్వయం చేసే బాధ్యత తాను వహిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.



కలెక్టర్ నుంచి డిక్లరేషన్ అందుకుంటున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:17/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 123576
2nd Prize Rs.7000/- 47690
3rd Prize Rs.3500/-
04038 08814 21119 28379 30915
53727 66242 68807 82029 89951
4th Prize Rs.200/-
1676 1794 1845 3501 3769 5605 5903
6209 7578 8054
5th Prize Rs.100/-
0476 1464 2394 4122 5259 6776 7112
7996 8750 9784
6th Prize Rs.50/-
0053 1477 3211 4033 5882 7157 8985
0151 1516 3219 4153 5993 7365 8999
0239 1703 3285 4347 6050 7533 9136
0349 1946 3331 4453 6358 7641 9229
0442 1958 3338 4618 6412 7718 9234
0463 1987 3415 4627 6414 8024 9239
0809 2080 3428 4645 6422 8088 9385
0838 2218 3487 4800 6449 8216 9592
0968 2397 3563 4844 6522 8462 9701
1018 2409 3629 4995 6712 8471 9702
1059 2553 3723 5186 6813 8479
1129 2706 3810 5274 6951 8525
1138 2878 3919 5371 6987 8666
1371 2959 3944 5460 7002 8941
1429 2969 3960 5649 7024 8949

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 756341
2nd Prize Rs.7000/- 32946
3rd Prize Rs.3500/-
03385 15784 17798 24094 36181
36231 42337 47910 80012 89252
4th Prize Rs.200/-
0635 2996 4181 4305 4545 7689 7725
8107 8409 9811
5th Prize Rs.100/-
1104 1389 4116 4612 5785 7710 7797
9258 9560 9650
6th Prize Rs.50/-
0004 1202 2639 4132 6398 7823 9207
0086 1299 2805 4469 6747 7847 9324
0221 1440 2898 4505 6755 8025 9359
0476 1491 3008 4614 6852 8156 9453
0645 1499 3017 4922 7084 8295 9497
0698 1532 3027 5492 7213 8420 9501
0715 1749 3159 5618 7214 8435 9539
0890 1827 3407 5862 7228 8534 9631
0917 1998 3547 5897 7443 8643 9946
0920 2077 3577 5974 7447 8679 9957
0939 2161 3635 5993 7482 8727
1001 2218 3708 6021 7559 8835
1017 2248 3839 6059 7642 8925
1083 2298 4025 6103 7688 9088
1090 2443 4038 6326 7822 9203

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:17/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 497635
2nd Prize Rs.7000/- 85520
3rd Prize Rs.3500/-
03800 07038 27170 41954 42214
55385 62482 63362 67797 91868
4th Prize Rs.200/-
0340 1975 2438 3311 5247 5776 7745
7776 9396 9914
5th Prize Rs.100/-
0282 0658 2946 3920 4004 4833 5677
6709 8221 8817
6th Prize Rs.50/-
0168 1695 3395 5015 6620 8081 9581
0195 1857 3834 5066 6627 8256 9590
0728 1968 3954 5280 6834 8265 9664
0790 1978 3988 5379 7028 8418 9693
0951 2432 4023 5546 7081 8574 9695
0990 2594 4259 5585 7258 8607 9763
1045 2653 4271 5651 7345 8687 9803
1218 2669 4331 5783 7389 8719 9835
1257 2694 4366 5853 7524 8847 9841
1261 2747 4497 5918 7563 8887 9921
1286 2845 4579 6188 7628 8925
1291 2910 4821 6237 7781 8996
1314 2915 4828 6367 7794 9348
1439 2930 4874 6480 7905 9478
1690 2959 4878 6493 7922 9503

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 624569
2nd Prize Rs.7000/- 29582
3rd Prize Rs.3500/-
04677 23930 33392 59610 60035
66566 81679 93985 95530 97312
4th Prize Rs.200/-
0490 0551 0985 1648 3892 3912 6445
6803 7901 8509
5th Prize Rs.100/-
1177 1922 2034 2745 3073 4815 6661
6808 8309 9513
6th Prize Rs.50/-
0049 1795 3276 5073 6782 8029 9445
0051 1871 3377 5567 6826 8103 9466
0284 1886 3692 5572 6827 8168 9470
0481 1910 3785 5574 6935 8297 9522
0727 1925 3881 5622 6951 8346 9579
0748 1932 3883 5633 7140 8402 9592
0912 2195 4195 5751 7221 8702 9759
0922 2258 4197 5892 7229 8748 9928
1005 2407 4214 5919 7301 8887 9935
1294 2886 4240 5957 7309 9041 9991
1495 2912 4277 6207 7402 9092
1534 2942 4296 6479 7457 9207
1623 3025 4942 6546 7640 9228
1637 3088 4976 6595 7701 9294
1692 3147 5026 6689 8012 9303

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:17/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 328967
2nd Prize Rs.7000/- 32243
3rd Prize Rs.3500/-
01136 10845 30937 36176 39950
42405 49911 56611 82985 91618
4th Prize Rs.200/-
2006 2201 3306 4461 4890 5940 6804
7043 7781 7973
5th Prize Rs.100/-
0607 2545 3007 6604 6901 7015 7334
7753 7774 9346
6th Prize Rs.50/-
0100 1243 1957 3381 5688 7384 8649
0101 1285 2051 3448 5775 7513 8911
0305 1345 2060 3649 5776 7628 8932
0341 1371 2113 3891 6007 7676 8949
0344 1533 2192 3922 6067 7896 9143
0429 1568 2359 4094 6219 7986 9361
0440 1586 2527 4099 6224 8128 9405
0551 1601 2744 4151 6515 8180 9837
0560 1606 2950 4457 6752 8219 9841
0601 1635 2999 4799 6880 8229 9958
0608 1688 3164 5088 7019 8285
0898 1711 3264 5428 7027 8347
1025 1830 3274 5486 7124 8480
1117 1925 3297 5629 7220 8619
1138 1954 3349 5684 7228 8644

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 521683
2nd Prize Rs.7000/- 22245
3rd Prize Rs.3500/-
12185 14421 19368 58117 67239
68489 69724 72117 72707 78184
4th Prize Rs.200/-
0988 3275 4176 5104 5356 6734 6771
7631 7922 9166
5th Prize Rs.100/-
3242 3352 4395 4585 5600 6399 7579
8863 9787 9865
6th Prize Rs.50/-
0342 1566 2916 4278 5451 7749 8994
0450 1775 2976 4394 5498 7942 9164
0748 1802 3153 4436 5601 8040 9386
1041 1831 3164 4527 5670 8109 9399
1145 1907 3494 4574 6102 8122 9425
1166 2017 3591 4637 6222 8252 9561
1221 2033 3606 4649 6252 8268 9607
1262 2212 3688 4733 6452 8502 9759
1356 2267 3715 4743 6609 8609 9928
1381 2329 3845 4747 6868 8611 9929
1382 2391 3895 4790 7160 8614
1445 2489 3913 4967 7376 8662
1460 2730 4105 5040 7581 8672
1472 2845 4146 5209 7702 8697
1531 2885 4198 5413 7706 8726

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:17/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 234817
2nd Prize Rs.7000/- 75191
3rd Prize Rs.3500/-
17064 22428 37733 49018 54749
71988 73650 83283 84923 93828
4th Prize Rs.200/-
0020 0370 0409 2251 2673 2916 3203
4063 9193 9620
5th Prize Rs.100/-
1207 1688 2059 3664 4729 5172 7519
8645 9352 9672
6th Prize Rs.50/-
0124 2212 4056 5372 7032 8205 9477
0149 2226 4141 5465 7058 8220 9499
0295 2413 4343 5624 7209 8229 9542
0666 2524 4403 5628 7344 8275 9570
0767 2601 4406 5717 7552 8312 9647
0794 2634 4448 5718 7564 8313 9684
0940 2639 4452 5744 7596 8384 9703
1020 2640 4486 5787 7612 8537 9774
1357 2937 4544 5935 7620 8930 9866
1649 3253 4625 6649 7854 9048 9997
1717 3503 4668 6659 7859 9117
1843 3660 4891 6799 7941 9172
2048 3687 5085 6817 8007 9238
2063 3941 5234 6864 8044 9306
2153 3961 5329 7016 8084 9347

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 439582
2nd Prize Rs.7000/- 77344
3rd Prize Rs.3500/-
08853 13387 14692 18972 38421
55441 69971 83656 96464 98272
4th Prize Rs.200/-
0446 1065 2121 2487 5352 6137 6597
7845 7954 9673
5th Prize Rs.100/-
0530 1761 3099 3394 3448 3704 4942
5151 8600 9554
6th Prize Rs.50/-
0311 1228 2391 4184 6393 7614 8873
0397 1355 2415 4467 6518 7640 8883
0416 1393 2428 4487 6587 7712 8904
0435 1427 2623 4514 6596 7864 8950
0454 1522 2625 4836 6620 7912 9139
0568 1611 2723 4844 6761 7998 9270
0701 1616 2981 4926 6898 8019 9298
0800 1645 3009 4966 6954 8112 9442
0834 1682 3176 5506 7017 8123 9708
0965 1696 3182 5554 7153 8136 9904
1027 1714 3208 5737 7340 8192
1028 1759 3540 5844 7367 8261
1126 1771 3601 5979 7477 8464
1146 2045 3676 6286 7499 8590
1163 2214 3678 6362 7588 8593

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:17/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 875974
2nd Prize Rs.7000/- 39196
3rd Prize Rs.3500/-
03289 06626 08368 18215 32455
33735 34715 43676 57923 97907
4th Prize Rs.200/-
0473 0874 2453 4060 5753 6428 6933
7683 8108 8563
5th Prize Rs.100/-
0801 1101 1681 1821 6888 7191 8453
8544 9597 9974
6th Prize Rs.50/-
0008 1159 2531 4366 6312 7427 8929
0095 1264 2574 4458 6357 7484 8971
0198 1329 2615 4533 6450 7532 9101
0467 1397 2746 4660 6492 7562 9352
0536 1541 2806 4674 6694 7625 9379
0717 1744 2812 4742 6714 7866 9396
0718 1830 2912 5102 6760 8011 9479
0744 1977 3238 5453 6910 8044 9556
0827 2063 3408 5769 6962 8113 9600
0850 2185 3718 5850 6976 8666 9928
0855 2351 3755 5898 7122 8667
1094 2376 3843 5931 7133 8703
1099 2394 4098 6147 7136 8774
1108 2408 4121 6250 7237 8834
1142 2460 4356 6296 7261 8865

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 147396
2nd Prize Rs.7000/- 84753
3rd Prize Rs.3500/-
02265 06346 20701 21023 32000
33691 33987 56545 59827 91327
4th Prize Rs.200/-
0054 0162 4273 5071 5620 5696 6084
7783 9312 9464
5th Prize Rs.100/-
0062 0127 1316 2642 4631 5230 5533
5545 7689 9695
6th Prize Rs.50/-
0084 2625 3639 4540 6008 7455 9157
0398 2731 3719 4756 6087 7469 9214
0469 2750 3728 4889 6106 7650 9235
1043 2791 3732 4946 6347 7740 9521
1073 2829 3942 4960 6453 7856 9572
1080 2901 4008 4988 6459 7858 9619
1195 2963 4133 5024 6498 7942 9710
1595 2970 4173 5051 6589 7956 9772
1730 3110 4209 5108 6713 7968 9802
1746 3158 4249 5217 6975 8113 9917
2123 3257 4278 5390 6989 8212
2352 3325 4292 5694 7021 8255
2360 3333 4332 5735 7173 8390
2467 3375 4360 5933 7233 8467
2485 3509 4446 5935 7251 8567

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:17/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 546723
2nd Prize Rs.7000/- 13639
3rd Prize Rs.3500/-
24283 24535 35641 47923 53796
61344 74980 84536 85642 95603
4th Prize Rs.200/-
0254 3067 4503 4954 5075 6744 7991
8218 8876 9981
5th Prize Rs.100/-
0275 1317 1680 2297 3319 6521 7696
8666 9022 9767
6th Prize Rs.50/-
0039 1349 2357 3427 5818 7633 8787
0311 1371 2366 3569 6081 7657 8839
0314 1542 2394 3613 6304 7763 9113
0361 1609 2400 3627 6353 7933 9186
0420 1646 2423 3881 6546 7970 9413
0450 1751 2501 3913 6625 8004 9554
0635 1772 2564 4006 6844 8096 9722
0720 1831 2696 4063 6898 8131 9813
0879 1852 2828 4107 6900 8185 9889
0906 1916 2882 4254 6994 8334 9949
1092 1950 3049 4602 7304 8459
1117 2050 3059 4706 7322 8574
1170 2141 3086 5318 7337 8593
1186 2147 3207 5493 7339 8657
1236 2286 3414 5578 7406 8757

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 389442
2nd Prize Rs.7000/- 69469
3rd Prize Rs.3500/-
14646 17564 23696 35867 44984
59708 64032 73540 83515 94645
4th Prize Rs.200/-
0988 1053 1460 1640 3113 3426 4014
5528 5739 6461
5th Prize Rs.100/-
1553 2999 3554 4103 4234 5105 5984
6352 7067 7866
6th Prize Rs.50/-
0090 1276 3167 4845 6412 7373 9133
0173 1279 3235 4998 6425 7434 9243
0257 1342 3483 5043 6437 7491 9318
0420 1533 3541 5320 6723 7568 9346
0456 1812 3579 5440 6747 7751 9509
0527 1851 3650 5470 6845 7761 9560
0734 1899 3704 5638 6853 7955 9562
0771 1933 3965 5672 6854 8043 9586
0825 2380 4035 5793 6873 8187 9833
0841 2398 4045 5939 6895 8193 9928
0934 2455 4077 5968 6979 8366
1022 2616 4263 6087 7012 8414
1208 2650 4425 6094 7047 8432
1214 2852 4776 6111 7123 8848
1234 3087 4792 6195 7282 8981

# ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలుపు

>> ఆకర్షించేందుకు పలు ప్రయత్నాలు చేసారు. అయితే కొంత మంది పట్టభద్రులు వారి జ్ఞానంతోను, దూరదృష్టితో ఆలోచించి చిరంజీవిరావు గెలుపునకు ఓట్లు వేసారని తెల్సింది. విశాఖలో వాడవాడలా అనేక కార్యక్రమాలను చేపట్టినా వైసిపి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోరెండు లక్షలకు పైగా ఓటర్లు తమ ఓటును ఈ ఎన్నికల్లో వినియోగించుకున్నారు. వేపాడ చిరంజీవిరావు రాజకీయాలకు పెద్దగా పరిచయం లేకపోయినా ఆయన విద్యావంతుడుకావడం, ఉద్యోగానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడడం పట్టభద్రులు ఎంతో ప్రతిష్టగా తీసుకుని చిరంజీవిరావును గెలిపించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రత్యేక పరిశీలకులు, ఎమ్మెల్యేలు ప్రతి ప్రజాప్రతినిధులు ఎంతోశ్రమించినా వారి ప్రయత్నాలు ఫలించలేదు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు పూర్తి, మొత్తం 8 రౌండ్లలో టిడిపి అభ్యర్థి ఆధిక్యం, పోస్టల్ బ్యాలెట్‌లతో మొత్తం పోలైన ఓట్లు 2,13,035, ఇందులో చెల్లని ఓట్లు 12,318కాగా, లెక్కించిన ఓట్లు 189017 ఎవరైనా అభ్యర్థి విజయం సాధించాల్సిన మొదటి ప్రాధాన్యతా ఓట్ల కోటా 94509 టిడిపి అభ్యర్థికి వచ్చిన ఓట్లు 82958. విజయానికి చేరేందుకు ఇంకా రావాల్సిన ఓట్లు 11551, మొదటి ప్రాధాన్యత ఓట్ల కోటా పూర్తి కాకపోవడంతో ఎలిమినేషన్ ప్రొసెస్‌కు వెళ్ళాలని ఎన్నికల అధికారులు నిర్ణయించారు. తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ అతనికి వచ్చిన ద్వితీయ ప్రాధాన్యతా ఓట్లను సంబంధిత అభ్యర్థికి కలుపుతూ వెళ్ళే ప్రక్రియ ప్రారంభం అయ్యింది.

## ఇంకా సందిగ్ధంలో పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఫలితాలు

### రెండు స్థానాల్లో టిడిపి అభ్యర్థులు ముందంజ

### ఒక స్థానంలో టిడిపి, వైఎస్సార్సీ మధ్య నువ్వా, నేనా అన్నట్లు పోటీ

**విజయవాడ, మార్చి 17, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో శాసనమండలికి ఈ నెల 13న జరిగిన శాసనమండలి ఎన్నికల ఫలితాలు ఇంకా పూర్తి స్థాయిలో వెలువడలేదు. మొత్తం తొమ్మిది స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో స్థానిక సంస్థలకు జరిగిన శాసనమండలి సభ్యుల ఎన్నికల్లో నాలుగు స్థానాలను అధికార వైఎస్సార్సీ సునాయాసంగా గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో టిడిపి, బీజెపి, వామపక్షాలు బలపర్చిన అభ్యర్థులు భంగ పడ్డారు. ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలకు జరిగిన ఎన్నికల్లో వైకాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులే గెలచారు. ఉపాధ్యాయ వర్గాల్లో వైకాంగ్రెస్‌కు వ్యతిరేకత ఉందనకుంటున్న తరుణంలో రెండు స్థానాలు వైకాంగ్రెస్‌లో ఖాతాలపడటం ఆ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని పెంచింది. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యా ఎమ్మెల్సీ స్థానంలో వైకాంగ్రెస్ అభ్యర్థి ఎంవీ రామచంద్రరెడ్డి ఘనం విజయం సాధించారు . అయితే మూడు పట్టభద్రుల స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాలు ఏలా ఉంటాయనే ఇంకా సందిగ్ధంగానే ఉన్నాయి. ఇప్పటికి రెండు నియోజకవర్గాల్లో టీడీపీ బలపర్చిన అభ్యర్థులు మొదటి రౌండ్ లెక్కింపులో దూసుకుని పోతున్నారు. మరో నియోజకవర్గంలో టీడీపీ, వైకాంగ్రెస్‌ల బలపర్చిన అభ్యర్థుల నడుమ నువ్వా నేనా అన్నట్లు సాగుతున్నాయి. దాదాపుగా పట్టభద్రుల నియోజకవర్గాల్లో గెలిచామన్న ఉత్సహంతో విజయో త్సవాలు సాగుతున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికలకు సెమిఫైనల్స్‌గా భావించాలని రాజకీయ వర్గాలు చెప్పుకొచ్చినా ఇప్పుడు పెదవి కదపడంలేదు.

# మళ్లీ టిడిపి సభ్యుల సస్పెన్షన్

>> దశలో మరో 17 నిమిషాలు ఇస్తామని స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడారు, బడ్జెట్ దొల్లతనం గురించి మాట్లాడటానికి తమకు అవకాశం ఇవ్వాలని టీడీపీ సభ్యులు నినాదాలు చేసారు. స్పీకరు తమకు మైక్ ఇవ్వాలంటూ పట్టుబట్టారు. కొందరు స్పీకరు తమ్మినేనితో వాగ్వాదానికి దిగారు. దాంతో ఆయన మండి పడ్డారు. ఎంతసహనం వహించినా పరిది దాటి టీడీపీ సభ్యులు వ్యవహరిస్తున్నారని వ్యాఖ్యానించారు. సభా సంప్రదాయాలు తెలియకుండా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ దశలో సభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ నిలబడి ప్రతిపక్ష సభ్యులకు సభలో కూర్చునే ఓపిక లేదన్నారు. కావాలనే సభకు వచ్చి బయటకు వెళ్ళిపోవాలనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. వారి దుర్మార్గపు వైఖరిని సహించడం సరికాదన్నారు. సభలో గందరగోళం సృష్టిస్తున్న బెండాళం అశోక్, అచ్చెన్నాయుడు, గణబాబు, రామకృష్ణబాబు, రామరాజు, బాల వీరాంజనేయస్వామి, గద్దె రామ్మోహనరావు, ఏలూరి సాంబశివరావు, ఆదిరెడ్డి భవాని, చిన్న రాజప్పలను సభ నుంచి సస్పెండ్ చేయాలని బుగ్గన ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు ఏకగ్రీవ ఆమోదం లభించడంతో వారందరినీ స్పీకరు ఒక రోజు పాటు సభనుంచి సస్పెండ్ చేసారు.

# అవినాష్ రెడ్డి పిటిషన్‌ను కొట్టివేసిన తెలంగాణ హైకోర్టు

## సిబిఐ కఠిన చర్యలు తీసుకోకుండా నివారించలేమని స్పష్టీకరణ

**హైదరాబాద్, మార్చి 17, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం రేపిన వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో తనపై సిబిఐ ఎలాంటి కఠినచర్యలు తీసుకోకుండా ఆదేశించాలని కడప ఎంపి అవినాష్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ విషయంలో తాము సిబిఐకి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. వివేకానంద రెడ్డి హత్య కేసులో అనుమానితుడుగా ఉన్న అవినాష్ రెడ్డిని హైదరాబాద్ సిబిఐ అధికారులు మూడు సార్లు విచారించడం తెలిసిందే. ఒక దశలో అవినాష్ రెడ్డితో పాటు ఆయన తండ్రి భాస్కర్ రెడ్డిని సిబిఐ అరెస్టు చేస్తుందని వార్తలు రావడంతో దీనిపై అవినాష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. తనను సిబిఐ వేధిస్తుందని, వివేకా హత్య కేసులో పనికిమాలిన ప్రశ్నలు వేస్తూ ఇబ్బందులకు గురిచేస్తోందని, తనను అరెస్టు చేసే ప్రమాదం వుందని, దీనిని వెంటనే నివారించాలని కోరుతూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల తొమ్మిదవ తేదీన ఈ పిటిషన్ దాఖలవగా ఇది శుక్రవారం నాడు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

## వారం - వర్జ్యం

18-3-2023 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తి పూర్వాభాద్ర
ఏకాదశి ఉ.08-26; త.ద్వాదశి తె.06-00
శ్రవణం రా.10-25
వర్జ్యం రా.02-08 ల 03-37
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. సామాన్య ధన లాభం.

**వృషభం:** కుటుంబ సౌఖ్యం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**మిథునం:** దంపతుల మధ్య మనస్పర్థలకు అవకాశం. ఓర్పు అవసరం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు హాజరవుతారు. ముఖ్యమైన పనులు పూర్తి.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. అనుకున్న పనులు పూర్తి చేయలేరు.

**వృశ్చికం:** ఆకస్మిక ధన లాభం. స్త్రీలకు ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** కుటుంబ గౌరవం పెరుగుతుంది. శుభ కార్యాలకు హాజరవుతారు.

**మకరం:** వ్యాపారులకు సమస్యలు. కోర్టు విషయాలు సానుకూలం.

**కుంభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు పాటించండి.

**మీనం:** రుణాలు చేస్తారు. కుటుంబ సభ్యుల మధ్య వ్యతిరేకతలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తూర్పు రాయలసీమ పట్టభద్రుల స్థానం టిడిపి కైవసం?

## శ్రీకాంత్ చౌదరి ముందంజ

### అధికారిక ప్రకటనే తరువాయి



కంచర్ల శ్రీకాంత్

**కందుకూరు(నెల్లూరు) మార్చి17, ప్రభాతవార్త:** శాసనమండలి ఎన్నికల్లో టిడిపి హవా కొనసాగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎన్నికల ఓట్ల లెక్కింపు గత రెండురోజులుగా జరుగుతోంది. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయస్థానం చంద్రశేఖర్‌రెడ్డి(వైసిపి) అనూహ్యంగా దక్కించుకున్నారు. అధికారికంగా ఆయన ఎన్నికైనట్లు చిత్తూరు కలెక్టర్ శుక్రవారం మధ్యాహ్నం ప్రకటించారు. పట్టభద్రుల స్థానంలో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ ఆధిక్యంలో ఉన్నారు. 7రౌండ్లల్లోనూ ఆయన మెజారిటీ కొనసాగింది.ఆయనకు సమీప ప్రత్యర్థి వైసిపి అభ్యర్థిపై 27,262ఓట్లపై మెజారిటీ లభించింది. శుక్రవారం సాయంత్రానికి ఆయన ఆ స్థానంలో టిడిపి అభ్యర్థి హవా కొనసాగింది. అయితే 50 శాతం మేర ఓట్లు రావాల్సి ఉండటంతో రెండో ప్రాధాన్యత ఓట్లను లెక్కింపు ప్రక్రియ శుక్రవారం సాయంత్రం 6గంటలకు మొదలు పెట్టారు. శ్రీకాంత్ విజయం సాధించాలంటే కేవలం 11,662 ఓట్లు మాత్రమే రావాల్సి ఉంది. ఇందులో మొదటి రౌండ్‌లో కూడా శ్రీకాంత్‌కు ఆధిక్యత కనపడింది. తెలుగుదేశం హవా కొనసాగుతోంది. విజయవాడలో టిడిపి ఉన్నా అధికారంగాను శనివారం ఎన్నికల అధికారులు గెలుపు ప్రకటన చేయాల్సిన తరువాత. టిడిపి అభ్యర్థి శ్రీకాంత్ పూర్తిస్థాయిలో మెజారిటీ సాధించినట్లు టిడిపి వర్గాలు సంబరాలు చేసుకుంటున్నారు. ఒంగోలు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలోని 36 అసెంబ్లీ, 6 పార్లమెంట్ స్థానాల్లో ఈ ఎన్నిక జరిగింది. తెలుగుదేశం, వైసిపి పట్టభద్రుల స్థానాల్లో పోటీ పడగా వైసిపి అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్‌రెడ్డిపై టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ చౌదరి 27,266ఓట్ల మెజారిటీతో విజయం వైపు పయనిసిందారు. ఈ ఎన్నికల్లో విద్యావంతులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో ఎన్నికల్లో తమ ఓటు హక్కు ను వినియోగించుకున్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి విమర్శి స్తున్నట్లుగా ఆ వర్గాల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత కనపడినట్లుగా ఈ పోలింగ్ రిజల్ట్ స్పష్టంగా కనపడుతోంది.

# ఇదీ ప్రభుత్వ వ్యతిరేకతే!

### తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా శ్రీకాంత్ విజయం



**తిరుపతి,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జరిగిన శాసనమండలి ఎన్ని కల్లో తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీగా టిడిపి బలపరిచిన కంచర్ల శ్రీకాంత్ విజయం ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అధికార వైసిపి నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేలు కుట్రలు,అక్రమాలకు పాల్పడినా యువత,పట్టభద్రులు టిడిపి పక్షాన నిలబడి రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేకతపై అనూహ్య తీర్పునిచ్చారన్నారు. ఇదే ఊపు 2024 ఎన్నికల్లోనూ రాష్ట్రప్రజలు స్పష్టంగా ఓటు ద్వారా వైసిపికి బుద్ధిచెబు తారని అన్నారు. తూర్పురాయలసీమ పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్ సుమారుగా మొదట ప్రాధాన్యతలోనే 27వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో ఉన్నారు. ఆయన విజయంపై టిడిపి తిరుపతి నియోజకవర్గ నాయకులు ఎం.సుగుణమ్మ, వి. పుష్పావతియాదవ్, కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, మబ్బుదేవ నారాయణ రెడ్డి, సూరాసుధాకర్‌రెడ్డి, బుల్లెట్‌రమణ, కుమారమ్మ, ఆర్‌పి శ్రీనివాసులు తదితరులు సంబరాలు చేసుకుని స్వీట్లు పంచిపెట్టుకున్నారు. 2024 ఎన్నికలకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, జగన్ పాలనపై విసిగి ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు ఓటుతో సమాధానం చెప్పనున్నారని టిడిపి నాయకులు తెలిపారు.

# ఒకే ఇంట్లో ముగ్గురు ఆత్మహత్య

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ నగర శివారు గొల్లపూడిలో విషాదఘటన చోటు చేసుకుంది.ఎటువంటి కష్టమొచ్చిందో, ఎవ్వరేమన్నారో పాపం ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు తెల్లవారే జాము సమయంలో విగత జీవులుగా మారారు, గొల్లపూడిఇలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం ప్రాంతంలో కొత్తమాసు రాజేశ్వరి, నాగఫణీంద్ర, వెంకటసాయి మెహన సుధ నివాసముం టున్నారు.ఒకే కుటుంబానికి చెందిన వీరు ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం.ఈ విషయాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారంతో ఇవ్వడంతో వెలుగులోకి వచ్చింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకునా న్నరు.ఎందుకు ఆత్మహత్య చేసుకుని ఉంటారనే కోణంలో అన్వేషణ చేస్తున్నారు. కారణాలు ఏవైనా ఒకేసారి ఒకే కుటంబంలో ముగ్గురు మృత్తి చెందడం స్థానికులను కలచివేసింది.

# వడ్డీ మాఫీలతో బకాయిలు చెల్లించండి

## మున్సిపల్ కమిషనర్ బాలాజి నాయక్



**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పేరుకు పోయిన బకాయిలను వడ్డీ మాఫీలతో చెల్లించుకోవచ్చునని ప్రభుత్వం అవకాశం ఇచ్చిందని దానిని వాడుకోవాలని బకాయిలు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పన్ను చెల్లింపుదారులకు మంచి అవకాశం కల్పించి వడ్డీలను మాఫీచేసిం దన్నారు. శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఏళ్ళ తరబడి సుమారు 12కోట్లు రూపా యలు పన్నులు బకాయిలున్నాయన్నారు. ఈ మొత్తంలో సుమారు రూ.4కోట్లు వడ్డీ ఉందన్నారు. వడ్డీలను మినహాయించి పన్నులు చెల్లిస్తే సుమారు రూ.8కోట్లు వసూలు అవుతుందని వివరించారు.

**అభివృద్ధి పనులకు ఊతం:** పాత బకాయిలు వసూలు అయితే అభివృద్ధికి ఊతంగా ఉంటుందని కమిషనర్ బి.బాలాజి నాయక్ వివరించారు. పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో ఇప్పటికే ఎన్నో ప్రాజెక్టులు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సహకారంతో చేపట్టామన్నారు. సచివాలయ వ్యవస్థ పటిష్టి కరణకు సచివాలయ సొంతభవనాలను నిర్మిస్తున్నామన్నారు.ఇక ప్రజలకు సేవలందించుటకు వాలంటీర్లు,సచివాలయ సిబ్బంది పని చేస్తున్నారని వివరించారు. పలు వార్డుల్లో రోడ్లు, కాలువలు నిర్మించాల్సి ఉందన్నారు. అలాగే పలు లే అవుట్ కాలనీల్లో మౌళిక సదుపాయాల్లేవన్నారు. అంతేకాక పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో పురాతన కాలం నాటి కాలువలు నేటి అవసరాలను తీర్చలేకున్నాయి. కాబట్టి పాత బకాయిలు వసూలు అయితే అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని వివరించారు.

**సిబ్బంది పరుగులు:** మార్చి చివరిలో రెగ్యూలర్ పన్నుల బకాయిలు వసూళ్ళకు సిబ్బంది పరుగులు తీస్తున్నారని ప్రస్తుతం ప్రభుత్వం రూపొందించిన వడ్డీ మాఫీల పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.శ్రీకాళహస్తిలోని పన్నుల చెల్లింపు దార్లు మున్సిపాలిటితో సహకరించాలని కోరారు. ఇలాంటి సదవకాశం మళ్ళీ రాదని కమిషనర్ బాలాజి నాయక్ వివరించారు. కొత్తగా ప్రభుత్వం తీసుకున్ననిర్ణయంను ప్రజలకు తెలియజేయటానికి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ రెవెన్యూశాఖలు ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్గిస్తున్నారని వివరించారు. ఈ సారి పాతబకాయిలతోపాటు ఈ ఏడాది పన్నులు కూడా నూరు శాతం వసూలు చేస్తామని కమిషనర్ వివరించారు.

# నాలుగో రోజు కొనసాగిన మండలి

## టిడిపి సభ్యుల వాయిదా తీర్మానాలను తిరస్కరించిన ఛైర్మన్

**సచివాలయం, మార్చి17, ప్రభాతవార్త:** రాష్ట్రశాసనమండలి ఛైర్మన్ మోషేన్ రాజు అధ్యక్షతన శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే సభ్యులు జాబ్ క్యాలెండర్‌పై కెఎస్ లక్ష్మణరావు, ఇళ్ల వెంకటేశ్వర రావు 'పేక్ సెట్టి' ఇచ్చిన వాయిదా తీర్మానంపై కోరిన చర్చను నిత్యా వసరాల పెరుగుదలపై దీపక్ రెడ్డి అశోక్ బాబు దువ్వారపు రామారావు మంతెన సత్యనారాయణ రాజు తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానంపై కోరిన చర్చను తిరస్కరిస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు. అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమం చేపట్టారు. దేవాలయాల వివరాలపై కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ వార్షికాదాయం ఒక లక్ష రూపాయలు లోపు ఉన్న ఆలయాలకు వర్తిస్తుందని తెలిపారు. డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ 'పెద్దాపూర్ కులాలు తెగల ఇతర వెనుకబడిన వర్గాల ఆవాసాలలో ఉంటి దేవాలయాల్లో పనిచేస్తున్న పూజారులకు కూడా అర్చకులు తదితర కార్యక్రమాలపై అవసరమైన శిక్షణ అందించడం వారికి కూడా పథకం వర్తింపు చేయడం ద్వారా అంబేద్కర్ మహాశయుని ఆశయమైన ఆధ్యాత్మిక ప్రజాస్వామ్యం ఏర్పడుతుందని కోరారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాల ద్వారా 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలలో కొనుగోలు చేసిన ధాన్యం పరిమాణం, చెల్లింపుల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సమాధానం ఇచ్చారు. అనంతరం రాష్ట్రంలో వైఎస్సార్ ఫించన్ కానుక పథకంలో ఇప్పటివరకు మంజూరు చేసిన కొత్త పింఛనుల వివరాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు జూన్ 2019 జూన్ నుంచి ఇప్పటి వరకు వివిధ కేటగిరీలలో 24,69,765మందికి మంజూరు చేయగా రూ. 66,823.58కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య సంరక్షణ సదుపాయాలను అందుబాటులో తీసుకురావడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు అడిగిన ప్రశ్నలకు మంత్రి విడదల రజని వివులంగా సమాధానం ఇచ్చారు.అనంతరం మండలి మాజీ సభ్యుడైన పీవీచలపతిరావు మృతికి సంతాప సూచకంగా సభను రెండు నిమిషాల పాటు మౌనం పాటిస్తున్నామని ఛైర్మన్ ప్రకటించారు. అయితే సభ ప్రారంభం కాగానే టీడీపీ సభ్యులు నిరసన తెలిపి సభ నుంచి వాకౌట్ చేశారు.

# వడ్డీకాసులవాడి కానుకల లెక్కింపు వీక్షణ భాగ్యమేదీ?

**40రోజులు కావస్తున్నా పరకామణికి భక్తుల అనుమతి 'నో'**

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజువారీగా సరాసరి 4కోట్ల రూపాయలను పైమాటే ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి హుండీ కానుకల ద్వారా ఆదాయం చేకూరుతోంది. బెంగుళూరుకు చెందిన దాత మురళీకృష్ణ సహకారంతో ఈ కానుకలు లెక్కింపును ఆలయం వెలుపల సువిశాల అధునాతన పరకామణిభవనంలోకి మార్చారు. ఫిబ్రవరి 5వతేదీ శుభముహూర్తంలో నూతన పరకామణి భవనంలోకి కానుకలు లెక్కింపు ప్రక్రియ మార్పుచేసి నిరంతరాయంగా హుండీ లెక్కిస్తున్నారు. నూతన భవనంలో ఏ రోజు హుండీ ఆరోజు లెక్కించే అవకాశం కలిగింది. ఈ భవనంలో హుండీ కానుకల (పరకామణి)లెక్కింపు చేపట్టే విధానాన్ని భక్తులు కూడా వీక్షించేలా సౌకర్యాలు కల్పించారు. అయితే నలభైరోజులు కావస్తున్నా ఆసక్తి ఉన్న భక్తులు కూడా పరకామణి లెక్కింపు వీక్షించే భాగ్యం కలగలేదు. రోజువారీగా తిరుమలకు లక్షమంది వరకు భక్తులు వస్తుండగా సరాసరి 70వేలమంది వరకు భక్తులకు గోవిందుని దర్శనం చేయిస్తున్నారు. భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా హుండీకి సమర్పిస్తున్న కానుకలు కూడా 4కోట్ల రూపాయలు పైమాటే. ఈ పరకామణి లెక్కింపును గతంలో ఆలయం లోపల ఉన్నప్పుడు భక్తులు వీక్షిస్తూ బయటకు వచ్చేవారు. నూతన భవనంలోకి మార్పుచేయడంతో సాఫీగా కానుకల లెక్కింపు వీక్షించేలా బుల్లెట్‌ఫ్రూఫ్ అద్దాలు కూడా అమర్చారు. అయితే ఇప్పటివరకు భక్తులను అనుమతించడంలో టిటిడి సాహసం చేయలేదు. రోజువారీగా ఆలయం లోపల ఉన్న వడ్డీకాసులవాని హుండీకి ఆదాయం లభిస్తున్న విషయం తెలిసిందే. బుధవారం మార్చి 15వతేదీ హుండీ ఆదాయం 3.96కోట్లు రూపాయలు లభించగా,14వతేదీ 3.60కోట్లు, 13వతేదీ 5.65కోట్లు, 12న 3.81కోట్లు, 11న 3.82కోట్లు, 10వతేదీ 3.80కోట్లు రూపాయలు ఇలా వరుసగా చేకూరింది. వీటిల్లో విదేశీ కరెన్సీ తోపాటు చిల్లరనాణేలు ఉంటాయి. వీటన్నిటినీ వేర్వేరు చేసి పరకామణి సిబ్బంది లెక్కిస్తుంటారు. ఈ లెక్కింపును సామాన్యభక్తులు కూడా వీక్షించేలా టిటిడి అధునాతన సౌకర్యం కల్పించింది. గతంలోఆలయంలోపల పరకామణి లెక్కింపు ఒక డబంలో దర్శనానికి వెళ్ళిన భక్తులు మాత్రం ఆనందనిలయంచుట్టి దర్శం ముకున్న తరువాత వెలుపలకు వచ్చేసమయంలో వీక్షించే అవకాశం కలుగుతుంది. లేకుంటే భక్తులు పరకామణి వీక్షించలేరు.





**భక్తుల వీక్షణభాగ్యం ఎప్పుడో?:** వడ్డీకాసులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి మొక్కుబడుల రూపంలో భక్తులు హుండీకి కానుకలుగా సమర్పించే నగదును పరకామణిలో లెక్కిస్తారు. ఇక్కడ ఉదయం నుంచి రాత్రి వరకు జరిగే హుండీ కానుకల లెక్కింపును ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు ఆసక్తి ఉన్న వాళ్ళు వీక్షించేందుకు వీలుగా నూతన పరకామణి భవనానికి బుల్లెట్‌ఫ్రూఫ్ అద్దాలు అమర్చారు. ఈ కానుకల్లో బంగారు, వెండి ఆభరణాలతోటాటు కరెన్సీ నోట్లు, చిల్లర నాణేలు, విదేశాలకు చెందిన నోట్లు, నాణేలు వస్తుంటాయి. వీటన్నింటినీ టిటిడి ఏరోజుకారోజు వేరుచేసి లెక్కించి ఖజానాకు తరలిస్తుంటారు. సరాసరి రోజుకు 9దఫాలుగా హుండీలోని కానుకలు పరకామణికి తరలించి లెక్కిస్తుంటారు. బుల్లెట్‌ఫ్రూఫ్ అద్దాలను అమర్చి ధుమ్ము,ధూళి బయటకు రాకుండా వీలుంది. భక్తులను పరకామణి వీక్షించే భాగ్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.

# భారత భవిష్యత్ విద్యార్థులే

### సమాజ అభివృద్ధి పరిశోధనలు చేయండి

### నూతన ఆవిష్కరణపై దృష్టిసారించాలి

### అకడమిక్ ఎగ్జిబిషన్‌లో డిఆర్‌డిఎల్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, విసి రాజశేఖర్



ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న విసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి17, ప్రభాతవార్త:** భవిష్య భారత్ నిర్మాతలు విద్యార్థులేనని హైదరాబాద్‌లోని డిఆర్‌డిఎల్ డైరెక్టర్ డా॥జి. ఎ.శ్రీనివాసమూర్తి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న అకడమిక్ ఎగ్జిబిషన్-2023 శుక్రవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలు ఆకాశమేహద్దుగా ఉండాలన్నారు. వాటిని ఆచరణలో పెట్టేందుకు నిరంతరం శ్రమించాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ఆలోచనలను పదునుపెట్టేందుకు, నిగూడంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయన్నారు. ప్రతీ రంగంలో నిష్ణాతులుగా ఎదగాలని, నైపుణ్యాలు పెంచుకుని దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింపచేయాలని సూచించారు. మీలోఉన్న నైపుణ్యాలతో భవిష్యత్‌లో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి హోదాలు కూడా అదిరోహించేలా ఎదగాలన్నారు. వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ యూనివర్సిటీ ఉన్నతంగా ఎదగడానికి విద్యార్థులు సాధిస్తున్న ప్రగతి ముఖ్యకారణమన్నారు. విద్యార్థుల ఉన్నతికి నిరంతరం కృషి చేస్తామన్నారు. మీలో ఉన్న ప్రతిభకు పదునుపెట్టాలని అందుకు వర్సిటీ తనవంతు సహకారం అందచేస్తుందన్నారు. మూడు రోజుల ఈ అకడమిక్ ఎగ్జిబిషన్‌లో ఎన్నో నూతన ఆవిష్కరణలు వచ్చాయని వాటిని కార్యరూపంలోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం సిడిసి డీన్,ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్యకె.మదుబాబు, రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణలు విజేతలకు బహుమతులు అందజేశారు.

# వరదరాజస్వామి మూలవిరాట్ తొలగింపు

### నూతన రాతి కట్టడంతో ఆధ్యాత్మిక శోభ: ఛైర్మెన్

**శ్రీకాళహస్తి,మార్చి 17 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో వెలసిన వైష్ణవాలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణం కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం జనం సమక్షంలో సిసి కెమెరాలు, డ్రోన్ నిఘాతో మూలవిరాట్లును తొలగించారు. ఆలయ ధర్మకర్తల మండలి అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యుల సమక్షంలో ఆలయాధికారులు మూల విరాట్టును తొలగించారు. శ్రీకాళహస్తిలోని పట్టణ నడిబొడ్డులో వెలసిన ప్రసన్న వరదరాజస్వామి ఆలయం అతి పురాతనమైనది.పాతికేళ్ళ క్రితం వరకు ఈ ఆలయాన్ని టిటిడి వారు నిర్వహించే వారు.అయితే పరిపాలనా సౌలభ్యం కోసం అప్పటి పాలకులు ఈ ఆలయ నిర్వహణను శ్రీకాళహస్తీశ్వరాలయానికి అప్పగించి ఇక్కడ పాలకమండలిని నియమించే వారు. అయితే కాలక్రమేణ ఈ సంప్రదాయం కనుమరుగైంది. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలే ఇక్కడ కూడా పర్యవేక్షిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రస్తుత శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి గత ఏడాది మార్చి 1న ప్రమాణ స్వీకారం చేసారు. ధార్మికత భావాలు, అవగాహన కల్గిన ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పురాతన ఆలయాలను జీర్ణోద్ధారణ గావించుటకు నిర్ణయం తీసుకున్నారు.ఈ నేపథ్యంలో ప్రసన్న వరదరాజస్వామి జీర్ణోద్ధారణకు పూనుకోగా రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి పరిశీలించి ఆలయానికి ఉపయోగించిన రాళ్ళు కూడా భిన్నమైనవని ఇక్కడ కొత్త కట్టడమే శరణ్యమని నిర్ణయించారు. దాంతో ఈ సమస్యను ధర్మకర్తల మండలిలో చర్చించారు. అంతేకాక స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డితో సమీక్షించారు. ఇక్కడ కొత్తకట్టడం చేపట్టడానికి రూ.4కోట్లతో అంచనాలు తయారు చేసారు. ధర్మకర్తల మండలి,పాలకుల అభిప్రాయాల మేరకు ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు సహకరించారు. టెండర్ల స్థాయి దాటిన తరువాత కొంత కాలం పనులు ప్రారంభించలేదు.దాంతో మరో సారి ఇంజనీరింగ్ అధికారుల మీద కస్సుబుస్సులాడి చివరకు కంట్రాక్టర్‌ను పనులకు శ్రీకారం చుట్టారు. ఆలయాన్ని మొత్తం తీసేసిన తరువాత స్వామి మూలవిరాట్టును తొలగింపుకు నిర్ణయించారు.శుక్రవారం సుమూహూర్తంగా నిర్ణయించారు.

**విగ్రహం తొలగింపు:** పురాతన కాలంలో ఇక్కడ పరిపాలించిన రాజులు నిర్మించిన ఆలయంలో ప్రసన్న వరదరాజస్వామి విగ్రహాన్ని ప్రతిష్టించారు. అయితే దీనిని తొలగింపుకు భారీ యంత్రాలు ఉపయోగించినా ఇబ్బంది ఏర్పడింది. సుమారు మూడుగంటల పాటు శ్రమించి విగ్రహాన్ని తొలగించి భద్రపరచారు.ఈ సందర్భంగా పట్టణ వాసులు, భక్తులు, రెవెన్యూ అధికారులు,పోలీసుల సమక్షంలో అధికారులు చొరవ తీసుకున్నారు.భక్తులు గోవిందనామస్మరణ చేస్తుండగా భక్తి శ్రద్దలతో తొలగించి ధాన్యాగారంలో భద్రపరచారు. కాగా విగ్రహం తొలగించిన తరువాత మరో పది అడుగుల వరకు తవ్వారు. గుప్త నిధుల వివాదాలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

**కొత్త కట్టడంతో ఆధ్మాత్మిక శోభ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పట్టణ నడిబొడ్డులో ఉందని ఇక్కడ ప్రతి రోజూ భక్తులు స్వామి వారిని దర్శించుకుంటారని అలాగే ఇక్కడ ప్రతి నిత్యం ధార్మిక సభలు జరుగుతాయని కాబట్టి కొత్త కట్టడంతో ఆధ్మాత్మిక శోభ విల్లి విరుస్తుందని ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి ఈ నెల 23న సుమూహూర్తంగా నిర్ణయించినట్లు ఛైర్మెన్ వివరించారు.రానున్న వైకుంఠ ఏకాదశికి కొత్త ఆలయంలో పూజలు నిర్వహించే టట్లు ప్రణాళిక రూపొందించినట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమాల్లో సింగరాజు ప్రకాశం పంతులు,శర్మమణి కంఠ శర్మ, దేవస్థానం పాలకమండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి,రమాప్రభ ఇఇ మురళీధర్‌రెడ్డి,ఆలయ సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి, దేవాదాయధర్మాదాయశాఖ తనిఖీ దారు ఫణిరాజశైన, ఎఇఓ సతీష్ మాలిక్ ఆలయ ఇన్స్‌పెక్టర్ హరియాదవ్ స్థపతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మూలవిరాట్టును తొలగిస్తున్న దృశ్యం



### జ్యోతిర్లింగాలు, అష్టాదశశక్తి పీఠాల్లో కెల్లా

# తిరుమల వెంకన్న గొప్పదేవుడు

### చెన్నైలో విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని జ్యోతిర్లింగాలు, అష్టాదశశక్తి పీఠాల్లోకెల్లా కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గొప్పదేవుడని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి కొనియాడారు. ప్రపంచంలో వేదాలు ఇంకాబతికి ఉన్నాయంటే అది శ్రీవేంకటేశ్వరస్వామి దయేనని, స్వామి వేదపరిరక్షకుడని తెలిపారు. మురుగన; శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవార్ల ఆశీస్సులతో తమిళనాడు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వరూపానంద ఆశీర్వదించారు. తమిళనాడు చెన్నైనగరంలోని జిఎన్ చెట్టివీధిలో టిటిడి నూతనంగా నిర్మించిన పద్మావతి అమ్మవారి ఆలయ మహాకుంబాభిషేకం శుక్రవారం శాస్త్రోక్తంగా, అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందస్వామి పాల్గొని అనుగ్రహభాషణం చేశారు. తిరుచానూరు పద్మావతిఅమ్మ చెన్నై నగరవాసులను ఆశీర్వదించడానికి ఇక్కడ కొలువుదీరారని స్వరూపానందస్వామి సంతోషం వ్యక్తం చేశారు. అమ్మ ఆశీస్సులు పొందుతున్న చెన్నై వాసులు అదృష్టవంతులని చెప్పారు. పద్మావతిఅమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించిన సినీనటి కాంచన వారి కుటుంబసభ్యులు, ఆలయ నిర్మాణానికి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డిసహకరించి, అద్భుతంగా నిర్మించారని అభినందించారు. శ్రీవేంకటేశ్వరస్వామివారు ఆంధ్రప్రదేశ్ ఏడుకొండలపై ఉన్నా తమిళులు తమ సొంతదైవమ్‌గా భావిస్తారని స్వరూపానంద తెలిపారు. అత్యంత శాస్త్రోక్తంగా పద్మావతి అమ్మవారి ఆలయ మహాకుంభాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, ఢిల్లీ స్థానిక ఆలయ సలహామండలి ఛైర్‌పర్సన్ వేమిరెడ్డి ప్రశాంతి. టిటిడిజెఇఒ వీరబ్రహ్మం, ఆగమసలహాదారు శ్రీనివాసాచార్యులు, ఎస్వీబిసి సిఇఒషణ్ముఖకుమార్, సిఇనాగేశ్వరరావు, ఎస్ఇలు సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, ఆలయడిప్యూటీ ఇఒ విజకుమార్, విజిఒ మనోహర్‌పాల్గొన్నారు. మహాకుంబాభిషేకం అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు.



# మెట్లమార్గంలో నడిచి వెంకన్నను దర్శించుకోవడం పుణ్యఫలం

### వేడుకగా మెట్లోత్సవం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఎందరో మహనీయులు భక్తిప్రపత్తులతో మెట్లమార్గంలో నడచివెళ్ళి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని పుణ్యఫలం అందుకున్నారని అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ తెలిపారు. పురందరదాసులు, వ్యాసరాజయతీశ్వరులు, అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు వంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి, స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తిచేశారని వివరించారు. తాళ్ళపాక అన్నమయ్య 520వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద మెట్లోత్సవం నిర్వహించారు. అన్నమయ్య తన సంకీర్తనలతో భక్తి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి,సామాజిక చైతన్యాన్ని తీసుకువచ్చారని చెప్పారు. అన్నమయ్య తన భక్తిసంకీర్తనలతో సామాజిక, మానసిక శాస్త్రవేత్తగా సమాజాన్ని నడిపించార న్నారు. వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసిన అన్నమాచార్యప్రాజెక్టు,దాస సాహిత్యప్రాజెక్టు కళాకారులు భజనలు చేసుకుంటూ సప్తగిరులను అధిరోహించి స్వామివారిని దర్శించుకున్నారు. అలిపిరి మెట్ల మార్గంలో కళాకారులతో కలసి భక్తులు పరవశించి గోష్టిగానంలో అడుగేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కృష్ణమూర్తి, టిటిడి అదనపు ఎఫ్ఎసిఎఒ రవిప్రసాదు,సిఎఒ శేషశైలేంద్ర, ఎస్వీమ్యూజియం ప్రత్యేక అధికారి కృష్ణారెడ్డి, అన్నమాచార్యవంశీయులు, భజనమండలి సభ్యులు పాల్గొన్నారు.

# రెండురోజులు విఐపి బ్రేక్‌కు సిఫార్సులు తేవద్దు

### 21,22 తేదీల్లో విఐపి బ్రేక్ రద్దు

### 22న వెంకన్న ఆలయంలో ఉగాది ఆస్థానం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 22వతేదీ బుధవారం తెలుగు నూతన "శోభకృత్‌నామసంవత్సర"ఉగాది పర్వదిన ఆస్థానం శాస్త్రోక్తంగా జరగనుంది. ఈ సందర్భంగా 21,22తేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలు టిటిడి రద్దు చేసింది. అలాగే 20,21 వతేదీల్లో విఐపి బ్రేక్ దర్శనాలకు సంబంధించి సిఫార్సులేఖలు స్వీకరించబడవు.

**బంగారు వాకిలిలో ఆస్థానం:** శ్రీవేంకటేశ్వ రస్వామి కొలువైన ఆనందనిలయానికి ముందు బంగారువాకిలిలో 22వతేదీ బుధవారం తెల్లవారుజామున 3గంటలకు సుప్రభాతం అనంతరం ఆలయ శుద్ధి చేస్తారు. ఉదయం 6గంటలకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారికి,విశ్వక్సేనుల వారికి విశేష సమర్పణ జరుగుతుంది. ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు విమానప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత వెంకన్న మూలవిరాట్టుకు,ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపజేస్తారు. ఆ తరువాత పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలివద్ద ఆగమపండితులు, అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం టిటిడి రద్దు చేసింది.

# తిరుమలలో ఉరుములు, మెరుపులతో జోరు వర్షం

**తిరుమల,మార్చి 17ప్రభాతవార్తప్రతినిధి:** ఉపరితలద్రోణి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా అక్కడక్కడా కురుస్తున్న వర్షం శుక్రవారం సాయంత్రం తిరుమల కొండపై ఉరుములు,మెరుపులతో జోరుగా కురిసింది.సాయంత్రం 5.30గంటల ప్రాంతంలో కొద్దిసేపు జోరు వర్షం కురవడంతో తిరుమలకొండ కొంత చల్లబడింది. గత రెండునెలలుగా తిరుమలో కూడా 35డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. మండే ఎండలు భక్తులపై ప్రభావం చూపింది. దీనికితగ్గట్లు కొద్దిసేపు శుక్రవారం సాయంత్రం కురిసిన ఉరుములు మెరుపుల వర్షంతో భక్తులు ఆలయంలో పలకు, దర్శనానంతరం వెలుపలకు వర్షంతో ఆనందిస్తూ తడిసి ముద్దయ్యారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**

'E' Procurement Notice No.62/VMC/CDB/2022-23, Dt: 17-03-2023

Roads, Housing, GGMP, De-silting, Drains, Steps, Pavers, G.I, Hand Bores, Water Supply, Paintings, Repairs, Retaining Wall, Culverts, Toilets, GLSR, Annual Maintenance (105 Works)- Est. Amount 2308.57 Lakhs.

All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of

Further details and any corrigendum can be seen: @www.tender.apeprocurement.gov.in

Sd/- For COMMISSIONER

18-3Pg4 :Layout 1 3/18/23 12:23 AM Page 1



వార్త

ఎంతగా ప్రచారం చేసినా
అధర్మం ధర్మం కాదు.
-బెంజమిన్ డిజ్రాయిలీ
-మహాత్మాగాంధీ

# పటిష్టమైన చట్టమే పరిష్కారం!

విశ్వాసం వ్యక్తికి అద్భుతమైన ఉత్తేజాన్ని ఇస్తుంది. కార్యోన్ముఖున్ని చేస్తుంది. ఎన్ని అపజయాలు ఎదురైనా, మరెన్ని ఎదురు దెబ్బలు తగిలినా, విశ్వాసం ఉన్న వ్యక్తి తొణకడు, బెణకడు, బెదరడు. ముందుకు సాగిపోతూనే ఉంటాడు. అదే వ్యక్తికి విశ్వాసనం సన్నగిల్లితే ఏ చిన్న ఎదురుదెబ్బ తగిలినా తట్టుకోలేడు. తనకుతానుగా సమిధై పోతాడు. అందుకే విశ్వాసం అనేది మానవ జీవన పోరాటంలో ఎంతోముఖ్యమైంది. ఆ విశ్వాసం దెబ్బతినే భారత దేశంలో అన్నం పెట్టే రైతన్నలే నష్టాలను భరించలేక, ఆత్మగౌరవం చంపుకోలేక తమను ఆదుకునేవారు ఎవరూ లేరనే నిరాశానిస్పృహలతో తమలోతాము కృంగికృశించి మరో గత్యంతరంలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఎవరెన్ని మాటలు చెప్పినా, ఎన్ని వాగ్దానాలు చేసినా ఈ మారణహోమం ఆగడం లేదు. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని, రైతుల ఆదాయాన్ని రెట్టింపుచేస్తామని చెప్పిన పెద్దలు ఐదేళ్లలో పెట్టుబడిని రెట్టింపు చేశారుతప్ప ఆదాయం విషయంలో ఏమాత్రం చొరవచూపలేకపోయారు. కనీస మద్దతుధర ప్రకటిస్తున్నా పెరిగిన ఎరువులు, క్రిమిసంహారక మందులతోపాటు సాగు ఖర్చులకు పొంతన ఉండడం లేదు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా, మరెన్ని కోట్లాది రూపాయలు సబ్సిడీ రూపంలో అందిస్తున్నా రైతులను ఆ నష్టాల సుడిగుండం నుంచి కాపాడలేకపోతున్నారు. అన్నింటికంటే మించి తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్ లాంటి పథకాలు ఎంతో చేయూతనిస్తున్నాయి. ఇన్ని రకాలుగా రైతులకు చేయూతనిస్తున్నా రైతుల ఆర్థికపరిస్థితి ఏమాత్రం మెరుగుపడక పోగా రోజురోజుకు దిగజారిపోతున్నది. వ్యవసాయరంగమే ఒక పెద్ద సంక్షోభంలోకి కూరుకుపోతున్నది. అందుకు కారణాలు ఏమిటో? కారకులు ఎవరో? తెలియందేమీ కాదు. ప్రకృతి సృష్టించే విపత్తులను ఏదోరకంగా భరిస్తున్నారు. కానీ తోటిమానవుడు చేస్తున్న మోసాల నుండి బయటపడలేక కుప్పకూలుతున్నారు. వ్యవసాయానికి మూలం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అనేది జగమెరిగిన సత్యం. విత్తేదగ్గర నుండి విక్రయించే వరకు అన్నిస్థాయిల్లో తోటిమనుషుల దగాకు రైతు బలైపోతున్నాడు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏపార్టీ అధికారంలో ఉన్నా రైతులకు మాటలు, దళారులకు మూటలు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. నాసిరకం విత్తనాలు, క్రిమిసంహారక మందులు సరఫరా కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు అవసరమైతే చట్టాన్ని మరింత పకడ్బందీగా రూపొందిస్తామని గత రెండు దశాబ్దాలుగా పాలకులు పదేపదే చెబుతున్నారు. అవన్నీ మాటలకే పరిమితమవుతున్నాయి. నాసిరకం తగ్గకపోగా యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. సీజన్ ప్రారంభదశలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు పోలీసులు, టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసి తనిఖీలు చేయిస్తున్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలను, ఎరువులు, క్రిమిసంహారక మందులను పట్టుకుంటున్నారు. కోట్లాదిరూపాయల విలువైన నకిలీ, నాసిరకం పట్టుబడుతున్నాయి. గతయేడాది ఒక ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో కోట్లాది రూపాయల విలువైన నాసిరకం విత్తనాలు పట్టుబడ్డాయి. కొన్ని పేరుమోసినకంపెనీల పేరుతో ప్యాక్ చేసి కవర్‌పై అన్ని వివరాలు ముద్రించి అమ్మినవి కూడా మొలకెత్తకపోవడంతో రైతుల బాధలు వర్ణనాతీతంగా మారాయి. ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్, నెల్లూరు, పరిసర జిల్లాల్లో వరివిత్తనాలు నాసిరకం కావడంతో రైతులు లబోదిబోమంటున్నారు. పెట్టుబడి అంతా పెట్టి, చేయాల్సిన కష్టమంతాచేసి, పంటచేతికి అందుతుందనుకుంటున్న దశలో రకరకాల విత్తనాలు కల్తీకావడంతో వారికి దిక్కుతోచడంలేదు. ఒకే రకంవిత్తనాలు అని చెప్పి తమకు అంటగట్టినా వాటిలో కొన్నికోసుకునేందుకు సిద్ధంకాగా మరికొన్ని పొట్టదశలో ఉన్నాయని, ఇంకొన్ని అగ్రువంచే దశలో ఉన్నాయని రైతులు వాపోతున్నారు. రకరకాల వరి విత్తనాలే కల్తీ చేసి ఇవ్వడంతో ఈ పరిస్థితి దాపురించిందని, ఎలా కోసుకొని ధాన్యం చేయాలనో అర్థంకావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ఈ విత్తనాలుఅమ్మిన వారు పట్టించుకోవడం లేదని, ఫిర్యాదు చేసుకోమని చెప్తున్నారని రైతులంటున్నారు. అధికారవర్గాలు కూడా ఈ విషయం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అక్కడేకాదు దేశంలో అనేకరాష్ట్రాల్లో ఈ నకిలీ విత్తనాల బెడద అంతకంతకు పెరిగిపోతున్నది. భారత్‌లో విత్తనాలపై నిర్దిష్ట నియంత్రణ వ్యవస్థలులేవనే చెప్పొచ్చు. నాణ్య మైన విత్తనాలపేరుతో నాసిరకం అంటగడితే ఎలాంటి చర్యలు తీసుకోవాలన్న విషయంలో నిర్దిష్ట దిశానిర్దేశాలు లేవనే చెప్పొచ్చు. ఐరోపా దేశాల్లో విత్తనకంపెనీలు తాము తయారు చేసిన విత్తనాలకు ప్రభుత్వ ఏజెన్సీ నుంచి ధ్రువీకరణ పత్రం (సర్టిఫికేషన్) తప్పనిసరిగా పొందితీరాలి. భారతదేశంలో అందుకు భిన్నంగా ఉంది. తాము తయారు చేసిన విత్తనాలు నాణ్యమైనవేనని కంపెనీలు సొంతంగా ధృవీకరించుకొని 'ట్రూత్‌ఫుల్ లేబుళ్ల' అతికించి విక్రయించుకునే అవకాశం కంపెనీలకు చట్టమే కల్పించింది. భారత్‌లో తయారవుతున్న విత్తనాలు అంతర్జాతీయ మార్కెట్లో అమ్ముకపోవడానికి నాణ్యతే ప్రధాన సమస్యగా మారింది. చైనాతోసహా ఎన్నో దేశాలు నకిలీ, నాసిరకం విత్తనాలను సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. అందుకే ఆ దేశాల్లో నకిలీ, నాసిరకం బెడదలేదనే చెప్పొచ్చు. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. అటకెక్కించిన విత్తన చట్టాన్ని బయటకుతీసి రైతుల ప్రయోజనాలను కాపాడే విధంగా రూపొందించాలి. రైతుల్లో ఆత్మవిశ్వాసం కోల్పోవడం ఏ కోణంలో చూసినాదేశానికి క్షేమంకాదు. వారికున్న ఒకే ఒక ఉపాధిని వారి పాలిట మృత్యువుగా పరిణమించకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

# ఇంటిపోరుతోనే కాంగ్రెస్‌కు బీటలు!

*ఒకనాడు దేశవ్యాప్తంగా తిరుగులేని అధికారంతో ఒకవెలుగు వెలిగిన 130యేళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన ఆ మహా రాజకీయసంస్థ నేడు తన ఉనికిని కాపాడుకోవడం ఎలానో తెలియక కొట్టుమిట్టాడుతున్నది. మొన్న జరిగిన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, ఈశాన్య రాష్ట్రాలలో పట్టు సాధించలేకపోయింది. ఈ ఏడాది చివరిలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో విజయఢంకా మోగించాలనీ బిజెపి పెద్దలు రకరకాల వ్యూహాలతో శక్తికి మించిన శ్రమచేస్తున్నారు. మరొకపక్క అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని, హాట్రిక్ కొట్టాలని బిఆర్ఎస్ అన్ని శక్తులను కూడగట్టుకొని ఎన్నికల రణరంగానికి సిద్ధమౌతున్నది. ఈపరిస్థితులలో తెలంగాణా కాంగ్రెసుపార్టీ పెద్దలు అంతర్గతపోరులో మునిగితేలుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టానవర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని మాటల్లో చెప్పడంకాదు. చేతల్లోచూపాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పుతెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వకూడదనే ధోరణికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు.*


దామెర్ల సాయిబాబ

'తివిరి ఇసుముబున తైలంబు తీయవచ్చునేమోకానీ కాంగ్రెస్ వాదులను ఐక్యంగా, క్రమశిక్షణతో ఉంచడం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ వాదులందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది కావచ్చు. కనీసం కలిసికట్టుగా కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే మించి అపార అనుభవం కలిగి, యువతరానికి ఆదర్శనీయంగా, అనుకరణీయంగా వ్యవహరించాల్సిన కొందరు సీనియర్ నేతలు ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న విన్యాసాలు వీటన్నింటిని మించి లోపాయికారీగా పన్నుతున్న వ్యూహాలు కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసమో, కాంట్రాక్టుల కోసమో, వ్యాపారాలకోసమో వాదులాడుకున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం అటు కేంద్రంలో కానీ, ఇటు రెండు తెలుగురాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో లేదు. దేశవ్యాప్తంగా కూడా యేడాదికియేడాది ప్రజాభిమానానికి దూరమైపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు ఇప్పట్లో అధికారపీఠం అధిష్టించే అవకాశం కనుచూపుమేరలో కన్పించడంలేదు. కొమ్ములు తిరిగిన నాయకులనుకునేవారిని సైతం మూలన కూర్చోబెట్టారు. మరో యేడాదిలో మళ్లీ ఎన్నికలు వస్తున్నా కాంగ్రెస్ పరిస్థితి ఏమాత్రం మెరుగుపడడం లేదు. ఒకనాడు తిరుగులేని అధికారం చెలాయించిన కాంగ్రెస్ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో దీనావస్థలో ఉందని చెప్పొచ్చు. ప్రజాభిమానం అనేది చెంచలమైంది. ఒకసారి నాయకులు తమకోసం పనిచేయడం లేదని దగాచేస్తున్నారనే భావన ప్రజల్లో ఏర్పడితే ఆ విశ్వాసాన్ని కాపాడుకోవడం అంత సులభంకాదు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం, విశ్వాసాలను కోల్పోయిన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నది. అంతేకాదు గతంలో విష్ణాలయాలుగా ఉన్న కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాలు నేడు శివాలయాలుగా మారిపోయాయి. అక్కడికి వెళ్లితే ఏం చుట్టుకుంటుందోననే భావనతో చివరకు ఇంతకాలం కాంగ్రెస్ పార్టీ ద్వారా పదవులను అనుభవించి కోట్లకు పడగెత్తినవారు సైతం అటువైపు ముఖం చూపించడానికి ఇష్టపడడం లేదు. అందుకే సమావేశాలన్నా, సమీక్షలన్నా, ధర్నాలాంటి కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక తెలంగాణలో మరో విచిత్రమైన పరిస్థితి ఎదుర్కొంటున్నది. కొందరు నేతలు వ్యవహరిస్తున్న తీరు, ప్రవర్తన, పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నది. సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతోపాటు కొన్నిచోట్ల ఘర్షణలకు కూడా వెనుకాడడం లేదు. అభిప్రాయబేధాలు, ఆవేదనలు ఉండవచ్చు. ఒకరిపైకొకరికి ఉక్రోశాలు ఉండవచ్చు. ఈర్ష్యాద్వేషాలు ఉండొచ్చు. కానీ అవి అంతర్గతంగానే వ్యక్తం చేస్తే ఇబ్బంది ఉండదు. కాంగ్రెస్‌పార్టీ చాలాపెద్దది కనుక 130యేళ్ల సుదీర్ఘ చరిత్ర ఉంది కనుక పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇలా జరగడం సహజమని కొందరు పెద్దలు సర్దిచెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? బాహాటంగా విమర్శలు చేసుకుంటున్నా పార్టీకి తీరని నష్టం జరుగుతున్నా పెద్దలు సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసమో మనసుపెట్టి ఆలోచించాలి. వరుస అవమానకర పరాజయాలతో రోజురోజుకు దూరమవుతున్న కాంగ్రెస్ పార్టీ ఈ యేడాది చివరిలో జరగబోవు సాధారణ ఎన్నికలకు సంసిద్ధం కావాల్సిన తరుణంలో కూడా కలిసికట్టుగా పోరాటం చేస్తారనే నమ్మకం కార్యకర్తల్లో కలగడం లేదు. కొందరు నేతలు లోపాయికారీగా ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీని పట్టిపీడిస్తున్న క్రమశిక్షణారాహిత్యం, ఐక్యతాలోపం, మరికొందరు నేతలు వ్యక్తిగత ప్రయోజనాలకోసం పార్టీని పణంగా పెడుతున్నారనేవాదనలు కూడా తోసిపుచ్చలేం. దీనికితోడు హస్తినపెద్దలు కూడా తమవంతు పాత్రపోషిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు కూడా స్పందించక పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విషయమే తీసుకుందాం. మొన్న జరిగిన మునుగోడు ఉపఎన్నికల్లో ప్రచారానికి వెళ్లనని బహిరంగం గానే ప్రకటించారు, వెళ్లలేదు కూడా. ఆయన కాంగ్రెస్ పార్టీకి స్టార్

## ఒక్క మాట


కేంపెయిన్ లాంటి ముఖ్యమైన హోదాలో ఉన్నారు. ఇటీవల మరొక నాయకుడిపై తీవ్రమైన విమర్శలు చేశారు. ఆ నేత పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత ఏదో భావోద్రేకంతో అలా మాట్లాడానని సర్దిచెప్పుకున్నారు. ఇలాంటి సంఘటనలు పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని పెంచుతుందనేది కాదనలేని వాస్తవం. అధిష్టానం కూడా ఆయనను పిలిపించి అలా వ్యవహరించడానికి కారణాలు ఏమిటో తెలుసుకొని సమస్యఏదైనా ఉంటే పరిష్కరించకపోవడంపట్ల కూడా కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. ఇక టక్కుటమార గోకర్ణ, లాంటి విద్యల్లో ఆరితేరిన ప్రస్తుత టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అలిగి అటకెక్కిన వారిని బతిమిలాడి, భంగపడి దారికి తెచ్చుకోవడంలో చిక్కిశల్యమైపోతున్నారు. ప్రత్యర్థులతో పోరుకంటే ఇంటిపోరుతోనే పుణ్యకాలం గడిచిపోతున్నది. రేవంత్‌రెడ్డి తన ఉపన్యాసాలతో ప్రధానంగా యువతను ఆకట్టుకోగలుగుతున్నారే కానీ పార్టీలోని అందరి నాయకులను కలుపుకొని ముందుకు నడిపించలేకపోతున్నారు. నాయకత్వం అంటే తాను నడవడం కాదు, పార్టీలోని నేతలందరని నడిపించకలగాలి. ఇంత జరుగుతున్నా అధిష్టానవర్గం పెద్దలు మాత్రం స్పందించరు. ఎవరిది తప్పు అని చెప్పరు. అలాని ఎవరిని మందలించరు. రాష్ట్రంలో ఉన్నవారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టి చిద్విలాసంతో వినోదం చూడడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. దీనికితోడు ప్రజాబలం లేకపోయినా, ఢిల్లీ పెద్దల అండతో పెరుగుతున్న నాయకుల సంఖ్యకు కొదవ లేదు. ఇష్టం వచ్చినప్పుడు పార్టీలోకి రావొచ్చు, కష్టం కలిగినప్పుడు బయటకుపోవచ్చుననే ధోరణి పెరిగిపోతున్నది. దీనికితోడు ఓట్లేసి గెలిపించినా ఈ కాంగ్రెస్ నేతలు పార్టీకి గుడ్‌బై చెప్పి కప్పదాట్లకు పాల్పడతారనే నమ్మకం ప్రజల్లో రానురాను బలపడుతున్నది. అందుకే వేసే ఓటు ప్రత్యర్థులకే వేస్తే సరిపోతుందనే అభిప్రాయం సాధారణ ప్రజల్లో పెరిగిపోతున్నది. లోపాయికారీ ఏర్పాట్లు ప్రత్యక్షంగా కళ్లముందు కన్పించకపోయినా జరుగుతున్న సంఘటనలు ఈ అనుమానాలకు బలం చేకూరుస్తున్నాయి. ఒక్క విషయం కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పెద్దలు చేసిన త్యాగం. ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్నివర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించిపెట్టాయి. ఆ వర్గాలు కూడా ప్రస్తుత కొందరు కాంగ్రెస్ నేతల ప్రవర్తనలతో పునరాలోచనలోకి పడ్డాయి. పడుతున్నాయి. ఇప్పుడు అవి క్రమేపీ దూరమైపోతున్నాయి. కార్యకర్తలుకూడా ఆలోచనలోపడి పార్టీని వీడుతున్నారు. పునాదులు లేని ఇండ్లు ఎంతోకాలం నిలువవు. కార్యకర్తలు లేని పార్టీకి మనుగడ ఉండదనేది వాస్తవం. అపార అనుభవం ఉన్న నేతలకు ఈ విషయం తెలియందికాదు. కాంగ్రెసు పార్టీకి ఒకనాడు బలమైనశక్తి దాని నాయకత్వమే. గ్రామస్థాయి నుండి జాతీయస్థాయివరకు అన్ని దశల్లో, అన్నిస్థాయిల్లో పటిష్టమైన నాయకత్వం ఉండేది. ప్రజలను ప్రభావితం చేయగల్గిన, కార్యకర్తలను ఉత్తేజపరచగల్గిన నాయకులెందరో ఉండేవారు. ఎన్ని ఆటుపోట్లు ఎదురైనా అనాడు తట్టుకొని నిలబడగల్గింది. దురదృష్టవశాత్తు నేడు అన్నిస్థాయిల్లోనూ నాయకత్వలోపం కన్పిస్తున్నది. వ్యక్తికైనా సంస్థకైనా ఉత్థాన పతనాలు తప్పవు. కిందపడి పైకి లేవడం, పైకి లేచి కింద పడడం ప్రకృతి ధర్మం. ఒకనాడు దేశవ్యాప్తంగా తిరుగులేని అధికారంతో ఒక వెలుగు వెలిగిన 130 యేళ్ల సుదీర్ఘచరిత్ర కలిగిన ఆ మహా రాజకీయసంస్థ నేడు తన ఉనికిని కాపాడుకోవడం ఎలానో తెలియక కొట్టుమిట్టాడుతున్నది. మొన్న జరిగిన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ, ఈశాన్య రాష్ట్రాలలో పట్టుసాధించలేక పోయింది. ఈ ఏడాది చివరిలో తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగనున్న ఎన్నికల్లో విజయ ఢంకా మోగించాలనీ బిజెపి పెద్దలు రకరకాల వ్యూహాలతో శక్తికిమించిన శ్రమచేస్తున్నారు. మరొక పక్క అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకొని, హాట్రిక్ కొట్టాలని బిఆర్ఎస్ అన్ని శక్తులను కూడగట్టుకొని ఎన్ని కల రణరంగానికి సిద్ధమౌతున్నది. ఈ పరిస్థితులలో తెలంగాణా కాంగ్రెసుపార్టీ పెద్దలు అంతర్గతపోరులో మునిగితేలుతున్నారు. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టానవర్గం చొరవ చూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని మాటల్లో చెప్పడం కాదు. చేతల్లో చూపాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు కూడా ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వ కూడదనే ధోరణికి ఇకనైనా స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. ●

మంచి దేశాన్ని నిర్మించాలంటే
ముందుగా మనం మంచి
పౌరుల్ని తయారు చేయాలి.



మోక్షగుండం విశ్వేశ్వరయ్య

ఎవరైనా పొరపాటు చేయవచ్చు.
అయితే ఒక్క అవివేకి తప్ప
మరెవ్వరూ దానిని
కొనసాగించలేరు.



సిసిరో

# భయాలు సృష్టిస్తున్న ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

మేకపోతు గాంభీర్యం అంటే ఇదే. ఉత్తరకొరియా ఎన్ని అణు పరీక్షలు జరిపినా అది ఏమీచేయలేదు. ప్రపంచాన్ని భయకంపితులను చేస్తుందే తప్పా మరొకటి కాదు. ఇటీవల ఉత్తర కొరియా రెండు శక్తివంతమైన బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించింది. ఇవి కేవలం దక్షిణ కొరియాను భయపెట్టడానికే తప్పా మరేమీ కాదు. అమెరికా, దక్షిణ కొరియా సంయుక్తంగా చేస్తున్న సైనిక విన్యాసాలను చూసి కాబోలు ఉత్తర కొరియా తన బలాన్ని చూపిస్తోంది. అవి ఉట్టి బెదిరింపులు తప్పా ఏమీ చేయలేదు. పొరపాటున అమెరికాపై కాలు దువ్వితే మాత్రం తీవ్రంగా నష్టపోయేది ఉత్తర కొరియానే. అమెరికాను మాటల తీరుతోనే అది భయపెట్టాలి కాని ఆయుధాలతో, ఉత్తరకొరియా ఏమీ చేసుకోలేదు. అపార సైనిక పాటవం అమెరికా సొంతం. విశ్వంలో ఏదేశంలో లేని రహస్య అన్వేషణలు అమెరికా వద్ద ఉన్నాయి. ఏ దేశం ఎప్పుడు ఎలా ప్రవర్తిస్తుందో అమెరికా పసిగట్ట కలదు. అదే దాని అసలు, సిసలు నెట్‌వర్క్. ఉత్తర కొరియా ఉపే ఉడుత ఊపులు ఏవీ అగ్రదేశం అమెరికా లెక్క చేయదు. ఎన్ని అణుపరీక్షలు ఉత్తర కొరియా చేసుకున్నా అమెరికా మిన్నకుంటుంది. ఒకవేళ అమెరికాపై దాడి చేస్తే మాత్రం ఉత్తరకొరియా మటాష్. అందుకే అది మిన్నకుండిపోయింది. అణు ప్రయోగాలు చేసుకుంటూ విశ్వాన్ని భయాందోళనలకు గురిచేస్తోంది. ఇది సరైన పద్ధతి కాదు. ఉత్తరకొరియా



అమెరికాతో తలపడాలని అంతా మోజుగా ఉంటే ఎప్పుడైనా సరే అమెరికా సిద్ధం. అదే తీరుతో అగ్రదేశం కూడా ఉంది. ఉత్తరకొరియా ఎంతసేపు దక్షిణ కొరియాను భయపెట్టవల్సిందే కాని అగ్రదేశాన్ని కాదు. ఏతావాత ఉత్తర కొరియా ఏమైనా దాడిచేస్తే దక్షిణ కొరియాపైనే చేయాలి. కానీ అంత సాహసం అది చేయదు. అది గ్రహించే ఉత్తర కొరియా ఉరుముతోంది. అందు నిమిత్తమే జాంగ్ యెన్ కోస్తా నుంచి క్షిపణులు పరీక్షలు జరిపింది. ఈ పట్టణం దక్షిణ కొరియాకు దగ్గర. ఇది గ్రహించే దక్షిణ కొరియా, జపాన్, అమెరికా, ఉత్తర కొరియా చేసే అణు పరీక్షలకు బెదరం అని తేల్చి చెప్పాయి. మా రక్షణ వ్యవస్థ ఉక్కుతో సమానం అని అమెరికా చెప్పింది. ఉత్తర కొరియా ఎందుకు ఇలా విశ్వాన్ని భయకంపితులను చేస్తోందో అర్థంకాని విషయం. యుద్ధం అంటే దాని పరిణామాలు ఎలా ఉంటాయో ఉత్తర కొరియాకు తెలుసు. అందుకే అది క్షిపణి ప్రయోగాలు మొదలు పెట్టింది. దీనితో ఏ రాజ్యానికి ప్రమాదం లేదు, రాదు. ఇక ఉత్తర కొరియా దాని అతి ప్రయోగాలు ఆపి దేశాల మధ్య మైత్రి, సఖ్యత, పెంచుకుంటే అదే ఆ దేశానికి ఉత్తమం. అలా కాకుండా అమెరికాతో కానీ, దక్షిణ కొరియాతో కానీ యుద్ధానికి దిగితే మరో రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలా తయార వుతుంది. చివరకు ఉత్తర కొరియానే దెబ్బతినాల్సి ఉంటుంది. ఉత్తర కొరియా ఎన్ని క్షిపణిలను ప్రయోగించినా ఏ దేశం బెదరదు. యుద్ధాల వల్ల ఒరిగేదేమీ ఉండదు. ప్రాణనష్టం, ఆస్తి నష్టాలు తప్ప. దేశంలోని పౌరులకు స్వేచ్ఛనివ్వకుండా కట్టుదిట్టంగా పాలన చేస్తుంది ఉత్తరకొరియా. ●

# ప్రజావాక్కు



## ప్రతి వ్యక్తిపై పన్నుల భారం?

ప్రతి కుటుంబానికి మేలు చేశామంటూ శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి ఓ రంగుల ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. నిజానికి ప్రజలకు ఒనగూరిన లబ్ధి కంటే పన్నుల భారం అధికంగా ఉంది. గతంలో కూడా సంక్షేమ పథకాలు ఉండేవి. అయితే గత ప్రభుత్వాలు సామాన్యులపై పన్నుల భారం మోపాలంటే ఒకటికి రెండుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు నిత్యం ఏ విధంగా జనాన్ని పిండుకు తినాలా అన్న కోణంలోనే పాలన సాగుతోంది. అభివృద్ధి లేకపోగా దుబారా ఖర్చుభారీగా పెరిగాయి. నవరత్నాలంటూ ప్రచారం చేసుకుంటున్నా నాసిరకం సేవలతో సామాన్యులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు, రోడ్ల పరిస్థితి దయనీయం. పాదయాత్రలో చెప్పిన ఒక్క హామీ కూడా సమగ్రంగా అమలు కాలేదు. వాస్తవాలు దాయలేరు. కప్పిపుచ్చలేరు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## మాటల్లోనే మహిళా బిల్లు

మహిళా దినోత్సవానికి ముందు వంట గ్యాస్ ధరను పెంచి, మహిళా దినోత్సవంరోజే ఒక మహిళా ఎమ్మెల్సీకి ఇడి నోటీసు పంపిన బిజెపి పార్లమెంటులో మహిళా బిల్లును ఎందుకు పాస్ చేస్తుంది. చేసే ఉద్దేశ్యమే ఉంటే ఈ తొమ్మిదేళ్లలోనే చేసి ఉండేది. ఎవరూ అడగకుండానే ఆ పని చేసి ఉండేది. ఒక రోజు దీక్షచేసినా అంతే, ప్రధానికి లేఖలు రాసినా అంతే. ప్రభుత్వం దిగివచ్చి మహిళా బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడుతుందనుకోవడం కంటే బుద్ధి తక్కువ పని మరొకటి ఉండదు.

-మిథునం, హైదరాబాద్

## ఆరేళ్ల నిబంధన

చిన్నారుల విద్యా పునాదిని పటిష్టం చేయడానికి 1వ తరగతిలో ప్రవేశానికి కనీస వయస్సును ఆరేళ్లుగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. ఈ నిబంధన అమలు చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ విద్యావిధానం అమలులోభాగంగా పునాదిదశలో విద్యార్థులకు ఐదేళ్ల పాటు అభ్యాస అవకాశాలు కల్పించాల్సి ఉంది. పునాది స్థాయిబోధనలో అర్హులైన ఉపాధ్యాయులను ఉపయోగించడానికి వీలుగా రెండేళ్ల డిప్లమా కోర్సులు ప్రారంభించాలని రాష్ట్రాలకు సూచించింది. ఆటపాటలతో కూడిన ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్‌లో చిన్నారులు మరోయేడాది అదనంగా ఉండడంద్వారాచదువుపై ఆసక్తి పెరుగుతుంది. ప్రైవేట్ స్కూళ్లల్లోనైతే మూడుఏళ్లకు నర్సరీల్లో చేరిన చిన్నారులు ఆరేళ్ల వరకు కూడా ఒకటో తరగతిలోనే ఉంటున్నారు.

-సి.చంద్రశేఖర్, కలువాయి, నెల్లూరుజిల్లా

## నిమిషం నిబంధన అమలు

తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియేట్ విద్యార్థులకు ఈ నెల 15వ తేదీ నుండి వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఒక్క నిమిషం ఆలస్యం అయినా పరీక్షహాలుకు అనుమతించేది లేదని సంబంధిత అధికారులు నిబంధనలు రూపొందించడంతో గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు కొన్ని సందర్భాలలో బస్సులు, తదితర రవాణా సౌకర్యాల ఆలస్యంతో పరీక్షలు రాయలేక పోతున్నారు. కనుక గ్రామీణ ప్రాంత ఇంటర్మీడియేట్ పేద విద్యార్థులకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేకమైన రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని పేద ఇంటర్మీడియేట్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్

## తలసరి ఆదాయం బూటకం

రాష్ట్రంలో తలసరి ఆదాయం రూ.2.19 లక్షలుగా ప్రభుత్వం చెప్పడంబూటకం. పనుల్లేక ఊళ్లకు ఊళ్లే ఖాళీ చేసి పక్క రాష్ట్రాలకు తరలిపోతున్నారు. ప్రభుత్వం ఇచ్చామని చెప్పుకుంటున్న నాలుగు లక్షల మంది ఉద్యోగుల తలసరి ఆదాయం కూడా రెండు లక్షల దరిదాపుల్లో లేదు. మరోవైపు రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. గిట్టుబాటు ధరలు లేక, రుణాల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇంకా ఈ తలసరి ఆదాయం లెక్కలు ఎవరిని మభ్యపెట్టడానికో పాలకులు సమీక్షించుకోవాలి. తప్పుడు లెక్కలతో ప్రజలను మభ్యపెట్టలేరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## సమగ్ర భూసర్వే ఎప్పుడు?

హైదరాబాద్ సంస్థానంలో నిజాం కాలంలో జరిగిన భూసర్వే 80 సంవత్సరాలు దాటినప్పటికీ ఇంతవరకు నవీకరణకు నోచుకోకపోవడంతో అనేక భూ సమస్యలు తలెత్తుతున్నాయి. భూమిరికార్డులకు, క్షేత్రస్థాయిలో ఉన్న భూ పరిస్థితికి తేడాలు ఉండడంతో పంచాయతీలు, అన్నదమ్ముల మధ్య, కుటుంబ సభ్యులమధ్యవివాదాలు తలెత్తి మొత్తంగా సామాజిక అశాంతి ప్రబలుతుంది. పోలీసు స్టేషన్లు, కలెక్టర్ గ్రీవెన్స్‌కు వచ్చే ఎన్నో అర్జీలు భూమి సమస్యలకు సంబంధించినవే కావడం గమనార్హం. ఇదే అదనుగా అనేక రౌడి మూకలు సంఘ విద్రోహకశక్తులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని చట్టవ్యతిరేక సెటిల్‌మెంట్‌లకు, భూదందాలకు పాల్పడుతున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ భూ సమస్యల పరిష్కారానికి సమగ్రసర్వేజరుపుతామని ఎన్నోసార్లు ప్రకటించారు. కానీ ఇంతవరకు భూ సర్వే జరగనే లేదు.


-ఎస్. శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగాం జిల్లా

# శబ్దకాలుష్య నివారణ చర్యలు చేపట్టాలి



పూసాల
సత్యనారాయణ

బాణాసంచా మోతలు హోరెత్తించే పబ్బు క్లబ్బులు, పెళ్లిళ్లలో చేసే డిజె సౌండ్లు కర్ణభేరీలు పగులకొట్టే యుద్ధ భేరీలు. రక్తపోటును పెంచే ప్రేరకాలు, గుండెను ఆగేలా చేసే సందడి ఇది గమనించదగిన కీలకమైన విషయం. సుబ్బి పెళ్లి ఎంకి చావుకొచ్చినట్లు శబ్దకాలుష్యం మానవాళిని మట్టుపెడుతుంది. ఎటువైపుపోతుంది మనిషి జీవన నౌక. వేడుకల వెలుగులో మరణం అంచునకు తీసుకుపోతుంది. పంచభూతాలు పంచప్రాణాలు తీస్తున్న తరుణంలో మనిషి శబ్ద ఉరుములతో పిడుగులు వేసి తనకే శ్వాస ఆడకుండా చేసుకొంటున్నాడు. శబ్దాన్ని కొలిచేది డెసిబల్ మీటర్. మానవుడు 75 డిబికి మించి శబ్దాలను వినకూడదు. ఆ పరిమితి మించి శబ్ద తీవ్రత పెరిగితే జీవితం గాడి తప్పినట్లే మరి. శబ్దకాలుష్యం ముఖ్యంగా ప్రయాణ సాధనాలు నుండి విడుదల అవుతుంది. వీటిలో అన్ని రకాల మోటార్ వాహనాలు కాలుష్యాన్ని విషంలా చిమ్ముతున్నాయి. ఇంటికో చెట్టు పెట్టడానికి మనసు ఉండదు. ప్లాస్టిక్ బ్యాగులు వాడకూడదని ధ్యాస ఉండదు. కానీ అప్పుచేసి మాత్రం బైక్‌లు స్మార్ట్‌ఫోన్లు కొని ఆక్సిజన్ గొంతు నులమి వేయడానికి మాత్రం ఉత్సాహం చూపుతారు. నేషనల్ పార్క్ సర్వీస్ సహజ ధ్వని నివేదిక ప్రకారం ప్రతి 30 సంవత్సరాలకు శబ్దకాలుష్యం మూడు రెట్లు పెరుగుతుంది తగ్గేది లేదు అంటుంది. లాక్‌డౌన్ సమయంలో ఇది గణనీయంగా తగ్గి రికార్డులు బద్దలు కొట్టింది. ప్రకృతి పరవశించిపోయింది. ఇది పాలకులు గ్రహించి కళ్లు తెరచి ఏడాదికి రెండుసార్లు అయినా లాక్‌డౌన్ విధించాలి. కాలుష్య కోరలు ఊడబెరకాలి. లేనియెడల బ్రెయిన్ స్ట్రోక్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురికాక తప్పదు. శబ్ద తీవ్రత పెరిగినందుకు వినికిడి యంత్రాలు అవసరం కూడా పెరుగుతుంది. ఇది చిన్న పిల్లల్లో ఎక్కువ చోటు చేసుకుంటుంది. ప్రపంచంలో దాదాపు 1.5 బిలియన్‌ల మందికి వినికిడి లోపం ఉందని శబ్దకాలుష్యం వలన మరింత పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ గగ్గోలు పెడుతున్నా పాలకులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదు. దీన్ని ఎదుర్కొనలేకపోతే అనతి కాలంలోనే ప్రజల ప్రాణాలకు ముప్పే మరి. ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు శబ్దకాలుష్యం మనల్ని వేధిస్తూనే ఉంది. వాహనాలతో చెవులకు చిల్లులుపడుతున్నాయి. దీనితో రాత్రి సరిగా నిద్ర కూడా పట్టని



పరిస్థితి ఉంది. పట్టణాల్లోనే కాదు పల్లెల్లోనూ శబ్దకాలుష్యం సై అంటే సై అంటుంది. పర్యావరణపరంగా ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్న అతిపెద్ద ముప్పుల్లో శబ్దకాలుష్యం ముందు వరుసలో ఉంది అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మోటారు వాహనాల శబ్దాలు పరిశ్రమ యంత్రాలు, ఆఫీసు ఉపకరణాలు, ఎసి, టెలివిజన్లు, మిక్సీ వాక్యూమ్ క్లీనర్లు, గృహ ఉపకరణాలు, విచ్చలవిడిగా రోడ్లపై అరిచే కుక్కలు, ఆడియో వినోద కార్యక్రమాలు డిజె సౌండ్లు శబ్దకాలుష్యానికి కారణమవుతున్నాయి. దీని వలన అధిక రక్తపోటు, కోపం, అధిక ఒత్తిళ్లకు లోనుకావడం వలన మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. శబ్దకాలుష్య నివారణకు కేంద్రపర్యావరణ మంత్రిత్వశాఖ 2002లో కాలుష్యచట్టంతెచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్ 5(1) ప్రకారం లౌడ్ స్పీకర్లు ఉపయోగించే వారు తప్పనిసరిగా స్థానిక పోలీసు స్టేషన్‌లో లిఖితపూర్వకంగా అనుమతి తీసుకోవాలి. 5(2) సెక్షన్ ప్రకారం రాత్రి పది నుండి ఉదయం ఆరు గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించరాదు. సెక్షన్ 3(5) సెక్షన్ 6 ప్రకారం విద్యాసంస్థలు, ఆస్పత్రులు దేవాలయాలు, కోర్టులు, పార్కులను సైలెన్స్‌జోన్‌గా గుర్తించడం జరిగింది. సైలెంట్ జోన్ అని బోర్డు కూడా ఏర్పాటు చేయాలి. డప్పులు కొట్టడం, బాణాసంచ కాల్చడం, హారన్ కొట్టడం పూర్తిగా నిషేధించబడింది. చట్టాలు, చుట్టలుగా చుట్టి భద్రత కొరకు లాకర్లో పెటినట్లుగానే ఉంది ప్రభుత్వం తీరు. అమలుకు నోచుకుంటే ఒట్టు. సైలెంట్ జోన్‌లో శబ్దాలు తిష్ట వేసుకున్నా, కోర్టు ముందు పోతరాజులు డప్పులతో చిందులు వేసినా అడిగే నాథుడే లేడు. ప్రభుత్వమే శబ్దకాలుష్యానికి కారణం అని కూడా చెప్పవచ్చు. కనురెప్పలు కాటేస్తే కాపెవ్వరు కంటికి అన్న చందంగా ఉంది. ఒక దిక్కు ఆర్థిక మాంద్యంతో ధరలు పెరిగి సగటు మనిషి బతకలేని పరిస్థితి ఉంటే మరో దిక్కు పాలకులు ప్రజా సంక్షేమం అంటూనే అధికారం చేజిక్కించుకొనుటకు ఒకరిపైఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నారు. వాహనాల అమ్మకాలకు కళ్లెంఎందుకు వేయలేకపోతున్నారు. శబ్దతరంగాలను నియంత్రించే చెట్లను నరకడం తప్ప వాటిని పెంచిపోషించే అక్షర జ్ఞానం ఉన్న మనుషులు మనలో ఎంత మంది? ఇంతకు శబ్దకాలుష్యాన్ని మట్టుపెట్టుటకు పరిశోధనలు జరుగుతున్నాయా! సనాతన సంప్రదాయాలకు యజ్ఞయాగాదులకు దేవాలయాలకు రాజకీయ సభలకు కోట్లు కుమ్మరించి ప్రజాధనం వృధా చేసే ప్రభుత్వం పంచభూతాలు మలినం కాకుండా శబ్ద తీవ్రత పెరగకుండా తీసుకున్న చర్యలు ఎక్కడ? ప్రజాస్వామ్యాన్ని పాలకులు ఖూనీ చేస్తున్నారు. ప్రజలుఓటును వజ్రాయుధంగా మలచి సద్వినియోగం చేసుకొంటున్నారు. నీతినిజాయితీ గల సమర్థవంతమైన నాయకుడికిమాత్రమే అధికారం కట్టబెట్టాలి. ప్రజల్లో చైతన్యం పొంగిపొర్లాలి. ఉద్యమాలు చేపట్టి కాలుష్యాన్ని తరిమికొట్టినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు స్వేచ్ఛాగాలులు పీల్చుకున్నట్లు. అప్పుడే సన్నాయి మేళాలతో వేడుకలు జరుపుకోవాలి. లేని ఎడల మనిషి బతికి బట్టకట్టే పరిస్థితిలేదు. శబ్ద తీవ్రత తగ్గించేలా ప్రజల జీవన శైలి మారాలి. చట్టాలు చేయలేని పనులు పౌరులు చేసి చూపెట్టాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



ప్రధాని నరేంద్రమోదీతో శుక్రవారం ఢిల్లీలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమావేశమైన సందర్భంగా ఆయనతో పాటు పాల్గొన్న రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి

(ప్రభాతవార్త, విశాఖపట్నం)



## మేయర్ పాలనకు రెండేళ్లు

- డే ఒన్ నుంచి పాలనలో తనదైన ముద్ర

- ప్రజలు మన్ననలు పొందుతూ.. ది బెస్ట్ మేయర్‌గా గొలగాని



11లో

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు పూర్తి

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపొందడంతో పట్టభద్రుల్లో ఆనందాలు వెల్లివిరిసాయి. అధికార పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు ఎంతో కృషి చేసినా ఫలితం లేకపోయింది. ఈ ఎన్నికల పోరులో వైసిపి, టిడిపి, జనసేన వామపక్షాలు ఇతర అభ్యర్థుల కోసం ఎవరి స్టయిల్‌లో వారు ఓటర్లను ఆకర్షించేందుకు పలు ప్రయత్నాలు చేసారు. అయితే కొంత మంది పట్టభద్రులు వారి జ్ఞానంతోను, దూరదృష్టితో ఆలోచించి చిరంజీవిరావు గెలుపునకు ఓట్లు వేసారని తెల్సింది. విశాఖలో వాడ వాడలా అనేక కార్యక్రమాలను చేపట్టినా వైసిపి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఉత్తరాంధ్ర జిల్లాల్లోరెండు లక్షలకు పైగా ఓటర్లు తమ ఓటును ఈ ఎన్నికల్లో వినియోగించుకున్నారు. వేపాడ చిరంజీవిరావు రాజకీయాలకు పెద్దగా పరిచయం లేకపోయినా ఆయన విద్యావంతుడుకావడం, ఉద్యోగానికి



రాజీనామా చేసి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి నిలబడడంను పట్టభద్రులు ఎంతో ప్రతిష్టగా తీసుకుని చిరంజీవిరావును గెలిపించారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రత్యేక పరిశీలకులు, ఎమ్మెల్యేలు ప్రతి ప్రజాప్రతినిధులు ఎంతోశ్రమించినా వారి ప్రయత్నాలు ఫలించలేదు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు పూర్తి, మొత్తం 8 రౌండ్లలో టిడిపి అభ్యర్థి ఆధిక్యం, పోస్టల్ బ్యాలెట్‌లతో మొత్తం పోలైన ఓట్లు 2,13,035, ఇందులో చెల్లని ఓట్లు 12,318కాగా, లెక్కించిన ఓట్లు 189017 ఎవరైనా అభ్యర్థి విజయం సాధించాల్సిన మొదటి ప్రాధాన్యతా మిగతా11లో

**ఉత్తరాంధ్ర పట్టభుద్రుల ఎన్నికల్లో టీడీపీ విజయం**

**రెండవ ప్రాధాన్యత ఓటుతో విజయం సాధించిన వేపాటి చిరంజీవి రావు మేజిక్ ఫిగర్ 94510 ఓట్లు సొంతం**

**(ప్రభాత వార్త విశాఖపట్నం)**



## ఏపీ బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధి కోరే బడ్జెట్

**-ఎంపీ విజయసాయిరెడ్డి**



విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధికి సంక్షేమానికి సహకరించేదిగా ఉందని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు ట్విట్టర్ వేదికగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ వాస్తవికమైనదిగా ముందుచూపుతో మిగతా11లో









## తండ్రికి తగ్గ తనయ అనురాధ: మాజీ మంత్రి దాడి వీరభద్రరావు



విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దాడి వీరభద్రరావు దంపతులను మర్యాదపూర్వకంగా అనకాపల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈర్లే అనురాధ, జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈర్ల అనురాధ నియామకంపై దాడి వీరభద్రరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ పదవికి అనురాధ సరైన న్యాయం చేస్తూ తండ్రి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ఆశయాలు నెరవేర్చడంలో ముందున్నారని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని పార్టీ మహిళాలకు ఇస్తున్న ప్రాధాన్యతను క్షేత్రస్థాయిలో వివరిస్తామని అనురాధ అన్నారు.






## అనకాపల్లిలో వైభవంగా ప్రారంభమైన లలితా జ్యువెల్లరి షోరూం

**- సామాన్యుల నుంచి ధనికవర్గాల వారు ఇష్టపడే షోరూం లలితా జ్యూయలరి -**

**ప్రారంభోత్సవానికి హాజరైన మాజీ మంత్రి దాడి, మేయర్ గొలగాని**



అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా కేంద్రం అనకాపల్లి పట్టణం మెయిన్‌రోడ్డు సత్యనారాయణ ధియేటర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యూవెలరి షోరూం శుక్రవారం వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు, విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. కార్పొరేటర్లు కొణతాల నీలిమ భాస్కర్, పీలా లక్ష్మీసౌజన్య రాంబాబు, కొణతాల సుధ, జెడ్పిటీసీ ఈర్లె అనూరాధ, డాక్టర్ కె.విష్ణుమూర్తి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం షోరూం మొదటి అంతస్తును మేయర్ మిగతా11లో









## టీడీపీ విజయంలో గంటా చాణక్యం

**-రాజకీయ ఎత్తుగడలతో అధికార పార్టీకి షాక్**

**-ఉత్తరాంధ్రలో పార్టీకి పూర్వ వైభవం**

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ మద్దతునిచ్చిన అభ ్యర్థి వే పాడ చిరంజీవిరావు ఘన విజయంతో అధి కార వైసీపీకి కళ్ళు చైర్లు కమ్మగా టిడీపీకి శిబిరంలో కొత్త జోస్ నింపింది. టీడీపీ అనూ హ్య విజయం మాజీ మంత్రి విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే గంటా మిగతా11లో









## 66వ వార్డులో ఉరుసు వార్షికోత్సవం

**గాజువాక వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్‌రెడ్డి పూజలు**



7లో




# గీతం జెమ్‌లో అంబరాన్ని తాకిన యువజనోత్సాహం

రుషికొండ, మార్చి 17, ప్రభాతవార్త




గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న గీతం ఎక్స్‌లెన్స్ మీట్ (జెమ్-2023) లో శుక్రవారం వందలాది మంది విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో యువజనోత్సాహం అంబరాన్ని తాకింది, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ విద్యార్థులతో గీతం పెయింటింగ్ ప్యాషన్ క్రాస్ ఫేస్ మాస్క్‌లతో ఉత్సవ వేదిక వద్ద తిరుగుతూ ఆకట్టుకున్నారు. జెమ్ యువజనోత్సవంలో భాగంగా విశ్వవిద్యాలయ ఆవరణలోని బాలయోగి కళాప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన రెండవ రోజు విద్యార్థులు ఫ్యాషన్‌షో, రాక్‌బాండ్, సంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు బృందగానాలు పాశ్చాత్య నృత్యాలతో ఆహూతులను అలరించారు. విద్యార్థులకు పోటీ పేపర్‌మెయిలింగ్ మొబైల్, యాప్ తయారీ పోటీ క్విజ్ సంగీత పోటీలతో పాటు గీతం ప్రిమియర్ లీగ్ పేరిట క్రికెట్,త్రోబాల్ బాస్కెట్ బాల్, వాలీబాల్ బ్యాడ్మింటన్ పోటీలను నిర్వహించినట్లు జెమ్ కన్వీనర్ డాక్టర్ షంషుద్దీన్ షేక్ తెలిపారు.

# అసంపూర్తిగా 'నాడు- నేడు' పనులు

## నీటికై ఆశ్రమ పాఠశాల విద్యార్థుల అవస్థలు

కొయ్యూరు, మార్చి 17, ప్రభాతవార్త



'నాడు-నేడు' పనులు నేటికీ పూర్తికాకపోవడంతో మండలంలోని మఠంభీమవరం జిటిడబ్ల్యుఏ పాఠశాల విద్యార్థులు తాగునీటికై అవస్థలు పడుతున్నారు. మఠంభీమవరం జిటిడబ్ల్యుఏ పాఠశాలలో నాడు-నేడు పనులు ప్రారంభించి రోజులు గడుస్తున్నా మరి నిధులకొరత కారణమో? లేక మరొక కారణమో? తెలియదుగాని పనులు మాత్రం పూర్తికాక పాఠశాల విద్యార్థులంతా ఇబ్బందులు పడకతప్పడంలేదు. నిర్మించిన వాటర్‌ట్యాంకుకు మోటారుద్వారా ఇప్పటికీ సప్లై ఇవ్వలేదు. మరుగుదొడ్ల నిర్మాణం, వాటర్‌ట్యాంకు నిర్మాణం కూడా అసంపూర్తిగా ఉండటంతో విద్యార్థులు తమ కాలకృత్యాలకు ఆరుబయటకు వెళ్లిపోవాల్సిన తప్పని పరిస్థితి ఏర్పడింది. ఒక మోటారుమాత్రమే వినియోగంలో ఉన్నప్పటికీ అది చాలక విద్యార్థులకు నీటికష్టాలు తప్పడంలేదు. అలాగే పాఠశాలను ఆనుకుని నిర్మాణం తలపెట్టిన గ్రామసచివాలయ భవన నిర్మాణం కూడా అసంపూర్తిగానే ఉంది. ఈ విషయమై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి పాఠశాలలోని నాడు-నేడు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# వృత్తివిద్యతో మహిళలకు అదనపు ఆదాయం

## పచ్చళ్ల తయారీపై మహిళలకు 'సిఫా' శిక్షణ

కొయ్యూరు, మార్చి17, ప్రభాతవార్త



ఆరుకాల పచ్చళ్ల తయారీపై సిఫా సంస్థ(జాలస్నేహ (ప్రాజెక్టు) ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సంస్థ డైరెక్టర్ డా.సిప్రభ ఆధ్వర్యంలో మండలంలోని చిట్టింపాడు, గొపవరం, రామాపురం గ్రామాల్లో మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. ఇందులోభాగంగా ఈనెల 16న మండలంలోని చిట్టింపాడుకు చెందిన 20మంది డ్వాక్రాపాడుపు సంఘాల సభ్యులకు టమాటా, గోంగూర పచ్చళ్ళు తయారుచేయువిధానం, ప్యాకింగ్‌చేయువిధానం, మార్కెటింగ్ తదితర అంశాలపై శిక్షకురాలు ఎం.సరిత శిక్షణఇచ్చారు. వివిధరకాల పచ్చళ్ల తయారీకి అవసరమైన ముడిసరుకులను వివరించారు. సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం.సురేష్ మాట్లాడుతూ మహిళలంతా పచ్చళ్లతయారీ విధానాన్ని తెలుసుకుని, ఇళ్లవద్దనే ఉంటూ, పచ్చళ్లతయారుచేసి అదనపు ఆదాయం పొందవచ్చునన్నారు. స్కిల్ కోఆర్డినేటర్ బి.హరిప్రసాద్ మాట్లాడుతూ-మహిళలు వృత్తివిద్య శిక్షణలో పాల్గొని వృత్తినైపుణ్యత పొందినట్లయితే ఉపాధిఅవకాశాలు పొందేందుకు వీలుకలుగుతుందన్నారు. స్థానిక మాజీ సర్పంచ్ నేమాని నూకాలమ్మ మాట్లాడుతూ మహిళలంతా వృత్తివిద్యలో శిక్షణ పొందడానికి ఆసక్తికనబర్చాలన్నారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది ఎ.రాజేశ్వరి, మేరీప్పన్న, తులసి, ఆదిలక్ష్మి, పలువురు డ్వాక్రామహిళలు పాల్గొన్నారు.

# ఈదురుగాలుల బీభత్సం.. రైతులకు నష్టం

## నేలరాలిన జీడి'మామిడి'-నేలకూలిన అరటితోటలు

కొయ్యూరు, మార్చి17, ప్రభాతవార్త



తుఫాన్‌ప్రభావంతో శుక్రవారం మండలకేంద్రంతోపాటు పలుగ్రామాల్లో వీచిన ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. రేపోమాపో చేతికందు తుందను కుంటున్న జీడిమామిడి, మామిడి ఫలసాయం నేలరాలాయి. కొయ్యూరు, తదితర గ్రామాల్లోని అరటితోటలు నేలవాలాయి. కొయ్యూరులో రైతులు లాలం అప్పల నాయుడు, సూరెడ్డి నర్సింహామూర్తిలకు చెందిన సుమారు ఆరుఎకరాల్లోని అరటితోటలు ఈదురు గాలులకు కూలిపోయాయి. మండలకేంద్రంతోపాటు మండలంలోని పలుగ్రామాల్లోని రైతులకుచెందిన జీడిమామిడి, మామిడి ఈదురుగాలుల తాకిడికి నేలరాలాయి. దీనితో రైతులు లబోదిబోమంటున్నారు. ఈ ఈదురుగాలుల తాకిడికి శుక్రవారం మండలంలోని పలుగ్రామాల్లో జనజీవనం స్తంభించిపోయింది. కొయ్యూరు ప్రభుత్వాస్పత్రిపరిసరాల దగ్గరలోని భారీమామిడిచెట్టు కూలిపోయి ఆర్‌అండ్‌బిరోడ్డుపై పడిపోవడంతో కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పెద్దఎత్తున ఉరుములు,మెరుపులు రావడంతో ప్రజలు ఇళ్లలోనుండి బయటకు రావడానికి సాహసించలేకపోయారు. విద్యుత్‌సరఫరాలో కూడా కొంతసేపు అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మొత్తంమీద శుక్రవారం తుఫాన్ ప్రభావంతో మండలంలో వీచిన ఈదురుగాలులు భారీనష్టాన్ని చేకూర్చాయి.

# అంతంకాదిది ఆరంభం.. వైసిపికి తప్పదు ముసలం

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి

కొయ్యూరు, మార్చి17, ప్రభాతవార్త



రాష్ట్రంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు రాష్ట్రప్రజల మనోగతాన్ని ప్రతిబింబిస్తున్నాయని, ఇది ఆరంభం మాత్రమేనని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ముసలంతప్పదని టిడిపి నియోజకవర్గనేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ జోస్యం చెప్పారు. శుక్రవారం వెలువడిన ఎమ్మెల్సీ ఫలితాలపై ఆయనిలా స్పందించారు. విజ్ఞులైన పట్టభద్రులంతా వైసిపిప్రభుత్వతీరును వ్యతిరేకిస్తున్నట్టు తేటతెల్లమవుతోందన్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కేవలం వైసిపికి చెందిన స్థానికప్రజాప్రతినిధులే ఓటర్లుకావడంవలనే ఆ ఫలితాలు అధికారంవైసిపికి కొంత అనుకూలంగా వచ్చాయని అభిప్రాయపడ్డారు. ఏ రాజకీయపార్టీకి చెందని పట్టభద్రుల మనోగతాన్నే పరిగణలోనికి తీసుకోవాలన్నారు. వైసిపిపాలనపై ప్రజలు ఎంత విసిగిపోయి ఉన్నారో? ఈ ఎమ్మెల్సీ ఎన్నికలఫలితాలతో వ్యక్తమవు తోందన్నారు. టిడిపికార్యకర్తలు, నేతలు ఇకపై విభేదాలను విడనాడి మరింత ఉత్సాహంతో పనిచేస్తే సార్వత్రికెన్నికల్లో టిడిపి అధికారంలోనికిరావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేసారు.

# ఎమ్మెల్సీ ఫలితాలపై అంబరాన్నంటిన టిడిపి సంబరాలు

కొయ్యూరు, మార్చి 17, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంతోపాటు మరోరెండుచోట్ల టిడిపి ఆధిపత్యం కనబర్చ డంపై ఆపార్టీశ్రేణుల సంబరాలు అంబరాన్నంటాయి. శుక్రవారం సాయంత్రం మండలకేంద్రానికి చేరుకున్న టిడిపిశ్రేణులు బాణాసంచాకాల్చి, పెద్దఎత్తున నినాదాలుచేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఇదేమాదిరిగా సత్తాచాటుతుందన్నారు. వైసిపిప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారనడానికి ఇది నిదర్శనమని ధీమావ్యక్తంచేసారు. ఈ విజయం ఇచ్చిన ఉత్సాహంతో పార్టీని అధికారంలోనికి తీసుకురావడానికి కృషిచేస్తామని మండల టిడిపినేతలు గొలిసింగిసత్యనారాయణ, తోట దొరబాబు, కొర్రరామమూర్తి, పొటుకూరిసన్యాసిరావు, వై.వరహాలబాబు, లేగులపుష్పలత, బంటు లక్ష్మణ్, వై.రత్నం, కొర్రపుల్లయ్య, ఎల్.శంకర్రావు, అచ్చయ్యనాయుడు, పి.కృష్ణ, సురబోయినచిన్ని, కె.బాలరాజు, వై.రమణ తదితరులు ధీమావ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు.

# త్వరలో మిస్ అండ్ మిస్సెస్ ఉత్తరాంధ్ర-2023 పోటీలు

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



రైతులు...చేనేత కళాకారులకు చేయూతనివ్వాలన్న సంకల్పంతో న్యూహోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిస్ అండ్ మిస్సెస్ ఉత్తరాంధ్ర 2023 పోటీలు త్వరలో నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంచ నాగమల్లేశ్వరి తెలిపారు. ద్వారకా నగర్ పౌర గ్రంధాలయంలో మిస్ అండ్ మిస్సెస్ ఉత్తరాంధ్ర-2023 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన దేశ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ జరిగే ఈపోటీలకు ఆసక్తి ఉన్న ఉత్తరాంధ్ర జిల్లాలోని మహిళలు ఏప్రిల్ 10వ తేదీలోపు వారి వారి పేర్లను 7337097256, 739644404 ఫోన్‌లలో రిజిష్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారికి అడిషన్స్ చేయించుకున్న వారికి ఆడిషన్స్ ఉంటాయని చెప్పారు. కన్స్యూమర్ రైట్స్ కమిషన్ నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్ మాట్లాడుతూ రైతులు చేనేత కార్మికులకు ఆర్థిక సాయం అందించాలన్న ఉద్దేశంతో ఫండ్ రేజింగ్ కోసం న్యూహోప్‌లో ఫౌండేషన్ ద్వారా నాగమల్లేశ్వరి మిస్ అండ్ మిస్సెస్ ఉత్తరాంధ్ర-2023 పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ కమిషన్ రాష్ట్ర అదనపు కార్యదర్శి సురేష్‌నాయుడు, 2022 మిస్సెస్ ఉత్తరాంధ్ర విన్నర్‌కొణతాల భాగ, మిస్ విశాఖ విన్నర్ గౌతమి, ఫౌండేషన్ డైరెక్టర్ సిద్ధు పాల్గొన్నారు.

# అంతర్ వైద్య కళాశాలల పోటీలకు గీతం క్రికెట్ జట్టు

రుషికొండ, మార్చి 17, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ లోని డాక్టర్ వై ఎస్ ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో మార్చి 20వ తేదీ నుంచి 24వ తేదీ వరకు తిరుపతి శ్రీవెంకటేశ్వర మెడికల్ కాలేజ్ లో జరిగే అంతర్ వైద్య కళాశాలల క్రికెట్ పోటీలలో పాల్గొనే గీతం దంత వైద్య కళాశాల జట్టును ఎంపిక చేసినట్లు గీతం దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారామరాజు తెలిపారు.

**గీతం దంత వైద్య కళాశాల జట్టు:**

జట్టు కెప్టెన్ షేక్ ఇషాక్ మదీనా కెప్టెన్‌గా వ్యవహరిస్తారని సభ్యులుగా ఎ భాగ్యకిరణ్, ఎన్ పి సాహు, ఎన్ జొనాథన్ .జి గోపి, కె భరత్‌కుమార్ ఎ దినేష్, పి సాయి వెంకటకృష్ణ, ఎస్ శ్రీసాత్విక్ తిరుమల రెడ్డి రఘురామరెడ్డి, ఎన్ సునీల్, ఎ వరహసాయి శ్రావణ్‌కుమార్, డి వెంకట రఘువర్ధన్ బి రోహిత్, వై వంశీకుమార్, వ్యవహరిస్తారని తెలిపారు. జట్టు మేనేజర్ మరియు కోచ్‌గా డాక్టర్ జయలక్ష్మి వ్యవహరిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు.

# కేంద్రం బిసి జనగణన చేపట్టాలి

## జాతీయ బిసి సంక్షేమ సంఘం నేతల డిమాండ్

జగదాంబ, మార్చి 17, ప్రభాతవార్త



బిసి జనగణన చేపట్టి, జనాభా దామాషా పద్దతిలోబిసిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రప్రభుత్వం చొరవ చూపాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం నేతలు డిమాండ్‌చేసారు. ద్వాకరానగర్‌లోని పౌరగ్రందాలయంలో జరిగినపత్రికా విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు, జాతీయ కన్వీనర్ వై.నాగేశ్వరరావుయాదవ్, రాష్ట్రమహిళా అధ్యక్షురాలునూకానమ్మ, విశాఖ జిల్లా శాఖ అధ్యక్షులు డబ్బీర్‌కుమార్‌స్వామి మాటాల్డఉతూ కేంద్రప్రభుత్వం బిసి జన గణన చేపట్టకుండాజాప్యం చేయడంపై మండిపడ్డారు. దేశానికిస్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్ళు గడుస్తున్నప్పటికి బిసిలకు రిజర్వేషన్ల విషయంలో తగిన న్యాయం జరగలేదని వాపోయారు. ఫలితంగా బిసిలు ఇప్పటికీ సమాజంలో చెప్పుకోదగ్గ స్థాయిలో అభవృద్ధిసాధించలేకపోయారని చెప్పారు. కేంద్రప్రభుత్వ బిసి జన గణనచేపట్టి జనాభా దామాషా పద్దతిలో బిసిలకురిజర్వేషన్లుకల్పించాలని నాయకులు డిమాండ్ చేసారు. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంపై తమ సంఘం ఒత్తిగిడి తెచ్చేందుకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తానని చెప్పారు.ఇటీవలే కేంద్ర సోషల్ జస్టిస్ మంత్రి వీరేంద్రసింగ్‌ను కలిసి బిసల సమస్యల పరిష్కారానికి వినతిపత్రాన్ని అందచేసామన్నారు. తమ సంఘంజాతీయ అధ్యక్షులురాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో బిసల సమ్యల పరిష్కారానికి పనిచేస్తున్నామన్నారు.బిసిలకు తగిననన్ని టిక్కెట్లు కేటాయించని రాజకీయ పార్టీలకు తగినగుణపాఠం చెప్తామని బిసి సంఘం నేతలు వెంగళరావు, నాగేశ్వరరావు, నూకానమ్మ, డబ్బీర్ కుమార్‌స్వామి వాచ్చరించారు. రాబోయే రోజుల్లో బిసిల సమస్యల పరిష్కారానానికి, హక్కుల సాధనకోసం తమ సంఘం రాజీలేని పోరాటం సాగించనుందని తెలిపారు.

# ఇంటర్ ఇంగ్లీషు పరీక్షకు 11 మంది గైర్హాజరు

## చీఫ్ సూపరింటెంట్ ఆర్.విజయ్‌మోహన్‌రావు

రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఎపి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల పరీక్షా కేంద్రంలో శుక్రవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సర ఇంగ్లీషు పరీక్షకు తొమ్మిది మంది, ఒకేషనల్ పరీక్షకు ఇద్దరు గైర్హాజరు అయ్యారని చీఫ్‌సూపరింటెంట్ ఆర్.విజయ్ మోహన్‌రావు తెలిపారు. రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల, అల్లూరి కళాశాల, ఎపిఆర్ బాలికల కళాశాలల నుండి 326 మంది పరీక్ష వ్రాయాల్సి ఉండగా 317 మంది హాజరైనారని అన్నారు. ఒకేషనల్ పరీక్షకు 19 మందికి 17 మంది పరీక్షలను వ్రాసారని చీఫ్ సూపరింటెంట్ అన్నారు.

# మాతా, శిశు మరణాలు నివారణలో ప్రభుత్వం.. అధికారులు విఫలం

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు

రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో మాతా, శిశు మరణాలను అరికట్టడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం అయ్యారని గిరిజన సంఘ రాష్ట్ర అద్యక్షులు లోతా రామారావు శుక్రవారం ఆరోపించారు. శుక్రవారం రాజ వొమ్మంగిలో పాత్రికేయులుతో మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజన్లలో మూడు నెలలు వ్యవధిలో 15 శిశు మరణాలు పైబడి సంభవించాయన్నారు. ఒక్క రాజవొమ్మంగి మండలంలోనే ఆరు శిశు మరణాలు జరిగాయన్నారు. పాడేరు, అరకు ప్రాంతాల్లో శిశు మరణాలు జరిగాయని వెల్లడించారు. కొన్ని చోట్ల మాతృమరణాలు సంబవిస్తున్నాయని ఆరోపించారు. ఇంకా డోలీల్లోనే పిహెచ్‌సిలకు ప్రసవాలకు తీసుకుని వెళ్ళాల్సిన పరిస్థితి నేటికీ కొనసాగుతుందని అన్నారు. పిహెచ్‌సిల్లో చిన్న పిల్లలు, స్త్రీల వైద్యనిపుణులను నియమించడంలేదన్నారు. గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం సక్రమంగా అందక రక్తహీనతకు గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. పిహెచ్‌సిలకు వచ్చిన శిశువు గంటల వ్యవధిలోనే మృత్యువాత పడుతున్నారన్నారు. 108 వాహనాల్లో ప్రసవాలు జరుగుతున్నాయని, ప్రసవ సమయానికి ముందు పిహెచ్‌సికి తీసుకుని రావాలని చెబుతున్న అధికారులు అలా జరగటానికి కారణాలు గుర్తించాలన్నారు. ఇప్పటికైనా మాతా, శిశు మరణాలపై విచారణ చేసి అందుకు బాధ్యులుపై చర్యలు తీసుకోవాలని రామారావు డిమాండ్ చేస్తున్నారు. మాతా, శిశు మరణాల నివారణకు చర్యలు చేపట్టకపోతే ఆందోళన చేపడతామన్నారు.

# అల్లూరి జిల్లాలో బిసి వసతి గృహ సమస్యలు పట్టించుకునేవారు ఎవరూ..

## కాస్మోటిక్స్.. డైట్ బిల్లులు లేవు.. మోనూ. విద్యాప్రమాణాలు తనిఖీలు నిల్

రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లాల విభజనలో అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో నేటికీ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి నియమించలేదు. అనకాపల్లి చెందిన డిబిసికి అల్లూరిజిల్లా డిడి ఇన్‌చార్జిగా కేటాయించారు. అల్లూరిజిల్లాలో ఉన్న బిసి వసతిగృహాల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలను పట్టించుకునే నాధుడే లేరు. బిసి బాలికల వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినులకు కాస్మోటిక్స్ లేవు. భవనాలు పరిస్థితి అంతంత మాత్రమే. అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని నియమించకపోవడం వలన గత ఏడాది సెప్టెంబరు నుండి డైట్ బిల్లులు లేక వార్డెన్లు బయటకు చెప్పుకోలేని బాధతో నానాఇబ్బందులు పడుతున్నారు. కొయ్యూరు, చింతపల్లిలో ఉన్న వసతిగృహాల బిల్లులను నర్సీపట్నం అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి తాత్కాలికంగా చూస్తున్నారు. రంపచోడవరం డివిజన్‌లో గల రాజవొమ్మంగి బిసి బాలురు వసతి గృహం, బాలికల వసతిగృహం, కళాశాల హాస్టల్, రంపచోడవరం, చింతూరు, వి.ఆర్.పురంలో ఉన్న బిసి వసతిగృహాల వైపు కనీసం తొంగిచూసే నాధుడే లేరు. అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసరుని కేటాయించి హాస్టల్స్‌ను ట్యాగ్ చేయాల్సి ఉంది. వెల్ఫేర్ ఆఫీసర్లు జీతాలు, డైట్ బిల్లులను ఎబిసి చేయాల్సి ఉంది. మోనూ అమలు అవుతుందా అని చూసేవారు లేరు. ఈవిషయంపై ఇన్‌చార్జి డిబిసి రాజ్యలక్ష్మిని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు. కనీసం విద్యాప్రమాణాలను పరిశీలించేవారు లేరు. ఇప్పటికైనా ఎబిసిని నియమించేలా చర్యలు తీసుకోవాలని అల్లూరి సీతారామరాజు జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్ తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గ్రామంలో పరిశుభ్రతా వాతావరణం నెలకొల్పాలి

## ఇవోపిఆర్‌డి చంద్రశేఖర్

పాయకరావుపేట రూరల్, మార్చి 17 ప్రభాతవార్త



గ్రామంలో పరిశుభ్ర వాతావరణం నెలకొల్పాలని ఇవోపిఆర్‌డి చంద్రశేఖర్ సచివాలయ సిబ్బందికి సూచించారు. పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామాన్ని చంద్రశేఖర్ శుక్రవారం సందర్శించారు. జలజీవన మిషన్ పనులు అలాగే డ్రైనీజీలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండాలని కార్యదర్శి మూర్తిని ఆదేశించారు. ఇంటిపన్నులు సకాలంలో వసూళ్ళు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెత్తనుండి సంపద తయారుచేసే కేంద్రాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ సోమన్న దొర, గ్రామీణ నీటిసరఫరా శాఖ ఎఈ మనోజ్‌కుమార్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత విద్యార్థిపెడరేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి మోడల్‌టెస్టు ఫలితాలు

నక్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



నక్కపల్లి, ఎస్‌రాయవరం మండలాల్లో భారత విద్యార్థిపెడరేషన్ ఆధ్వర్య ంలో జరిగిన 10వ తరగతి మోడల్‌టెస్టు ఫలితాలు నక్కపల్లి సిఐటియు కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లాఅధ్యక్షులు ఎంరమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో భయం, ఆందోళన పోగొట్టడానికి అలాగే విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలుగులోనికి తీసేందుకుగాను ఈ పదవ తరగతి మోడల్‌టెస్టు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పదవ తరగతి మోడల్‌పరీక్షలో సుమారుగా 17 పాఠశాలల నుంచి 730 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇందులో మొదటిస్థానంలో ఎస్‌నాగసాయి, ప్రవీణ్ (ఆదర్శస్కూల్) రెండవ స్థానం పిబేబి(విశ్వశాంతిహైస్కూల్) మూడవస్థానం జిబిందు (గర్ల్సు హైస్కూల్‌నక్కపల్లి) తదుపరి స్థానాలలో తదితరులు ఉన్నట్లు చెప్పారు. సోమవారం మొదటి 15 బహుమతులు ప్రధానం చేయడం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు జిల్లాఉపాధ్యక్షులు బిబాబ్జి, జిల్లా సహాయకార్యదర్శి ఎంబాలాజీ తదితరులు పాల్గొన్నారు

# 32 కేసుల్లో పట్టుబడిన ఐడి ఐఎంఎల్ ధ్వంసం

పాయకరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త



31కేసులు ఐడి, 1కేసుకు సంబందించి ఐఎంఎల్‌ను అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంటు సూపరింటెండెంటు రవికుమార్ సమక్షంలో ధ్వంసంచేశారు. శుక్రవారం పాయకరావుపేట ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి స్టేషన్‌లో సిఐ తేజో వెంకటకుమార్ నిర్వహించిన పలు సారాకేసులలో పట్టుబడి సీజ్‌చేసిన 6వాహనాలను వేలంవేసే ప్రకియ ఎన్‌ఫోర్సుమెంటు సూఫరింటెండెంటు రవికుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు ఉన్నారు.

# 2024 అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి విజయం ఖాయం

## ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి విజయాలే ఇందుకు నిదర్శనం

పాయకరావుపేట, మార్చి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి బలపరచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు అఖండ మెజార్టీతో గెలుపొం దడంపై పాయకరావుపేటలో టిడిపి శ్రేణులు శుక్రవారం సంభరాలు చేసుకున్నారు. బాణాసంచా సామగ్రీ వెలిగించి టిడిపి విజయం పట్ల హర్షద్వానాలు వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా మండలపార్టీ అధ్యక్షులు పెదిరెడ్డిచిట్టిబాబు మాట్లాడుతూ వైసీపీ పాలనపట్ల ప్రజలు విసిగెత్తిపోయారని ప్రతిఒక్కరూ తెలుగుదేశం పార్టీవైపు చూస్తున్నారనడానికి ఉత్తరాంధ్రా పట్టభద్రుల ఎన్నికల్లో చిరంజీవిరావు విజయం నిదర్శనమని అన్నారు. నిరుద్యోగులను వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీపూర్తిగా మోసం చేసిందని అందుకే వైసీపీకి పట్టభద్రులు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. 2024 ఎన్నికల్లో వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఓడించడం ఖాయమని ఇప్పటినుండే వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు మూటముళ్ళు సర్ధుకుని దార్లువెతుక్కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణశాఖ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, ఆ పార్టీ నాయకులు కంకిపాటివెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, పల్లా విలియంకేరి, జూరెడ్డిప్రసాద్, చిరుకూరి పేర్రాజు, వేములపూడి అప్పారావు, గుల్లా నాగరాజు, రమాకుమారి, కశింకోటసత్తిబాబు, బొందు కాశీవిశ్వనాదం, లెక్కల గోవిందు, బోడపాటిశ్రీను, పెదిరెడ్డిపండు, గారాకృష్ణప్రసాద్, పద్మా, పెంటకోట చిక్కాలశ్రీను, గంపల చినరాజు, మంజులూరి దుర్గాప్రసాద్, ఎంసతీష్, కట్టాశ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మద్యం దుకాణాల్లో తగ్గిన అమ్మకాలు

## ఎక్సైజ్ ఎస్ఐ రామాంజనేయులు

రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాతవార్త



ప్రభుత్వ మద్యం దుకాణాల్లో అమ్మకాలు తగ్గాయని ఎక్సైజ్ ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. అల్లూరి జిల్లా సూపరింటెంట్ ఆదేశాలు ప్రకారం శుక్రవారం రాజవొమ్మంగి, రంపచోడవరంలో మద్యం దుకాణాలను తనిఖీ చేసినట్లు తెలిపారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లలో 18 మద్యం దుకాణాలు ఉన్నాయని వెల్లడించారు. దుకాణాలను తనిఖీలు చేసి ఉన్న నిల్వ, కొత్తగా స్టాక్ తెప్పించడం వంటి విధులను నిర్వహిస్తానని వివరించారు. రాజవొమ్మంగి షాపులో రికార్డులను చూసారు.

# అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

## సిడిపిఓ లండా దేవామణి



రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో శరభవరం అంగన్‌వాడీ కేంద్రం హెల్పరు, సింగంపల్లి గ్రామ గాంధీనగర్ మినీ అంగన్‌వాడీ కేంద్రం వర్కరు పోస్టులకు ఈనెల 24 తేదీ లోపు దరకాస్తులను కార్యాలయానికి అందించాలని రాజవొమ్మంగి సిడిపిఓ లండా దేవామణి తెలియజేస్తున్నారు. అర్హతలు ఇలా ఉన్నాయి. గిరిజన మహిళ, ఆగ్రామ కోడలు అయ్యి ఉండాలన్నారు. ఈఏడాది జూలై ఒకటో తేదీ నాటికి 24సం.పూర్తి అయ్యి 35 సం.లోపు వయస్సు ఉండాలన్నారు. ఎస్టీ కులధ్రువపత్రం, నివాస ధ్రువపత్రం, విద్యార్హత పత్రాలు, ఆదార్, రేషన్‌కార్డులపై గెజిటెడ్ అధికారితో జిరాక్సుకాఫీలపై అటెస్టేషన్ చేయించి రెండు పోటోలు జతపర్చి రెండు సెట్‌ల దరకాస్తులను అందించాలన్నారు. 18 తేదీ నుండి దరకాస్తులు స్వీకరణ జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పనిచేసే వేళల్లో సంప్రదించాలని సిడిపిఓ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అరుణలత, నాగజయలక్ష్మి, అన్నపూర్ణ, అమ్మాజీ, అమ్మిరాజు, యుడిసి సత్యకుమారి, ఎల్‌డిసి దాసరి వీరబాబు, డిఇఓ జెట్టి చక్రవేణి పాల్గొన్నారు.

# 108 వాహనంలో గిరిజన మహిళ ప్రసవం

రాజవొమ్మంగి, మార్చి 17, ప్రభాతవార్త



108 వాహనంలో ఆసుపత్రికి తరలిస్తుండగా గిరిజన మహిళ నాలుగో కాన్పుకు మగ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి గ్రామానికి చెందిన కోసూరి లోవకుమారి (32)సం.శుక్రవారం ఉదయం ప్రసవనొప్పులు రావడంతో 108 వాహనంలో కాకినాడ జిల్లా ఏలేశ్వరం సిహెచ్‌సి తరలిస్తుండగా మార్గమధ్యంలో మగశిశువుకి జన్మనిచ్చింది. ఆశవర్కరు సిహెచ్.కుమారి, టెక్నీషియన్ చింతపల్లి అర్జున్, కొత్తెం బాపూజీ సేవలను అందించారు. తల్లి, బిడ్డను ఏలేశ్వరం సిహెచ్‌సి తరలించామని బాపూజీ అన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

జగదాంబ, మార్చి 17, ప్రభాతవార్త



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని గౌరవ అతిథి 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు, ఎస్ఎస్ఐపి యు స్కూల్ కరస్పాండెంట్ అండ్ డైరెక్టర్ కె.వరలక్ష్మి పేర్కొన్నారు. ఎస్ఎస్ఐపి యుపి స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో గౌరవ అతిథిగా డాక్టర్ కుప్పిలి కీర్తి పట్నాయక్,శ్రీదేవి విజ్ఞాన జ్యోతి పరస్పార్ చారిటబుల్ట్రస్టు డైరెక్టర్లు పాల్గొని విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిరంజీవిరావు గెలుపు పట్టభద్రుల విజయం

## మిన్నంటిన విజయోత్సవ సంబరాలు



జగదాంబ, మార్చి 17, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో శుక్రవారం విడుదలైన ఫలితాల్లో టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపొందడం ఇది ప్రజల విజయమని రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత పేర్కొన్నారు. ఈ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గత నెల రోజులుగా 55వ వార్డులోని పట్టభద్రుల అభ్యర్థులను వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని ఈతలపాక సుజాత అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది ప్రజల విజయం అని పట్టభద్రులు మేధావులు కనుక చిరంజీవిరావును మంచి మనస్సుతో ఆశీర్వదించి గెలిపించారన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద, 55వ వార్డులోను విజయోత్సవ సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా చిరంజీవిరావు గెలుపునకు సహకరించి ఓట్లువేసి గెలిపించిన పట్టభద్రులందరికీ, వార్డు అధ్యక్షుడు గంధ్యాల వీరబాబు, సెక్రటరీ ఎం దేవి, నాయకులు కార్యకర్తలు,ప్రభాతాలో పాల్గొన్నారు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి విజయం పట్ల సంబరాలు

అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయం సాధిస్తున్నందుకు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బుద్ద నాగజగదీశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు స్వీట్లుపంపిణిచేసి బాణాసంచా వెలిగించి కేరింతలతో ఆనందోత్సవాల్లో పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగజగదీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్రెడ్డి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ వైసిపి పార్టీ నాయకులు తెలుగుదేశంపార్టీ పని అయిపోయిందని బంగాళాఖాతంలో కలిపేసామని ప్రగల్భాలు పలికిన వారందరికి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రులు బుద్ధిచెప్పే విధంగా తీర్పునిచ్చారని నాగజగదీష్ ఘాటుగా వైసిపి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. డివిజన్తో కూడా నిరుద్యోగులకు ఆశలు కల్పించి వైసిపి ప్రభుత్వం వస్తే 2 లక్షల 30,000 ఉద్యోగాలు యువతకు ఇస్తామని మోసం చేసిన విషయాన్ని గ్రహించిన పట్టభద్రులు ఈ ఎన్నికల్లో వైసిపికి చెంప దెబ్బకొట్టారని ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతాల నిధులు గురించి గానీ, విశాకకు పెట్రోలియం యూనివర్సిటీ, విజయగరం జిల్లా గిరిజన యూనివర్సిటీ, పోలవరం ఎడమ కాలువ, సృజల స్రవంతి ప్రాజెక్టుకు విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ ఆత్మహత్యలు, మానభంగాలు, దొంగతనాలు, దోపిడీలు పెరిగిపోయిన విషయాన్ని ఓటర్లుగ్రహించి పట్టభద్రులైన విద్యావంతులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, యువతీ యువకులు సరైన నిర్ణయం తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వానికి బుద్ధిచెప్పారని అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించిన ఓటరుమహాశయులందరికి కృతజ్ఞతా భినందనలు నాగజగదీష్ తెలియచేసారు. సురేష్ సతీష్ డాక్టర్ నారాయణరావు మాదంశెట్టిపూలబాబుబోడు వెంకటరావు కుప్పిలి జగన్మోహన్ కోటిని రామకృష్ణకోటి రాంబాబు, తలారి లక్ష్మీప్రసాద్ దొడ్డి జగదీష్ బొడ్డేడ మురళీ మల్లగణేష్, దూలం ప్రసాద్ సిమ్మేట్ రామకృష్ణ, టెల్లాన్ శ్రీనివాసరావు, వానపల్లి కోటేశ్వరరావు, ఎమ్మెల్యే రమణ బర్నికారుల శ్రీనివాసరావు, విల్లూరి రమణబాబు, బుద్ద భువనేశ్వరినాదముని ఫనింద్ర, మల్లశివన్నారాయణ, బుద్ద విశ్వనాథం, పెంటకోట వరప్రసాద్, పీలా శ్యాము, సూరిశెట్టి బల్లమ్మ, కర్రి మల్లేశ్వరరావు, కర్మిశెట్టి నర్సింగరావు, మురళీ, పోలిమేరనాయుడు, పెంటకోట శివరామ విల్లూరిసత్తిబాబు, కొణతాల బాల ఎలమంచిలి బంగారురాజు, వానపల్లి త్రినాథ్, బండి అప్పారావు, మారిశెట్టి శంకర్రావు తిప్పన అప్పారావు జరగడం శాంతారావు, తెలపోలు గోవిందరావు, సింగంపల్లి ప్రసాదరావు, ఎదురిని నూక అప్పారావు, సాలాబ్మధు,కొయ్యి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నూకంబిక అమ్మవారి ఘటాలు ఊరేగింపు

అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త



అనకాపల్లి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నూకాంబికా అమ్మవారి కొత్త అమావాస్య జాతర మహోత్సవంలో భాగంగా శ్రీ నూకాంబిక అమ్మవారి మాలధారుల సేవ సంఘం అధ్యక్షుడు పోలిమేర శ్రీను ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా అమ్మవారి ఉత్సవ మూర్తులను 108ఘటాలతో భారీ ఊరేగింపు జరిగింది. పట్టణ పురి వీధుల గుండా ఊరేగింపు ప్రయాణించి తిరిగి ఆలయానికి చేరుకుంటుంది ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. రథంలో అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అలంకారం చేసి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జిల్లా ఖోఖో సంఘం అధ్యక్షులు దాడి జయవీర్ రథోత్సవం ప్రారంభించారు ఈ ఊరేగింపులో వివిధ రకాల నేలవేషాలతో అత్యంత ఘనంగా జరిగింది. ఈ ఊరేగింపులో 20వేల వేషాలు, పలు సంస్థ కార్యకులు తెలంగాణ కళాకారుల ఇచ్చే పొట్టి పోతురాజు విన్యాసాలు కేరళ కళాకారులు వచ్చే వైయిద్యాలు, రాజమండ్రి కళాకారులు ఇచ్చే అమ్మవారి వేషాలు, విజయనగరం కళాకారులచే పులి వేషాలు, విజయనగరం కళాకారుల పులి వేషాలు, కోలాటలు చెడతలు, తొప్పుడు గుళ్ళు, పేకేరేసే కళాకారులచే గారడి, ఒడిశా కళాకారులచే బలంగిర్ బాజా, మాల దరించిన భక్తులు శులాలు, ఘటాలు, ఊరేగింపు కార్యక్రమంలో జిల్లా దేవాదాయ శాఖ అధికారి బుద్ద మహాలక్ష్మీ నగేష్, తరం పట్టు కనకమ్మ వమ్మవారి ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్ పీలా లక్ష్మీ సౌజన్యరాంబాబు, సూరిశెట్టి హృదయ్, కొలపర్తి శ్రీను, మళ్ల గణేష్, అక్షయ్‌రాజు, పవన్, కృపా సాగర్, కొండ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి : లావణ్య



గాజువాక, మార్చి 17, ప్రభాతవార్త

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 25లక్షల మంది రజకులని ఎస్సీ జాబితాలో చేర్చాలని, అందుకు ముందుగా రజకుల సిద్ధితిగతులపై అధ్యయన కమిటీ వేసి వేగంగా అధ్యయన కమిటీ రిపోర్ట్ వచ్చే విధముగా చర్యలు తీసుకోవాలని 58వ వార్డు కార్పొరేటర్ గులవిందల లావణ్య కోరారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెటర్‌కు పంపించే విధముగా ప్రభుత్వం చర్యలు తీసుకొను విధముగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఒప్పించాలని నిన్న జరిగిన రాష్ట్ర బీసీ సమావేశం నందు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణకి మొమోరాండం అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రజకులు ఆర్థికంగా, సామాజిక, రాజకీయంగా అభివృద్ధి చెందుటకు హక్కులు సాధించుకొనుటకు చట్టసభలలో అవకాశం కల్పించాలని, రజక వృత్తిదారులకు 45 దాటిన వారికి పెన్షన్స్ సదుపాయం కల్పించాలని కోరారు.

# ఫిట్నెస్ హబ్ జిమ్ ప్రారంభించిన కెఎన్ఆర్


గాజువాక, మార్చి17, ప్రభాతవార్త



గాజువాక బీసీ రోడ్‌లో ఫిట్నెస్ హబ్ నూతన జిమ్‌ని బిజెపి గాజువాక అసెంబ్లీ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఒక విభాగాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ రోజు కనీసం గంటసేపు ఇటువంటి జిమ్‌లో వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా, చురుగ్గా, ఫిట్‌గా ఉంటామని అన్నారు. అధునాతన పరికరాలతో స్టీంబాత్ వంటి సౌకర్యాలతో సెంట్రల్ ఏసీ జిమ్ ప్రారంభించిన నిర్వాహకులకు అభినందించారు. కార్యక్రమంలో నాయకులు ఢిల్లీ రావు, రాజశేఖర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మంచి నిద్రకు ఈ చిట్కాలు మీ కోసం

## అంతర్జాతీయ నిద్ర దినోత్సవం



గాజువాక, మార్చి17, ప్రభాతవార్త

ప్రతీ సంవత్సరం మార్చి 3వ శుక్రవారం రోజున అంతర్జాతీయ నిద్ర దినోత్సవాన్ని నిర్వహి స్తారు. ఈ సందర్భంగా నిద్ర యొక్క ప్రాముఖ్యత, నిద్రకు సంభందించిన జబ్బులు గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇప్పుడు నిద్ర గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం. ఒక మనిషి తన సగటు జీవితం కాలంలో సుమారు 26సంవత్సరాలు నిద్రలోకి జారుకోవడానికి సరిపోతాయి. కాబట్టి నిద్ర మన జీవితంలో ఒక ముఖ్య భాగం. నిద్ర అనేక ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. నిద్రలేమి వల్ల ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంది. నిద్రలేమి వల్ల హైబీపీ, గుండె సమస్యలు, షుగర్, ఊబకాయం, పక్షవాతం, మానసిక సమస్యలు వంటి అనే ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంది. సుమారు 45శాతం మంది ప్రపంచ జనాభాకు నిద్రకు సంభందించిన సమస్యలతో బాధపడుతున్నారని అంచనా. కానీ వీరిలో అవగాహన లేకపోవడం వల్ల మూడవ వంతు బాధితుల మాత్రమే డాక్టర్లను సంప్రదిస్తున్నారు. నిద్రకు సంభందించిన జబ్బులలో స్లిప్ ఆప్నియా అనేది చాలా ముఖ్యమైన సమస్య. స్లీప్ ఆప్నియా ఉన్న వారికి ప్రధానంగా గురక, నిద్రలో ఊపిరి ఆగి మెలుకువ రావడం, పగలు అతి నిద్ర, నీరసం, తలనొప్పి వంటి లక్షణాలు కనబరుస్తారు. పాలీసోమ్నోగ్రఫీ(నిద్రపరిక్ష) ద్వారా ఈ సమస్యను గుర్తించవచ్చు. సీపీఏపీ థెరపీ, బరువు తగ్గడం, కొన్ని రకాల శస్త్రచికిత్సల ద్వారా ఈ జబ్బుకు చికిత్స చేయవచ్చు.

కిమ్స్ ఐకాన్ కన్సల్టెంట్ పల్మోనాలజిస్ట్ డాక్టర్ ఫణీంద్ర చెప్పిన 10సూత్రాలను పరిశీలిద్దాం.

**మంచి నిద్రకు పది సూత్రాలుః**

1)ప్రతీ రోజు నిద్రకు ఇకటే సమయాన్ని కేటాయించారు. ప్రతీ రోజు ఒకటే సమయానికి నిద్రపోవాలి అలాగే ఒకే సమయానికి నిద్రలేవడం ఆరోగ్యానికి మంచింది.

2)రాత్రి పూట తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. అలాగే రాత్రిపూట ఆలస్యం చేయకుండా త్వరగా భోజనం చేయాలి.

3)కాఫీ, టీ ఎక్కువుగా త్రాగడం, పొగాకు నమలడం, సిగరేట్ బీడీలు త్రాగడం, ఆల్కహాల్ తీసుకోవడం వంటి అలవాట్లు నిద్రలేమి నిద్రకు సంభందించిన జబ్బులను కలిగిస్తాయి. ఈ అలవాట్లు మానుకోవాలి.

4)మొబైల్ ఫోన్, కంప్యూటర్, టీవీల నుండి వచ్చే బ్లూ లైట్ను కనీసం నిద్ర సమయానికి రెండు గంటల ముందు నుండి దూరంగా ఉండాలి.

5)క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర సమయానికి, నాణ్యత పెరుగుతాయి. అలగని రాత్రి పూట అతిగా వ్యాయామం, జిమ్ చేయడం మంచిదికాదు.

6)రాత్రి నిద్రపోయే ముందు తేలికపాటి నడక, ధ్యానం చేయడం, సంగీతం వినడం మంచిది.

7)పగటిపూట నిద్రపోయే అలవాటు ఉంటే 45నిమిషాలు మించకుండా చూసుకోవాలి.

8)బెడ్రూం వాతావరణం నిశబ్దంగా, వీలైనంత చీకటిగా సరైన టెంపరేచర్లో తాజా గాలి వచ్చేలా ఉండాలి.

9)మానసిక ఆందోళనను కలిగించే విషయాలు రాత్రిపూట నిద్ర సమయంలో చర్చించడం మంచిది కాదు.

10)నిద్రలేమి గురక సమయాల్లో ఆయాసం వంటి నిద్రకు సంభందించిన సమస్యలు ఉంటే వెంటనే పల్మోనాలజిస్ట్ లేదా స్లీప్ స్పెషలిస్టుని కలిసి చికిత్స చేయించుకోవాలి.

# ఆంధ్రా ఊటీ లంబసింగి మంచు అందాలు అద్భుతం

## - చెరువులవేలంకు పర్యాటకుల తాకిడి

## - పాలసముద్రం తిలకించడానికి రాష్ట్రాల నుంచి తరలివస్తున్న పర్యాటకులు

## - ప్రకృతి సమతూల్యంతో లంబసింగికి ప్రత్యేక ఖ్యాతి : ఆంధ్రా కాశ్మీర్‌పై ప్రభాతవార్త ప్రత్యేక కధనం

పాడేరు, ప్రభాతవార్త



ఆంధ్రా కాశ్మీర్‌గా ఖ్యాతి చెందిన లంబసింగికి పర్యాటకులు తాకిడి విపరీతంగా పెరిగిపోతూ ఉంది. శని, ఆదివారాల్లో అయితే వీకెండ్ టైం కావడంతో తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, సరిహద్దు రాష్ట్రాల్లో ఉన్న ఒడిశా, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి లంబసింగి అందాలను తిలకించడానికి వందలాదిగా తరలివస్తూ ఉన్నారు. విశాఖపట్నం నుంచి నర్సీపట్నం మీదుగా సుమారు 135 కిలో మీటర్లు దూరంలో లంబసింగి ఉంటుంది. ఈ ప్రయాణంలో సుమారు 35 కిలో మీటర్లు వరకూ ఘాట్ రోడ్డు ఉంటుంది. లంబసింగి తిలకించడానికి వచ్చే పర్యాటకులకు ఘాట్ రోడ్డు ప్రయాణం వింత అనుభూతిని ఇస్తోంది. వంపులు తిరిగే ఘాటఖ్ మధ్యలో ఉన్న కొండలు ఎత్తైన పర్వతాలు కనువిందు చేస్తూ అందరినీ ప్రకృతి అందాలు ఆహ్వానం పలుకుతుంటాయి. ఘాట్ రోడ్డు ప్రయాణం ఎంతో ఆహ్లాదకంగా ఉంటూ వస్తూ లంబసింగి వచ్చేసరికి ఒక్కసారిగా కాశ్మీర్ కొండల్లో వచ్చేసామా అంటూ మంచు దర్శనం ఇస్తోంది. లంబసింగి ఆంధ్రా కాశ్మీర్‌గా పేరు తెచ్చుకుంది. లంబసింగి ప్రయాణం పర్యాటకులకు వింత అనుభూతిని ఇవ్వడమే కాకుండా మనస్సులను కట్టిపడేస్తుందంటే నమ్మండి. లంబసింగి వచ్చిందటే కాశ్మీర్‌ను తలదన్నేలా చలి వేస్తూ మంచు కురుస్తూ స్వాగతం పలికే మంచు అందాలు వర్ణణాతీతం. కొత్తగా పెళ్లయిన జంటలు.. ప్రేమ జంటలు లంబసింగి అందాలు తిలకిస్తూ ఎంజాయ్ చేయడానికి వచ్చివెళుతుంటారు. హనీమూన్ వెళ్లాలంటే ఊటీ, కొడైకెనాల్ ఇతర పర్యాటక ప్రదేశాలు వెళ్లే వారికి అంబసింగి అందాలు విడిది బాగుంటుందని ఈ ప్రాంతాన్నే ఎన్నుకుంటున్నారంటే లంబసింగి అందర్నీ ఎంత ఆకర్షించిందో అర్థం చేసుకోవచ్చు. శీతాకాలంలో ప్రతీరోజూ కురుస్తున్న మంచు అందాల నుంచి ఆకాశం నుంచి వచ్చే సూర్య కిరణాలు చూపరులను కట్టిపడేస్తున్నాయి. విశాఖ సముద్ర మట్టానికి 3,600 కిలోమీటర్లు ఎత్తులో లంబసింగి ఉంటుంది. రెండు చిన్న కొండల మధ్య ఉండే లంబసింగి గిరిజన గ్రామంలో ఈ కొండ కొండలు మధ్య నుంచి వచ్చే చల్లటి గాలులు వలన ఆ ప్రాంతంలో మేఘాలను ఉండకుండా చేస్తాయి. దీంతో ఆ ప్రదేశం అంతా చల్లటి వాతావరణంగా మారిపోతూ ఉంటుంది. లంబసింగి ప్రాంతంలో గుపంపులగా ఉంటే చెట్ల వలన తేమ ఎక్కువుగా ఉండటంతో ప్రకృతి సమతూల్యత ఉంటుందని శాస్త్రవేత్తలు అభిప్రాయం. ప్రకృతి సమతూల్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో చల్లగా అతిచల్లగా వాతావరణం ఉంటుందని చెబుతారు. సైబీరిన్స్ వేవ్స్ ప్రభావం ఎక్కువగా ఉండటంతో దీనివలన వచ్చే గాలులు ఎక్కువ చలిగా ఉంటాయని సై ంటిస్టులు చెబుతుంటారు. ఈ ప్రదేశానికి వెళ్లి చూస్తే వింత వాతావరణం దర్శనం ఇస్తుంటుంది. లంబసింగికి ఇంత ప్రకృతి అహ్లాధకరమైన వాతావరణం రావడానికి ప్రకృతి సమతూల్యత వలనే సాధ్యం అయింది.

చెరువులవేలం: లంబసింగికి మూడు కిలో మీటర్లు దూరంలో చెరువుల వేలం గ్రామం ఉంది. ఆ గ్రామం కొండపైకి ఎక్కితే అద్భుత అందాలు జియోగ్రాఫీ చానల్‌లో లేదా డిస్కవరీ చానల్స్‌లో చూసే విధంగా సాక్షాత్తు మన కల్లముందే కనిపించడం వింత అనుభూతికి గురౌతారు. గ్రాఫిక్స్ చేసినట్టుగా పాలసముద్రం అక్కడ సాక్షాత్కరించబడతాయి. మంచుమేగాలు తాకుతున్నట్టుగా కనిపించే చెరువులవేలం పర్యాటకులకు మరింత అనుభూతినిస్తుంది. ఈ చెరువుల వేలం గ్రామంలో కనిపించే పాలసముద్రం అందాల దృశ్యాలను తిలకించడానికి పర్యాటకులు ఆ గ్రామానికి ఉదయం మూడు, నాలుగు ఒటలకే అక్కడకు చేరుకుంటారు. మంచు అందాలు పాలసముద్రం దృశ్యాలను ఆస్వాదించడానికి పర్యాటకులు బారులు తీరుతుంటారు. చెరువుల వేలం పాలసముద్రం చూడటానికి వచ్చె పర్యాటకులకు స్థానికంగా కొన్ని రీసార్ట్స్, హోటళ్లు ఉన్నా అవి చాలకపోవడంతో గుడారాలను సైతం అద్దెకు అందుబాటులో ఉంచుతుంటారు. మంచు మేఘాలు తాకుతున్నట్టుగా కనిపించే చెరువులవేలం పర్యాటకులను మరింతగా ఆకర్షిస్తుంది. కనుచూపు మేరలో కమ్ముకొని ఉన్న మంచు మేఘాలు మరింతగా పర్యాటకులను ఆకర్షిస్తున్నాయి. అంబసింగికి ఆరు కిలో మీటర్లు దూరంలో తాజంగి ఉంది. ఈ రిజర్వాయర్ చూడటానికి అంబసింగి వచ్చే పర్యాటకులు ఇక్కడకు ఖచ్చితంగా వచ్చి వెళతారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా జిప్‌వే పర్యాటక శాఖ ఏర్పాటు చేసింది. రిజర్వాయర్ ఒక చివరి నుంచి మరొక చివరి వరకూ జిప్ వే ఏర్పాటు చేయడంతో పర్యాటకులు జిప్‌వేలో పర్యాటకులు గాల్లో తేలుతూ సెల్ఫీలు తీసుకుంటూ గాల్లో విహారించేలా వింత అనుభూతిని పర్యాటక శాఖ ఇక్కడ ఏర్పాటు చేసింది.పర్యాటకులకు చెరువుల వేలంతో పాటు రిజర్వాయర్‌పై జిప్‌వే అదనపు అనుభూతిని ఇస్తుంది. అంతేకాకుండా పర్యాటకులను ఆకర్షించే విధంగా థింసా నృత్యాలు కూడా ఏర్పాటు చేస్తూ పర్యాటకులు ఎంజాయ్ చేసేలా అన్ని ఏర్పాట్లు ఇక్కడ ఉంటాయి. లంబసింగి గ్రామంలో వేసివిలో కూడా 20 డిగ్రీలు ఉష్ణోగ్రత దాటదంటే ఎంత శీతలంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. లంబసింగి గ్రామాన్ని గతంలో అక్కడ స్థానికులు కొర్రబయలు గ్రామంగా కూడా పిలుస్తుంటారు. కొర్రబయలు పేరుతో పిలవడానికి ఒక దొంగకథ కూడా ఇక్కడ ప్రచారంలో ఉండేదని అంటుంటారు. శీతాకాలంలో అంటే ఈ సీజన్‌లో జీరో ఉష్ణోగ్రత కూడా నమోదు అయిన సందర్భాలు ఉన్నాయి.

# 66వ వార్డులో ఉరుసు వార్షికోత్సవం

విశాఖపట్నం, మార్చి 17 ప్రభాతవార్త

66వ వార్డులో హాజరత్ బాబా సయ్యద్ మధీన షా ఔలియ(ర) 66వ(ఉరుసు)వార్షికోత్సవ సందర్భంగా బీసీ రోడ్డు కూడలిలో గల దర్గాలో ముస్లిం పెద్దల పిలుపుమేరకు ప్రత్యేక ఆహ్వానితులుగా గాజువాక వైస్సార్సీపీ ఇన్‌చార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన గత 66 సం.గా ఎంతో గొప్పగా చేస్తున్న కమిటీ పెద్దలకు, యువతకు, మైనార్టీ సోదరలకు శుభాకాంక్షలు తెలిపారు. 66వ వార్డు కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్, రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ ఎస్ఎండి గౌస్, ముస్లిం పెద్దలు దుబాయ్ బాషా, నన్న, నసిర్, సాహిద్, బాషా, సమీర్, పర్వేజ్, కమిటీ పెద్దలు పాల్గొన్నారు.

# గేట్ ప్రవేశ పరీక్షలో అదరగొట్టిన రాజాం విద్యార్థులు





## ధర్మశ్రీతో సహా పలువురు అభినందన

చోడవరం, మార్చి 17 ప్రభాతవార్త

ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన గేట్ ప్రవేశ పరీక్షలు అనకాపల్లి జిల్లా చోడవరం నియోజవర్గం బుచ్చయ్యపేట మండలం రాజాం గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థులు అదరగొట్టే ర్యాంకులను జాతీయ స్థాయిలో సాధించారు. లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలు హాజరవుగా మారుమూలనున్న రాజ్యం గ్రామానికి చెందిన విద్యార్థులు సత్తా చాటడంతో ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీతో సహా పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. ఇది వారి పట్టుదలకు కృషికి నిదర్శనం అంటూ కొనియాడారు. వివరాలు పరిశీలిస్తే బుచ్చయ్యపేట మండలం రాజం గ్రామా నికి చెందిన న్యాయవాది గోగుల ఓం వరప్రసాద్ కుమారులు వీరిరువురు. వీరిలో పెద్ద కుమారుడైన డేవిడ్ తరుణ్‌కు 76వ ర్యాంకు, ద్వితీయ కుమారుడు జస్వంత్ 352వ ర్యాంకు సాధించారు. వీరు ఐఐటీలో నేరుగా చేరీ ఎంటెక్ చేసేందుకు వీలు కలిగింది. గేట్ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన ఈ విద్యార్థులు మిగిలిన విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు. వీరు రాజాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదో తరగతిలో పదికి పది రాంక్ సాధించి నూజివీడులో ఒకరు, శ్రీకాకుళం మరొకరు బీటెక్ చదివారు. వీరి ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం 2016-2017 సంవత్సరంలో ప్రతిభ అవార్డులు కూడా అందజేసింది. ఈ గేట్ ప్రవేశ పరీక్షలకు దేశవ్యాప్తంగా మొత్తం ఎనిమిది లక్షల మంది విద్యార్థులు హాజరవుగా కేవలం 500 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో రాజాం విద్యార్థులు ఇద్దరు ఉండడం ఉమ్మడి విశాఖ జిల్లాకే గర్వకారణంగా చెప్పుకోవచ్చు. తన బిడ్డలు గేటు ప్రవేశపరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించడం పట్ల తండ్రి వరప్రసాద్ ఆనంద్ వ్యక్తం చేస్తూ అభినందించారు. విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు అసెంబ్లీ నుంచి ఫోన్ చేసి విద్యార్థులు అభినందిస్తూ అనకాపల్లి జిల్లా కే తలమానికంగా నిలిచారని చెప్పారు. అలాగే హైకోర్టు మాజీ రిజిస్ట్రార్ పోతల ముత్యాల నాయుడు, రాష్ట్ర ప్రభుత్వ అటవీ శాఖ సలహాదారుడు ఆకుల కిషన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు ఈర్ల శ్రీరామ్మూర్తి తదితరులు కూడా విద్యార్థులను అభినందించారు. ఈ విద్యార్థులు చోడవరం నియోజక వర్గానికి తలమానికంగా నిలిచారని కొనియాడుతూ వారిని ప్రోత్సహించిన తండ్రి వరప్రసాద్‌ను అభినందించారు.

# పెద్దేరు జలాశయానికి మహర్దశ

## జలాశయం ఆధునీకరణకు 84 కోట్ల మంజూరు -బూడి కృషితో 20 వేల ఎకరాలకు సాగునీరు -హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

మాడుగుల మార్చి 17 ప్రభాతవార్త



ఆయకట్టు రైతులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పెద్దేరు జలాశయం ఆధునీకరణకు కుడికాలువ నిర్మాణానికి ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. మాడుగుల చోడవరం నియోజవర్గ పరిధిలో గల మాడుగుల బుచ్చయ్యపేట రావికమతం మండలాల్లో గల సుమారు 20 వేల ఎకరాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందగలదు. దీంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తన తండ్రి ఆశయ సాధనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేసిన కృషితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్దేరు జలాధునీకరణ పనులకు రూ.84.40 కోట్లు మంజూరు చేసినట్టు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిధులకు పరిపాలన పరమైన ఆమోదం లభించినట్టు ముత్యాల నాయుడు ఇక్కడ విలేకరులకు తెలిపారు. దీంతో ఈ జలాశయాన్ని నమ్ముకుని ఉన్న 19969 ఎకరాల మెట్ట భూమి సాగులోకి రానుంది. ఈ నిధులతో రాచకట్టు, ఆర్ఎంసికి 38.2 కిలో మీటర్ల మేర సిమెంట్ లైనింగ్ పనులు చేపడతారు. మరోపక్క జలాశయ ఆధునీకరణ కూడా చేపడతారు. దీంతో ఇకనుంచి రెండు పంటలు కూడా పండుతాయన్న ఆశాభవాన్ని రైతులు వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ జలాశయానికి 1988లో అప్పటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి రావికమతం మండలం గణితం వద్ద రాచకట్టు పేరుతో శంకుస్థాపన చేశారు. తదుపరి పనులు ముందుకు సాగలేదు. అనంతరం ప్రభుత్వంలో ఈ జలాశయానికి మోక్షం లభించినప్పటికీ అప్పట్లో కూడా నిధులు కొరత ఎదురైంది. తదనంతరం 2006లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఈ జలాశయాన్ని జాతికి అంకితం చేశారు. అయితే అప్పటికే ఆర్ఎంసి పనులు చేపట్టకపోవడంతో రైతులు అభ్యర్థన మేరకు వెంటనే పండ్లు ప్రారంభించాలని ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి అప్పట్లోనే అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. అయినప్పటికీ నాటి నుంచి నేటి వరకు ఆ పనులు పెండింగ్ ఉండడంతో ఆయ కట్టు రైతాంగం ఇబ్బంది పడుతూ వచ్చింది. సరైన సాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేప థ్యంలో పాదయాత్రకు వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుకు ఆయకట్టు రైతులు చేసిన చేసుకున్న విజ్ఞప్తికి కృషిచేసిన ముత్యాల నాయుడు ముఖ్య మంత్రిని ఒప్పించి ఎలాగైనా సరే పెద్దేరు మిగిలి పనులు పూర్తి చేయాలని పట్టు పట్టడంతో ఎట్టగాలకు నిధులు మంజూరుకు వీలు కలిగింది. శివారు భూమికి సైతం సాగునీరు అందాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్షకు అనుగుణంగా పెద్దేరు జలాశయంకి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# పంచాయితీ రికార్డులు పరిశీలన, పిఓపిఆర్డీ వెంకట్‌నారాయణ



నక్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త

వార్షిక తనిఖీల్లో భాగంగా మండలంలోని బోదిగల్లం పంచాయితీ రికార్డులను మండల పంచాయితీ రాజ్ గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి (ఈఓపిఆర్డి) వెంకట నారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పంచాయితీలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి పనులను గాను ఇప్పటి వరకు చేసిన ఖర్చులు, ఇతరాత్రా వనరుల ద్వారా పంచాయితీకి లభించిన ఆదాయాలు తదితర వాటికి సంబంధించి రికార్డుల నిర్వహణ తీరు తెన్నులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్డి వెంకట నారాయణ మాట్లాడుతూ సకాలంలో ఇంటి పన్నులు వసూళ్ల ప్రక్రియ పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఇంటి పనుల వసూళ్లు సహా అభివృద్ధి పనులు జరుగుతున్న తీరుతెన్నుల గురించి పంచాయితీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు. సచివాలయంలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా పారిశుద్ధ్యం, దోమల నివారణ చర్యలు తాగునీటి సరఫరా, మంచినీటి బావుల్లో కోరినేషన్ తదితర కీలక అంశాల గురించి ఈఓపిఆర్డి వెంకట నారాయణ సచివాలయ సిబ్బందితో చర్చించిన మీదట తగు సూచనలు సలహాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ ఫాతిమున్నీసా బేగం, కార్యదర్శి శంసునీ బేగం, సచివాలయ సంక్షేమ, సాంకేతిక సిబ్బంది, గ్రామ వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# కేజీహెచ్‌లో జనన, మరణ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పరిశీలన

పీఎం పాలెం, మార్చి 17 ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆధ్వర్యంలో బాలకిరణ్, జిల్లా పర్యవేక్షణ, కెజిహెచ్ ఆసుపత్రిలో జరుగు జనన మరణాల రిజిస్ట్రేషన్ సిస్టమ్, శిశు ఆధార్ రిజిస్ట్రేషన్‌ను పర్యవేక్షించి సంతృప్తి చెంది అభినందనలు తెలిపారు. ఢిల్లీ నుంచి రాష్ట్రానికి వచ్చిన డైరెక్టర్ బాలకిరణ్, కెజిహెచ్‌లోని జనన మరణాలు, శిశు ఆధార్, రిజిస్ట్రేషన్ చేయడంపై సంతృప్తి చెందారు. జిల్లాను అభినందించారు. ఈ కార్యక్రమంలో డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఉమావతి, ఎస్.ఓ.మురళి, నాగభూషణం పాల్గొన్నారు.



## నాలుగో రోజు కొనసాగిన డ్రైనేజీ కాలువ పూడికతీత పనులు



యలమంచిలి, మార్చి 17 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న ప్రధాన డ్రైనేజీ కాలువ పూడికతీత పనులను శుక్రవారం నాలుగో రోజు కూడా కొనసాగించారు. ఈ పూడిక తీత పనులు ఎప్పుడు రోడ్డుకి ఒక సైడు మాత్రమే తీస్తున్నారని రెండోవైపు ఎప్పుడూ పూడికతీత తీయకపోగా అటువైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. చిరు వ్యాపారులు. బర్మా గాంధీజీ కుల వాణిజ్య సముదాయం ఉన్నటువంటి డ్రైనేజీ కాలువ వైపునే పూడికతీత పనులు చేపడుతుండడంతో వ్యాపారులంతా రెండు మూడు రోజులపాటు వ్యాపారాలు లేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ధనికులు స్థితిమంతులు ఉన్న మరో సైడు డ్రైనేజీ కాలువ వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడం అటువైపు వ్యాపారాలు దెబ్బ తినకూడదని ఆలోచనతో వ్యవహరిస్తున్నారనే విమర్శలు తీవ్రంగా వ్యక్తమవుతున్నాయి. మున్సిపాలిటీలో అధికారులు నిష్పక్షపాతంగా రోడ్డుకు రెండువైపులా ఉన్న డ్రైనేజీ కాలువలో పూడిక తీసే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణంలోని ప్రజలు కోరుతున్నారు. మునిసిపాలిటీ అధికారులకు గుర్తు వచ్చినప్పుడే పూడికతీత పనులను చేపడుతున్నారని ఈ పూజ పనులు ప్రతి మూడు నెలలకు కనీసం ఒకసారైనా పూడికతీత పనులను చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ప్రధానంగా వర్షాకాలంలో మెయిన్ రోడ్డు మొత్తం జలాశయంతో నిండి ఉంటుందని ఇదే పూడికి తీత క్రమంగా తీసినచో కాలవలు నీటి ప్రభావంతో ఉంటాయని దీంతో వర్షాకాలంలో మెయిన్ రోడ్డు మీద నీరు నిల్వ ఉండకుండా ఉంటుందని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. రోడ్డుకి ఇరువైపులా ఉన్న ప్రధాన కాలువ పూడికతీత పనులను చేపట్టాలని ఒక సైడు మాత్రమే తీసి రెండో సైడ్ తీయకుండా ఉండరాదని రెండు వైపులా తీయాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## మొరాయిస్తున్న ఏటీఎం సేవలు.. వినియోగదారుల ఇక్కట్లు

ఆనందపురం, మార్చి 17, ప్రభాతవార్త

మండలంలో ఆనందపురం గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం సేవలు ఖాతాదారులకు అందక పలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ బ్యాంకుకు వ్యాపారస్తులు, డ్వాక్రా మహి ళలు, రైతులు నిత్యం అధిక సంఖ్యలో వస్తూ పోతుంటారు. బ్యాంకుల్లో నగదు డ్రా చేసుకోవాలంటే గంటల తరబడి లైన్లో ఉండవలసిన పరిస్థితి నెలకుంది. దీంతో వినియోగదారులకు సమయం వృధా అవుతుంది. ఉన్న ఏటీఎం మెషిన్‌లో నిత్యం నగదు కొరత వలన బ్యాంకుల్లో గంటల తరబడి నిలబడవలసి వస్తుందని ఈ విషయమై అనేకసార్లు బ్రాంచ్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోతుందని వినియోగదారులు వాపోతున్నారు. ఇకనైనా బ్యాంక్ వారు ఏటీఎంలో తగినంత నగదు నిల్వ ఉంచి, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వినియోగదారులు కోరుతున్నారు.

### ఎమ్మెల్సీగా టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయంపై

## అమ్మవారి ఆలయంలో టిడిపి సీనియర్లు ప్రత్యేక పూజలు

పాడేరు, మార్చి17,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు అత్యధిక మెజారిటీతో గెలుపొందటంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పాడేరు శ్రీమోద కొండమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఎమ్మెల్సీగా చిరంజీవి రావు గెలుపు రాష్ట్రంలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయకేతనం ఎగురవేయనుందని దీనికి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలేనని బొర్రా నాగరాజు అన్నారు. ఎమ్మెల్సీగా గెలుపొందిన చిరంజీవిరావుకు అభినందనలు తెలియజేస్తూ టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావు విజయానికి పట్టభద్రులందరు ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు బొర్రానాగరాజు తెలిపారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వారిలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, ఏఎంసి మాజీ డైరెక్టర్ బొడ్డేటి వరలక్ష్మి, వంతాడపల్లి మాజీ సర్పంచ్, టిడిపి మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బాకూరు బాలరాజు, మహిళా నాయకురాలు భానుప్రియ పాల్గొన్నారు.



## ఘనంగా ఉగాది వేడుకలు

చోడవరం, మార్చి 17 ప్రభాతవార్త

ప్రసన్న భారతి చోడవరం ఆధ్వర్యంలో అధ్యక్షులు రొంగలి రాంబాబు అధ్యక్షతన ప్రేమ సమాజంలో శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉగాది వేడుకలు నిర్వహించే ప్రణాళిక సమావేశం నిర్వహించారు. గ్రామీణ కళలు, తెలుగు భాష ఉగాది గురించి తెలిపే సందేశం, సంగీత కీర్తనలు, అతిథుల ప్రసంగాలు, పిల్లల కొలాటాలతో వైభవంగా నిర్వహిస్తారు. టివి రమణ, ప్రేమ సమాజం రాజు, దేముడు మాస్టర్, వజ్జుల ప్రకాశరావు కొండలరావు మాస్టర్, ఆర్ట్స్ ఆర్జేడి తిరుపతి రావు, పోస్ట్ మాస్టర్ కృష్ణ, కన్నయ్య శెట్టి, ఆర్క్ ప్రసాద్ పాల్గొన్నారు.

## బెన్నవోలు గ్రామంలో బోరు ప్రారంభం

చోడవరం, మార్చి 17 ప్రభాతవార్త



బెన్నవోలు గ్రామంలో జగనన్న కాలనీలో వేసిన బోరుని గ్రామ సర్పంచ్ మూడెడ్ల శంకరరావు ప్రారంభించారు. సర్పంచ్ మూడెడ్ల శంకరరావు మాట్లాడుతూ పేదవాళ్ల సొంత ఇంటి కల జగనన్న కాలనీ తోనే నెరవేరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మజ్జి మాలినాయుడు, మజ్జి సూర్యనాగమణి, ఈశ్వరరావు, జంపా నాగేశ్వరావు, కొల్లి శ్రీనివాసరావు, నంబరు శ్రీను, గ్రామ సెక్రటరీ సుస్మిత మొదలగు వారు పాల్గొన్నారు.

### ఎమ్మెల్సీ విజయంపై మాజీ ఎమ్మెల్యే గిడ్డిఈశ్వరి ఆధ్వర్యంలో

## పాడేరులో విజయోత్సవ సంబరాలు



పాడేరు, మార్చి17,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు విజయం సాధించడం పట్ల టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో పాడేరులో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం ఆవరణలో విజయోత్సవ కేకును కట్ చేసి పార్టీ శ్రేణులకు గిడ్డి ఈశ్వరి తినిపించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## 20న మిడ్డేమిల్ కార్మికుల ఛలో విజయవాడ

నర్సీపట్నం మార్చి 17 ప్రభాతవార్త



మిడ్డేమిల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం 20న ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని మిడ్డేమిల్ పథకం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.ప్రసన్న తెలిపారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక ఏళ్ళగా పని చేస్తున్నా మీడే మీల్ పథకం కార్మికులకు కనీస వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా అమలు కాలేదన్నారు. పైగా యాప్ తీసుకొచ్చారని, ఈ యాప్ అప్లోడ్ కాకపోతే మీడ్డేమీల్ పెట్టిన మెనూ చార్జీలు పడటంలేదన్నారు. 2022 డిసెంబర్ నెల బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదన్నారు. ఈ సమస్యలు పరిష్కారం కొరకు ఛలో విజయవాడను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.జగది పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి

### 9వ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య



నర్సీపట్నం, మార్చి 17 ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని 9వ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కనకారావుకు ఆమె వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుద్యం అధ్వాన్నంగా ఉందన్నారు. మూడు నెలలుగా కంపెక్టర్ పని చేయకపోవడంతో వార్డుల్లో చెత్త ఎత్తే పరిస్థితి లేదన్నారు. కాలువలో తీయాలని కోరితే సిబ్బంది లేదని, జెసిబితో కాలువను శుభ్రం చేయాలని కోరితే డీజిల్ లేదని చెబుతున్నారని ఆరోపించారు. దోమల నియంత్రణ ఫాగింగ్ చేయడం లేదన్నారు. ఏడాదికి సుమారు 8 కోట్ల పన్నులు రూపంలో మున్సిపాలిటీకి ఆదాయం వస్తున్న సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. మున్సిపాలిటీలో పందులు, కుక్కల సమస్య తీవ్రంగా ఉందన్నారు. రెండు సంవత్సరాలుగా పందులు, కుక్కల సమస్యలపై కౌన్సిల్లో చెబుతున్నప్పటికీ పరిష్కారం చూపలేదన్నారు. రేపు జరగబోయే కౌన్సిల్ సమావేశంలో ఈ సమస్యలన్నీ పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

## మధురవాడలో వీర బ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణానికి సన్నాహాలు



మధురవాడ, మార్చి 18 ప్రభాతవార్త

మధురవాడ విశ్వకర్మ భగవాన్ కార్పెంటరీ కళాకారుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్వస్తిశ్రీ చాంద్రమానైన శుభ కృత నామ సంవత్సరం బహుళ ద్వాదశి ఆదివారం ధనిష్టా నక్షత్రాయత వృషభ లగ్నం ముహూర్తం 10.45 నిమిషాలకు వైఎస్సార్ నగర్ వద్ద కొలువైన విశ్వకర్మ ఆలయంలో 8వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీశ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబ వారి కళ్యాణోత్సవం బ్రహ్మశ్రీ లక్కోజు ఓంకారాచారి సిద్ధాంతిచే జరిపించడానికి కమిటీ పెద్దలు నిర్ణయించారు. అలాగే కళ్యాణంలో పాల్గొనదలచిన దంపతులు యావన్మంది కూడా ముందుగా ఆలయం వద్ద పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు. అన్న ప్రసాద వితరణ అనంతరం సాయంత్రం స్వామివారి ఉత్సవ విగ్రహాలను గ్రామోత్సవం ఊరేగింపుగా జరుగునని కావున ఈ కార్యక్రమంలో కార్పెంటర్ సోదరులు విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు అందరూ కూడా పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేస్తారని ఈ కార్యక్రమం పూజా కార్యక్రమాలన్నీ జరుగును కావున సభ్యులందరూ ఈ కార్యక్రమానికి హాజరై ఆ విశ్వకర్మ వీరబ్రహ్మేంద్రస్వామి ఆశీస్సులుకు పాత్రులవ్వాలనే సదుద్దేశ్యంతో మధురవాడ విశ్వకర్మ భగవాన్ కార్పెంటర్ కళాకారుల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుల కురుమోజీ గోవిందరావు, చైర్మన్ గిడిజాల పార్వతీశం, ప్రధాన కార్యదర్శి ముడా రమేష్, కోశాధికారి గోలి సతీష్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాడివాడ సత్తిబాబు తదితర కమిటీ పెద్దలు ఆహ్వానం పలికారు.

### టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును పట్టభద్రులు నమ్మకంతో

## ఓటు వేసి గెలిపించిందుకు ధన్యవాదములు

### అరకు పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ

ముంచంగిపుట్టు, మార్చి 17 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు అరకు పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలు కిలో సన్యాసమ్మ ఎమ్మెల్సీ ఎన్నికలకు మొదలుకొని ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్క ఉద్యోగులు, నిరుద్యోగులు, మహిళలు పట్టభద్రులను ప్రతి ఒక్కరిని కలిసి వైసిపి ప్రభుత్వం అరచకపాలనను వివరిస్తూ నిరుద్యోగ సమస్యలు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించలేని స్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందని ప్రజలు పట్టభద్రులు వివరిస్తూ ప్రతి ఒక్కరినీ కలిసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ సలహాలు సూచనలు పాటిస్తూ కష్టపడి ప్రచారం మొదలుకొని నేటి వరకు కష్టపడి మంచి ఫలితాన్ని అందించడం చాలా ఆనందంగా ఉందని రాబోయే ఎన్నికల్లో 2024 ఎన్నికలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని అధిష్టనం ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ బహోలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## పాడేరు నియోజకవర్గ యువజన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మోహన్‌రావు నియామకం



చింతపల్లి మార్చి 17 ప్రభాతవార్త

యువజన యూత్ కాంగ్రెస్ పాడేరు నియోజకవర్గ అధ్యక్షుడిగా కొర్ర మోహన్‌రావు నియమితులయ్యారు. మండలంలోని పార్టీ కార్యకర్తగా గ్రామాలలో పార్టీని బలోపేతం చేయడంలో మోహనరావు కీలకపాత్ర పోషించినందున పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జి వంతల సుబ్బారావు ప్రోత్సాహంతో పాడేరు నియోజకవర్గ యువజన యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు విశాఖపట్నంలో జరిగిన యువజన కాంగ్రెస్ పార్టీ శిక్షణ సమావేశంలో పాడేరు నియోజకవర్గం యువజన యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మోహన్ రావుకు ఆ పార్టీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నియమించారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ యువజన యూత్ కాంగ్రెస్ పాడేరు నియోజకవర్గం అధ్యక్షుడిగా బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మన్య ప్రాంతంలో ముఖ్యంగా పాడేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని రాబోయే ఎన్నికలలో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడించేందుకు తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా తీర్పునిచ్చారు

చింతపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రులు వైసిపి ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటు వేసి స్పష్టమైన తీర్పు ఇచ్చారని తెలుగుదేశం పార్టీ ఆరుకు పార్లమెంట్ కార్యా నిర్వహణ కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వర్ అన్నారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు భారీ ఆధిక్యత పొందడంతో పార్టీ నాయకులు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు పట్టభద్రులను ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా వైసిపికి మంచి గుణపాఠం చెప్పారన్నారు. మూడున్నర ఏళ్లలో ఏ ఒక్క వర్గానికి మేలుచేయలేదని, అభివృద్ధి పూర్తిగా కుంటుబడి పోయిందదని, నవరత్నాలు పెట్టి ప్రజలను మోసం చేయలేరని రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్ర బాబు నాయుడే సమర్థవంతమైన నాయకుడని భావిస్తున్నామన్నారు. ప్రజల్లో మార్పు వచ్చిందని, ఈ ఎన్నికలు రానున్న సార్వత్రిక ఎన్నికలకు సెమీఫైనల్ వంటివని ఆమె తెలిపారు. తెలుగుదేశం పార్టీ కి ఓటు వేసిన పట్టభద్రులందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు రీమల ఆనంద్, శ్రీధర్ శెట్టి నాగేశ్వరరావు, రాము, సత్యవతి, ఈశ్వరమ్మ, సోమేష్, కౌశిమ్, వల్లి, భూషణం తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో టిడిపి విజయోత్సవ సంబరాలు



అరకులోయ మార్చి 17 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును పట్టభద్రులు అత్యధిక మెజార్టీతో గెలిపించడంతో శుక్రవారం అరకులోయలో తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గం ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్, ఆ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు సివేరి దొన్ను దొర ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ, సంబరాలు జరిగాయి. దీనిలో భాగంగా కిడారి శ్రావణ్ కుమార్, దొన్ను దొర తమ వర్గీయులతో ర్యాలీగా స్థానిక నాలుగు రోడ్లు జంక్షన్‌కు చేరుకొని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలిసి సంబరాలు జరుపుకొని అందరి సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్, దొన్ను దొరలు మాట్లాడుతూ పట్టభద్రులు తెలుగుదేశం పార్టీకి తమ పూర్తి మద్దతును ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా తెలియజేశారని చెప్పారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీ ఫైనల్ లాంటివని, అలాంటి ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావుకు స్పష్టమైన మెజార్టీ రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ విజయంతో 2024లో తమ పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తధ్యమని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెదలబుడు పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, సీనియర్ నాయ కుడు సివేరి సురేష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపుతో పార్టీ నాయకులు కార్యకర్తల్లో నూతన ఉత్సా హం నెలకొంది అన్నారు. ఇదిలా ఉండగా విజయోత్సవ సంబరాల్లో సైకో పాలన పోవాలి సైకిల్ రావాలి అనే నినాదాలుతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నినదించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పీ హైస్కూల్ తనిఖీ చేసిన డిప్యూటీ డిఈఓ

నర్సీపట్నం మార్చి 17ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ నర్సీపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ (మెయిన్) శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాం శాలను తరగతి గదిలోకి వెళ్లి పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల ప్రిపరేషన్ గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. జగనన్న గోరుముద్ద పథకాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పాఠశాలలను తనిఖీలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అరకులోయలో అటవీశాఖ సెక్షన్, బీట్ అధికారుల అధ్యయన యాత్ర

అరకులోయ, మార్చి 17 ప్రభాతవార్త



పర్యాటక కేంద్రమైన అరకులోయలో శుక్రవారం రాజమహేంద్రవరం ఏపీ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న అటవీ శాఖ సెక్షన్, అటవీ బీట్ అధికారులు ఆ శాఖ ట్రైనీ ఏసీఎఫ్ ఏవి రమణమూర్తి నేతృత్వంలో అధ్యయన యాత్ర జరిపారు. దీనిలో భాగంగా అరకులోయలోని ప్రముఖ సందర్శిత ప్రాంతమైన గిరిజన మ్యూజియంను సందర్శించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో ట్రైనీ ఏసిఎఫ్ రమణమూర్తి మాట్లాడుతూ అటవీ శాఖ సెక్షన్, బీట్ అధికారుల అధ్యయన యాత్రలో భాగంగా అరకులోయకు వచ్చినట్లు తెలిపారు. 55 మంది బృందంతో ఇక్కడికి వచ్చిన తాము గిరిజన మ్యూజియంను సందర్శించినట్లు తెలిపారు. వారంతా రాజమహేంద్రవరం ఏపీ స్టేట్ ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నట్లు చెప్పారు. సెక్షన్, బీట్ అధికారుల శిక్షణలో భాగంగా సందర్శిత ప్రాంతాలను తిలకిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారందరికీ ఈ నెల ఆఖరిలో ధ్రువపత్రాలను అందజేయడం జరుగుతుందన్నారు. అధ్యయన యాత్రలో భాగంగా అల్లూరి జిల్లాతో పాటు మైదాన ప్రాంతంలో ఉన్న సందర్శిత ప్రాంతాలను సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు. శిక్షణ పొందుతున్న అటవీశాఖకు చెందిన సెక్షన్, బీట్ అధికారుల బృందం పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణపై అభ్యంతరాల అందజేత

నర్సీపట్నం మార్చి 17 ప్రభాతవార్త



నర్సీపట్నం ప్రధాన రోడ్డు విస్తరణ నేపథ్యంలో మున్సిపాలిటీ వారు ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని కోరడంతో ఫోరం ఫర్ బెటర్ సొసైటీ నర్సీపట్నం, నర్సీపట్నం పన్ను చెల్లింపుదారుల సంక్షేమ సంఘం తరుపున అధ్యక్షులు కె.త్రిమూర్తుల రెడ్డి, కార్యదర్శి కె.శివనారాయణరాజు శుక్రవారం విస్తరణకు సంబంధించి పలు సలహాలు, సూచనలు, అభ్యంతరాలు మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు దరఖాస్తు రూపంలో అందజేశారు. తమ అభ్యంతరాలు, సూచనలు పరిగణలోనికి తీసుకోవాలని వారు కోరారు.

## రెండు కేసుల్లో ముగ్గురు వ్యక్తులకు ఆరు నెలల జైలు శిక్ష

భీమునిపట్నం, మార్చి 17, ప్రభాతవార్త

భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో టెంపుల్ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులకు భీమిలి కోర్టు మెజిస్ట్రేట్ అయిన విజయలక్ష్మి రెండు కేసుల్లో ముగ్గురు వ్యక్తులకు ఆరు నెలల జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. ముగ్గురు వ్యక్తుల పేర్లు శిఖ ఆనంద్, పొన్నాడు కిరణ్, నలబంద సతీష్ సిఆర్.నెం.314/22 యు/ఎస్ 379 ఐపిపి కేసులో ఇద్దరు వ్యక్తులకు ఒక్కొక్క వ్యక్తికి మూడు నెలలు జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు. ఇద్దరు వ్యక్తుల పేర్లు శిఖా ఆనంద్, పొన్నాడు కిరణ్ ఇద్దరికీ భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనం (హోండా యాక్టీవ్ స్కూటీ) చేసినందుకు గాను శిక్ష విధించారు. సీఆర్.నెం.274/22 యు/ఎస్ 457,380 ఐపిసి కేసులో ముగ్గురు వ్యక్తులకు ఒక్కొక్క వ్యక్తికి మూడు నెలలు జైలు శిక్ష రూ.500 జరిమానా విధించారు. ముగ్గురు వ్యక్తుల పేర్లు శిఖా ఆనంద్, పొన్నాడ కిరణ్, నలబంధ సతీష్ ఈ ముగ్గురు వ్యక్తులు భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో తగరపువలసలో చిల్లపేట ఎదురుగా ఉన్న చెరువు కానుకున్న దుర్గాలమ్మ గుడిలో వెండి కిరీటం దొంగతనం చేసినందుకుగాను మూడు నెలలు జైలు శిక్ష రూ.500 జరిమానా విధించారు.

## పద్మనాభం మండలంలో తెలుగుదేశం పార్టీ సంబరాలు

పద్మనాభం మార్చి 17 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉత్తరాంధ్ర పట్టబద్దలు ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవి రావు గెలిచిన ఆనందంలో పద్మనాభంలో ఉన్న అన్ని గ్రామ పంచాయితీలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ మాట్లాడుతూ వేపాడ చిరంజీవి రావు గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుగుదేశం పార్టీ తరపున తెలుపుతున్నామని చెప్పారు. ఈ గెలుపు మార్పుకు నిదర్శనమని రాబోయే ఎన్నికల్లోను కూడా తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని 2024లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపుతో టిడిపి పునర్వైభవానికి నాంది

మాడుగుల, మార్చి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపు టిడిపి పునర్వైభావానికి నాంది అని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. శుక్రవారం కె.కోటపాడు మూడు రోడ్ల కూడలిలో కే.కోటపాడు తెలుగుదేశం మండల పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్‌ఎల్‌సి ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి గెలుపొందడంతో నిర్వహించిన విజయోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావుతో పాటు మండల పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, కోటపాడు ఎక్స్ సర్పంచ్ డోకల నరసింహమూర్తి, పూడి నారాయణ మూర్తి, దాడి ఎరుకునాయుడు, బండారు నరసింహ నాయుడు, పైల గోపి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపు వైకాపా అంతానికి ప్రారంభం అని అన్నారు. మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఏ రౌండులోనూ వైకాపా టిడిపికి పోటీ ఇవ్వలేకపోయిందని అన్నారు. తెలుగుదేశం భవిష్యత్ పూర్వ వైభవానికి ఇది ప్రారంభం అని చెప్పారు. వైకాపా ప్రభుత్వాన్ని, సిఎం జగన్‌ను ఉత్తరాంధ్ర ప్రజలు విశ్వసించలేదనే వాస్తవాన్ని పట్టభద్రుల ఎమ్మెల్సీ తమ ఓటు శక్తితో చూపించారని విశాఖలో రాజధాని పేరిట వైకాపా చెబుతున్న మాయకబుర్లను ప్రజలు నమ్మలేదని అన్నారు. విశాఖలో చేసిన విధ్వంసం 4 ఏళ్ళ చీకటి పాలన ప్రజలు గుర్తు చేసుకున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే కాపాడగలరనే వాస్తవాన్ని ప్రజలు గుర్తించారని అన్నారు. టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపునకు విశేషంగా కృషి చేసిన మాడుగుల నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు, పట్టభాద్రులందరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో టిడిపి శ్రేణులు సమైక్యంగా ముందుముందు మరిన్ని విజయాలు సాధిస్తామనే విశ్వాసాన్ని పైలా వ్యక్తం చేశారు.

## ఘనంగా రక్తదాన శిబిరం



చోడవరం మార్చి 17 ప్రభాతవార్త

సేవ తపస్వి కన్నడ పవర్ స్టార్ పునీత్ రాజ్ కుమార్ జయంతి వేడుకలు శుక్రవారం చోడవరంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా పునీత్ రాజ్ కుమార్ బ్లడ్ డోనర్స్ అసోసియే షన్ సభ్యులు ఏఎస్ రాజా బ్లడ్ బ్యాం క్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీ లలితా దేవి వృద్ధ ఆశ్రయం నిర్వాహకులు యళ్ల వెంకట లక్ష్మీ, సింగంపల్లి రవికుమార్ బ్రదర్స్, సంఘము అధ్య క్షుడు గోలుకొండ గణేష్, సాంబరి శ్రీను, బీల సతీష్, తప్పెట్ల గణేష్ కుమార్, పప్పురాజు, కాశిరెడ్డి వాసు, తప్పెట్ల సాయి ఈశ్వర్, చందక దాసు, పాతరపల్లి పవన్, బొబ్బిలి నాయుడు, ఎంఎం సాయి, వినయ్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 95 మంది దాతలు హాజరవుగా వారి సహ కారంతో 61 యూనిట్స్ రక్తాన్ని సహకరించి బ్లడ్ బ్యాంకుకు తరలించారు. ఎందుకు సహకరించిన వారికి దాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## హిందూ ధర్మానికి రెండు లక్షల విరాళాలు

మాడుగుల మార్చి 17 ప్రభాతవార్త

మాడుగుల మండలంలో 2వేల మంది హిందూ బంధువుల ద్వారా ఇంటింటికి తిరిగి రెండు లక్షల రూపాయలు ధర్మ నిధికి విరాళాలు సేకరించి విజయవాడలో ఉన్న సమరసత సేవా ఫౌండేషన్‌కు పంపుతున్నామని సమరసత సేవ ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ తవ్వా సన్యాసయ్యశెట్టి తెలిపారు. శుక్రవారం ఆయన సమరసత సేవ ఫౌండేషన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఇలాంటి విరాళాల ద్వారా సమరసత సేవా ఫౌండేషన్ భజన యజ్ఞాలు. సత్సంగాలు. నూతన దేవాలయాల నిర్మాణాలు. హరిజన గిరిజనులకు ఉచిత దివ్యదర్శనం. పీఠాధిపతుల పర్యటన లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఈ నిధులు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఉత్తరాంధ్రలో మొట్టమొదటిసారిగా మాడుగుల మండలంలోని ఈ రెండు లక్షల ధర్మ నిధి వసూలు కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవ ఫౌండేషన్ సభ్యులు. జల్దు సంజయ్, గౌరీ పట్టపు మహేష్ కుమార్, జాగాని ఈశ్వరరావు, బలిరెడ్డి అప్పలరాజు, గొల్లవిల్లి సత్యారావు, కే జగ్గప్పారావు, అల్లంగి నాగేశ్వరరావు, మైచర్ల ఈశ్వరరావు, కోలా రాము, కూరాళ్ల రజిని పాల్గొన్నారు.



పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 18 మార్చి 2023

## రైల్వే మూడవ లైన్ పనులు పరిశీలించిన కలెక్టర్



పార్వతీపురం, మార్చి 17 ప్రభాతవార్త : పార్వతీపురం పట్టణ రైల్వేస్టేషన్ దగ్గర జరుగుతున్న మూడవ లైన్ రైల్వే పనులను సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఇ.వి.గురునాథరావుతో కలిసి జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పనులు త్వరితగతిన పూర్తి చేసి మూడవ లైనును అందుబాటులోకి తీసుకురావటానికి కృషి చేయాలన్నారు. సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పనుల వివరాలను కలెక్టర్‌కి తెలిపారు. విజయనగరం టిట్లఘర్ మధ్య నిర్మిస్తున్న రైల్వే మూడవలైను పనులను 265 కిలో మీటర్ల మేర రూ.2335.68 కోట్లతో చేపట్టడం జరుగుతోందన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 44 కిలో మీటర్లు చేపడుతున్నామని, ఇందులో మేజర్ బ్రిడ్జిలు మూడు, ఆరు ఆర్.యు.బిలు, 135 మైనర్ బ్రిడ్జిలు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లాలో కూనేరు నుండి సీతానగరం వరకు పనులు జరుగుతున్నాయని అన్నారు. పార్వతీపురంలో అదనపు కాలినడక వంతెన, బుకింగ్ కార్యాలయం, కూనేరు, గుమడ, పార్వతీపుం, సీతానగరంలలో మెరుగైన సౌకర్యాలతో కొత్త స్టేషన్ భవనాలు రానున్నాయని చెప్పారు.

## ఆస్తిపన్నుపై మున్సిపాలిటీ బంపర్ ఆఫర్

### కమీషనర్ హనుమంత్ శంకరరావు



సాలూరు, మార్చి 17 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీ ఆస్తి పన్ను చెల్లింపు దారులు ఆస్తి పన్ను ఇంకా ఖాళీ స్థలం పన్నుపై వడ్డీ మాఫీ చేస్తున్నామని ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించు కోవాలని మున్సిపల్ కమీషనర్ హెచ్. శంకర్రావు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయంలో ఉన్న ఆయన చాంబర్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతు ఆస్తి పన్ను, ఖాళీజాగా పన్ను ఈ ఆర్థిక సంవత్సరం వర కు ఉన్న బకాయిలు వన్ టైం కడితే వడ్డీ మాఫీ చేస్తామన్నారు. ఈనెల 31లోపు పన్నులు చెల్లిస్తే వడ్డీ మాఫీ వర్తిస్తుందని ఆస్తిపన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కౌంటర్ వద్ద గాని మీ వార్డు సచివాలయంలోగాని అలాగే ఆన్‌లైన్, నెట్ బ్యాంకింగ్, డెబిట్, క్రెడిట్ కార్డులు, యూపీఐ పిన్ ద్వారాగాని పన్నులు చెల్లించవచ్చునని స్పష్టం చేసారు.

## కెమిశీల పాఠశాలను తనిఖీ చేసిన పిఓ



కొమరాడ, మార్చి 17, ప్రభాతవార్త : కొమరాడ మండలం కెమిశీల ఆశ్రమ పాఠశాలను ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో విద్యా ప్రమాణాలు, ఆహార పదార్థాల తయారీ తదితర వివరాలను పరిశీలించారు. విద్యార్థుల భవిష్యత్తుపై దృష్టి సారించాలని ఆయన అన్నారు. పిల్లల చక్కని భవితకు పునాదులు వేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రతి తరగతిలో ప్రమాణాలు మెరుగుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఉన్నత విద్య అవకాశాలు తెలియజేయాలని, అందుకు అనుగుణంగా బోధన అందించాలని పి.ఓ అన్నారు. పోటీ ప్రపంచంలో మన విద్యార్థులు వెనుకంజలో ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. మంచి ఆహారాన్ని అందించాలని తద్వారా విద్యపై దృష్టి సారించగలరని ఆయన చెప్పారు. ఆహార పదార్థాల తయారీ సమయంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. చిన్నపాటి నిర్లక్ష్యం తీవ్ర పరిస్థితులకు దారి తీస్తుందని గ్రహించాలని ఆయన అన్నారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని ఉపాధ్యాయుల్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం




మక్కువ, ఫిబ్రవరి 17 ప్రభాతవార్త : దబ్బగడ్డ పంచాయతీ అణసభద్ర ఏకలవ్య పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశించు విద్యార్థులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా 15వ తేదీ వరకు దరఖాస్తుకు ఆహ్వానం పలుకుతున్నట్టు ప్రిన్సిపల్ ఎర్రునాయుడు తెలియజేశారు. మిగిలిన సీట్ల కోసం ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతుల గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

## 10వ తరగతి విద్యార్థులకు ప్లాంక్, కంపాస్‌బాక్స్ పంపిణీ



విజయనగరం, మార్చి 17 ప్రభాతవార్త : తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయనగరం మండలం గుండాలపేట గ్రామం లోని 10వ తరగతి చదువుతున్న గ్రామ విద్యార్థులకు పరీక్షల నిమిత్తం కావలసిన ప్లాంక్, కంపాస్ బాక్స్, స్కేల్, పెన్స్ ఇతర మెటీరియల్ అందించడమైనది. ముఖ్య అతిథి గ్రామ ప్రథమ పౌరురాలు కంది జగదీశ్వరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదాడ నాగరాజు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ తులసి, ఫౌండేషన్ అధ్యక్షుడు బొడ్డేపల్లి రామకృష్ణారావు, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలను ఉపయోగించుకుని ప్రతిఒక్కసారి విద్యార్థి అభివృద్ధి చెందాలని కోరారు. గ్రామానికి మంచి గుర్తింపును తేవాలని కోరారు.

### ఎమ్మెల్సీగా చిరంజీవి గెలుపుతో

## టీడీపీ శ్రేణుల్లో సందడే సందడి



కురుపాం, మార్చి 17 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి వేపాడ చిరంజీవి గెలుపుతో కురుపాంలో తెలుగు దేశం పార్టీ సభ్యులలో సందడే సందడి చేశారు. శుక్రవారం సాయంత్రం కురుపా0 తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి ఊరేగింపుగా మెయిన్ రోడ్డు నుండి గ్రామ చివరి వరకు నినాదాలు చేసుకుంటూ జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ ఊరేగింపు చేశారు. .అనంతరం కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఇంకా ఎంత కాలం లేదని రాబోయే రోజులు పార్టీవేనని వారు అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం నాయకులు కోలా రంజిత్ కుమార్ ,రాష్ట్ర మీడియా కో ఆర్డనేటర్ సుఖేష్‌చంద్ర పండా, మాజీ కేంద్రమంత్రి కిషోర్ చంద్రదేవ్, పర్సనల్ సలహాదారుడు భమినిపాటి వెంకటరమణ, (కన్నా) కురుపాం మాజీ సర్పంచ్ కిమిడి రామరాజు, టిడిపి వర్తక నాయకులు కొత్తకోట విశ్వనాథం, మండల నాయకులు నియోజకవర్గ స్థాయి నాయకులు కృష్ణబాబు, రామకృష్ణ, గుజ్జు బాయ్, మాజీ సర్పంచ్ లక్ష్మి, తదితర కురుపాం నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జగన్‌ని ఉత్తరాంధ్ర పట్టభద్రులు విశ్వసించలేదు

### – జనసేన నాయకుడు గురాన అయ్యలు



విజయనగరం టౌన్, మార్చి17 (ప్రభాత వార్త) : వైకాపా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా పట్టభద్రులు తీర్పు ఇచ్చారని జనసేన నాయకులు గురాన అయ్యలు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్‌ని ఉత్తరాంధ్ర పట్టభద్రులు విశ్వసించ లేదన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో వైకాపా ప్రభుత్వ పతనం ప్రారంభమైందన్నారు. రాజకీయ బెదిరింపులు, ప్రలోభాలకు తలొగ్గకుండా ఉత్తరాంధ్ర పట్టభద్రులు ప్రజాస్వామ్యాన్ని కాపాడారన్నారు. వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను పట్టభద్రులు ఓటు ద్వారా తిప్పుకొట్టారన్నారు. వేపాడ చిరంజీవిరావు గెలుపు కోసం కాపులందరూ ఐక్యంగా పనిచేశారన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాపులందరూ పెద్దన్న పాత్ర పోషించాలన్నారు. కాపు సామాజిక వర్గానికి రాజ్యాధికారం దక్కాలంటే పవన్ కల్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చేయడమే ప్రధాన ధ్యేయంగా కాపులంతా ఐక్యంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీగా విజయం సాధించిన వేపాడ చిరంజీవిరావుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ



విజయనగరం కార్పొరేషన్, మార్చి 17 ప్రభాతవార్త : నగరంలో మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగరపాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములు నాయుడు ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయంలో మొక్కల సంరక్షణ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పచ్చతోరణం కింద నగరంలో అనేక మొక్కలను నాటినట్లు చెప్పారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సూచనలు, సలహాలు మొక్కల సంరక్షణ బాధ్యతలను సమీప స్థానికులకు అప్పగించామన్నారు. ప్రస్తుత వేసవిలో మొక్కలు చనిపోయే ప్రమాదం ఉన్నందున మొక్కల సంరక్షణపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. అనంతరం స్థానిక సచివాలయ కార్యదర్శిపై సమావేశమయ్యారు. ఆస్తిపన్నుతో యూజర్‌చార్జీలను అనుసంధానం చేసే ప్రక్రియను చురుగ్గా చేపట్టాలన్నారు.

## వైసీపీ ప్రభుత్వ పతనం ప్రారంభమైంది : కిమిడి



విజయనగరంటౌన్, మార్చి 17 ప్రభాతవార్త : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలతో వైసీపీ ప్రభుత్వ పతనం ప్రారంభ మైందని విజయనగరం జిల్లా టీడీపీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. టీడీపీ పార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవిరావుకు ఓటు వేసి ఉత్తరాంధ్ర పట్ట భద్రులు ప్రజాస్వామ్యాన్ని కాపాడారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను పట్టుభద్రులు ఓటు ద్వారా తిప్పుకొట్టారన్నారు.

## 42 మద్యం సీసాలుతో ఒక వ్యక్తి అరెస్టు



బొబ్బిలి, మార్చి 17 ప్రభాతవార్త : బొబ్బిలి మున్సిపల్ పరిదిలో 42 మద్యం సీసాలు అక్రమంగా అమ్ముతుండగా పట్టుబడ్డాడు. శుక్రవారం పట్టణ పరిధిలో 13వ వార్డు ఎరుకలవీదికి చెందిన పిరిడి శంకరరావు, 42 మద్యం అక్రమంగా అమ్ముతుండగా బొబ్బిలి ఎఇబి సిఐ ఆర్.జైభీమ్ సిబ్బంది పట్టుకుని అతనిపై కేసు నమోదు చేశారు.అరెస్టు చేసి అతనిని రిమాండుకు పంపిచారు. సిఐ మాట్లాడుతూ ఎవరైనా నాటు సారాయి అమ్మితే 9440902372 పోన్ నెంబరుకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది హెచ్‌సీ మాదవి, చంద్రప్రసాదు, జయమామ్, సరస్వతిలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం : అదనపు ఎస్పీ



గజపతినగరం మార్చి 17 ప్రభాతవార్త : డ్రగ్ రహిత సమాజమే లక్ష్యమని రాష్ట్ర స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్.ఈ.బి) అదనపు ఎస్పీ అస్మా పర్వీన్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని మరుపల్లి గ్రామంలో గల బాలాజీ పాలిటెక్నిక్ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మత్తు పదార్థాలు లేని సమాజాన్ని నిర్మించాలన్నదే ప్రభుత్వ అంతిమ లక్ష్యమన్నారు. ఆ దిశగా ప్రభుత్వం తగు చర్యలు చేపడుతుందన్నారు. అందులో భాగంగానే ఈ విభాగానికి సంబంధించి ప్రత్యేక ఎన్ఫోర్స్మెంట్ ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులు అయ్యే ప్రమాదం ఉందన్నారు. విద్యార్థులు తమ విద్య పైనే ప్రధాన దృష్టి సారించాలని, చెడు సావాసాలకు దూరంగా ఉండాలన్నారు .మత్తు పదార్థాల వైపు ఆకర్షితులై ,తమ బంగారు భవిష్యత్తును యువత నాశనం చేసుకోవద్దని కోరారు. రాష్ట్రంలో మత్తు పదార్థాల మూలాలను అనిచి వేయడం జరుగుతుందన్నారు. అనవసరమైన కేసుల్లో ఇరుక్కుని విద్యార్థులు తమ జీవితాలను నాశనం చేసుకోవద్దు అని సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ పర్వీన్‌ను కళాశాల యాజమాన్యం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు, బాలాజీ పాలిటెక్నికల్ కరస్పాండెంట్ రెడ్డి చంద్రశేఖర్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు రెడ్డి పావని, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఫలితాలతో టిడిపి శ్రేణులు సంబరాలు



గుర్ల, మార్చి 17 ప్రభాతవార్త: ఉత్తరాంధ్ర పట్టబద్రుల ఎమ్మెల్సీ ఫలితాలు టిడిపి పార్టీకి అనుకూలంగా రావడంతో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం తెట్టంగి గ్రామంలో రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వెన్నె సన్యాసినాయుడు గ్రామంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే మండల కేంద్రమైన గుర్ల సెంటర్‌లో అభిమానులు బాణసంచా కాల్చారు. ఈ సందర్భంగా వెన్నె సన్యాసి నాయుడు మాట్లాడుతూ ఈ ఎన్నికలు ఫలితాలు ద్వారా ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టమైందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనపై రాష్ట్రంలోని పట్టభద్రులు పూర్తి వ్యతిరేకత కనబరిచారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగించడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇవే ఫలితాలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో మార్పు మొదలైందని, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి సమర్థుడైన చంద్రబాబు నాయుడు అవసరం ఎంతైనా ఉందని అన్నారు.తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు గెలుపుకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన పట్టభద్రులు, వ్యాపారస్తులు, ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు చనమల్ల మహేష్, పార్టీ నాయుకులు తిరుమలరాజు కిరణ్ కుమార్, గొర్లి రాము నాయుడు, కిలారి సర్యనారాయణ, మండల అప్పలనాయుడు, ఎంపిటిసి దుర్గాసి కోటేశ్వరరావు, చీపురుపల్లి ఐటిడిపి అధ్యక్షుడు నాగులపల్లి నారాయణరావు,తదితర కార్యకర్తలు అభిమానులు సంబరాల్లో పాల్గొన్నారు.

## మంచినీటి సరఫరాకు ఇబ్బందులు లేకుండా ముందుస్తు చర్యలు

### – కమీషనర్ శ్రీరాములునాయుడు వెల్లడి

విజయనగరం కార్పొరేషన్, మార్చి 17 ప్రభాతవార్త : నగరంలో ఈ వేసవికాలంలో మంచినీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు నగర పాలక సంస్థ కమీషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు వెల్లడించారు. మొయిద జంక్షన్ కుదిపి వద్ద ఉన్న వాటర్‌వర్క్స్‌ను, రామతీర్థం వాటర్‌వర్క్స్‌ను శుక్రవారం వాటర్‌వర్క్స్ డిఈ సబ్బువరపు అప్పారావుతో కలిపి పరిశీలించారు. నీటి సామర్థ్యం ఏ మేరకు ఉంది, లీకులు, ఇతర సాంకేతికపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నగరంలో వేసవికాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ముందుస్తు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. లీకులను అరికట్టేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామన్నారు. నీటి మట్టాలు అడుగిట్టిన పరిస్థితుల్లో ఇతర జలాశయాల నుంచి నీటిని పంపిణీ చేసే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నగరంలో పెరుగుతున్న మంచినీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటిని వృదా చేయకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



### ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయడంతో

## ప్రజాస్వామ్యానికి బలం చేకూరింది

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు పి.అశోక్ గజపతిరాజు





విజయనగరం, మార్చి 17 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయడం వల్ల రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు బలం చేకూర్చినట్లయిందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అశోక్‌గజపతిరాజు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయం అశోక్‌బంగ్లాలో ఆయన మీడియా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కూడా ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఇదే మాదిరిగా సాధారణ ఓటర్లు కూడా ఓటు వేస్తే సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకునే వీలుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బెయిల్ మీద ఉన్న వారిని ముఖ్యమంత్రిని చేస్తే జరిగే నష్టం ఏమిటో నేడు అందరూ తెలుసుకున్నారన్నారు. పూడ్చడానికి వీలునేనంతగా విధ్వంసం జరిగిపోయిందన్నారు. అమరావతిలో టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నిర్మించిన భవనాలల్లోనే పాలనను కొనసాగిస్తూ ఆ ప్రభుత్వం ఏమీ చేయాలేదని అనడం విడ్డూరంగా ఉందన్నారు. జరిగిన అభివృద్ధిని మరింత విస్తరించాల్సింది పోయి, ఉన్నవాటిని ధ్వంసం చేయాలని తలపోయడం దురదృష్టకరమన్నారు. ఈ పొకడలు తప్పు కదా అని ఎవరైనా ప్రశ్నిస్తే వారి మీద కక్షపూరితంగా వ్యవహరించడం విషాదకరమన్నారు. గత ఎన్నికల్లో తన ఇంట్లో జరిగిన హత్యను రాజకీయాంశంగా వాడుకుని, తీరా అధికారంలోకి వచ్చిన తరువాత తన చిన్నాన్నని హత్య చేసిన వారికి పట్టుకోకుండా ఆ కేసును నీరుగార్చేందుకు జగన్ ప్రయత్నించడం దారుణమనానరు. చివరికి సొంత చెల్లే సుప్రీంకోర్టుకి వెళ్ళి తన అనన పాలిస్తున్న రాష్ట్రంలోని పోలీసులు మీద నమ్మకం లేదని, వేరే ప్రాంతానికి ఆ కేసు విచారణను బదిలీ చేయాలని కోరవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. సాక్ష్యాలన్నీ కూడా అవినాష్‌రెడ్డిని నింధితుడని చెబుతుంటే, అతనిని వెనుకేసుకుని రావడానికి ముఖ్యమంత్రి ప్రయత్నించడం ప్రజలకు ఏ సంకేతాలు ఇస్తున్నట్లు అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికలలో కూడా ఇదే రీతిన ఆలోచన చేయాలని కోరారు.

**టీడీపీ విజయోత్సాహం :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గంలో విజయం దిశగా టీడీపీ అభ్యర్థి చిరంజీవి అడుగులు వేయడం పట్ల విజయనగరంలో టీడీపీ విజయోత్సాహాన్ని ప్రదర్శించింది. బాణా సంచాతో హడావుడి చేసింది. స్వీట్లు పంచింది. డప్పులు, డ్యాన్స్‌లతో హోరెత్తించింది. అశోక్‌గజపతిరాజుని అభినందనలతో యువతరం ముంచెత్తింది. అశోక్‌బంగ్లా నుంచి విజయోత్సవ ర్యాలీని చేపట్టింది.

## ఆస్థి పన్ను వసూలులో రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం

### – నగర పంచాయితీ కమీషనర్ బాలాజీ ప్రసాద్ వెల్లడి



నెల్లిమర్ల, మార్చి 17 ప్రభాతవార్త : ఆస్థి పన్ను వసూలులో నెల్లిమర్ల నగర పంచాయితీ పరిధిలోని సచివాలయం నం.6 రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిందని కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్ వెల్లడించారు. నగరపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సచివాలయం నం.6 పరిధిలో 545 అసెస్మెంట్లకు గాను 4.42.853 రూపాయిలు ఆస్థి పన్ను వసూలు చేయాల్సి ఉండగా సచివాలయ సిబ్బంది శత శాతం వసూలు చేసి రాష్ట్ర స్థాయిలో ప్రథములుగా నిలిచారని అన్నారు. అలాగే ఇదేనగర పంచాయితీలో సచివాలయం నం.7 సిబ్బంది కూడా శత శాతం ఆస్థి పన్ను వసూలుచేసి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్తానం సాధించారని ఆయన వెల్లడించారు. నం.7 సచివాలయ పరిధిలో 417 అసెస్టెంట్లకు గాను 3,48,515 రూపాయిలు వసూలు చేయాల్సి ఉండగా శత శాతం వసూలు చేశారని ఆయన వెల్లడించారు. ఆయా సచివాలయాల సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు. అలాగే మొత్తం నగర పంచాయితీ స్థాయిలో ఇంత వరకు 85.15 శాతం పన్ను వసూలుచేయడం జరిగిందన్నారు. ఈ నెలాఖరు వరకు గడువు ఉన్న దృష్ట్యా శత శాతం పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. బకాయి ఉన్న వారు కేవలం అసలు చెల్లిస్తే వడ్డీ మాఫీకి ప్రభుత్వం అనుమతించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాని బాలాజీ ప్రసాద్ సూచించారు. మొత్తం 993 అసెస్టెంట్లకు సంబంధించి కోర్టులో కేసులు నడుస్తున్నాయని అన్నారు. వీటి ద్వారా మొత్తం 5.98కోట్ల రూపాయిలు పన్ను బకాయి నగర పంచాయితీ కి రావాల్సి ఉందని వెల్లడించారు. సదరు ఆస్థిదారులు చెల్లింపునకు ముందుకు వస్తే వడ్డీ మాఫీ చేస్తామని అన్నారు. దీని ద్వారా సుమారు 2 కోట్లకు పూగా వారికి ఆదా అవుతుందని అన్నారు. ఈ సమావేశంలో నగర పంచాయితీ కార్యాలయ మేనేజర్ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

### మహిళలు అన్ని రంగాల్లో

## అభివృద్ధి చెంది సాధికారత సాధించాలి

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు



విజయనగరం టౌన్, మార్చి17 (ప్రభాత వార్త) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు సందర్శించి ప్రిన్సిపాల్‌ను, ఉపాధ్యాయ సిబ్బంది, ఉపాధ్యాయేతర సిబ్బందిని సత్కారం చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని, అన్ని రంగాలలో అవకాశాలు ఎక్కువగా కల్పించాలని సమాజంలో అందరూ మహిళలకు అధిక ప్రాధాన్యత, గౌరవం ఇవ్వాలని సూచించారు. మహిళా సాధికారత దిశగా అడుగులు ముందుకు వేయాలని కోరారు. మహిళల భద్రతకు అందరూ బరోసా కల్పించాలని కోరారు. విద్యను అభ్యసిస్తున్న బాలలను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో జరగబోయే పరీక్షలను దృష్టిలో పెట్టుకొని ఒక ప్రణాళికా బద్ధంగా చదువుకొని విజయం సాధించాలని సూచించారు. భోజనాలు రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. కేజీబీవీలో ఆశ్రయం పొందుతున్న ముగ్గురు చిన్నారులకు దుస్తులను సమకూర్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపల్ ఉమ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు



గంట్యాడ, మార్చి17 (ప్రభాత వార్త) : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఆదిత్యం కనబడడంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి జైచంద్రబాబు.. జై తెలుగుదేశం పార్టీ అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొండపల్లి భాస్కర్ నాయుడు మాట్లాడుతూ ప్రస్తుత అధికార వైకాపా ప్రభుత్వం అధికారంలోనికి వచ్చేందుకు ఎన్ని కుట్రలో కూతంతాలు చేసిన విజ్ఞత గల చదువుకున్న పట్టభద్రులు తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడారని, దీంతో వైకాపా ప్రభుత్వానికి కాలం దగ్గర పడిందన్నారు. ఈ కార్యక్రమంలో అల్లుడు విజయ్ కుమార్, రంధి చిన్న రామినాయుడు, బోడి అప్పలనాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మార్పును ముందే చూపిన ఉత్తరాంధ్ర ప్రజలు

## చిరంజీవిరావు గెలుపుపై విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత హర్షం




**విజయనగరం టౌన్, మార్చి17 (ప్రభాత వార్త) :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ బల పరిచిన డాక్టర్ వేపాడ చిరంజీవిరావును గెలిపించి ఉత్తరాంధ్ర ప్రజలు మార్పును ముందే చూపారని విజయనగరం మాజీ ఎమ్మెల్యే మీసాల గీత అన్నారు. చిరంజీవి రావుకు ఓటు వేసి ఉత్తరాంధ్ర ఆకాంక్షను బలంగా చాటిచెప్పినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం ఆమె విజయనగరంలోని తన కార్యాలయంలో చిరంజీవి రావు విజయోత్సవాలను నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ గెలుపు భవిష్యత్ తెలుగుదేశం పార్టీ విజయానికి మలుపు అవుతుందన్నారు. ఇదే ఉత్సాహాన్ని, పట్టుదలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేవరకు కొనసాగించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సైలాడ త్రినాథ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పద్మశాలి కన్వీనర్ దేవేంద్రనాథ్(భాను), మాజీ కౌన్సిలర్ శంకర్ విజయలక్ష్మి, కెల్ల సూరిబాబు, గోగుల రమేష్, ప్రణయ్, కెంగువ శ్రీను, మీసాల సూరిబాబు, ఎర్ర ఎర్నాయుడు, అంబళ్ళ సూర్యప్రకాష్ రావు, పొన్నగంటి శంకర్ రావు, చందక సూరప్పుడు, చందక రాజు, మాడుగుల భాను ప్రకాష్, చిప్పాడ మణికంఠ స్వామి, బమ్మిడి లక్ష్మణ్, గౌరీ, శ్రీను, బలరాం, రమేష్, మైలిపల్లి వాసు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంపై అవగాహన ఉండాలి



**సాలూరు, మార్చి 17 ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళ వారోత్సవాల సందర్భంగా పట్టణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ టి.రాధాకృష్ణ మెడికల్ సిబ్బంది సంయుక్తంగా యోగ ఇంకా బ్రెస్ట్ క్యాన్సర్‌పై శుక్రవారం ఉదయం మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆరోగ్యంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అలాగైతే ఎటువంటి అనారోగ్య సమస్యలైన ఎదుర్కోవచ్చనని అవగాహన కల్పించారు. తరువాత ఐసిడిఎస్ సిడిపిఓ మాట్లాడుతూ మహిళలు ఆరోగ్య పరిరక్షణ, మంచి ఆహారపు అలవాట్లు, యోగాపై పలు విషయాలు ప్రస్తావించారు. అనంతరం ముఖ్య అతిథులు డాక్టర్‌లు జి.అనిల్‌కుమార్, ఎ.హర్షిత మాట్లాడుతూ ఆధునిక వైద్యం అందుబాటులో ఉండడంతో మహిళలకు ఎటువంటి అనారోగ్య సమస్యలైన పూర్తిగా నిర్మూలించవచ్చని పలు విషయాలు వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసమూర్తి, అంగన్వాడీ అధ్యక్షురాలు బలగ రాధ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశవర్కర్లు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని రెవెన్యూ సిబ్బంది నిరసన



**మక్కువ, మార్చి 17 ప్రభాతవార్త :**

శుక్రవారం రెవెన్యూ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన సమయంలో మండల తహసీల్దార్ ఆఫీస్ వద్ద నిరసన తెలియజేస్తున్నామని తహశీల్దార్ ఎ.సూర్యనారాయణ తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పిఆర్‌సీ, డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కరోనాలో చనిపోయిన సిబ్బంది ఇంకా నియమించకవడంపై కుటుంబాలను సందర్శించి 5వ తేదీ వరకు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలియజేస్తామని తరువాత రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేస్తామని తెలియజేశారు.


# ఇసుక కొరత ఉండరాదు : కలెక్టర్ నిశాంత్ కుమార్



**పార్వతీపురం, మార్చి 17 ప్రభాతవార్త :**

జిల్లాలో ఇసుక కొరత ఉండరాదని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఇసుక పరిస్థితిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి ముఖ్యంగా ప్రాదాన్యత పనుల నిర్మాణానికి ఇసుక కొరత తలెత్తరాదని ఆయన అన్నారు. కొన్ని ఇసుక రీచ్‌లను ప్రత్యేకంగా కేటాయించడం వల్ల సమస్య ఉండదని ఆయన సూచించారు. వివిధ ఇసుక రీచ్‌లలో ఉన్న నిల్వలపై పక్కాగా అంచనాలు వేయాలని, పర్యావరణ అనుమతులకు దరఖాస్తులు చేయాలని ఆయన స్పష్టం చేశారు. వర్షకాలంలో పనులు చేయటానికి ఇసుక కొరత లేకుండా ముందుగా నిలువ చేయాలని సూచించారు. నిలువ చేయటానికి సరైన ప్రదేశాలు గుర్తించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో గనులు, భూగర్భ శాఖ ఉప సంచాలకులు చంద్ర నాయక్, సహాయ సంచాలకులు మల్లేశ్వరరావు, జిల్లా భూగర్భ జల అధికారి ఏ.రాజశేఖరరెడ్డి, జిల్లా గ్రామ పంచాయితీ అధికారి, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ పాల్గొన్నారు.

# కురుపాంలో రోడ్డు పనులు ప్రారంభం



**కురుపాం, మార్చి 17 ప్రభాతవార్త :**

తోటపల్లి నుండి గుణుపూర్ రహదారిపై జరుగుతున్న రోడ్డు పనులు కురుపాంలో శుక్రవారం ప్రారంభించారు. గతంలో పలుమార్లు మార్కింగ్ ఇచ్చినప్పటికీ పనులు ప్రారంభించలేదు. తోటపల్లి నుండి గుణుపూర్ రోడ్డుకు కురుపాం వరకు 90 కోట్ల రూపాయలతో విస్తీర్ణ పనులు ప్రారంభించారు. కురుపాంలో ప్రధాన రహదారిపై ఇరువైపులా రోడ్డుకు మధ్య నుండి ఏడు మీటర్ల వరకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభిస్తున్నారు. కాలువ నుంచి కాలువకు 14 మీటర్లు వెడల్పు ఉండే విధంగా ఆర్ అండ్ అధికారులు మార్కింగ్ ఇచ్చి కటింగ్‌ను ప్రారంభించారు.గ్రామంలో మార్కింగ్ పనులను రహదారుల భవనాలు శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూట్ ఇంజినీర్ నాగమోహన్,జూనియర్ ఇంజనీరింగ్ అధికారిని నిర్మల, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ పార్టీ విజయకేతనం



**శృంగవరపుకోట, మార్చి 17 ప్రభాతవార్త :**

జరిగిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. దీంతో వైసీపీ పార్టీకి ముచ్చెమటలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలే కారణమని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా స్పష్టమైంది.ఇక పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ నుంచే టీడీపీపార్టీ అభ్యర్థుల విజయం ఖాయమని ఆపార్టీ నేతలు అప్పుడే అంచనాకు వచ్చేశారు. అలాగే పలు సర్వేలు కూడా అనుకూలంగానే ఉన్నాయి. ఇక ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో టీడీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో ఎస్.కోటలో టీడీపీపార్టీ శ్రేణులు శుక్రవారం సాయంత్రం విజయోత్సవ సంబరాల్లో మునిగిపోయారు. ఈ సంబరాలు మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి అధ్యక్షతన జరిగాయి. ముందుగా దేవిబొమ్మ జంక్షన్‌లో దుర్గాదేవి ఆలయంలో టీడీపీ శ్రేణులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ర్యాలీతో ఆటో స్టాండ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. భారీ ఎత్తున మందుగుండు సామాగ్రిని కాల్చారు. పలువురుకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబుకు జేజేలు పలికారు. మొత్తం మీద ఎమ్మెల్సీగా వేపాడ చిరంజీవి గెలుపుతో ఎస్.కోటలో టీడీపీ విజయోత్సవ సంబరాలు మిన్నంటుకున్నాయి. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మండల టీడీపీపార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు,మాజీ వైస్ఎంపీపీ రమణాజీ,టీడీపీ నేతలు ఇందుకూరి శ్రీనువాసురాజు ,మల్లేశ్వరరావు, సీహెచ్ కిరణ్, అరుణ,సూరప్పారావు, తెలుగు యువత, తెలుగు మహిళ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఈవో ధర్మారెడ్డికి
# రాజాం బాలాజీ టెంపుల్ ట్రస్ట్ బాధ్యతలు అప్పగింత



**రాజాం, మార్చి 17, ప్రభాతవార్త :**

రాజాంలోని అంతకపల్లి మొగలివలస దగ్గరలో ఉన్న శ్రీ బాలాజీ టెంపుల్ ట్రస్ట్ పూర్తి బాధ్యతలను ట్రస్ట్ ఫౌండర్ గ్రంధి ఈశ్వరరావు చేతుల మీదుగా టీటీడీ ఈవో ధర్మారెడ్డికి పూర్తి బాధ్యతలను అప్పగించారు. సుమారుగా నాలుగు సంవత్సరాలు క్రితం ఈ దేవాలయాన్ని గ్రంధి మల్లికార్జునరావు సౌజన్యంతో నిర్మించబడింది. అప్పట్లో చిన్న జీయర్ స్వామి కూడా పాల్గొన్నారు. ఈవో మాట్లాడుతూ భక్తులకు తిరుపతిలో ఏ విధంగా స్వామివారికి కంకిర్యాలు జరిపిస్తారో అదేవిధంగా పూజలు జరిపిస్తామన్నారు. ఈ దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకార్యాలు అందిస్తారని కోరడమైనది. ఇంకా ఈ దేవాలయం పూర్తి అభివృద్ధి చెందడంకోసం తిరుమల తిరుపతి దేవస్థానానికి అప్పగిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు తెలియజేశారు. భక్తులు సౌలభ్యం కోసం లడ్డు ప్రసాదం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్ గ్రంధి. ఈశ్వరరావు, జి.ఎం.ఆర్. పిఏ అన్నంనాయుడు, గ్రంధి భాస్కరరావు, ధీరజ్ సింగ్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

## బుడితి అప్పలనాయుడు పిలుపు



**పార్వతీపురం రూరల్, మార్చి 17 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. అన్ని ప్రాంతాల్లో అన్ని పంటల్లో కౌలు రైతులే సేద్యం చేస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి అందజేస్తున్న పథకాలు కౌలు రైతులు నోచుకోవడంలేదు. కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వటం లేదు. రాష్ట్రంలో సుమారు 26 లక్షల మంది కౌలు రైతులుంటే కేవలం ఐదోవంతు గుర్తింపు కార్డులు ఇచ్చి చేతులు దులుపేసుకుంటున్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారు 50 వేల మంది వరకు కౌలు రైతులు ఉన్నప్పటికీ కార్డులు రాక పోవడంతో ఇక్రాప్ నమోదు చేయడం లేదు. ఉచిత పంటల భీమా కూడా కౌలు రైతుల పంటలు నమోదు కావడం లేదు. డబల్ ఫైనాన్స్ పేరుతో సున్నా వడ్డీ పంట రుణాలు అందటంలేదు. రైతు భరోసా కింద ఇచ్చే రూ.13,500 కౌలు రైతుకు వర్తింప చేయడంలేదు. ఆరుగాలం పండించిన పంటలు అమ్ముకోవడానికి కోనుగోలు కేంద్రాలకు వెళితే ఇక్రాప్ నమోదు కాలేదని తిరస్కరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయి. ఆత్మహత్యలు చేసుకున్న కౌలు రైతుల కుటుంబాలకు అందించే ఎక్స్ గ్రేషియా రూ. 7 లక్షలు పొందాలంటే గుర్తింపు కార్డులు కావాలి. ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, వ్యవసాయ యంత్ర పరికరాలు తదితర ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు కౌలు రైతులకు రావటంలేదు. కౌలు రైతుల సంక్షేమంరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలో మార్చి 28న విజయవాడలోని హనుమాన్‌పేటలో గల దాసరిభవన్ నందు కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జరుగుతుంది. కౌలు రైతులందరూ ఈ సదస్సులో పాల్గొని జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కిమిడి రామూర్తి నాయుడు విజ్ఞప్తి చేశారు. కరపత్రం విడుదల చేసిన వారిలో సంఘం నాయకులు వెలమల సత్యనారాయణ పాండాన కూర్మారావు, బంకురు సత్యం నాయుడు,గంగాడ రామారావు, జోగి గోవిందరావు, వెలగల సింహాచలం, ఉణుకూరు రాము గెరడ వరహాల నాయుడు తదితరులు ఉన్నారు.

# పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



**గుర్ల, మార్చి17 (ప్రభాత వార్త) :**

ఇంటర్‌మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఎ.సూర్య కుమారి తనిఖీ చేశారు. ఆమె శుక్రవారం గుర్ల మండలంలో పర్యటించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష నిర్వహణకు చేసిన ఏర్పాట్లను ప్రిన్సిపాల్ ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థుల కోసం త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. మాల్ ప్రాక్టీసు జరగకుండా చూడాలని, పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 25,274 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ జనరల్ పరీక్షకు 20,908 మంది హాజరు కావాల్సి ఉండగా, 19,872 మంది హాజరయ్యారు. ఒకేషనల్ పరీక్షకు 6146 మంది హాజరు కావాల్సి ఉండగా, 5402 మంది మాత్రమే హాజరయ్యారు. మొత్తం రెండు పరీక్షలకు కలిసి 1780 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్ఐ నాలుగు పరీక్షా కేంద్రాలను, డిఈసి మూడు కేంద్రాలను తనిఖీ చేశారు. స్క్వాడ్ బృందాలు కూడా విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మాల్ ప్రాక్టీసుకు పాల్పడుతున్న ఐదుగురు విద్యార్థులపై కేసులు నమోదు చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి



**విజయనగరం కార్పొరేషన్, మార్చి 17 ప్రభాతవార్త :**

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.భానుమూర్తి తెలిపారు. శుక్రవారం ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో విజయనగరం జోన్‌పరిధిలో ఉన్న ఆరు జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భాను మూర్తి మాట్లాడుతూ గత నెల రోజులుగా అనేక పోరాటాలు చేసి ఉన్నతాధికారులకు కార్మికుల సమస్యలను నివేదించామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెదమజ్జి సత్యనారాయణ, జోనల్ అధ్యక్షుడు కె.జె.సుభాకర్, జోనల్ కార్యదర్శి బాసూరు కృష్ణమూర్తి, జోనల్ నాయకుడు యు.ఎస్.నారాయణ, జి.తాతాలు, బి.జనార్ధన, అనకాపల్లి జిల్లా కార్యదర్శి డి.ఎన్.మూర్తి, విజయనగరం జిల్లా అధ్యక్షుడు జి.ఎస్. రాజు, జిల్లా కార్యదర్శి రవికాంత్, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు జి.త్రినాథ, కార్యదర్శి కె.దశరదుడు, మన్యం జిల్లా అధ్యక్షులు మరిపి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


# చిరంజీవి గెలుపుపై దేశం సంబరాలు

**గరివిడి, మార్చి 17 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో టీడీపీ పార్టీ మద్దతు అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావు జయకేతనం ఎగురవేయడంతో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. గరివిడి ఎన్టీఆర్ బృందావనం ప్రాంగణంలో బాణసంచా కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. మిఠాయిలు తినిపించుకుని ఆనందనం వ్యక్తం చేశారు. పట్టభద్రుల తీర్పుపై దేశీయులు హర్షం వ్యక్తం చేశారు. పట్టభద్రుల ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం చేయడం జగన్ సర్కార్ పట్ల ప్రజల్లోనూ వ్యతిరేకత ఉందనేది రాబోయే ఎన్నికల్లో తేటతెల్లం కానుందని దేశం నాయకులు పేర్కొన్నాంటున్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ టీడీపీ నాయకులు పైలబలరాం, రౌతు కామునాయుడు, సారేపాక సురేష్, వి.సన్యాసినాయుడు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనతో సుస్థిర అభివృద్ధి

## జిల్లా సమన్వయ కర్త రామకృష్ణ



**నెల్లిమర్ల, మార్చి 17 ప్రభాతవార్త :**

బాల్య వివాహాల నిర్మూలనతోనే రాష్ట్రంలోనూ, దేశంలోనూ సుస్థిర అభివృద్ధి సాధ్యమని సామాజిక పరివర్తన మార్పు సమాచార వ్యవస్థ జిల్లా సమన్వయ అధికారి బి.రామకృష్ణ అన్నారు. ఇందుకు సంబంధించి ఇక్కడి ప్రభుత్వ డైట్‌లో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన బాల్యవివాహాల నిర్మూలన ఆవశ్యకత, లింగ వివక్ష, రక్తహీనత, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలు గురించి సమగ్రంగా వివరించారు. రాష్ట్రంలో బాల్యంలోనే గర్భం దాల్చిన వారిలో 59 మంది మహిళలు కేవలం రక్తహీనతతోనే మరణిస్తున్నారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు జరిగితే టోల్ ఫ్రీ నెం.112కి సమాచారం అందించాలన్నారు. ప్రతి ఒక్కరిలో కనీసం 12 శాతం హెమోగ్లోబిన్ ఉండాలన్నారు. పానీపూరీ, పిజ్జా, బర్గర్ వంటిలో టేస్టింగ్ సాల్ట్ పదార్థం వినియోగం వల్ల ఆరోగ్యానికి ప్రమాదమని, ఈవిషయాన్ని గుర్తెరగాలన్నారు. కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.టి.నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారావు,కె.చంద్రశేఖర్, ఎ.శ్రీనివాస్, ఎం.రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రేషన్ గోధుమ పిండిలో పురుగులు




**రాజాం, మార్చి 17 ప్రభాతవార్త :**

మండలంలో మల్లయ్యపేటలో ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న గోధుమ పిండిలో పురుగులు కనిపించడంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మాకు పిండి వద్దు బాబోయ్ అని నినాదాలు చేస్తున్నారు. నాణ్యమైన సరుకులు పంపిణీ చేస్తున్నామని చెప్పుకొచ్చిన ప్రభుత్వం ఇప్పుడు నాసిరకం పదార్థాలను పంపిణీ చేయడంతో ప్రభుత్వం పై విమర్శలు గుప్పిస్తున్నారు. డబ్బులు ఇచ్చి కూడా ఇలాంటి పదార్థాలు కొంటున్నామని లబ్ధిదారులు ఇదేం కర్మ అంటూ తలలు బాదుకుంటున్నారు. ఇది ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే అని తగేసి చెబుతున్నారు. పంపిణీ చేస్తున్న కంపెనీపై చర్యలు తీసుకోవాల్సిందిగా లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# పోటాపోటీగా టీడీపీ విజయోత్సవ ర్యాలీలు





**గజపతినగరం, మార్చి 17 ప్రభాతవార్త :**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థి వేపాడ చిరంజీవ రావు అత్యధిక మెజారిటీతో గెలుపొం దడంతో టీడీపీ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. శుక్రవారం సాయంత్రం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో వర్గం ఒకవైపు, నియోజక వర్గ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు వర్గం మరోవైపు వేర్వేరుగా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. తొలుత కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకొన్నారు. అనంతరం పట్టణంలో మెంటాడ రోడ్డు, సిమెంటు రోడ్డు వీధుల్లో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాలు రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సమీ ఫైనల్లా భావిస్తున్నామన్నారు. నిరుద్యోగ యువతలో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అలాగే మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు అట్లాడ లక్ష్మయ్యనాయుడు ఆధ్వర్యంలో మరో వర్గం ఆ తరువాత విజయోత్సవ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పార్టీ శ్రేణులు అధ్యంతం డ్యాన్స్‌లు వేస్తూ సంబరాలు జరుపుకొన్నారు. మెంటాడ రోడ్డు, జాతీయ రహదారుల మీదుగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం ఈ ర్యాలీలో రాష్ట్ర నాయకులు పి.వి.విగోపాలరాజు, ప్రదీప్‌కుమార్, అరుణకుమారి, మజ్జి గోవింద తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పద్య నాటక పోటీలకు ఆదికవి నన్నయ్య ఎంపిక

**గరివిడి, మార్చి 17 ప్రభాతవార్త :**

జాతీయస్థాయి నాటక పోటీలకు గరివిడి శ్రీ శ్యామలాంబ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్‌కి చెందిన ఆదికవి నన్నయ్య పద్యనాటకం ఎంపికైంది. ఈ నాటకం ఈ నెల 17న మిర్యాలగూడలో ప్రదర్శితం అవుతుంది. తెలంగాణ రాష్ట్రబాషా సాంస్కృతికశాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్త నిర్వహణలో ఈ నెల పది నుంచి జరుగుతున్న నాటక, నాటిక పోటీల్లో గరివిడికి చెందిన ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆదికవినన్నయ్య పద్యనాటకం 17న ప్రదర్శింపబడుతుంది. రిటైర్డ్ తహశీల్దార్ బి.సత్యనందం, ఆర్గనైజర్ దర్శకునిగా వ్యవహరిస్తున్న ఆదికవి నన్నయ్య నాటకంలో నన్నయబట్టుగా హెచ్.సత్యనారాయణ, నారాయణ బట్టుగా జమ్ము మహాలోక్ష్మినాయుడు, రాజరాజనరేంద్రుడుగా వై.సత్యం, దిండిమ భట్టుగా వి.మోహనరావు, వ్యాసభగవానునిగా గుప్తాలు నటించనున్నారు. కంది త్రినాద్ సంగీతం అందిస్తున్న నాటకం జాతీయ స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రదర్శనగా నిలిచి బహుమతులు సాధించాలని ఆశిద్దాం.

# మెసానిక్ పాలి క్లినిక్‌ని సద్వినియోగం చేసుకోవాలి



**విజయనగరంటౌన్, మార్చి17 (ప్రభాత వార్త) :**

మహారాజా విజయరామ గజపతిరాజు మెసానిక్ పాలి క్లినిక్‌ని విజయనగరం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజయనగరం మహారాజా విజయరామ గజపతిరాజు మోసానిక్ సెక్రటరీ జి.ప్రభాకర్, ట్రెజర్ పి.వి.శంకర్, డా.బి.శ్రీస్నేహ, ఫంక్షన్ హాల్ ఇన్‌ఛార్జి బొద్దుల నర్సింగరావు కోరారు. శుక్రవారం స్థానిక మోసానిక్ టెంపుల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మోసానికి టెంపుల్ సభ్యులు మాట్లాడుతూ మహారాజా విజయరామ గజపతి దీన్ని 1909వ సంవత్సరంలో నగర ప్రజల కోసం దీన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ టెంపుల్ ద్వారా ప్రజలకు వైద్య సదుపాయాల అందించాలని గత ఐదు సంవత్సరాల క్రితం ఫిజియోథెరపీ, డెంటల్ క్లినిక్ అతి తక్కువ ఫీజుతో ఏర్పాటు చేయడం జరిగింది. అయితే గత రెండు సంవత్సరాల క్రితం వచ్చిన కరోనాతో దీన్ని నిలుపుదల చేయడం జరిగిందన్నారు. మరలా ఇక్కడ వైద్య సేవలను అందుబాటులో తేవడం జరుగుతుందన్నారు. పెరల్స్ పేషెంట్లు, నరాల బలహీనత, కండరాలు బలహీనత సదుపాయాలు సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలాగే మొసానికి టెంపుల్‌లో ఉన్న ఏసీ ఫంక్షన్ హాల్‌ను తక్కువ డబ్బులతో సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెంటల్ గీతం కాలేజీ ప్రిన్సిపాల్ డా.డి.ఎస్.రాజు పాల్గొన్నారు.

# గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

## – డిఎం హెచ్ఓ డాక్టర్ రమణకుమారి



**నెల్లిమర్ల, మార్చి 17 ప్రభాతవార్త :**

గ్రామాల్లో పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రమణకుమారి సూచించారు. మండలంలోని సీతారామునిపేటలో ఆమె శుక్రవారం పర్యటించారు. గ్రామంలో పర్యటించి మురుగు కాల్వలు, పరిశుభ్రత అంశాలపై ఆరా తీశారు.విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని పరిశీలించారు. అలాగే వైద్య సిబ్బందితో మాట్లాడి పీవర్ సర్వే ఎలా జరుగుతుందన్న విషయంపై పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ నారాయణ, సిహెచ్ఓ హిమబిందు, ఎఎన్ఎం కోమలి, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# విద్యార్థులు మల్టీ స్కిల్‌ను అభివృద్ధి చేసుకోవాలి



**విజయనగరంటౌన్, మార్చి17 (ప్రభాత వార్త) :**

ప్రతి విద్యార్థి మల్టీ స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవాలని జెఎన్‌టియ వైస్ ఛాన్సలర్ వెంకటసుబయ్య అన్నారు. శుక్రవారం స్థానిక జెఎన్‌టియు యూనివర్సిటీలో జాతీయ స్థాయి టెక్నో సింపోజియం సదస్సును విసి వెంకట సుబ్బయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు తెలుసుకోవాలన్నారు. ఇటువంటి సదస్సులు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను వెలికతీసేందుకు దోహదం చేస్తాయన్నారు. గ్రూప్ చర్చలు ద్వారా భావాలను పంచుకోవడం ఇతరుల నుంచి మరింత జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని తెలిపారు. విద్యతో పాటు ఇతర అంశాలపై కూడా అవగాహన అవసరం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు, వివిధ విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొన్నారు.

# టీటీడీ ఆధీనంలోకి చేరిన శ్రీ వెంకటేశ్వర దేవాలయం

**రాజాం, మార్చి 17 ప్రభాతవార్త :**

గత నాలుగుసంవత్సరాల క్రితం రాజాం దగ్గరలో ఉన్న అంతకాపల్లి గ్రామంలో గ్రంధి మల్లికార్జునరావు సౌజన్యంతో శ్రీ వెంకటేశ్వర దేవాలయం నిర్మించారు. ఈ శంకుస్థాపనకి చినజీయర్ స్వామి అప్పట్లో రావడం కూడా జరిగింది. ఈ దేవాలయంను ఇంకా అభివృద్ధి చేయడం కోసం, టీటీడీ దేవస్థానానికి అప్పగిస్తున్నట్లు ట్రస్ట్ ఫౌండర్ గ్రంధి ఈశ్వరరావు చెప్పడం జరిగింది. కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరస్వామికి తిరుపతిలో ఏవిధంగా పూజలు జరుగుతున్నాయో, అదే విధంగా ఇక్కడ కూడా జరుగుతాయని, తిరుపతి లడ్డూ ప్రసాదం కూడా భక్తులకు విక్రయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా టెంపుల్ ట్రస్ట్ ఫౌండర్ గ్రంధి.ఈశ్వరరావు, పి.ఏ అన్నం నాయుడు, గ్రంధి భాస్కరరావు, ధీరజ్ సింగ్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఏపీ బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధి కోరే బడ్జెట్

5వ పేజీ తరువాయి

రూపొందించబడినదిగా ఉందని అన్నారు. మూలధన వ్యయానికి గత ఆర్థిక సంవత్సరంలో 16వేల కోట్లు కేటాయించగా ప్రస్తుత బడ్జెట్‌లో 31వేల కోట్లు కేటాయించారని, గత ఆర్థిక సంవత్సరం కేటాయింపులతో పోలిస్తే ఇంచుమించు రెట్టింపు కేటాయింపు జరిగిందని అన్నారు. రోడ్డు కనెక్టివిటీ కోసం 5వేల కోట్లు, అన్ని రకాల సంక్షేమ పథకాల కోసం 54వేల కోట్లు విద్యారంగం కోసం 32వేల కోట్లు ప్రశంసనీయమని అన్నారు. రాష్ట్ర జనాభాలో 70శాతం మంది వ్యవసాయరంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత ప్రస్తుత బడ్జెట్‌లో స్పష్టంగా ప్రతిబింబిస్తోందని విజయసాయిరెడ్డి అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్‌లో జలవనరులకు కేటాయించిన 11909 కోట్లతో సహా మొత్తం 41437 కేటాయించడంతో గత ఆర్థిక సంవత్సరం 2022-23లో 13.18 శాతం వృద్ధి రేటు సాధించిన మాదిరిగానే ఈ సంవత్సరం కూడా వ్యవసాయం రంగం గణనీయమైన వృద్ధి సాధిస్తుందని గట్టిగా నమ్ముతున్నానని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపు పూర్తి

5వ పేజీ తరువాయి

ఓట్ల కోటా 94509 టిడిపి అభ్యర్థికి వచ్చిన ఓట్లు 82958.విజయానికి చేరేందుకు ఇంకా రావాల్సిన ఓట్లు 11551, మొదటి ప్రాధాన్యత ఓట్ల కోటా పూర్తి కాకపోవడంతో ఎలిమినేషన్ ప్రోసెస్‌కు వెళ్ళాలని ఎన్నికల అధికారులు నిర్ణయించారు.తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తూ అతనికి వచ్చిన ద్వితీయ ప్రాధాన్యతా ఓట్లను సంబంధిత అభ్యర్థికి కలుపుతూ వెళ్ళే ప్రక్రియ ప్రారంభం అయ్యింది. మొత్తం ఓట్లు 33 మెంబర్స్-4278, బిజెపి 10884,టోటల్ 15162, పిడిఎఫ్ 35148,వైఎస్సార్ 55749, టిడిపి 82958, మేజిక్ ఫిగర్:94509, టిడిపి 11551 (ఓట్లు వేస్తే గెలుస్తారు) వైఎస్సార్ 38760, ఇంకా ఈ ఓట్లు వేస్తే గెలుస్తారని ప్రస్తుత అంచనా.

# ఫిట్నెస్ హబ్‌ను ప్రారంభించిన నగర మేయర్ గొలగాని

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



యువత మంచి అలవాట్లతో ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతినిత్యం ఏదో ఒక వ్యాయామాన్ని ఎంచుకోవాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి సూచించారు. శుక్రవారం ఆమె గాజువాక లోని బీజీ రోడ్డు పరిధిలో చిన్న అప్పారావు కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఫిట్నెస్ హబ్బును నిర్వాహకులు ఆనంద్ మణికంఠ గాజువాక వైయస్సార్సీపీ ఇంచార్జి దేవన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా నగర మేయర్ హరి వెంకటకుమారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించేందుకు ఏదో ఒక వ్యాయామాన్ని ఎంచుకోవాలని మారుతున్న



కాలానికి అనుగుణంగా మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఉండాలి తెలిపారు నిర్వాహకులు ఆనంద్ మణికంఠ ఏర్పాటు చేసిన ఫిట్నెస్ హబ్బును ఉపయోగించుకోని తమ శరీర ఆకృతిని బరువును తగ్గించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా ఈ ఫిట్నెస్ హబ్బులో స్త్రీ పురుషులకు వేరువేరుగా వ్యాయామం చేసుకొనేందుకు పరికరాలు ఉన్నాయని గాజువాక బీసీ రోడ్డు పరిసర ప్రాంతాల యువత హబ్లో మెంబర్స్‌గా చేరాలని సూచించారు.ప్రతిరోజు ప్రతి ఒక్కరూ మంచి ఆహారాన్ని తీసుకుంటూ ఒక గంట తమకోసం తమ కోసం కేటాయించి సరైన వ్యాయామం చేసినట్లయితే ఆరోగ్యంగా ఉండగలుగుతారని పేర్కొన్నారు.

# గీతం టెక్ ఎక్స్‌పో-23లో యువ సాంకేతిక ప్రతిభ

రుషికొండ, మార్చి 17, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం మరియు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీకమ్యూనికేషన్ ఇంజనీర్స్ (ఐఇటిఇ) సంయుక్త నిర్వహణలో జరుగుతున్న జాతీయ స్థాయి సాంకేతిక యువజనోత్సవం ఐస్వేర్ ఆర్-2023 లో భాగంగా శుక్రవారం టెక్ ఎక్స్‌పో నిర్వహించారు. ఇంజనీరింగ్ విద్యార్థుల నూతన ఆలోచనలకు వేదికగా టెక్ ఎక్స్‌పో విశేషంగా ఆకట్టుకుంది. సెక్యూరిటీ అంశాలతో పాటు పంట పొలాలపై పురుగుల మందుల పిచికారి చేసే డ్రోన్‌ను విద్యార్థులు ప్రదర్శనలో ఉంచారు. అలాగే ఆటో మొబైల్ పరిశ్రమలకు ఉపయోగపడే రీజనరేటివ్ బ్రేకింగ్ పరిజ్ఞానం , ఐఓటి సహాయంతో స్మార్ట్ పార్కింగ్ వ్యవసాయ రంగంలో పంటలను క్రిమి కీటకాలు పక్షుల నుంచి రక్షించే సాంకేతిక పరిజ్ఞానం మిద్దె పంటలు గార్డెనింగ్‌ను ఐఓటి సహాయంతో ఏ విధంగా పర్యవేక్షించవచ్చో వంటి నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. సాంకేతిక యువజనోత్సవంలో భాగంగా వీఎల్ఎస్ఐ డిజైన్, వెబ్ డవలప్‌మెంట్ పై వర్క్‌షాప్‌లను ఏర్పాటు చేశారు. యువజనోత్సవం ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఫోర్త్ స్క్వేర్ వ్యవస్థాపకులు కోవెల వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డీన్ ప్రొఫెసర్ సి విజయశేఖర్ ఐ స్క్వేర్ ఆర్ కన్వీనర్ బి సెవెన్త్ లైన్, ఫ్యాకల్టీ సలహాదారులు డాక్టర్ ఎస్ నీరజ, డాక్టర్ పి రాజు, కెవి సత్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. సాంకేతిక యువజనత్సోవంలో వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

# పర్యావరణ సమతుల్య నాప్‌కిన్‌లతోనే మహిళలకు ప్రయోజనం

## సెయింట్ జోషఫ్‌లో సదస్సులో డాక్టర్ మానిక్యకుమారి



జ్ఞానాపురం, మార్చి 17, ప్రభాతవార్త

విద్యార్థినులకు పర్యావరణ అనుకూల శానిటరీ న్యాప్‌కిన్‌లను సెయింట్ జోషఫ్ కళాశాలలో ఉచితంగా పంపిణీ చేశారు. శుక్రవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల, యునైటెడ్ వే సంస్థలతో సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పునర్వినియోగ సేఫ్టీ న్యాప్‌కిన్‌లను 200 మంది విద్యార్థినులకు ఉచితంగా పంపిణీ చేశారు. పీసేఫ సంస్థ నుంచి సుపిర్ అనే మహిళా అధికారిణి వీటిని ఎలా వినియోగించాలనేది డెమో చేసి చూపించారు. ఇవి పోలార్ ఫ్లాన్నెల్, శోషక పదార్థాలతో తయారు చేసినట్టు ఆమె తెలిపారు. వీటిని చర్మంతో ప్రత్యక్ష సంబంధాల్లో సురక్షితంగా ఉంటాయని పేర్కొన్నారు. మహిళలకు, బాలికలకు ఎంతో సౌఖ్యర్యవంతంగా ఇవి ఉంటాయన్నారు. తక్కువ ఖర్చుతో పాటు రుతుక్రమ ఉత్పత్తికి ఎంతో మంచిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రోగ్రామ్ అదికారిణి డాక్టర్ మాణిక్య కుమార్ క్లాత్ నాప్‌కిన్‌ల వాడకం పర్యావరణ అనుకూలమైనదిగా పేర్కొన్నారు. నాప్‌కిన్‌ల వినియోగం ద్వారా పొందిన అనుభూతిని సంస్థకు తెలియజేయాలని యునైటెడ్ వేకు చెందిన పూర్ణానంద్ విద్యార్థినులను కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ సంస్థకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్యాన్సర్‌తో యువకుడు మృతి

## శోకసంద్రమైన జ్ఞానాపురం



జ్ఞానాపురం, మార్చి 17, ప్రభాతవార్త

జ్ఞానాపురంలో యువ కెరటం నేలకూలింది. 25 ఏళ్ళ యువకున్ని కేన్సర్ మహమ్మారి బలితీసుకుంది. దీంతో జ్ఞానాపురంలోని యువకులంతా కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో చలాకీగా, తల్లిదండ్రులను ఎంతో ఆప్యాయతగా చూసుకునే తనయుడు దూరమవడంతో పేరెంట్స్ కన్నీటి పర్యంతమయ్యారు. జ్ఞానాపురంలోని కేన్సర్ మహమ్మారి యువకున్ని బలికొంది. జ్ఞానాపురంలో పవన్ అనే యువకుడు స్థానికంగా ఉంటూనే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే తన కుటుంబం కోసం చిరు ఉద్యోగం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. అనుకోని విదంగా పవన్‌కు గొంతు వద్ద కేన్సర్ సోకడంతో పేరెంట్స్ హతాసులయ్యారు. ఆరోగ్యశ్రీతో పాటు తల్లిదండ్రుల ఆర్థిక సాయంతో గత ఆరు నెలలుగా కేన్సర్‌కు చికిత్స పొందుతూ వచ్చారు. గురువారం సాయంత్రం పాలు తాగే క్రమంలో గొంతులోకి పాలు దిగకపోవడంతో తల్లడిల్లిన తల్లి బాలకుమారి ఆసుపత్రికి తరలించేలోగా పవన్ ప్రాణాలు విడిచారు. దీంతో జ్ఞానాపురం శోకసంద్రమైంది. గురువారం సాయంత్రం నుంచి బారీ సంఖ్యలో యువకులు, స్థానికులు పవన్ మృత దేహన్నీ సందర్శనార్థం తరలివచ్చారు. శుక్రవారం పవన్‌కు అశ్రునయనాలతో అంతిమ సంస్కరణలు నిర్వహించారు. తండ్రి శివుని భక్తులు, ఆర్టీసిలో ఉద్యోగం చేసుకుంటూ బిడ్డలను సాకుతున్నారు. జ్ఞానాపురంలో ప్రజలకు తలలో నాలుకగా ఉండే పిల్లాడు ఇక లేడన్న వార్తతో యువకులు అల్లాడిపోతున్నారు. కేన్సర్‌కు మందు లేకపోవడంతో అనేక మంది ప్రాణాలు కోల్పోతుండగా అదే కేన్సర్ మహమ్మారికి నవ యువకుడు ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలచివేసింది.

# అనకాపల్లిలో వైభవంగా ప్రారంభమైన లలితా జ్యువెల్లరి షోరూం

5వ పేజీ తరువాయి



గొలగాని హరివెంకటకుమారి, రెండవ అంతస్తును మాజీ మంత్రి దాడి వీరభద్రరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నూతన జిల్లాలను ఏర్పాటు చేశారని దీంతో నూతన జిల్లా కేంద్రమైన అనకాపల్లి పట్టణం కూడా త్వరలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో లలితా జ్యూవల్లరి షోరూం అధినేత కిరణ్‌కుమార్ ఒక సాధారణ స్థాయి వ్యక్తి నుంచి ఎంతో కష్టపడి నెల్లూరు నుంచి మద్రాసు వరకు కూడా షోరూంలు ఏర్పాటు చేసి అసాధారణ స్థాయికి చేరుకోవడం అభినందనీయ అని పేర్కొన్నారు. తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలలో అనకాపల్లితో కలిసి ఇప్పటివరకు 47 షోరూంలు



ఏర్పాటు చేయడం మనమంతా గర్వించదగ్గ విషయమన్నారు. అనకాపల్లి పట్టణంలో లలితా జ్యూవెల్లరి ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం కల్పించిన కిరణ్‌కుమార్ ప్రత్యేక అభినందనులు తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ నాణ్యమైన నగలను అందిస్తూ అందరికి అందుబాటు ధరలలో ఉండేవిధంగా బంగారు ఆభరణాలు అందించడం గొప్ప విషయమన్నారు ఇంకా మరిన్ని షోరూంలు ఏర్పాటు చేసి మరింత అభివృద్ధి చెందాలని ఈ ప్రారోంభోత్సవంలో తనకు భాగస్వామ్యం కల్పించినందుకు కిరణకుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. అనంతరం జ్యూవెల్లరి అధినేత కిరణకుమార్ మాట్లాడుతూ తాము ఏర్పాటు చేసిన అన్ని సోరూంలలోనూ స్థానికులకు మాత్రమే ఉపాధి కల్పిస్తున్నామని చదువు పెద్దగా లేకపోయినా వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నామన్నారు.ముఖ్యంగా స్థానిక మహిళలు వారి కుటుంబాలను వదిలి వెళ్లకుండా ఉండేందుకు గాను వారి సొంత ప్రాంతంలో ఉపాధి కలిగేలా



అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఈ రోజు నుంచి ఎటువంటి నిభందనలు లేకుండా నగలు తీసుకోవచ్చునని తీసుకున్న వస్తువుల ఫోటో ఎస్టిమేషన్ స్లిప్‌తో నాలుగు కాదు నలభై షోరూంలలో తేడా చూసుకువచ్చు ఈ అవకాశం మా లలితా జ్యువెల్లరి షోరూంలో తప్ప మరెక్కడా ఉండదన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతోపాటు ఇక్కడికి విచ్చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఎస్ వెంకటరమణ, షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్నేహసంధ్యా ఏజ్‌కేర్ ధర్మశాల, ఏజ్‌కేర్ ఫౌండేషన్‌కు పది లక్షల విరాళం

## -పేద ప్రజలకు అవసరమైన వైద్య సహాయం

## -దాతల గదికి దివంగత కుమారుడు కౌశిక్ పైడా పేరు

## -పైడా ఎడ్యుకేషనల్ అకాడమి ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



గంభీరంలో గల స్నేహ సంధ్యా ఏజ్‌కేర్ ఫౌండేషన్‌ను శుక్రవారం ఉదయం 7.20 గంటలకు పైడా విద్యాసంస్థల అధినేత, ఎపి చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్ ఫౌండేషన్‌ను సందర్శించి పూజా కార్యక్రమాలను



నిర్వహించారు. అనంతరం ధర్మశాల నిర్మాణం, సీనియర్ సిటిజన్స్ కేర్ కోసం సి బ్లాక్ కోసం. ఈ సందర్భంగా పైడా కృష్ణప్రసాద్ పది లక్షలు రూపాయల మొత్తాన్ని విరాళంగా అందించి, మరింత సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత కూడా తన నిబద్ధత కొనసాగతుందని, ఆర్థిక సహాయం అందించడం ద్వారా వైద్య సహాయం అవసరమైన పేద ప్రజలను ఆదుకుంటామని ఆయన అన్నారు. ఏజ్‌కేర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఎన్.ఎస్.రాజు, చైర్మన్ జి.సాంబశివరావు, సపోర్టర్స్ ఓ.నరేష్‌కుమార్, డి.ఎస్.వర్మ పాల్గొన్నారు. నిరుపేదలకు సేవలను అందించడానికి దాతల గదికి అతని దివంగత కుమారుడు కౌశిక్ పైడా పేరు పెట్టారు.

# అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకం

## మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



ప్రభుత్వానికి అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకంగా ఉన్నారు. ముఖ్యంగా యువత ఉపాధ్యాయులు ఉద్యోగులు వ్యతిరేకంగా ఉన్నారని ఓటు ద్వారా బలపడుతుందని మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ద్వారానైనా ప్రభుత్వం గుణపాఠం నేర్చుకోవాలి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా టిడిపికి వచ్చిందంటే టిడిపి పట్ల సానుకూలత అనేది కూడా కనిపిస్తుంది భావించొచ్చు అని అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కూడా టిడిపికి వచ్చిందంటే టిడిపి పట్ల సానుకూలత అనేది కూడా కనిపిస్తుందని భావించవచ్చున్నారు. తెలుగుదేశం పార్టీతో పాటు చిరంజీవికి వ్యక్తిగతంగా వాలంటీర్‌గా పనిచేశారు. టిడిపినే విజయం మాజీ మంత్రి శ్రీనివాసరావు వెల్లడించారు.

# వైసీపీ అంతానికి ఇది ఆరంభం మాత్రమే

## మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకుడు అయ్యన్న



విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి చిరంజీవి విజయం దాదాపు ఖరారైందని సీఎం జగన్ ఉత్తరాంధ్ర ఛీ కొట్టిందని మాజీ మంత్రి టీడీపీ సీనియర్ నేత అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. కౌంటింగ్ సరళిని ఆయన విశ్లేషించారు. ఈమేరకు శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రౌండ్‌లోనూ అధికార వైసీపీ అభ్యర్థి పోటీ ఇవ్వలేకపోయాడన్నారు. దీనిని బట్టి ఉత్తరాంధ్ర వాసులు ఏం కోరుకుంటున్నారో అర్థమవుతోందన్నారు. నాలుగో రౌండ్ పూర్తయ్యే సరికి టీడీపీ అభ్యర్థి చిరంజీవి 20వేల ఆధిక్యంలో ఉన్నాడన్నారు. జగన్‌ని ఉత్తరాంధ్ర ప్రజలు విశ్వసించ లేదన్నారు. రాజధాని కబుర్లు నమ్మలేదుని అయ్యన్న పేర్కొన్నారు. రాజధాని పేరుతో జగన్ విశాఖలో చేసిన విధ్వంసం అలాగే గడిచిన 4ఏళ్ళ చీకటి పాలనను ప్రజలు గుర్తు చేసుకున్నారని విమర్శించారు. ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే కాపాడగలరని విమర్శించారు. ఈ రాష్ట్రాన్ని చంద్రబాబు మాత్రమే కాపాడగలరని గుర్తించారని అందుకే అందుకే ఈ వన్ సైడ్ ఫలితారు వస్తున్నాయని చెప్పారు. వైసీపీ అంతానికి ఇది ఆరంభం మాత్రమే అన్నారు. సైకో పోవాలి-సైకిల్ రావాలి అని అయ్యన్న నినాదించారు.

# మేయర్ పాలనకు రెండేళ్లు

## - డే ఒన్ నుంచి పాలనలో తనదైన ముద్ర

## - ప్రజలు మన్ననలు పొందుతూ.. ది బెస్ట్ మేయర్‌గా గొలగాని



ఆరిలోవ, మార్చి 17, ప్రభాతవార్త

2021 మార్చి నెలల్లో జరిగిన జీవీయంసీ ఎన్నికల్లో స్థానిక 11వ వార్డు నుంచి గొలగాని శ్రీనివాస్ సతీమణిగా గొలగాని హరివెంకటకుమారి ఎన్నికల బరిలో దిగి 98వ వార్డులో అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో నమ్మకంతో సుందరమైన విశాఖ అభివృద్ధికి ఆమె సేవలు ఎంతో అవసరమని గుర్తించి మేయర్ పీఠాన్ని అందించారు. అప్పటి నుండి ఆమె సుందరమైన విశాఖను మరింత సుందరంగా తీర్చిదిద్ది.. విశాఖను అభివృద్ధి బాటలో నడిపించాలనే దృఢసంకల్పంతో అనుభవం లేకపోయిన ఆమె అధైర్యపడకుండా ప్రజలకు తనదైన శైలితో డే వన్ నుంచి విశాఖ ప్రజలకు సుస్థిత పాలన అందిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచి మేయర్‌గా ప్రమాణం చేసి నేటికి రెండేళ్ళు పూర్తియింది. 24 నెలలు పాలనలో ఎన్నో సవాళ్ళు మరెన్నో సమస్యలు ఎదురుకుంటూ నగర అభివృద్ధే ఆమె ధైయ్యంగా ముందుకు వెళ్తున్నారు. కరోనా సంక్షోభంలో భయం లేకుండా బెదురులేకుండా ఆమె ఎన్నో సేవ కార్యక్రమాలు చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించారు. పాలన మొదలు పెట్టినప్పటి నుండి అనుభవం లేదని అధైర్యపడకుండా ప్రజలకు ఏం కావాలో వాళ్ళకి ఎంచేయాలో క్లారిటీతో మొదటి రోజు నుండే పరిపాలన పై పట్టు సాధిస్తూ వచ్చారు. ఈ రెండేళ్ళ పాలనతో రాజకీయంగా ఎంతో సుస్థిరమైన స్థితిలో ఉన్నారు. తప్పు ఎక్కడ జరిగిన ఎవరూ చేసిన ఉపేక్షించకపోవడం ఆమెపై ప్రజల్లో మరింత నమ్మకాన్ని పెంచింది. జీవీయంసీ పరిధిలోగల అన్ని వార్డులను అభివృద్ధి పరిచే దిశగా ప్రతి వార్డుకు రెండు కోట్ల రూపాయలను అభివృద్ధి పనులకు కేటాయిస్తూ, మొత్తం 98 వార్డులలో 943 పనులకు గానూ వేల కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో ఆ పనులు పురోగతిలో ఉన్నాయి. నిత్యం వార్డుల పర్యటన చేస్తూ ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యలు పరిష్కారించడం, అదేవిధంగా సచివాలయాలు సందర్శిస్తూ వారి పనితీరు పట్ల వారిపై ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అదేవిధంగా జీవీయంసీ పాఠశాలలు సందర్శించడం ద్వారా విద్యార్థినీ, విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను తెలుసుకుంటూ వారికి ఏర్పాటు చేస్తున్న భోజనం యొక్క నాణ్యతను జగనన్న గోరుముద్ద పథకం యొక్క ఆహార పట్టికను, అవలంభిస్తున్న తీరును, వాటి నాణ్యతను పరిశీలించేందుకు స్వయంగా పాఠశాలలకు తనే సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్నారు. శీధిలావ్యవస్థకు చేరిన పాఠశాలలను గుర్తించి నాడు-నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నారు. నగర ప్రజలకు మంచి వైద్య, ఆరోగ్య సేవలను అందించే దిశగా 42 వైఎస్సార్ పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను 33 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టారు. 2 కోట్ల వ్యయంతో మరో 24 వైఎస్సార్ పట్టణ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలను మరమ్మత్తు పనులు చేపట్టారు.

### ప్రజా సేవలో మేయర్ దంపతులు...

మేయర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ దంపతులు ప్రజా సేవలోనే కాలం గాడుపుతున్నారు. రోజు ఉదయాన్నే సుమారు రెండు గంటల పాటు తన ఇంటి వద్ద వార్డులో ఉన్న సమస్యలపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించి సమస్య పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటారు. కష్టం అని వచ్చిన బాధితులకు సేవలు అందిస్తున్నారు. పార్టీ కోసం గొలగాని శ్రీనివాస్ ఎంత వరకైనా వెళ్తారు. పార్టీ చెప్పిందే ఆయన అనుసరిస్తూ అవసరమైతే అధికారులైన ఎదిరిస్తారు. తనదైన శైలిలో ప్రజలు దగ్గరవుతూ ఏ సమయంలోనైన ఎవరికైనా ఎటువంటి కష్టమెచ్చిన అండగా ఉంటూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. తూర్పు నియోజకవర్గంలో గొలగాని శ్రీనివాస్ చేస్తున్న సేవలను పార్టీ అధిష్టనం తనపై ప్రత్యేక దృష్టిసారించి త్వరలో ఉన్నతి పదవి కట్టబెట్టెందుకు నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# టీడీపీ విజయంలో గంటా చాణక్యం

5వ పేజీ తరువాయి

శ్రీనివాసరావు గెలుపుగా పార్టీ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి. టిడిపి అభ్యర్థిగా గాడు చిన్న కుమారిని పార్టీ అధిష్టానం మొదట్లో ప్రకటించింది అధికార వైసీపీ అభ్యర్థి సుధాకర్ సహా సిట్టింగ్ ఎమ్మెల్సీ పిఎన్‌వి మాధవ్, రెడుసార్లు ఎమ్మెల్సీ స్థానాన్ని గెలుచుకున్న పిడిఎఫ్ తరపున కె రమాప్రభ తదితర గట్టి అభ్యర్థులను ఎదుర్కొవడానికి టిడిపి నుంచి వేపాడ చిరంజీవిరావును చిన్నికుమారి స్థానంలో ఎంపిక చేయడంలో గంటా పాత్ర కీలకం మూడు జిల్లాలో బలమైన కాపు సామాజిక వర్గానికి చెందిన ఉన్నత విద్యావంతుడు, సౌమ్యుడు అయిన చిరంజీవి అభ్యర్థిత్వం ఖరారైన తర్వాత గంటా శ్రీనివాసరావు పక్కా రాజకీయ ప్రణాళికతో ప్రచార రంగంలోకి దిగారు. అప్పటివరకు పోటీల్లో ఉందా లేదా అనుకున్న టిడిపి తన రాజకీయ చతురతతో ముందు వరసలోకి తీసుకువచ్చారు. టిడిపి శ్రేణులను ఉత్సాహపరచడంతో పాటు రాజకీయ ఎత్తుగడలు అమలు చేయడంలో విజయం సాధించారు. కాపు కులస్తులను ఆకర్శించడం సహా టిడిపికి పట్టున్న బిసి కుల నాయకత్వాలను కలుపుకుని ముందుకు వెళ్లారు. పరిమితమైన ఆర్థిక వనరులతో పార్టీకి ఉన్న కార్యకర్తలు నాయకుల బలాన్ని సరైన దిశలో నడిపించారు. ఒక దశలో టిడిపి అసలు తమకు పోటీ కాదని కొట్టి పడేసిన వైసీపీ ముఖ్య నేతలకు చెమటలు పట్టించారు. అభ్యర్థి చిరంజీవితో పాటు ప్రచారంలో పాల్గొంటూ ఎక్కడా డీలా పడనివ్వకుండా ఉత్సాహపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా జనసేన మద్దతు కూడా కూడగట్టారని గంటా అనుయాయులు చెబుతున్నారు. ఒకవైపు వైసీపీ విశాఖ, శ్రీకాకుళం సమన్వయకర్తలు వై.వి.సుబ్బారెడ్డి, బొత్స సత్యనారాయణ మూడు ఉమ్మడి జిల్లాలను సభలు, సమావేశాలతో హోరెత్తించగా గంటా మారతం చాప కింద నీరులా ప్రచార కార్యక్రమాలు పూర్తిచేశారు. ఒకపక్క మంత్రులు ఎమ్మెల్యేలు, కొందరు అధికారులు హల్‌ఛల్ చేస్తున్నా ఏమాత్రం వెరవకుండా టిడిపిని విజయ తీరాలకు చేర్చారు. గంటా మూడు ఉమ్మడి జిల్లాలను ప్రభావితం చేసే ఈ విజయంతో టిడిపి లో కొత్త ఊపును తీసుకువచ్చిన గంటా శ్రీనివాసరావు అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. ఈ గెలుపుతో ఉత్తరాంధ్రలో పార్టీకి పట్టు దొరికినట్టేనని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది

## -వచ్చే ఎన్నికల్లో టీడీపీ దే హవా : మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడి

విశాఖపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని మాజీ మంత్రి విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను విజయపథన నిలిపిన గ్రాడ్యుయేట్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు తాము ఎక్కడా డబ్బులు కానుకలు పంచలేదని స్పష్టం చేశారు. ఆరునెలల ముందే అభ్యర్థి పేరును వైసీపీ ప్రకటించిన విషయాన్ని గంటా ప్రస్తావించారు తమ అభ్యర్థిని ఫిబ్రవరి ఒకటిన ప్రకటించామని అన్నారు. ఈ ఎన్నికలు ప్రభుత్వానికి చెంపపెట్టని గంటా అన్నారు. రాబోయే రోజుల్లో ఇదే ధోరణి కొనసాగుతుందని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండాడ చూడాలని పవన్‌కళ్యాణ్ చెప్పిన విషయం ఈ ఎన్నికల్లో రుజువైందని గంటా విశ్లేషించారు. రాజధాని వ్యవహారం సహా వైసీపీ చెప్పిన మాటలకు ప్రజల్లో విశ్వాసం లభించలేదన్నారు. మూడేళ్ల క్రితం దాదాపు 50ఓటింగ్ సాధించిన వైసీపీ ఇప్పుడు 30 శాతంకు పడిపోయిందన్నారు. ఈ ఓరవడి వచ్చేఎన్నికలకు నాంది అని తెలిపారు. 2024లో టీడీపీదే విజయమని గంటా గంటా పధంగా చెప్పారు.

# నాడు ఎన్టీ రామారావుకి నేడు పవన్‌కళ్యాణ్‌కే అంతటి ప్రభంజనం

## జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు



అనకాపల్లి, మార్చి 17, ప్రభాతవార్త

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన ఎన్నికల కౌంటింగ్ లో ప్రతి రౌండ్ రౌండ్‌కి సౌండ్ లేకుండా వైసీపీ అరాచక పాలనకు పట్టభద్రులు సరైన గుణపాఠం చెప్పారని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అనకాపల్లి నియోజకవర్గం ఇంచార్జి పరుచూరి భాస్కరరావు అన్నారు. అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్మోహన్‌రెడ్డి ధన బలంతో అధికారంలోకి రావాలని కలలుగంటున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలలో ఎలగైన గెలవాని వైసీపీ అడ్డదారులు తొక్కుతూ వాలంటీర్లతో డబ్బులు పంచిపెట్టినా ఎన్ని కుయత్తులు వేసిన పట్టభద్రుల టీడీపీ ని గెలిపించారని తెలిపారు. ప్రజల్లో మార్పు మొదైందని ఈ ఎన్నికలతో వైసీపీ పతనం ప్రారంభమైందని జోష్యం చెప్పారు. ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి అయి ఉండి గుడివాడ అమర్నాథ్ నాలుగేళ్లలో కనీసం రెండు ఉద్యోగాలు ఇవ్వని మంత్రిని మొదటిసారిగా చూస్తున్నాను అని వ్యాఖ్యానించారు. చట్టసభల్లోకి పాసులతో వెళతారో ప్రజలు గెలిపిస్తే వెళతారో కూడో తెలియని గుడివాడ అమర్నాథ్ కి మంత్రి పధవి ఎలా ఇచ్చారో విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS

CLASSIFIEDS

FOR SALE

★ LAND FOR SALE: 700 sqyds, 70x90 feet, park view, north facing corner bit, existing 40 feet bt road, 100 metre from kommadi double road, Contact 9949174550.

(Ro.No.58440)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# స్పందనకు 28 వినతులు



పాడేరు, మార్చి 17, ప్రభాతవార్త

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు 28 ఫిర్యాదులు అందాయి. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడిఏ ప్రాజెక్టుఅధికారి రోణంకి గోపాల క్రిష్ణ, సబ్ కలెక్టర్ వి.అభిషేక్ వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అర్జీలను సంబంధిత అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పాడేరు మండలం దుమ్మాపుట్టు, వల్లాపురం గ్రా మాల పరిధిలో మూడు పందల ఎకరాల సాగుభూమి ఉందని చెక్ డ్యామ్ నిర్మించి సాగునీటి సదు పాయం కల్పించాలని సర్పంచ్ కె.సన్నిబాబు వినతి పత్రం అందజేశారు. పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ బ్యాగాంది గ్రామానికి ఉపాధి హామీ పథకంలో మట్టి రోడ్డు నిర్మించారని వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని సిసి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు ఎస్.రమేష్‌బాబు, ఎస్.రామారావు తదితరులు వినతిపత్రం సమర్పించారు. చింతపల్లి మండలం చౌడుపల్లి పంచాయితీ వాముగెడ్డ గ్రామం లో జియోటవరు నిర్మించాలని గ్రామస్తులు కె.బాలకృష్ణ ఎస్.నాగరాజు వినతిపత్రంలో కోరారు. గిరిజన సంక్షేమశాఖ ఉప సంచాలకులు ఐ.కొండలరావు, జిల్లా వైద్యాధికారి డా.జమాల్ భాషా, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలుడివి ఆర్ఎం రాజు, టి.వేణుగోపాల్, పంచాయితీ రాజ్ ఇఇ కొండయ్యపడాల్, పిఐయు ఇఇ కె.లావణ్యకుమార్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలాకృష్ణ, డిపి ఓ.కొండలరావు, డిఎల్‌పిఓ, పిఎస్ కుమార్, డిఇఓ సలీం భాషా, ఐసిడి ఎస్‌పిడి సూర్య లక్ష్మి పాల్గొన్నారు.

### పాడేరులో మోదకొండమ్మ తల్లి జాతర సందర్భంగా

# రాష్ట్ర స్థాయి మెగా క్రికెట్ టోర్నీకు ఎంట్రీలు ఆహ్వానం

**విజేతలకు ప్రథమ బహుమతి రూ.75వేలు -ద్వితీయ బహుమతి రూ.25వేలు నగదు బహుమతులు**

**-ఈ నెల 30 నుండి క్రికెట్ పోటీలు ప్రారంభం -క్రికెట్ పీస్ బాల్‌తో పోటీలు నిర్వహణ**

పాడేరు, మార్చి17, ప్రభాతవార్త



గిరిజనుల ఆరాధ్య దైవం, ఉత్తరాంధ్ర ప్రజల కల్పవల్లి పాడేరు శ్రీ మోదకొండమ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే, ఆలయ కమిటీ చైర్‌పర్సన్ కొట్టగుల్లి భాగ్య లక్ష్మి, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలం నాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పిన్నయ్యదొర, కార్య దర్శులు ఆదేశాల మేరకు ఈనెల 30 నుండి రాష్ట్రస్థాయి మెగా క్రికెట్ టోర్నీ నిర్వ హిస్తున్నట్లు టోర్నీ నిర్వాహకులు కొట్టగుల్లి సుబ్బారావు, అగతం బిడి రాజారావు, తాంగుల మహేష్, కొంటా దుర్గారావు శుక్రవారం తెలిపారు. ఈ టోర్నీలో గెలు పొందిన జట్లకు ప్రథమ బహుమతిగా రూ.75 వేల నగదు, షీల్డ్, ద్వితీయ బహుమతి రూ.25 వేల నగదు, షీల్డ్ అంద జేస్తామన్నారు. వీటితో పాటు టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు వ్యక్తిగత బహుమతులు కూడా అందజేయనున్నా మన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నీను క్రికెట్ పీస్ బాల్‌తో నిర్వహిస్తామని చెప్పారు. ఈ టోర్నీలో పాల్గొనే క్రికెట్ జట్లు రూ.3వేలు ఎంట్రీ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రతి క్రికెట్ జట్టు విధిగా యూనిఫాం, షూ ధరించాలని కచ్చితంగా క్రికెట్ నిబంధనలు పాటించాలన్నారు. క్రికెట్ కిట్లు లేని జట్లకు నిర్వాహకులు క్రికెట్ కిట్లను సిద్ధంగా ఉంచుతామన్నారు. ఆసక్తి గల క్రికెట్ జట్లు ఈనెల 28లో తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 29న క్రీడాకారుల సమక్షంలో డ్రా తీయనున్నామన్నారు.

# జిల్లా అధికారులు రంపచోడవరం, చింతూరు డివిజన్లలో పర్యటించాల్సిందే

### జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, మార్చి17,ప్రభాతవార్త



అల్లరి జిల్లా అధికారులు రంపచోడవరం, చింతూరు డివిజన్లలో కూడా ప్రతీ నెల పర్యటించాలని జిల్లా కలక్టర్ హుకుం జారీ చేశారు. శుక్రవారం స్పందన అనంతరం హాజరైన అధికారులతో సమీక్షిస్తూ ఆ రెండు డివిజన్లలో కూడా నెలకు కనీసం మూడు రోజులు పర్యటించి దిగువ స్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహించాలని, శాఖాపరంగా అక్కడి సమస్యలను పరిష్కరించాలని కలక్టర్ సూచించారు. స్పందనలో అందిన ప్రతి ఫిర్యాదు నాణ్యవంతంగా పరిష్కరించాలని కలక్టర్ ఆదేశించారు. ఫిర్యాదు అందిన వెంటనే ఒక విచారణాధికారిని నియమించాలని, అవసరమైతే సంబంధిత శాఖాధికారి వ్యక్తిగతంగా విచారణ జరిపి సమస్య పరిష్కరించాలని సూచించారు. స్పందనలో అందిన ఫిర్యాదులను, ఆరోగ్య, ఆర్థికేతర, పాలసీ, ఉపాధి కల్పన అంశాలుగా విభజించి ఆర్థికేతర అంశాలను వెంటనే పరిష్కరించాలని, ఆర్థిక అంశాలు, పాలసీ విషయాలకు సంబంధించి తగు విచారణ జరిపి ఉన్నతాధికారులకు ప్రభుత్వానికి నివేదించాలని, ఫిర్యాదులపై తగిన కారణం నమోదు చేసి ఫోటోలతో సహా వెబ్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి స్పందన దరఖాస్తులను నిరంతరం సమీక్షిస్తున్న విషయం దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని లేదంటే రి ఓపెన్ చేయాల్సిన అవసరం ఉంటుందన్నారు. కోర్టు కేసులకు సంబంధించి వెంటనే కౌంటర్ ఫైల్ చేయాలని, తద్వారా వ్యక్తిగతంగా హాజరయ్యే అవకాశాలు తగ్గుతాయని సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని మూడు నెలల నిత్యావసర వస్తువుల స్టాక్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి, సబ్ కలెక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రోణంకి గోపాలకృష్ణ, సబ్ కలక్టర్ వి.అభిషేక్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీతంలో మెషిన్ లెర్నింగ్‌పై రెండు రోజుల కార్యశాల ప్రారంభం

మాధవధార, మార్చి 17 ప్రభాతవార్త



సీతం కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మెషిన్ లెర్నింగ్‌పై రెండు రోజుల కార్యశాల శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రోజు ఎండ్ టు ఎండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ మెషిన్ లెర్నింగ్ ఇన్ బ్యాంకింగ్ అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ కార్యశాలకు వక్తగా విజిస్ ఐఐసిస్, బెంగళూరు డైరెక్టర్ ఆర విల్లి శ్రీనివాసరావు వచ్చారు. ఆయన బ్యాంకింగ్‌లో మెషీన్ లెర్నింగ్ అమలు గురించి వివరించారు. అంతేకాకుండా మెషిన్ లెర్నింగ్‌లో ప్రాధమిక అంశాలు, బ్యాంకింగ్‌లో మెషిన్ లెర్నింగ్ అనుసరిస్తున్న విధానాలు, అధునాతన కృత్రిమ మేథ, మెషిన్ లెర్నింగ్‌లో అనువర్తనాలు గురించి వివరించారు. మాన్యువల్ లెర్నింగ్‌ని ఉపయోగించి గత విలువలను ఎలా అంచనా వేయాలో కూడా శ్రీనివాస్ రావు వివరించారు. బ్యాంకింగ్ రంగంలో లోపాలను గుర్తించడం గూర్చి వివరించారు. సీతం కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణ రావు, కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డా.వేణుమాధవ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాకినాడలో ఎంవివి వి.చిన్నారావు మీద జరిగిన దాడిని ఖండిస్తున్నాం

మాధవధార, మార్చి 17 ప్రభాతవార్త



ఉప కమిషనర్ విశాఖపట్నం కార్యాలయం నందు రవాణా శాఖ అధికారులు, సిబ్బంది కాకినాడలో జరిగిన ఎంవి ఐ. చిన్నారావుపై జరిగిన దాడిని నిరసిస్తూ నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన ప్రకటిస్తూ ఆ చర్యని ఖండిస్తున్నామని దీటిని రాజా రత్నం తెలిపారు. దానికి సంబంధించిన నిందితుడిని శిక్షించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# పాఠశాలకు పూర్వ విద్యార్థులు సమకూర్చిన సామాగ్రి...



కోటవురట్ల, మార్చి 17 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కోటవురట్ల ప్రభుత్వ పాఠశాల 1985–86 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు వారు పాఠశాలకు ఉపయోగపడే సామాగ్రిని సమకూర్చారు. శనివారం అపూర్వ విద్యార్థులు చదువుకున్న పాఠశాలకు 13 కుర్చీలు ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే 50 స్టీల్ ప్లేట్లు అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం గౌరవ అధ్యక్షులు పెనుమర్తి అప్పలరాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎంతో క్రమశిక్షణ కలిగి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మేము చదువుకున్న పాఠశాలను ఎప్పుడూ గుర్తుంచుకోవాలన్నారు. అలాగే మీరు భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితిలోకి వెళ్లిన తర్వాత మీరు చదువుకున్న విద్యాసంస్థలకు చేయూతనందించాలన్నారు. మేము ఇదే పాఠశాలలో 1885–86లో 10వ తరగతి చదువుకొని బయటకు వెళ్లామన్నారు. మేము చదువుకున్న పాఠశాలకు మా సంఘం తరపున ఎంతో కొంత చేయూత అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సేనాపతి కృష్ణ, షేక్ పాప సాహెబ్, పని మాస్టారు, వర ప్రసాద్ మాస్టారు, హై స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# వీవర్స్ కాలనీ అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనిఖీ

### నిర్వాహకురాలిని అభినందించిన ఎండిఓ దెందుకూరి





నక్కపల్లి, మార్చి 18 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా గల అంగన్వాడీ కేంద్రాల్లో ప్రభుత్వం ఉద్దేశించిన మెనూ ప్రకారం పిల్లలు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేయాలని ఎంపిడిఓ డి.సీతారామ రాజు ఆదేశించారు. ఇక్కడి వీవర్స్ కాలనీలో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో డి.సీతారామరాజు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతున్న పిల్లల శాతం సహా పౌష్టికాహర పంపిణీ విధి విధానాల గురించి అంగన్వాడి వర్కర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన అంగన్వాడీ కేంద్రం నిర్వహణ తీరుతెన్నులు, కేంద్రానికి వస్తున్న పిల్లల సంరక్షణ విధి విధానాలు తదితర అంశాలను ఎంపీడీవో సీతారామరాజు అంగన్వాడి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించిన ఆయన నిర్వాహకురాలు దుర్గారాణిని అభినందించారు. ఆయన అక్కడికి విచ్చేసిన గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం ప్యాకేజీను దుర్గారాణి ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పంచాయితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లలో కుళ్లిన కోడిగుడ్లు





కోటవురట్ల, మార్చి 17 ప్రభాతవార్త

మండలంలోని పలు అంగన్వాడీ సెంటర్లకు కుళ్ళిన కోడిగుడ్లు పంపిణీ చేయడం వల్ల ఇబ్బంది పడుతున్నారు. గత మూడు మాసాల నుండి మండలంలో సెంటర్లకు ఏజెన్సీ ద్వారా సరఫరా అవుతున్న గుడ్లు ఎక్కువ శాతం కుళ్ళిన గుడ్లనే సరఫరా చేస్తున్నారు. శుక్రవారం కైలాసపట్టణంలో ఒక అంగన్వాడీ సెంటర్ ద్వారా పంపిణీ చేసిన గుడ్లలో అన్నీ కూడా కుళ్ళిపోయి ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. కుళ్ళిన గుడ్లు ఈ విధంగా చిన్నారులకు పెడితే అనారోగ్యాలు గురవుతారని అటు తల్లిదండ్రులు ఇటు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కుళ్ళిన గుడ్ల విషయమై అంగన్వాడీ సెంటర్ కార్యకర్తను వివరణ అడగ్గా గుడ్లు ఎలా ఉన్నాయో మేము ఏ విధంగా గుర్తించగలమని పై నుండి సరఫరా చేస్తున్న గుడ్లని తయారు చేస్తున్నామని, అందులో కొన్ని పాడవుతున్నాయని నిర్వాహకురాలు తెలిపారు. ఆ గుడ్లే బాలింతలకు గర్భిణీలకు అందిస్తున్నట్లుగా తెలిపారు. దీనిపై ఐసిడిఎస్ అధికారుల వివరణ కోరగా సంబంధిత అధికారి వారు అందుబాటులో లేరు. ఇప్పటివరకు కోటవురట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో వున్న మండలాన్ని నక్కపల్లి ప్రాజెక్టులో కలిపి వేసిన విషయం తెలిసినదే. కుళ్ళిన కోడిగుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్‌పై అధికారులు తగినచర్యలు తీసుకోవాలని, నాణ్యమైన గుడ్లను సరఫరా చేయాలని తల్లిదండ్రులు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# గంటాకు సత్తా ఉంటే విశాఖలో మళ్లీ పోటీ చేయాలి : వైకాపా నేత వీసం సవాల్

నక్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావుకు సత్తా ఉంటే విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం నుంచి మళ్లీ పోటీ చేయాలని, ఆ సత్తా ఆయనకు ఉందా అంటూ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ సవాల్ విసిరారు. శుక్రవారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి గెలిచినంత మాత్రాన వైకాపా పని అయిపోయిందని ఆయన మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గంటా శ్రీనివాసరావు ఒకచోట ఉండే వ్యక్తి కాదని అటువంటి వ్యక్తి మాట్లాడడం అది కూడా వైకాపా కోసం మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో 2024లో చూపిస్తాదని, ముందు ఉత్తర్ల పోటీ చేసి వైకాపు ఉందో లేదో చూసుకోవాలని, ఆ దమ్ము లేక ఈ విధంగా మాట్లాడుతున్నారని అందులో ఆయన మాట్లాడడం విచిత్రంగా ఉందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని విమర్శించే హక్కు గంటా శ్రీనివాసరావుకు లేదని రామకృష్ణ అన్నారు. ఈ విధంగా మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆయనతో పాటు పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం... పార్టీ శ్రేణుల్లో సంబరాలు





నక్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించడం రెండు చోట్ల అభ్యర్థులు గెలుపొందడంతో పట్టణంలోని టీడీపీ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మందుగుండు సామగ్రి కాల్చి స్వీట్లు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. అధికార పార్టీపై మేధవులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనమని కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. 2024సం.లో చంద్రబాబును సీఎంగా చూడాలన్నదే నేటి ప్రజల ఆశలని, అందుకు ఈ ఎన్నికలు పునాదన్నారు. ఈ ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడిన అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్పారని, ఇప్పటికైనా అరాచకపు పాలన మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైయిబోయిన వెంకట రమణ, జిల్లా నాయకులు దార్ల కృష్ణ, మండల పార్టీ నాయకులు, ఎంపీటీసీ చేపల రాజగురువులు, మేరుగు నాగేశ్వరరావు, అయినంపూడి అప్పలరాజు, అకేటి శాంతి, మీసాల బాబులు, మీగడ సత్యనారాయణ మూర్తి, కోసూరి తాతబాబు, పిక్కి కోదండరావు, రాము, పల్లా రాంబాబు, పెదిరెడ్డి రమేష్, జెసిపల్లి శివాజీ, గంగరాజు, అల్లాడ రాము, తాతారావు, సన్యాసిరావు, గోసల తాతారావు, పూసర్ల రమణ, కొప్పిశెట్టి వీరబాబు, ఎరిపల్లి అప్పలరాజు, పిక్కి రాంబాబు, గుద్దటి సత్తిబాబు, పొడగట్ల రమణ, నూకరాజు, గిడుతూరి బాబ్జీ, కోసూరి శ్రీనులు ఉన్నారు.

# కష్టపడిన వారందరి రుణం తీర్చుకోలేనిది : కొప్పిశెట్టి

నక్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్రా పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేపాడ చిరంజీవి రావు విజయానికి కృషి చేసి టీడీపీకి ఉత్తరాంధ్రలో పట్టు నిరూపించేటట్టు ప్రయత్నించిన అన్ని వర్గాల వారి రుణం తీర్చుకోలేదని టీడీపీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఇంత భారీ విజయం చిరంజీవిరావుకు వరించడానికి మేధావులు, ఉపాధ్యాయులు, పట్టభద్రులు, అన్ని విభాగాలకు చెందిన ఉద్యోగులు, కార్మికులు అందరు ఉన్నారని, వారందరికి టీడీపీ తరుపున ధన్యవాదాలని అన్నారు. ఫలితాలు పూర్తి స్థాయిలో రావడంతో కొప్పిశెట్టి మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో ప్రతీ ఒక్క కార్యకర్త పనిచేస్తే 2024లో అత్యధిక మెజార్టీ సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు వైయిబోయిన వెంకట రమణ, జిల్లా నాయకులు దార్ల కృష్ణ, మండల పార్టీ నాయకులు ఎంపీటీసీ చేపల రాజగురువులు, మేరుగు నాగేశ్వరరావు అయినంపూడి అప్పలరాజు, అకేటి శాంతి, మీసాల బాబులు, మీగడ సత్యనారాయణ మూర్తి, కోసూరి తాతబాబు, పిక్కి కోదండరావు, రాము, పల్లా రాంబాబు, పెదిరెడ్డి రమేష్, జెసిపల్లి శివాజీ, గంగరాజు, అల్లాడరాము, తాతారావు, సన్యాసిరావు, గోసల తాతారావు, పూసర్ల రమణ, కొప్పిశెట్టి వీరబాబు, ఎరిపల్లి అప్పలరాజు, పిక్కి రాంబాబు, గుద్దటి సత్తిబాబు, పొడగట్ల రమణ, నూకరాజు, గిడుతూరి బాబ్జీ, కోసూరి శ్రీనులు ఉన్నారు.

# ఎమ్మెల్సీ గెలుపుపై తాళ్లవలసలో టిడిపి సంబరాలు



భీమునిపట్నం, మార్చి 17, ప్రభాతవార్త

భీమిలి మండలం తాళ్ల వలసలో టిడిపి విజయోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఎంపీటీసీ కోరాడ వెంకటరమణ, భీమిలి మండల టీడీపి అధ్యక్షుడు డి.ఏ.ఎన్.రాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తాళ్లవలస గ్రామం నడుమ భారీ కేక్ కట్ చేసి, భారీగా బాణాసంచా కాల్చారు. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ నారాయణ మూర్తి రాజు, మాజీ జెడ్పిటిసి సరగడ అప్పారావు, పిసిసి అధ్యక్షుడు నరసింహ రాజు, నగరపాలెం మాజీ సర్పంచ్ పొట్నూరు రాము తదితరులు ముందుగా జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. బాణాసంచా కాల్పులతో తాళ్ల వలస జాతీయ రహదారి దద్దరిల్లింది.

# రైతులకు న్యాయం చేయండి... జిజె పురం రైతుల వినతి



నక్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త

మండలంలోని చీడిక రిజర్వాయర్ ఆయకట్టు రైతులకు నీటి నిల్వల విషయమై న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం తహశీల్దార్ నీరజకు ఆ ప్రాజెక్టు ఆయకట్టు రైతులు కరణం చిన కృష్ణమూర్తి, ఈశ్వరరావు, శ్రీను తదితర రైతులు వినతిపత్రం అందజేశారు. పోలవరం ప్రాజెక్టు ఎడమకాలువలో నుంచి చీడిక రిజర్వాయర్‌లోకి నీటిని నింపేందుకు అప్పటిలో సిద్ధమయ్యాయని అందుకు ఇరిగేషన్ అధికారులు ముందుకొచ్చారని కాని ఇప్పుడు ఆటంకం కల్పిస్తున్నారని, న్యాయం చేయాలని కోరారు. తక్షణమే ఆయకట్టు ఆధారంగా సర్వే చేయించి న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

# కోటవురట్ల, నక్కపల్లి సిహెచ్‌సిలను పరిశీలించిన కాయకల్ప టీమ్ సభ్యులు.. సంతృప్తి

నక్కపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి, కోటవురట్ల వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులకు శుక్రవారం సాయంత్రం జాతీయ ఆరోగ్యమిషన్ ఆధ్వర్యంలో కాయకల్ప టీమ్ సభ్యులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ మిషన్ జాయింట్ డైరెక్టర్ డా.నర్సింగరావు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ విభాగపు సిబ్బందితో కలిసి పరిశీలించారు. ముందుగా ఇరువురు ఆసుపత్రుల పరిసరాలను క్షణ్ణంగా పరిశీలించి అనంతరం ఆపరేషన్ థియేటర్ అత్యవసర విభాగం మృతదేహాలు భద్రపరిచే గది డెలివరీ గదులు, స్పోర్ట్స్, ఆరోగ్య, ఇతర వార్డులు, చిన్న పిల్లల వార్డులు ఓపి విభాగం ఇలా అన్ని విభాగాలను పరిశీలించిన అనంతరం పలు సూచనలు చేశారు. ఏఏ విభాగపు ఎక్కడ ఉంది అనేది ఆసుపత్రికి వచ్చే వారికి తెలిసేటట్టు ప్రతీ చోట వాల్ పెయింట్ ద్వారా వ్రాయాలన్నారు. అనంతరం డా.జనార్ధనరావు ఆధ్వర్యంలో డాక్టర్లు జయలక్ష్మి, శిరీషా భార్గవి, వంశీకృష్ణ, హెడ్ వర్స్ ఎ.వరలక్ష్మి, ఇతర సిబ్బంది, ఇమామ్‌లతో సమావేశమై పలు విషయాలు మాట్లాడారు. ఆసుపత్రి ఎప్పుడు శుభ్రంగా ఉండాలని, ఏ విభాగం పాడైంది అనే మాట రాకూడదన్నారు. ఆసుపత్రిలో విభాగాలన్నీ పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

# హస్త కళాకారుల సందర్శించిన ట్రైనీ కలెక్టర్ ధాత్రి రెడ్డి



యలమంచిలి, మార్చి 17 ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక మేజర్ పంచాయితీలో శుక్రవారం ట్రైనీ కలెక్టర్ ధాత్రి రెడ్డి హస్త కళాకారుల సందర్శించారు. ఈ సందర్భంగా హస్తకళాకారులు తయారు చేసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. లక్క బొమ్మలను జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి స్వయంగా తయారు చేశారు. అనంతరం లక్క బొమ్మలను తయారు చేసేవారితో వారి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము సంఘ సభ్యులు రవి దేవరాపల్లి రమణ వై.రమణ డి.రమణబాబు ఎం.ప్రసాద్ పాల్గొన్నారు.

# చిప్పాడ దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వార్షిక ఆరోగ్య శిబిరం

భీమునిపట్నం, మార్చి 17, ప్రభాతవార్త



చిప్పాడ దివీస్ లేబరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వార్షిక ఆరోగ్య శిబిరం మండలం లోని, తూడెం పంచాయితీ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించారు. పంచాయితీ సర్పంచ్ గాలి నర్సయ్యమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో భోగాపురం మండలం, పోలిపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తిరుపతి స్వామి 351 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డా.తిరుపతిస్వామి మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో హెచ్–3 ఎన్–2 ఇన్ ఫ్లూయెంజా వ్యాధి ప్రభలుతున్నదనీ తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ ఉపాధ్యాయులుకు, విద్యార్థులకు సూచించారు. అంతేకాకుండా వాటి లక్షణాలను గురించి, వ్యాధి ఉన్నప్పుడు చేయకూడని పనులు గురించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలిపల్లి ఆసుపత్రి సిబ్బంది ఎన్.జయకుమారి, జి.లక్ష్మణరావు, దివీస్ అధికారి కె.నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్య నారాయణ, రాము, కిషోర్ పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గంధవరం గ్రామంలో పొట్టి శ్రీరాములు జయంతోత్సవాలు



పద్మనాభం, మార్చి 17 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం గంధవరం గ్రామపంచాయితీలో జడ్పీహెచ్ స్కూల్ ప్రాంగణంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలను వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి గుప్తాజీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ముందుగా స్కూలు ప్రాంగణంలో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి క్లబ్ పెద్దలు సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ఘనతను ఈ సందర్భంగా చాటి చెప్పారు. వాసవి క్లబ్ సమాజసేవలో భాగంగా గంధవరం జడ్పీ హైస్కూల్‌కు 500 లీటర్ల నీళ్ల ట్యాంకును సీలింగ్ ఫ్యాన్ ఉచితంగా అందజేశారు. వాసవి క్లబ్ ట్రెజరర్ చెరుకూరి వెంకట రమణ సెక్రటరీ అలుమాలు శెట్టి శ్రీనివాసరావు జోన్ చైర్మన్ కలగర్ల వెంకట బంగారు శెట్టి రీజనల్ చైర్మన్ బండారు బంగారు బాబు జిల్లా ఇన్‌చార్జిలు బొండా సన్యాసిరావు నాలం లక్ష్మణరావు పాఠశాల ఉపాధ్యాయులు ఆర్‌వి నారాయణ దేందేటి రాజు సురేష్ స్కూల్ కమిటీ చైర్మన్ పెద్దలు పాల్గొన్నారు.

# ఉత్తరాంధ్రలో ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతో తెలుగుదేశం పార్టీ శుభారంభం

**ఫలించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కృషి -వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్**

ఆనందపురం, మార్చి 17 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనపై రాష్ట్రంలోని పట్టభద్రులు పూర్తి వ్యతిరేకత కనబరిచారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగించడం తథ్యమని వేములవలస ఉపసర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపుకు మాజీ మంత్రి, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే ఓటమి ఎరుగని గంటా శ్రీనివాసరావు చేసిన కృషి ఫలించిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూడా ఉత్తరాంధ్రలో ఉన్న అన్ని నియోజకవర్గాలు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సారధ్యంలో తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంటుందని జోష్యం చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుని అత్యధిక సీట్లు సాధించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయడం తథ్యమన్నారు. గడచిన నాలుగేళ్లలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న విధ్వంసాలు, ఆకృత్యాల పట్ల పట్టభద్రులు తమ వ్యతిరేకతను బ్యాలెట్ ద్వారా చూపించారని వాఖ్యనించారు. ఇవే ఫలితాలు రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కూడా వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో మార్పు మొదలైందని, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టడానికి సమర్థుడైన చంద్రబాబు నాయుడు అవసరం ఎంతైనా ఉందని నవీన్ జ్ఞానేశ్వర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవి రావు గెలుపుకు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసిన పట్టభద్రులు, వ్యాపా రస్తులు, ఉపాధ్యాయులతో పాటు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

# చిరంజీవిరావు గెలుపు ప్రజల గెలుపే..

### మాజీ మంత్రి కిడారి క్యాంపు కార్యాలయంలో సంబరాలు



పాడేరు, మార్చి17,ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు గెలుపు ప్రజల గెలుపేనని మాజీమంత్రి కిడారి క్యాంపు కార్యాలయంలో నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు సర్పంచులు బాకూరు వెంకట రమణ రాజు పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ విద్యావంతులకు ప్రభుత్వానికి జరిగిన పోరాటంలో ప్రజల పక్షాన విద్యావంతులు నిలిచి పట్టభద్రులు అందరూ వేపాడ చిరంజీవి రావును గెలిపించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని చిరంజీవి రావు గెలుపుకి కృషి చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని యువత నిరుద్యోగం ప్రజలకు మేలు జరగాలంటే భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పరిపాలన కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని వైసిపి ప్రభుత్వంలో సంక్షేమం అభివృద్ధి ఉద్యోగ అవకాశాలు శూన్యమని అందుకే ప్రజల గొంతు వేపాడ చిరంజీవి రావు కావాలని ప్రజల పక్షాన పట్టభ ద్రులు అందరూ వేపాట చిరంజీవి రావును ఓటు వేసి గెలిపించాలని ప్రజల పక్షాన శాసనమండలిలో ప్రజా సమస్యలపై గళం ఎత్తే ప్రజల గొంతు వేపాడ చిరంజీవి రావు అవుతారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. వేపాడ చిరంజీవి రావు గెలుపుకి కృషిచేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టభద్రుల ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. చిరంజీవి రావు ఎమ్మెల్సీగా గెలవడంతో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు అధికత్య తిరుపతిరావు యువ నాయకులు కజ్జా బాబు తదితరులు పాల్గొన్నారు.

18-03Pg6exHMNWJQE :Layout 1 3/18/23 12:36 AM Page 1



# భారీ వర్షంతో రైతులకు అపార నష్టం



**జగ్గయ్యపేట, మార్చి 17, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కురిసిన భారీ వర్షం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలు జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలులలోని గ్రామాల్లో కురిసిన వర్షాలతో ఆరుగాలం శ్రమించిన రైతులు కోలుకోలేని రీతిలో దెబ్బతిన్నారు. కల్లాల్లో ఆరబోసివున్న మిర్చి, మొక్కజొన్న తడిసి ముద్దకావటంతో చేతికి వచ్చిన పంట ఫలితానికి రాకపోవటంతో హతాశులయ్యారు. మిర్చి ధర ఆకాశానికి తాకుతున్న వేళ భారీ వర్షం రైతుల కంట కన్నీరుకు కారణమైంది. తడిసిన ధాన్యం, మిర్చి, మొక్కజొన్నలను కల్లాల్లో చూస్తూ రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రభుత్వమే ఆదుకోవాలని రైతన్నలు అర్థిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు

# దళిత ఆదివాసీలకు రాష్ట్ర బడ్జెట్‌లో మొండిచెయ్యి

**విజయవాడ, మార్చి 17, ప్రభాతవార్త :** దళిత బహుజన శ్రామిక యూనియన్ దళిత ఆర్థిక అధికార ఆందోళన వారి సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.చిట్టిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్ణయం 279వేల 279కోట్ల అంచనాలతో విడుదల చేసిన వార్షిక బడ్జెట్‌లో, మొత్తం డెవలప్‌మెంట్ స్కీమ్స్‌కి వినియోగించాల్సిన బడ్జెట్ 1,59,721, ఇందులో ఎస్సీలకు 16.4% జనాబా నిష్పత్తి ప్రకారం 26194 కోట్లు కేటాయించాల్సి ఉండగా, ఎస్టీలకు 5.3% జనాబా నిష్పత్తి ప్రకారం కోట్లు కేటాయించాల్సి ఉండగా 6929 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నది. జనాబా నిష్పత్తి ప్రకారం కేటాయింపులు ఇవ్వకపోవడం వల్ల దళిత ఆదివాసీలు 7775 కోట్లు నష్టపోయారు. ఈ దళితులకు మిగిలింది మొండిచెయ్యేనన్నారు. ఎస్సీల సంక్షేమం కోసం కేటాయించిన నిధుల్లో కూడా అత్యధికంగా సాధారణ పథకాలకు 11వేల 67కోట్లు కేటాయించి దళితులకు నేరుగా ఉపయోగపడని లక్షేతము కాని పథకాలకు మాత్రం 8938 కోట్లు కేటాయించారు. ఎస్టీల సంక్షేమం కోసం కేటాయించిన బెడ్జెట్‌లో ఎస్టీలకు నేరుగా ప్రత్యక్ష ప్రయోజనం చేకూరాలని పథకాలకు 3859 కోట్లు కేటాయించడం వలన దళిత ఆదివాసీల్లో ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. గత 5 సంవత్సరాల బడ్జెట్ ఇదే వాస్తవాన్ని తేటతెల్లంచేస్తోంది.

ఇలా చేయడం వలన దళిత ఆదివాసీలు 14926 కోట్లు అందకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ ఉపాధి హామీ పెన్షన్ పెళ్లి కానుక సమగ్ర శిక్ష అభియాన్ వంటి సాధారణ పథకాలతో పాటు నవరత్నాలకు ఎస్సీ, ఎస్టీ కాంపోనెంట్ నిధులను మళ్లించారే తప్ప ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక పథకాలు గాని కొత్త పథకాలు గాని బడ్జెట్లో ప్రవేశపెట్టకపోవడం విచారకరం, ప్రయివేటు కాలేజీలో పిజి చదువుతున్న విద్యార్థులకు జగనన్న విద్యాదీవెన, వసతి దీవెనలకు నిధులు కేటాయించకపోవడంతో ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నతి విద్యకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాల్లో ఫలించిన వైఎస్సార్సీ వ్యూహం
## రెండు స్థానాలు అధికారపార్టీ ఖాతాలోకే

**అనంతపురం, మార్చి 17 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో ఇటీవల జరిగిన రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానం ఎన్నికల్లో వైసిపి వ్యూహం ఫలించినట్లు కనిపిస్తోంది. ఎన్నికలు జరిగిన రెండు స్థానాలను వైసిపి మద్దతు ఇచ్చిన అభ్యర్థులే విజయం సాధించడం విశేషం. తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో వైసిపి మద్దతు పలికిన నెల్లూరు జిల్లాకు చెందిన పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. కృష్ణ, చైతన్య విద్యాసంస్థల అధినేతగా ఆయనకు పేరుంది. నెల్లూరు, ప్రకాశం, చిత్తూరు జిల్లాల్లో ప్రైవేటు విద్యాసంస్థలతో సంబంధాలు వున్నాయి. అందులో భాగంగా వైసిపి మద్దతుతో పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పోటీ చేసి పిడిఎఫ్ అభ్యర్థి బాబురెడ్డిపై గెలుపొందారు. అదేవిధంగా పశ్చిమరాయలసీమ శాసనమండలి స్థానంలో వైసిపి మద్దతుతో పోటీ చేసిన ప్రైవేటు స్కూల్స్ రాష్ట్ర అధ్యక్షులు ఎంవి రామచంద్రారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులురెడ్డిపై 165 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపులో ఏ అభ్యర్థికి సరైన మెజార్టీ రాకపోవడంతో ఎలిమినేషన్ ప్రక్రియ చేపట్టారు. చివరికి తక్కువ ఓట్లతో వైసిపి అభ్యర్థి బయటపడ్డాడు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన ఒంటేరు శ్రీనివాసులురెడ్డి తుదివరకు గట్టిపోటీ ఇచ్చారు. ఆయనకు వచ్చిన ఓట్లను చూస్తే పోరాడి ఓడినట్లు అయింది. పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసిన కత్తి నరసింహారెడ్డి మూడవస్థానంలో నిలిచారు. ఇదిలా వుండగా ఎన్నికలు జరిగిన రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాల్లో వైసిపి గెలవడం విశేషం. అయితే ప్రైవేటు స్కూళ్లు, ప్రైవేటు కళాశాలల టీచర్లు, అధ్యాపకులు ప్రధానంగా ఓట్లు వేయడం ద్వారానే వైసిపి మద్దతుదారులు గెలిచారనే అభిప్రాయం వుంది. వైసిపి ప్రభుత్వంపై ప్రభుత్వ టీచర్లలో వ్యతిరేకత వుండడాన్ని దృష్టిలో వుంచుకుని వైసిపి ప్రభుత్వం ప్రైవేటు స్కూల్ టీచర్లకు ఓటు హక్కు కల్పించి వారు కూడా ఎన్నికల్లో పాల్గొనేలా చేయడంలో వైసిపి సక్సెస్ అయింది. అందుకే ఫలితాలు వచ్చాయన్న అభిప్రాయం వుంది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే టీచర్లు, ప్రధానోపాధ్యాయులు, వివిధ ఉద్యోగ సంఘాల గొడుగుల కింద వుండడం ఆయా ఉద్యోగ సంఘాలు వేర్వేరుగా పోటీ చేయడం తదితర కారణాల వల్ల ఓట్లలో చీలికి వచ్చి పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి, హెడ్‌మాస్టర్ల అసోసియేషన్, తదితర సంఘాల తరుపున పోటీచేసిన అభ్యర్థులు ఓడిపోయారనే అభిప్రాయం వుంది.

**ఫలించని రూపాయి డాక్టర్ ప్రయత్నం :**

పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా బరిలో దిగిన డాక్టర్ చామల అనిల్‌వెంకటప్రసాద్‌రెడ్డి అలియాస్ రూపాయి డాక్టర్‌కు ఎన్నికల్లో దాదాపు 3210 ఓట్లు వచ్చాయి. లండన్‌లో వైద్యవృత్తి విడిచిపెట్టి సామాజిక సేవ చేయాలని ఇండియాకు వచ్చి ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల బరిలో దిగారు. ఎన్నికల్లో గెలుపు కోసం గట్టి ప్రయత్నమే చేశాడు కానీ చివరికి ఫలితం దక్కలేదు. తొలి విడత ఓట్ల లెక్కింపులోనే వైసిపి మద్దతుదారుడు ఎంవి రామచంద్రారెడ్డికి 8,846 ఓట్లు రాగా ఇండిపెండెంట్ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసులురెడ్డికి 6,853 ఓట్లు వచ్చాయి. రూపాయి డాక్టర్‌కు 3,212 ఓట్లు రాగా, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డికి 4,162 ఓట్లు వచ్చాయి. హెడ్మాస్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జివి నారాయణరెడ్డికి 1345 ఓట్లు వచ్చాయి. డాక్టర్ ఎస్.మాధవరావుకు 354, దాసరి రామశేషయ్యకు 187 ఓట్లు వచ్చాయి. ఇదిలా వుండగా రాష్ట్రంలో మూడు పట్టభద్రుల ఎంఎల్‌సి స్థానాలకు, రెండు ఉపాధ్యాయ ఎంఎల్‌సి స్థానాలకు ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పట్టభద్రుల స్థానాల్లో టిడిపి హవా కొనసాగుతుండడంతో ప్రభుత్వంపై వ్యతిరేకత ఓట్ల రూపంలో కనిపిస్తోందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ ఎన్నికలు ఫలితాలు వైసిపి ప్రభుత్వానికి ఒక ముందస్తు హెచ్చరికలా వున్నాయని అభిప్రాయం వుంది. ఈ గుణపాఠం నుండి తేరుకుని వైసిపి ప్రభుత్వం దిద్దుకోకపోతే రాబోయే రోజుల్లో గడ్డుపరిస్థితులు తప్పవని పరిశీలకులు భావిస్తున్నారు.

# ఎంఎంవిఐపై కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తి దాడి
## వాగ్వాదంతోనే తలెత్తిన ఘర్షణ - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ

**కాకినాడ బ్యూరో,మార్చి 17, ప్రభాతవార్త** కాకినాడకు చెందిన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.చిన్నారావు విధుల్లో బాగంగా స్థానిక దేవాదాయ శాఖ డీసీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉదయం కొబ్బరి బొండాలు అమ్ముతున్న టాటా ఏస్ వాహనం వద్ద ఆగి సదరు వాహనానికి సంబందించిన పత్రాలను చూపించమని వాహన యజమానిని అడిగారు.వాహన యజమాని పెంటా వెంకట దుర్గాప్రసాద్,ఎఎంవిఐ చిన్నారావుల మద్య వాగ్వివాదం జరిగింది.దీంతో కోపోద్రికుడైన వెంకట దుర్గాప్రసాద్ తన దగ్గర ఉన్న కొబ్బరి బొండాలు చెక్కే కత్తితో చిన్నారావుపై దాడి చేశాడు.నగరంలో ఒక్కసారిగా కలకలం రేపిన ఈ ఘటనను అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఎఎంవిఐ కారు డ్రైవర్ చేతివేళ్ళు తెగిపడ్డాయి.అడ్డుకునేందుకు వెళ్ళేవారిని తన వద్దకు ఎవ్వరూ రావద్దంటూ కత్తితో బెదిరిస్తూ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చిన్నారావును విచక్షణారహితంగా కత్తితో పలు చోట్ల నరకడంతో తీవ్రగాయాలయ్యాయి.సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వెంకటదుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకున్నారు.తీవ్రగాయాలపాలైన ఎఎంవిఐ చిన్నారావును చికిత్స నిమిత్తం కాకినాడలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ ఘటనపై కాకినాడ జిల్లా ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు, డి.ఎస్.పి. మురళీకృష్ణారెడ్డి,అడ్మిన్ ఎస్పీ శ్రీనివాస్ కాకినాడ జిజిహెచ్‌కు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శుక్రారం ఉదయం గం: 8:15ల ప్రాంతంలో వ్యాన్‌పై కొబ్బరి బొండాలు అమ్ముతున్న పెంటా దుర్గాప్రసాద్ అనే వ్యక్తి వద్దకు తనికీలో బాగంగా వ్యాన్ రికార్డు,వ్యాన్ ఫిట్నెస్ సర్టిపికెట్,ఇన్సూరెన్స్ వివరాల గురించి అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.చిన్నారావు అడుగగా ఇద్దరి మద్య ఘర్షణ జరిగిందని,ఆ సమయంలో ఒకరినొకరు తిట్టుకొనగా ఆవేశానికి లోనైన కొబ్బరి బొండాలు అమ్మే వ్యక్తి దుర్గాప్రసాద్ కొబ్బరి బొండాలు చెక్కే కత్తితో చిన్నారావును నరకడం జరిగిందన్నారు.ఘటన జరిగిన కొద్ది నిమిషాలలోనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దుర్గాప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని తీవ్రంగా గాయపడిన చిన్నారావును కాకినాడ జిజిహెచ్‌కు చికిత్స నిమిత్తం తరలించడం జరిగిందని,ఘటనకు సంబందించి కేసు ధర్యాప్తు చేస్తున్నామని ఎస్పీ రవీంద్రనాథ్‌బాబు తెలిపారు.

**ఘటన చాలా విషాదకరం :**

**అడిషనల్ ట్రాన్స్‌ఫోర్ట్ కమీషనర్ ఎస్ఎవి.ప్రసాదరావు**

ఉమ్మడి తూర్పు జిల్లాలో సుమారు నాలుగు వందల మంది ట్రాన్స్‌ఫోర్ట్ శాఖలో విధులు నిర్వహిస్తున్నారని,ఇలాంటి ఘటనలు జరగడం చాలా విషాదకరమని అడిషనల్ ట్రాన్స్‌ఫోర్ట్ కమీషనర్ ఎస్ఎవి.ప్రసాదరావు అన్నారు.రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ ఆదేశాల మేరకు ప్రసాదరావు కాకినాడ చేరుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..విధుల నిర్వహిస్తున్న అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ చిన్నారావుపై దాడి చేయడం చాలా దారుణమన్నారు.ఈ దారుణ ఘటనకు సంబందించి నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# ఆసక్తికరంగా శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం

**విజయవాడ,మార్చి17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం ఆసక్తికరంగా జరుగుతునా న్నయి.పలు అంశాలపై ఆసక్తికర విషయాలని మంత్రులు ,అధికార,విపక్షాల సభ్యుల ప్రశ్నలకు ఒపిగ్గా బదులిస్తున్నారు.శాసనసభలోను మంత్రులు పలు విషయాలను వెల్లడిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో విపక్ష సభ్యులు గందరగోళం సృష్టిస్తున్నా,మంత్రులు సమాధానాలు ఉద్వేగంగా చెబుతున్నారు,టీడీపీ సభ్యులు తమకు అడ్డుతగులుతున్నామంత్రులు వాస్తవాలు చెబుతుంటే తట్టుకోలే సభను తప్పుదారి పట్టించేలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలోని ప్రజలందరికి నాణ్యమైన,ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకున్నట్లు వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజనీ తెలిపారు.ఇందులో భాగంగానే రాష్ట్రంలోని 1142 పీహెచ్‌సీలలో 1125 పీహెచ్‌సీలను రూ.670 కోట్లుతో ఆధునీకరించామన్నారు.టీడీపీ హాయంలో అయిదు పీహెచ్‌సీలనే కొత్తగా ఏర్పాటు చేసారన్నారు. మా ప్రభుత్వం 88 కొత్త పీహెచ్‌సీలు ఏర్పాటు చేస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెట్టామన్నారు.ప్రతి పీహెచ్‌సీలో కచ్చితంగా 14 మంది వైద్య సిబ్బంది ఉండేలా నియామకాలు చేపట్టామన్నారు.175 రకాల మందులను ఉచితంగా ఇస్తున్నామన్నారు.దీంతో ఓపీల సంఖ్య పెరిగిందన్నారు. పీహెచ్‌సీలోనే స్క్రీనింగ్ లేబోరేటరీ సదుపాయాలు తీసుకొచ్చామన్నారు. ప్రతి రెండు వేల జనభాకు వైఎస్సార్ విలేజీ హెల్త్ క్లినిక్స్ తీసుకొచ్చామన్నారు.గంజాయి సాగు నుంచి గిరిజనులకు విముక్తి ఆంధ్ర- ఒడిశా సరిహద్దుల్లో మా ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ పరివర్తన్‌తో అమాయక గిరిజనులను గంజాయి సాగు ఉచ్చు నుంచి కాపాడుతున్నామన్నారు.శాటిలైట్ ఫోటోల సాయంతో ఏజెన్సీ ప్రాంతాల్లోని 8,554 ఎకరాల్లోని గంజాయి, పంటను ధ్వంసం చేసామన్నారు.మాపై విమక్శిస్తున్న ప్రతి పక్షాల శాటిలైట చిత్రాలు చూసైనా వాస్తవాలు తెలుసుకోవాలన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలోని 10 ఏజెన్సీ మండలాల్లోని గంజాయి సాగులకుండా చేసామన్నారు.ఆరు మండలాల్లోని గిరిజనులు స్వచ్ఛందంగా సాగును వదిలేసారు.వీరందరికి స్వయం ఉపాధితో పాటు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామన్నారు.టీడీపీ హాయంలో 200 ఎకరాల్లో మాత్రమే గంజాయిని ధ్వంసం చేసారు

.హోంశాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ దిశ యాప్‌తో ఆపదలో ఉన్న మహిళలను క్షణాల్లోనే రక్షిస్తా మన్నారు.రహదారులపై మంత్రి దాడిశెట్టిరాజా, సాంఘిక సంక్షేమంపై మంత్రి మెరుగు నాగార్జున, వ్యవసాయశాఖపై మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి మాట్లాడారు.

# కౌంటింగ్ కేంద్రం వద్ద హై టెన్షన్
## - ఓట్లు తారు మారు చేస్తున్నారని వైఎస్సార్సీ అభ్యర్థి ఆరోపణ
## - ఓటమి భయంతోనేనన్న టిడిపి నేత



విలేకర్లతో మాట్లాడుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

**అనంతపురం సిటీ, మార్చి 17 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ హోరా హోరీగా కొనసాగుతోంది. గురువారం సాయంత్రం ప్రారంభించిన పట్టభద్రుల ఓట్ల లెక్కింపు శుక్రవారం కూడా కొనసాగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డిపై స్వల్ప మెజార్టీతో కొనసాగుతున్నారు. 8 రౌండ్లు ముగిసే సమయానికి 14,049 ఓట్ల ఆధిక్యంతో వైసీపీ అభ్యర్థి ముందజలో ఉన్నారు. అయితే 8వ రౌండ్‌లో 19వ టేబుల్‌లో వైసీపీకి చెందిన ఆరు ఓట్లను టిడిపి నేతల కట్టలలో కలిపేయడంతో వైసీపీ అభ్యర్థి అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఎన్నికల అధికారి పొరపాటు అయిందని చెప్పడంతో వైసీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి ఎన్నికల సంఘానికి కౌంటింగ్ ప్రక్రియపై ఫిర్యాదు చేశారు. స్వల్ప ఓట్ల తేడాతోనే హోరాహోరీగా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండటంతో ఇరు పక్షాలు ప్రతి ఓటును ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఒకానొక దశలో పరిస్థితి ఉద్రిక్తం తలెత్తుతుందని భావించిన పోలీసులు ప్రత్యేక సిబ్బందిని బందోబస్తుగా ఏర్పాటు చేస్తున్నారు.

**పోలింగ్ కేంద్రమా.. టీడీపీ కార్యాలయమా..? :**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వెన్నపూస రవీంద్రారెడ్డి**

జెఎన్‌టియు ప్రాంగణంలో జరుగుతున్న పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో టీడీపీ నేతలు పెద్ద ఎత్తున కౌంటింగ్ కేంద్రంలో మోహకరించారని, ఇది కౌంటింగ్ కేంద్రమా.. టీడీపీ కార్యాలయమా అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి మీడియా ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. 8వ రౌండ్‌లో 19వ టుబుల్‌లో వైఎస్ఆర్‌సిపికి పోలైన ఓట్లను టీడీపీ ఓట్లలో కలిపి వేయడంతో వైసీపీ అభ్యర్థి రవీంద్రారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పోలింగ్ కేంద్రంలో సత్యసాయి జిల్లా, కడప జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారధి, శ్రీనివాస్‌రెడ్డితోపాటు పలువురు టిడిపి ముఖ్య నేతలు అక్రమంగా తిష్టవేసి కౌంటింగ్ సిబ్బందిపై ఒత్తిడి తీసుకొచ్చి భయాందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు. 19వ టేబుల్‌లో 6 ఓట్లను టీడీపీలో కలిపారని, ఇదే స్థాయిలోనే ఉదయం నుంచి అనేక టేబుళ్లలో జరిగిందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కౌంటింగ్ ప్రక్రియను నిలిపివేసి రీ కౌంటింగ్ జరపాలని రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. టిడిపి నేతలు కౌంటింగ్ కేంద్రంలో సెల్‌ఫోన్లను పెట్టుకుంటున్నా అధికారులు పట్టించుకోక పోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రతి కౌంటింగ్ వద్ద ఇండిపెండెంట్ పాసులు, ఇతరాత్ర పాసులు ధరించి టిడిపి ముఖ్య నేతలు కూర్చుని దౌర్జన్యం చేస్తూ ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. కౌంటింగ్ కేంద్రంలో జరుగుతున్న టీడీఈప నేతల దౌర్జన్యాలను ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. తమ ఓట్లను టీడీపీ నేతల ఓట్లలో కలిపిన విషయాన్ని ఎన్నికల అధికారులు కూడా అంగీకరించారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఓటమి భయంతోనే ఆరోపణలు చేస్తున్నారన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ ఇప్పటి వరకు తానే ముందంజలో ఉన్నానని ఆయన గుర్తు చేశారు.

ఓటమి భయంతోనే ఆరోపణలు : టిడిపి కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి కౌంటింగ్ ప్రక్రియలో టిడిపి నేతలు దౌర్జన్యాలు చేస్తున్నారని వైసిపి అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి చేసిన ఆరోపణలను కడప పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి ఖండించారు. రాష్ట్రంలో జరిగిన మూడు పట్టభద్రుల ఎన్నికల్లో రెండు చోట్ల టిడిపి అభ్యర్థులు విజయవం సాధించబోతున్నారని,

పశ్చిమ రాయలసీమ స్థానంలో కూడా టీడీపీ విజయం సాధిస్తుందన్న భయంతోనే వైసీపీ అభ్యర్థి నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రెండో ప్రాధాన్యత ఓట్లు టీడీపీకి అత్యధికంగా పడ్డాయని, రెండో ప్రాధాన్యత ఓట్లతో టిడిపి అభ్యర్థి విజయవం సాధించబోతున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# ప్రజల్లో ప్రభుత్వంపై మొదలైన వ్యతిరేకత
## - రాష్ట్రంలో సైకో పాలన నడుస్తోంది
## - ఎమ్మెల్సీల గెలుపుతోనే వైఎస్సార్సీకి రోజులు దగ్గరపడ్డాయి
## - టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**మదనపల్లె మార్చి 17, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలతో విసిగి వేసారి పోతున్న రాష్ట్ర ప్రజలు ప్రభుత్వంపై పూర్తి స్థాయిలో వ్యతిరేకత చూపుతున్నారని రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సైకోలా వ్యవహరిస్తున్నారని, ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో తెదేపా ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపుతోనే వైకాపా పార్టీకి రోజులు దగ్గర పడ్డాయని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్రలో భాగంగా శుక్రవారం తంబళ్లపల్లె నియోజకవర్గం ములకల చెరువు మండల కేంద్రంలో తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెదేపా ఇన్‌ఛార్జి జి.శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో పాల్గొన్న లోకేష్ తెదేపా శ్రేణులనుద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజల్లో చైతన్యం నింపేందుకు కుప్పం నియోజకవర్గంలో పాదయాత్ర మొదలు పెట్టి అన్ని నియోజకవర్గాల్లో పర్యటిస్తూ 4వేల కి.మీ యువ గళం పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం పీఠం కోసం ప్రజలకు ఎన్నో అబద్ధపు వాగ్దానాలు చేసిన జగన్ సీఎం అయ్యాక వాటిని పక్కన పెట్టి ప్రజలను మోసం చేశారన్నారు. ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం రాష్ట్రంలో తాలిబన్ల పరిపాలన కొనసాగిస్తున్నట్లుందని తెలిపారు. సీఎం అయిన వారం రోజుల్లోనే ప్రభుత్వ ఉద్యోగుల సీపీఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా వాటి గురించి పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం నిషేధం అమలు చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చి రాష్ట్రంలో ఎక్కడ చూసినా కల్తీ మద్యాన్ని అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉన్న కార్పొరేషన్లు పూర్తిగా తొలగించి వారికి అన్యాయం చేయడం జరిగిందన్నారు. 45 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుపేదలకు పింఛను సరఫరా చేస్తానని హామీ ఇచ్చి ఇంత వరకు పట్టించుకోలేదన్నారు. ఉన్న పాఠశాలలను కూడా మూసివేస్తూ విదేశీ విద్య కూడా రద్దు చేసిన ఘనత జగన్‌కు దక్కిందన్నారు. ఎన్నికల ముందు రైతులు పండించిన పంటలను ప్రభుత్వం గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చి వాటిని కొనుగోలు చేసే పనులు పక్కన పెట్టి రైతుల బోర్లకు మీటర్లు బిగించే పనులు చేస్తూ రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ బిడ్డనని చెప్పుకునే జగన్ హంద్రీనివా, గాలేరు కాలువ పనులను ఇంత వరకు పూర్తి చేయలేక ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు వివరించారు. ప్రతి సంవత్సరం నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని, అందుకు సంబంధించి ప్రతి సంవత్సరం ఉద్యోగాల క్యాలెండర్ను విడుదల చేస్తానని రాష్ట్రంలోని నిరుద్యోగులను నమ్మించి నాలుగు సంవత్సరాలు అయినా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉన్న పరిశ్రమలను పక్క రాష్ట్రాలకు తరిమికొడుతూ రాష్ట్రంలో మరింత నిరుద్యోగిత పెంచుతూ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వంపై ప్రశ్నించిన వారిపై పోలీసుల ద్వారా కేసులు పెట్టడం, గూండాల ద్వారా దాడులు చేయడం, భూ కబ్జాలు, ఇసుక దందాలు పెట్రేగిపోతున్నాయన్నారు. ప్రజల ధనాన్ని దోచుకుంటూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో కురబలకోట, అంగళ్లు ప్రాంతంలో పోలీసులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములు వందల ఎకరాలు, వేల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారన్నారు. తంబళ్లపల్లె మల్లయ్యకొండ దేవాలయంలో ఉన్న మూల విగ్రహాన్ని ఏం చేశారు. అది ఎక్కడుందని ప్రశ్నించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యలో శాసన సభ్యులు గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి నియోజకవర్గంలో ఉన్న సంపదను దోచుకుంటున్నట్లు తెలిపారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు చేసిన తంబళ్లపల్లె మండల వైకాపా జడ్పీటీసీ భర్త కొండ్రెడ్డిని జిల్లా బహిష్కరణకు గురి చేశారన్నారు. అన్ని హంగులున్న మదనపల్లిని జిల్లా కేంద్రంగా ప్రకటించాల్సి ఉండగా పెద్దిరెడ్డి కుటుంబం స్వలాభం కోసం మారుమూలున ఉన్న రాయచోటిని జిల్లా కేంద్రంలోకి మల్లించారన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే జిల్లా కేంద్రంగా చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనివా పనులు పూర్తి చేస్తామని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కలల్పిస్తామని మదనపల్లి టమోటా మార్కెట్టును దత్తత తీసుకొని మార్కెట్ అభివృద్ధి కృషి చేస్తామన్నారు. అరాచక పాలన సాగిస్తున్న వైకాపా గద్దె దించాలని ప్రజలను కోరారు. అనంతరం ములకల చెరువు నుంచి అనంతపురం జిల్లా అయిన చీకటి మానుపల్లి మీదుగా యువగళం పాదయాత్ర కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జి శంకర్ యాదవ్, టీడీపీ నాయకులు గంటా నరహరి, కొల్లు రవీంద్ర, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుత్తికొండ త్యాగరాజు, రాష్ట్ర తెలుగు మహిళా నాయకురాలు పర్వీన్ తాజ్, జడ్పీటీసీ కువైట్ శంకర్, మండల అధ్యక్షులు సిద్దప్ప, ఉపాధ్యక్షులు వెంకట స్వామి, కేవీ రమణ, మౌలా, భజంత్రీ రామానుజులు కేశవులు, చిన్న కృష్ణ, కట్ట హరి, నరసింహారెడ్డి, సుబ్బి నాయుడు, విజయ్‌కుమార్, రెడ్డప్ప, శ్రీనివాసులు, సోము, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి నారా చంద్రబాబు వరుస లేఖలు



**మంగళగిరి, మార్చి 17, ప్రభాతవార్త :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ పరిణామాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు వరుసగా రెండు లేఖలు రాశారు.ఎన్నికల కౌంటింగ్‌లో అక్రమాలపై ఎస్ఈసీకి చంద్రబాబు మొదటి లేఖ రాశారు.అలాగే అనంతపురం కౌంటింగ్ సెంటర్‌కు ఇతర ప్రాంతాల వ్యక్తుల తరలింపు,కౌంటింగ్‌లో ప్రతి రౌండులో ఏజెంట్ సంతకం తీసుకునే అంశాలను రెండో లేఖలో పేర్కొన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో అధికార వైసీపీ అక్రమాలు,ఉల్లంఘనలకు పాల్పడుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి రాసిన లేఖలో చంద్రబాబు ఆరోపించారు.వైసీపీ మూకలు అక్రమ పద్దతుల ద్వారా పట్టబద్రుల ఎమ్మెల్సీ కౌంటింగ్ ప్రక్రియను ప్రభావితం చేసే ప్రయత న్నం చేస్తున్నారని ఆ లేఖలో పేర్కొన్నారు.

**--కౌంటింగ్ సెంటర్‌లోనికి గూండాలు ప్రవేశించడమా?**

అనంతపురంలో పశ్చిమ రాయలసీమ గ్రాడ్యుయేట్‌ల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలకు ప్రయత్నించారని పేర్కొన్నారు.గురువారం రాత్రి 10.30గంటల ప్రాంతంలో వైసీపీ గూండాలు ఎలాంటి పాసులు లేకుండా అక్రమంగా కౌంటింగ్ సెంటర్‌లోనికి వెళ్ళి అలజడి సృష్టించారని లేఖలో చంద్రబాబు ఆరోపించారు.టిడిపి కౌంటింగ్ ఏజెంట్లపై దాడిచేసి కౌంటింగ్ స్టేషన్‌లో గందరగోళం సృష్టించారంటూ చంద్రబాబు ఆందోళన వ్యక్తంచేశారు.ఎలాంటి పాసులు లేకుండా అక్రమంగా కౌంటింగ్ సెంటర్‌లోనికి ప్రవేశించిన రౌడీలను పోలీసులు అరెస్టు చేయకపోవడం దారుణమని లేఖలో తెలిపారు.వైసీపీ గూండాలకు రక్షణగా నిలిచిన పోలీసులు,టిడిపికి చెందిన కౌంటింగ్ ఏజెంట్ ధనుంజయరెడ్డిని మాత్రం అరెస్టు చేశారంటూ లేఖలో చంద్రబాబు ఆక్షేపించారు.ఓటమి ఖాయమనే వైసీపీ గూండాలతో దాడులు...ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి నుంచి బయటపడడానికి,వైసీపీ నేతలు కౌంటింగ్ స్టేషన్‌పై గూండాలను పంపించి దాడికి పాల్పడ్డారని తెలుస్తుందని చంద్రబాబు ఆరోపించారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్‌లో ఓటమి ఖాయమని తేలిపోవడంతో..ఆ భయం కారణంగానే అక్రమాలకు వైసీపీ నేతలు సిద్దమయ్యారనే విషయం స్పష్టమవుతుందన్నారు.ఎన్నికల్లో గెలుపొందేందుకు వైసీపీ గూండాలకు ఇలాంటి అక్రమాలు అలవాటుగా మారాయని దుయ్యబట్టారు.ఒత్తిడులకు లొంగుతున్న ఎన్నికల సిబ్బంది,అధికార వైసీపీ ఒత్తిడి కారణంగా ఎన్నికల సిబ్బంది చట్టప్రకారం విధులు నిర్వర్తించలేకపోతున్నారని చంద్రబాబు అనుమానం వ్యక్తంచేశారు.ఈ నేపథ్యంలో మూడు పట్టభద్రుల నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రాల్లో తక్షణమే భద్రతను పెంచాలని విజ్ఞప్తి చేశారు.ఎన్నికల పరిశీలకులు కౌంటింగ్ ప్రక్రియలో చురుగ్గా పాల్గొనేలా చూడాలని కోరారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన చంద్రశేఖర్‌రెడ్డి
## - పిడిఎఫ్ అభ్యర్థిపై 1043 ఓట్ల తేడాతో విజయం సాధించిన వైనం
### - ఉపాధ్యాయలు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా - ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెల్లడి



**నెల్లూరు, మార్చి17 ప్రభాతవార్త:** తూర్పురాయసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపా పార్టీ బలపరిచిన అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాదించి చరిత్రను తిరగరాశాడు. జిల్లా ఏర్పడిన నాడినుండి ఆనవాయితీగా వస్తున్న పిడిఎఫ్ అభ్యర్థుల విజయ పరంపరకు అడ్డుకట్ట వేసి 1043 ఓట్ల ఆధిక్యంతో ఆయన విజయం సొంతం చేసుకున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం చిత్తూరులోని ఆర్‌విఎస్ లా కళాశాల ప్రాంగణంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ శుక్రవారం తెల్లవారుజామున 3 గంటలవరకు సాగింది. అనంతరం విజేతలను ఉన్నతాధికారులు అధికారికంగా ప్రకటించి డిక్లరేషన్‌ను అందజేశారు. కాగా ఓట్ల లెక్కింపులో మొత్తం నాలుగు రౌండ్లు జరుగగా పిడిఎఫ్ అభ్యర్థి బాబురెడ్డి అధికార వైకాపా అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి గట్టి పోటీని ఇచ్చారు. నాలుగురౌండ్లు పూర్తి అయ్యే సరికి 1726 ఓట్లను సాధించి తమ ప్రత్యర్థి బాబురెడ్డిపై 431ఓట్ల మెజారిటీని సాధించారు. ఏ అభ్యర్థికి 50శాతం కంటే ఎక్కువ ఓట్లు రాకపోవటంతో రెండ ప్రాధాన్యత ఓట్లను లెక్కించాల్సిన పరిస్థితి నెలకొంది. మొత్తం 24291 ఓట్లకుగాను చంద్రశేఖర్‌రెడ్డి 11714ఓట్లు సాధించగా బాబురెడ్డి 10671 ఓట్లు సాదించి గట్టి పోటీ ఇచ్చారు. కాగా 1043 ఓట్ల ఆదిక్యంతో వైకాపా అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. శుక్రవారం డిక్లకేషర్ అందుకునక్న అనంతరం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు.

## 'దసరా' సెన్సార్ కంప్లీట్: రిలీజ్‌కు రెడీ



పాన్‌ఇండియా మార్కెట్‌లో ఉన్న తాజా చిత్రాల్లో నాచురల్‌స్టార్ నాని హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్‌గా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కించిన సాలిడ్ మాస మూవీ 'దసరా'... ఇపుడు పాన్‌ఇండియా స్థాయిలో మంచి ప్రమోషన్లలోబిజీగా ఉంది యూనిట్.. రీసెంట్‌గా సినిమా సెన్సార్ పనులు పూర్తిచేసుకుంది.. మొత్తం 2 గంటల 38 నిముషాల నిడివి ఉంది..సెన్సార్ నుంచి యుబైఎ సర్టిఫికెట్ అందుకుంది.. ఈచిత్రం రిలీజ్‌కు చాలా సమయం ఉన్నప్పటికీ ఇబ్బంది లేకుండా ప్లానింగ్‌తో రిలీజ్‌కు మూవీ సిద్ధమవుతోంది.. ఈ సినిమాకు సంతోష్ నారాయణన్ సంగీతం అందిస్తున్నారు.ఎస్ఎల్‌వి సినిమాస్ భారీ బడ్జెట్‌తో నిర్మాణం వహించిన ఈసినిమా ఈనెల 30న భారీస్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'జవాన్' రిలీజ్ వాయిదా!?

బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్‌ఖాన్ నటించిన తాజా చిత్రం 'పఠాన్'తో బిగ్గెస్ట్ కంబ్యాక్‌ను అందుకున్నారు. ఆయన నటించిన మరో తాజా చిత్రం 'జవాన్' ఇపుడు రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఈచిత్రాన్ని కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కించారు.. షూటింగ్ శరవేగంగా పూర్తచేసుకుంటూ





ఉండగా, మేకర్స్ ఈసినిమా ఆల్‌రెడీ జూన్ రిలీజ్‌కు ఎపుడో ఫిక్స్‌చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ మూవీ రిలీజ్ డేట్‌పై తాజా బజ్ విన్పిస్తోంది... దీని ప్రకారం రిలీజ్ జూన్ నుంచి వాయిదా పడినట్టు తెలుస్తోంది... ఈ రిలీజ్ బహుశా దసరా కానుకగా ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే అధికారికంగా ఎలాంటి ప్రకటన రాలేదు.. వివరాలు తెలియాలంటే కొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే మరి.

## రంగమార్తాండ..రిలీజ్‌కు రెడీ

ప్రముఖ విలక్షణ నటుడు ప్రకాష్‌రాజ్ నటించిన చిత్రం 'రంగమార్తాండ'. వెండితెరపై విడుదలకు సిద్ధమైంది.. క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో బ్రహ్మానందం, రమ్యకృష్ణ కీలకపాత్రల్లో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈచిత్రాన్ని



ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనుంది.. ఈచిత్రం మార్చి 22న థియేటర్లలోకి రానుందని మేకర్స్ కన్ఫర్మ్ చేశారు. మరో విషయం ఏంటంటే. సినిమా సెన్సార్ పూర్తిచేసుకుంది క్లీన్‌యు సర్టిఫికెట్ అందుకుంది.. ఎమోషనల్ డ్రామాగా రూపొందిన ఈచిత్రంలో శివాత్మిక రాజశేఖర్, రాహుల్ సిప్లిగంజ్, ఆదర్శ్ బాలకృష్ణ, అనసూయ భరద్వాజ్ ముఖ్యపాత్రల్లో కన్పించనున్నారు. హౌస్‌ఫుల్ మూవీస్, రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈచిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా సంగీతం అందించటం విశేషం.

## బ్యూటీభామ క్లారిటీ



కన్నడలో బ్లాక్‌బస్టర్ హిట్ అయిన చిత్రం 'కేజీఎఫ్'. ఈచిత్రంలోని జంట రాకింగ్‌స్టార్ యష్, హీరోయిన్ శ్రీనిధి శెట్టికు అపరమైన క్రేజీ ఏర్పడింది.. ఈచిత్రంతో వీరికి ఎంతో పేరు వచ్చిది.. తాజాగా కొన్ని షాకింగ్ రూమర్స్ శ్రీనిధి శెట్టి, యష్ విషయంలో విన్పించాయి. ఈ సినిమా చేస్తున్న టైంలో యష్ శ్రీనిధిని ఇబ్బంది పెట్టేవాడని, ఆయనతో వర్క్‌చేయటం చాలా అసౌకర్యంగాఫీల్ అయ్యిందంటూ కొన్ని షాకింగ్ రూమర్స్ సోషల్ మీడియాలోకొందరు స్ప్రెడ్ చేయటానికి యత్నించారు. శ్రీనిధి శెట్టి వెంటనే స్పందించింది.. కొంతమంది సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం స్ప్రెడ్ చేయటానికి మాత్రమే వినియోగిస్తున్నారని, నేను మాత్రం నా ప్రేమను సంతోషాన్ని పంచుకోవటానికి మాత్రమే వినియోగిస్తానని .. ఇపుడు ఏదైతే తప్పుడు సమాచారం స్ప్రెడ్ అవుతుందో అందరికీ క్లారిటీ ఇస్తున్నానని అన్నారు. కేజీఎఫ్ చేస్తన్న టైంలో రాకింగ్‌స్టార్ యష్ గారితో వర్క్ చేయటం ఎంతో ఆనందంగా అన్పించిందన్నారు. ఆయనొక జెంటిల్‌మెన్ అన్నారు. మంచి ఫ్రెండ్ కూడ అంటూ పేర్కొన్నారు. ఈవిధంగా రూమర్స్‌పై శ్రీనిధి ఒకింత పాజిటివ్ ముగింపు నిచ్చింది.



## హస్తినలో మెగాపవర్‌స్టార్‌కు ఘనస్వాగతం

ఆర్ఆర్ఆర్‌కు ఆస్కార్ సక్సెస్ వేడుకల్లో పాల్గొన తిరిగి భారత్‌కు వచ్చిన మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్‌కు న్యూఢిల్లీలో ఘనస్వాగతం లభించింది. ఢిల్లీలో శుక్రవారం లా ్యండ్ అవ్వగా అక్కడ చరణ్‌కు భారీ అహ్వానం దక్కింది.. ఈసందర ్భంగా చెర్రీకి ఆహ్వానం పలుకుతూ పలు ఫొటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో రచ్చచేస్తున్నాయి. ఇదిలా ఉండగా, తాజాగా శంకర్ దర్శకత్వంలో రామ్‌చరణ్ పాన్‌ఇండియా మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే..



## చీరకట్టులో హొయలు

అందాలభామ శ్రియాశరణ్.. ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి ఇరవైఏళ్లు దాటినా ఇప్పటికీ అందాల విషయంలో టాప్ భామల స్థాయిలోనే ఉంటుంది..అంతేకాదు హీరోయిన్‌గా ఎన్నో సినిమాల్లో మంచిపాత్రలతో ప్రేక్షకులకు చేరువైందీభామ.. ఇటీవల ఆమె ఆస్కార్ విజేత ఆర్ఆర్ఆర్‌లోనూ కన్పించిన సంగతి తెలిసిందే.. తాజాగా పలు బాలీవుడ్ చిత్రాల్లో నటిస్తోంది.. పెళ్లి అయి బిడ్డకు తల్లి అయిన తర్వాత కూడ శ్రియ అందాల విందు వడ్డిస్తూనే ఉందని టాక్ ఉంది.. తాజాగా ఆమె ఫొటోషూట్ అభిమానులను, కుర్రకారు గుండెల్లో కుంపటి రాజేస్తోంది.చీరకట్టులో అందాలను చూపించటం వెంటనే మోడ్రన్ డ్రెస్‌లో క్లీవేజ్‌తోమతి పోగొట్టింది.. ఆ వెంటనే మరోచీరకట్టుతో మతిపోగొట్టింది..ఇపుడు ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి..అభిమానులు అయితే మంచిమంచి క్యాప్షన్లతో కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

## ఓటిటి సమాచారం

### వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా.



యువహీరో విష్ణువిశాల్ హీరోగా చెల్ల అయ్యావు రచన, దర్శకత్వంలో తెరకెక్కిన రొమాంటిక్ స్పోర్ట్స్, కామెడీ డ్రామా 'మట్టి కుస్తీ'.. గత ఏడాది థియేటర్లలో విడుదలైన ఈచిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ చిత్రం ఇపుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.. ఈచిత్రం ఈ ఆదివారం స్టార్‌మా లో సాయంత్రం 6గంటలకు ప్రసారం కానుంది.. ఆర్‌టి టీమ్ వర్క్స్, వివి స్టూడియోస్ బ్యానర్లపై రవితేజ, విష్ణువిశాల్, శుభ్ర, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మించారు. జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందించారు. ఈచిత్రంలో ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటించింది.

### బుల్లితెరపైకి వచ్చేశాయి..






టాలీవుడ్‌లో ఈఏడాది లో పలు ఆసక్తికరమైన చిత్రాలు వచ్చాయి. ఫ్యామిలీ ఆడియెన్స్‌ను ఎంతగానో ఆకట్టు కునేలా టాలీవుడ్ యంగ్ దర్శకుడు తెరకెక్కించిన తాజా చిత్రాలు రెండు శుక్ర వారం నుంచి ఓటిటిలోకి అందుబాటు లోకి వచ్చాయి. ఒకటి కోలీవుడ్ గ్లోబర్‌స్టార్ ధనుష్ హీరోగా నించిన 'సార్'. టాలీవుడ్ నటుడు సుహాస్ నటించిన రైటర్ పద్మ భూషణ్.. ఈ రెండు సినిమాలు కూడ అనుకున్న దానికన్నా పెద్ద హిట్స్‌కాగా శు క్రవారం నుంచి ఈసినిమాలు ఓటిటిలో స్ట్రీమింగ్ అవుతున్నాయి.. సార్ మూవీ నెట్‌ఫ్లిక్స్ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అందుబాటులోకి రాగా, రైటర్ పద్మభూషణ్ జీ5లో స్ట్రీమింగ్ అవుతోంది.. ఈ రెండు ఫీల్‌గుడ్ మూవీస్ ఓటిటి ప్రేక్షకులను అలరిస్తున్నాయి.

## సూపర్‌స్టార్ ఫ్యాన్స్‌కు శుభ 'వార్త'



టాలీవుడ్ స్టార్ హీరో మహేష్‌బాబు హీరోగా ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎస్ఎస్ఎంబి 28 వర్కింగ్ టైటిల్‌తో ఒక మూవీ చేస్తున్న సంగతి విదితమే.. హారికా, హాసిని క్రియే షన్స్ బ్యానర్‌పై ఎంతో భారీగా ప్రతిష్టాత్మకంగా రూపొందుతోంది.. ఈచిత్రానికి థమన్ సంగీతం అంది స్తున్నారు. పూజా హెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న విడుదల చేయనున్నట్టు నిర్మాత నాగవంశీ తెలిపారు. ఇదిలా ఉండగా ఈ ప్రాజెక్టు అనంతరం రాజమౌళితో ఆయన తన తదుపరి చిత్రం చేయనున్నారు. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై భారీస్థాయిలో పాన్‌వరల్డ్ రేంజ్‌లో రూపొందనుంది.. ఈ మూవీపై అందరిలో గ్లోబల్‌గా అంచనాలు ఏర్పడ్డాయి . ఈచిత్రానికి సంబంధించిన కథను ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ అందిస్తున్నారు.. తాజాగా ఆయన మీడియా ఇంటర్వ్యూలో మాట్లాడారు. రాజమౌళి ఈచిత్రాన్ని అందరి అంచనాలు మించేలా తెరకెక్కించేందుకు సిద్ధంగాఉన్నారన్నారు.. ఈ మూవీలో మెసేజ్‌లు వంటివి ఉండవని, ఇంటిల్లిపాదీ హ్యాపీగా కలిసి చూసేలా ఉంటుందన్నారు.. ఈ విషయం మహేష్ అభిమానులకు శుభవార్త అని అంటున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.

## 'ఇండియన్-2' ముచ్చట్లు



లోకనాయకుడు కమలహాసన్ తాజాగా భారతీయుడు 2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు.. అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది.. శంకర్ షణ్ముగం దర్శకత్వం వహిస్తున్నారు. ఈసినిమాలో స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది..కాగా గురువారం సాయంత్రానికి యాక్షన్ సీక్వెన్స్ షూటింగ్ ముగిసింది.. సినిమాలో కొన్ని ముఖ్యమైన సన్నివేశాల కోసం యూనిట్ త్వరలో దక్షిణాఫ్రికా, థాయ్‌లాండ్‌కు వెళ్లనుంది.. ఈ చిత్రంలో రకుల్‌ప్రీత్‌సింగ్, ప్రియా భవానీ శంకర్, సముద్రఖని, బాబీ సింహా తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అచిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు.. రెడ్ జెయింట్ సహకారంతో లైకా ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది.. ప్రేక్షకులు, అభిమానుల్లో ఈచిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి విదితమే.


## సీక్వెల్ షూట్ కంప్లీట్ చేసిన స్టార్‌భామ

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా నయనతార హీరోయిన్‌గా పి.వాసు దర్శకత్వంలో అప్పట్లో వచ్చిన హారర్ కామెడీ యాక్షన్ మూవీ 'చంద్రముఖి'.. ఈచిత్రం విడుదల అనంతరం తెలుగు, తమిళ భాషల్లో కూడ ఎంతో పెద్ద హిట్ సాధించింది.. చాలా ఏళ్ల తర్వాత ప్రసుత్తం ఈచిత్రానికి సీక్వెల్‌గా చంద్రముఖి2 ను మరింత ఆకట్టుకునేలా హారర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు..



నటుడు, నృత్యదర్శకుడు, దర్శకుడు రాఘవ లారెన్స్ హీరోగా నటిస్తున్నారు. ఈచిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కంగనా రనౌత్ హీరోయిన్‌గా నటిస్తోంది.. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎంతో భారీ వ్యయంతో నిర్మాణం జరుగుతోంది. ఈమూవీలో రాధికాశరత్‌కుమార్, మహిమా నంబియార్, వడివేలు, లక్ష్మీ మీనన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈమూవీ గురువారంతో తన పార్ట్ షూటింగ్ పూర్తయిందని, నటుడు రాఘవ లారెన్స్‌తో కలిసి సెట్స్‌లో దిగిన ఒక ఫొటోను కంగనా తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పోస్ట్‌చేశారామె. ఇంత మంచి టీంతో వర్క్ చేయటం ఎంతో ఆనందంగా ఉందని, ముఖ్యంగా రాఘవలారెన్స్ మంచి మనసున్న వ్యక్తి అని కంగనా పేర్కొన్నారు. రేపటి నుంచి ఈ టీంనుంచి మిస్ అవుతున్నానని, తప్పకుండా ఈ మూవీ మంచి విజయంఅందుకోవాలని కోరుకుంటూ ఆమె పెట్టిన పోసన్ట ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది.. ఇదిలా ఉండగా, ఈచిత్రానికి సంబంధించిన అప్‌డేట్స్ త్వరలో వెల్లడికానున్నాయి.

## స్టార్ హీరో మూవీ డైరెక్టు ఓటిటి రిలీజ్





బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ నటించిన తాజా చిత్రం ఓహ్ మై గాడ్2 (ఓఎంజి2) ఒకటి.. అమిత్‌రాయ్ రచన, దర్శకత్వం వహించారు .ఈచిత్రం మళ్లీ ఇపుడు 'వార్త'ల్లో కెక్కింది.. ఈ చిత్రాన్ని డైరెక్టు ఓటిటి ఫ్లాట్‌ఫామ్‌లో విడుదల చేయాలనే యోచనలో మేకర్స్ ఉన్నట్టు సోషల్‌మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఈచిత్రం త్వరలో ఓట్ జియో సినిమాల్లో ప్రీమియర్‌గా ప్రసారం కానుంది.. అయితే ఈసినిమా విడుదలపై మేకర్స్ ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు. కామెడీ డ్రామాలో రూపొందుతున్న ఈచిత్రంలో పంకజ్ త్రిపాఠి, యామీగౌతమ్, గోవింద్ నామ్‌దేవ్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. కేఫ్ ఆఫ్ గుడ్‌ఫిల్మ్స్ , వకావో ఫిల్మ్ ప్రొడక్షన్ ఈచిత్రాన్ని నిర్మించాయి. పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎచ్చెర్ల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాజశేఖర్‌యాదవ్

రణస్థలం, మార్చి 17 ప్రభాతవార్త



జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఎచ్చెర్ల వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రణస్థలం మండలంలోని జెఆర్‌పురం పంచాయతీ, సీతంవలసగ్రామానికి చెందిన ముద్దాడ రాజశేఖర్‌యాదవ్ నియమితులయ్యారు. శుక్రవారం విశాఖపట్నం ప్రెస్‌క్లబ్‌లో జాతీయ బీసీ సంక్షేమఏపి రాష్ట్ర అధ్యక్షులు లాక వెంగళరావుయాదవ్ ఆద్వర్యంలో సమావేశం జరిగింది. ముద్దాడ రాజశేఖర్‌యాదవ్ బీసీ సంక్షేమానికిచేస్తున్న సేవలను గుర్తించి ఈ పదవి ఇవ్వడం జరిగిందని ఈ సందర్భంగా లాక వెంగళరావుయాదవ్ నియామక పత్రాన్నిరాజశేఖర్‌యాదవ్‌కు అందజేశారు. తనపై నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావుయాదవ్,రాష్ట్ర మహిళా అధ్యక్షులు యలగాల నూకానమ్మ, జాతీయ కన్వీనర్ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కాయిత వెంకటరమణ, జిల్లా అధ్యక్షులు పిట్ట చంద్రవతిలకు రాజశేఖర్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బీసీల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## వైకాపా ఓటమికి ఇది ఆరంభం

ఆమదాలవలస, మార్చి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వేపాడ సాధించబోయే విజయం ఉత్తరాంధ్ర ప్రజలు ఇస్తున్న ఈ తీర్పుతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైకాపాకు ఘోరమైన ఓటమికి ఆరంభమని పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ చంద్రబాబునాయుడు బలపర్చిన వేపాడ చిరంజీవిరావును గెలిపించిన పట్టబద్రులందరికీ ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని శ్రమించి పార్టీ క్యాడర్‌లో ఉత్సాహాన్ని నింపుతూ పార్టీ అభ్యర్థి గెలుపునకు కారకులైన ప్రభుత్వ మాజీ విప్, జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు నూకరాజు మాట్లాడుతూ ఈ విజయం ప్రజా విజయమని, ఈ విజయం రేపటి శాసనసభ ఎన్నికలకు సంకేతమని పేర్కొన్నారు. సంపదరావు మురళీ మాట్లాడుతూ రానున్న 2024లో కూడా టీడీపీ నాయకులు కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పని చేసి కూన రవికుమార్ ఎమ్మెల్యేగా, చంద్రబాబునాయుడుకు సిఎం చేసే వరకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోర గోవిందరావు, అన్నెపు భాస్కరరావు, తంగి గురయ్య, మీసాల రామారావు, గుజ్జల లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ఎస్‌సిపిసిఆర్ సభ్యుడు సీతారాం చొరవతో సమసిన స్కూల్ మూసివేత నిర్ణయం

ఆమదాలవలస, మార్చి 17 ప్రభాతవార్త



మండలంలోని అక్కివరం పంచాయతీ పరిధి కొత్తరోడ్ జంక్షన్‌లో గల వెలాసిటీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యా సంవత్సరం పూర్తి కాకముందే వందలాది మంది విద్యార్థులతో అర్ధాంతరంగా మూసి వేస్తున్నట్లు తల్లిదండ్రుల నుంచి అధిక సంఖ్యలో ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు ఫిర్యాదులు అందాయి. వీటిపై స్పందించిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం ఈ నెల 3న స్కూల్‌కు చేరుకుని జిల్లా విద్యాశాఖాధికారుల సమక్షంలో తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థులతో భేటి అయ్యారు. అర్ధాంతరంగా స్కూల్ మేసేసే చర్యలకు యాజమాన్యం ఉపక్రమిస్తే వివిధ సెక్షన్ల క్రింద యుద్ధప్రాతిపదికన క్రిమినల్ చర్యలకు కమిషన్ సిద్ధంగా ఉన్న విషయాన్ని వారికి గుర్తు చేశారు. త్వరితగతిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని, ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం పునరుద్దరించాలని, పూర్తి సదుపాయాలు, వసతులు కల్పించి ఏ విద్యార్థి విద్యాసంవత్సరం కోల్పోయినా సహించేది లేదని ఘాటుగా సీతారాం హెచ్చరికలు జారీ చేశారు. అంతేగాకుండా జిల్లా విద్యాశాఖాధికారులను, గ్రామసచివాలయం మహిళా సంరక్షణ కార్యదర్శులు, సంక్షేమ కార్యదర్శులు, స్కూల్‌ను నిత్యం పర్యవేక్షిస్తూ యాజమాన్య చర్యలు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతంపై ప్రతి రోజు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు నివేదికలు అందించాల్సిందేనని అప్పట్లో సీతారాం ఆదేశాలు జారీ చేస్తూ జాగ్రత్త పరుస్తునే ఉన్నారు. ఆయన ఆదేశాలకు స్పందించి శుక్రవారం స్కూల్ యాజమాన్యం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు లేఖను సమర్పించింది. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం సూచనలు, సలహాలను అనుసరించి పూర్తి స్థాయిలో ఉపాధ్యాయుల నియామకం చేపట్టామని, నిత్యం తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యా సంవత్సరం కోల్పోకుండా విద్యార్థుల హక్కుల పరిరక్షణకు పూర్తి తోడ్పాటును అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు గొండు సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పాఠశాలలోనైనా బాలల హక్కుల పరిరక్షణ ఉల్లంఘనలు జరుగుతున్నట్టు తమ దృష్టికొస్తే శాఖాపరమైన చర్యలతో పాటు క్రిమినల్ చర్యలుచేపట్టేందుకు ఆయా జిల్లాల కలెక్టర్లుకు, విద్యాశాఖాధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నామని అన్నారు. పాఠశాల కొనసాగింపుపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం చూపిన ప్రత్యేక చొరవ, శ్రద్దతో వందలాది మంది స్కూల్ విద్యార్థులు, తల్లిదండ్రులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సంతబొమ్మాళిలో బెల్ట్ షాపులు జోరు

సంతబొమ్మాళి, మార్చి 17 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలంలో బెల్ట్‌షాపులు ద్వారా మద్యం అమ్మకాలు యధేచ్ఛగా జరుగుతున్నాయి. వైన్‌షాపులో పని చేస్తున్న సూపర్‌వైజర్లు కనుసన్నల్లో మండలంలో ఈ బెల్ట్ రాకెట్ మూడు గ్లాసులు ఆరు సీసాలుగా సాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి. మండలం మొత్తం మీద 5 మద్యం దుఖాణాలను ప్రభుత్వం నడుపుతుంటే మేజర్ పంచాయతీలలో బెల్ట్ షాపులు పదుల సంఖ్యలో నడుస్తున్నట్లు తెలుస్తోంది. తెల్లవారి షాపులు తెరిచే సమయానికి బెల్ట్ అమ్మేవారు కాపు కాచి మద్యం కొనుగోలు చేసి బయట క్వార్టర్ సీసాపై ఎంఆర్‌పి రేటు కంటే రూ.30లు అదనంగా వేసి అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే వైన్ షాపు వద్ద ఒక వ్యక్తికి మూడు సీసాలకు మించి ఇవ్వరాదని ప్రభుత్వం నిబంధనలు ఉన్నప్పటికి, కావల్సినంత మద్యం బెల్ట్ నడిపే వారికి దొరకుతున్నాయి. అక్కడ కూడా సూపర్‌వైజర్లు ఎంఆర్‌పి రేటుపై రూ.10 అదనంగా వసూలుకు పాల్పడుతున్నారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో ఇంత పెద్ద ఎత్తున ఈ బెల్ట్ షాపులు అమ్మకాలు జరుగుతుంటే ఇటు ఎస్ఈబి శాఖ పోలీసులు గాని, అటు స్థానిక పోలీసులు గాని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. సంతబొమ్మాళి, నౌపడ, భావనపాడు, దండుగోపాలపురం, కొత్తూరు, బోరుభద్ర, మూలపేట, లక్కివలస తదితర గ్రామాల్లో ఒక్కో గ్రామంలో బెల్ట్ షాపులు పదుల సంఖ్యలో నడుస్తున్నాయంటే పోలీసుల పనితీరుకు అద్దం పడుతుంది. జగనన్న ప్రభుత్వం దశల వారీగా మద్యం నిర్మూలన చేసే దిశగా అడుగులు వేస్తుంటే గ్రామీణ స్థాయిలో ఈ బెల్ట్ షాపులు జోరుతో ముఖ్యమంత్రి ఆశయం గండి కొడుతున్నాయనే చెప్పాలి. స్థానిక పోలీసులకు, ఎస్ఈబి పోలీసులకు బెల్టుషాపుల నుంచి నెలసరి ముడుపులు అందుతున్నాయని, దాడులకు వచ్చినా ముందస్తు సమాచారం ఇచ్చే దాడులకు వస్తున్నారని తెలుస్తోంది. గ్రామాల్లో ఎవరెవరు ఈ బెల్ట్‌షాపులు నిర్వహిస్తున్నారో వారికి ఎవరు సహకరిస్తున్నారో పూర్తిగా వాలంటీర్‌కు, స్థానిక నాయకులకు తెలుసు. అయితే ఈ బెల్ట్‌లపై ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కాని ప్రశ్నగా మారింది. ఈ మధ్య కాలంలో బెల్ట్‌షాపులుపై ఎస్ఈబి అధికారులు ముమ్మరంగా దాడులు చేస్తున్నప్పటికి కేసులు పెట్టడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇక లోకల్ పోలీసులు కొంత మంది ప్రోత్సాహంతో ఈ బెల్ట్ ర్యాకెట్ నడుస్తుందని గుసగుసలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ బెల్ట్‌షాపులపై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.


## అందుబాటులోకి మెన్ ఆఫ్ ప్లాటినం ఆభరణాల ప్రత్యేక కలెక్షన్

ఎల్.ఎన్.పేట, మార్చి 17 ప్రభాతవార్త

ప్రత్యేకమైన, బహుముఖంగా, సొగసుగా, స్టయిలిష్‌గా ఆకర్షణీయంగా ఉండేందుకు ఇంకా అద్భుతమైన ఆభరణాల కలెక్షన్‌ను మెన్ ఆఫ్ ప్లాటినం అందుబాటులోకి తీసుకు వచ్చినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. కలెక్షన్ సమకాలీన ప్లాటినం ఆభరణాల ప్రతి సున్నితమైన డిజైన్‌ను వివిధ రకాల దుస్తులతో జత చేయ వచ్చునన్నారు. మెన్‌ఆఫ్ ప్లాటినం విస్తృతశ్రేణిలో ప్లాటినం చైన్‌లు, రిస్ట్‌వేర్, నెక్‌వేర్ రింగ్‌లతో సహా విస్తృత శ్రేణికి చెందిన సరికొత్త డిజైన్‌లను అందిస్తున్నదన్నారు. ప్లాటినం నెక్‌వేర్ క్రిస్ప్ షర్టుల నుంచి సాలిడ్ టీస్ వరకు అలాగే పోలోస్ నుంచి బంద్‌గాలాస్ వరకు ప్రతి దానిని పూర్తి చేస్తుందన్నారు. ప్లాటినం రిస్ట్ దుస్తులు మరియు ఉంగరాలు అనువైన రోజువారీ ఆభరణాలు, వీటిని విడిగా ధరించవచ్చు లేదా ఏదైనా రూపానికి లేదా దుస్తులకు తక్షణమే ఆకర్షణను జోడించడానికి వాటిని పేర్చవచ్చునని చెప్పారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఫలితాలతో యువత వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు

-నరసన్నపేట, మార్చి 17 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విజయం సాధిస్తున్నందుకు నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ శాసనసభ్యులు, ఇన్‌చార్జ్ బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం ముందు పార్టీ వ్యవస్థాపకులు కీ.శే. నందమూరి తారకరామారావు, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా విజయోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి బాణాసంచా వెలిగించి కేరింతలతో ఆనందోత్సవాల్లో పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బూతుల మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ వైసీపీ పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ పని అయిపోయిందని బంగాళాఖాతంలో కలిపేసామని ప్రగల్భాలు పలికిన వారందరికీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉత్తరాంధ్ర పట్టభద్రులు బుద్ధి చెప్పే విధంగా తీర్పునిచ్చారని వైసీపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో రౌడీయిజం, గుండాయిజం, హత్యలు, మానభంగాలు, దొంగతనాలు, దోపిడీలు పెరిగిపోయిన విషయాన్ని ఓటర్లు గ్రహించి పట్టభద్రులైన విద్యావంతులు ఉద్యోగులు ఉపాధ్యాయులు యువతీ యువకులు సరైన నిర్ణయం తీసుకుని ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పారని అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం అభ్యర్థిని గెలిపించిన ఓటరు మహాశయుల ందరికీ కృతజ్ఞతాభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండలపార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు, యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


వార్త

**రిపోర్టర్లు కావలెను**

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు— స్థానికంగా నివాసం— ఇంటర్ లేదా డిగ్రీ

,శ్రీకాకుళం, పొందూరు, ఎల్ఎన్‌పేట సరుబుజ్జిలిజి. సిగడం, ఎచెర్ల,భామిని వజ్రపు కొత్తూరు, నందిగామ, పోలాకి , రిపోర్టర్లు కావలెను సంప్రదించల్సిన

ఫోన్ నెంబర్లు :9848306312,9848997281


## మూలపేట పోర్ట్ ప్రాంతాలను పరిశీలించిన జేసీ

సంతబొమ్మాళి, మార్చి 17 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మూలపేటలో నెలకొల్పుతున్న పోర్ట్‌పరిసర ప్రాంతాలను జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. ఈ మేరకు మూలపేట, విష్ణుచక్రం గ్రామాల పోర్టు నిర్వాసితులకు పునరావాస కాలనీ, రోడ్డు నిర్మాణానికి భూసేకరణ ప్రాంతాలు చూశారు. యమలపేట, పోతునాయుడుపేట గ్రామాల్లో పునరావాస కాలనీ భూములను ఆయన పరిశీలించారు. పోర్టు నిర్మాణంలో భాగంగా నిర్మాణం జరగనున్న రైల్వే లైన్ భూములను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, సంతబొమ్మాళి తహాశీల్దార్ చలమయ్య, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలమట కష్టం ఫలించింది

పాతపట్నం, మార్చి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి వేపాడ చిరంజీవి తరపున పాతపట్నం నియోజకవర్గం ఇన్ చార్జ్, మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తి నియోజ కవర్గ ఐదు మండలాల్లో టీడీపీ అభ్యర్థి విజయానికై అవిరాల కృషి చేసి విజయానికి కారకులైన కలమట కష్టం ఫలించిందని పాతపట్నం పట్టణ టీడీపీ అధ్యక్షుడు సైలాడ సతీష్ కొనియాడారు. ఈ సందర్భంగా కలమట క్యాంపు కార్యాలయంలో పూలదండ వేసి సన్మానించారు. టీడీపీకి పూర్వవైభవం వస్తుందని కలమట నాయ కత్వం వర్ధిల్లుతుందని విద్యాధికులే కాకుండా, ఉద్యోగులు కూడా ప్రభుత్వ వ్యతిరేక విధి విధానాలకు చెక్‌పెట్టి నట్లు అయ్యిందని సాధారణ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీ గోల్‌మాల్ తప్పదని పట్టణ అద్యక్షుడు సతీష్ అన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూస్తున్నాం

మెళియాపుట్టి, మార్చి 17 ప్రభాతవార్త



ఆంధ్రా ఒరిస్సా సరిహద్దుల్లో మండలం ఉండడంతో మత్తు పదార్థాలు రవాణా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెంచామని పాతపట్నం సీఐ వినోద్‌బాబు అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలో నేరాలపై పూర్తిస్థాయిలో నిఘా కేసుల వివరాలు, శాంతిభద్రతల అంశాలపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని భద్రత పరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంప్రదించి దిద్దుబాటు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా విధి నిర్వహణలో రాణించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు అమలవుతున్న ఫంక్షనల్ వర్టికల్స్ విధానంపై 5ఎస్ ఇంప్లిమెంట్‌పై సిబ్బంది మరింత దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేసేందుకు వచ్చే బాధితుల ఫిర్యాదుల పరిష్కారానికి అవసరమైన చట్టపరమైన చర్యలు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. ఎస్సై రాజేష్, సిబ్బంది ఉన్నారు.

## మార్చి నెలలో సచివాలయ ఆధార్ క్యాంపు తేదీలు ఖరారు : ఎంపీడీఓ పావని

కొత్తూరు, మార్చి 17 ప్రభాతవార్త



మార్చి నెలలోని సచివాలయ ఆధార్ క్యాంపు తేదీలను ఖరారు చేసినట్లు కొత్తూరు ఎంపీడీఓ ఎం.పావని స్థానిక విలేకర్లకు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ మేరకు ఎంపిడిఓ పావని తెలిపిన సమాచారం ప్రకారం 2016 సంవత్సరం జూన్ నెలకి ముందు ఆధార్ కార్డుల్లో వివరాలు మార్చవల్సిన వారందరు డాక్యుమెంట్స్‌తో ఆధార్ అప్‌డేషన్ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఆధార్ కిట్స్ ఉన్న సచివాలయాల్లో ప్రతిరోజూ 60 డాక్యుమెంట్స్ అప్‌డేషన్ జరిగేటట్లు సంబంధిత వాలంటీర్లకు ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వాలని ఎంపిడిఓ ఆదేశాలు జారీ చేశారు. ఆధార్ కిట్స్ ఎక్కడ ఇన్‌స్టాల్ చేస్తే ఎక్కువ డాక్యుమెంట్స్ అప్‌డేషన్ అవుతుందో ఇప్పుడే గుర్తించి 60 డాక్యుమెంట్స్ అప్‌డేషన్ అయిన విధంగా ముందుగానే ప్రణాళిక తయారు చేసుకోవాలని ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ ఆదేశాలు జారీ చేసిన సంగతిని ఈ సందర్భంగా ఎంపిడిఓ గుర్తు చేశారు. నోడల్ అధికారి ఆదేశాల ప్రకారం రోజుకు 60 డాక్యుమెంట్స్ అప్‌డేషన్ తప్పనిసరన్నారు. ఇదే విషయాన్ని సిబ్బంది పంచాయతీ సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు గ్రామపెద్దలకు తెలియజేయాలన్నారు. అలాగే గ్రామాల్లో టముకు (దండోరా) లేదా మైక్ ద్వారా ప్రజలందరికీ తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎండలు ముదురుతున్న సందర్భంగా ఆయా తేదీలలో త్రాగునీటి సదుపాయం కల్పించాల న్నారు. ఎండలు ముదురుతున్న సందర్భంగా ఆయా తేదీల్లో త్రాగునీటి సదుపాయం కల్పించా లన్నారు. ఇంకా ఎక్కువ మంది వచ్చినట్లయినా సంబంధిత సర్పంచ్‌తో చెప్పి టెంట్ ఏర్పాటు చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం నిర్వహిస్తున్న ఆయా తేదీల్లో ప్రజలు విధిగా హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ పావని ప్రకటనలో పేర్కొన్నారు. ఆధార్ క్యాంపుతేదీల్లో భాగంగా ఈ నెల 20వ తేదీన కొత్తూరు 1 కర్లెమ్మ సోమరాజపురం, బలద, నేరడి సచివాలయాల్లో అలాగే 21వ తేదీన కొత్తూరు 2, గూనభద్ర, మదనాపురం, కడుము, మెట్టూరు 1, 27వ తేదీన కుంటిభద్ర, పారాపురం, మాతల, దిమిలి, మెట్టూరు 2 సచివాలయాల్లో, 28న నివగాం, బమ్మిడి, మాకవరం, కురిగాం, మెట్టూరు 3 సచివాలయాల్లో, 29న వసప, సిరుసువాడ, ఒండ్రుజోల, గురండి, పొన్నుటూరు, గొట్టిపల్లి, లబ్బ సచివాలయాల్లో జరగనున్నట్లు ఎంపిడిఓ పావని ప్రకటనలో షెడ్యూల్ వివరాలు వెల్లడించారు.

## కొత్తమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు

కోటబొమ్మాళి, మార్చి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ బలపర్చిన వేపాడ చిరంజీవిరావు మొదటి రౌండ్ నుంచి చివరి రౌండ్ వరకు గెలుపు దిశగా కొనసాగుతున్న శుభసందర్భంగా స్థానిక టీడీపీ నాయకులు కొత్తమ్మతల్లి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్థానిక ఎన్‌టిఆర్‌పార్కు వద్ద కేక్‌ను కోసి పెద్దఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు మెండ దాసునాయుడు, మాజీ ఎంపీపీ తర్ర రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బోయిన రమేష్, టెక్కలి నియోజకవర్గం టీడీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు మరియు హరిశ్చంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్‌పూజారి శైలజ సత్యన్నారాయణ, మాజీ సర్పంచ్‌లు దేవాది సింహాద్రి, గొందు లక్ష్మణరావు, నాయకులు కల్లి నాగయ్యరెడ్డి, సాసుమంతు ఆనందరావు, పట్ట సింహాచలం, క్రరి అప్పారావు, కోరాడ గోవిందరావు, పల్లి రాంబాబు, హనుమంతు అప్పలరాజు, వాన లక్ష్మి, తదితరులు ఉన్నారు.

## ఆవుకు శస్త్రసచికిత్స

కోటబొమ్మాళి, మార్చి 17 ప్రభాతవార్త



జలుమూరు మండలం టెక్కలిపాడు గ్రామ వాన అప్పలరామయ్యకు చెందిన ఆవుకు కురుడు పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ శుక్రవారం శస్త్రచికిత్స చేశారు. ఆవు సోమవారం నుంచి ప్రసవ వేదనతో బాధ పడుతుంటే సాధారణ ప్రసవం కోసం ప్రయత్నించినా కుదరకపోవడంతో చివరకు మొబైల్ అంబులేటరీ వాహనంపై (1962) సహాయంతో కురుడు వెటర్నరీ డిస్పెన్సరీకి ఆవు పెంపకందారు తీసుకు వచ్చారు. ఆవును పరిశీలించి 6వ నెల చూడితో ఉండి దూడ మరణించినట్లు పశువైద్యుడు నిర్ధారణకు వచ్చి శస్త్రచికిత్స చేసి దూడను బయటకు తీయడం జరిగింది. ఆవు క్షేమంగా ఉంది. గర్భంలో ఏలికపాములు ఉన్నాయని బ్యాక్టీరియా సంబంధిత వ్యాధుల వల్ల ఇలా ఈసుకుపోతాయని డాక్టర్ తెలిపారు.

## 'వేపాడ'తో టిఎన్‌టియుసి అధ్యక్షుడు

కోటబొమ్మాళి, మార్చి 17 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపర్చిన వేపాడ చిరంజీవిరావుతో టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు ఇటీవల టెక్కలి వచ్చిన సందర్భంగా ఆయనను కలుసుకున్నారు. మొదటి రౌండ్ నుంచి ఎన్నికల లెక్కింపు కార్యక్రమంలో చివరి రౌండ్ వరకు గెలుపు దిశగా కొనసాగుతున్న శుభసందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర పట్టభద్రులు సరైన తీర్పు ఇచ్చారని నర్సింగరావు తన అభిప్రాయాన్ని వెలబుచ్చారు

## పరీక్షల్లో మార్కులు తక్కువ వచ్చాయని విద్యార్థినిని చితకబాదిన టీచర్

ఇచ్ఛాపురం, మార్చి 17 ప్రభాతవార్త



విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన టీచర్ తప్పు చేస్తే సున్నితంగా మందలించాల్సింది పోయి బెత్తంతో చితకబాదిన సంఘటన చోటు చేసుకుంది. మండలం బొడ్డఖాళి ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న లండ లయ అనే విద్యార్థినికి పరీక్షల్లో మార్కులు తక్కువగా రావడంతో పాఠశాల ఉపాధ్యాయిని లలిత బెత్తంతో కొట్టినట్లు విద్యార్థిని తండ్రి లండ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. తన పాప తప్పు చేస్తే మార్కులు తక్కువగా వస్తే మందలించాలి గాని గొడ్డును బాదినట్లు వీపుపై తట్టులు వచ్చేలా కొట్టడమేమిటని విలపిస్తున్నారు. పాపకు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. ఇదే విషయమై సంబంధిత టీచర్ లలిత వివరణ కోరగా తాను కొట్టిన మాట వాస్తవమేనని అంగీకరించారు. ఎన్నిసార్లు చెప్పినా విద్య ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో కొట్టినట్లు చెప్పారు.


శ్రీకాకుళం వార్త

25 Glorious years


## కేన్సర్ వ్యాధిగ్రస్తునికి రూ.60వేలు ఆర్థికసాయం

ఇచ్ఛాపురం, మార్చి 17 ప్రభాతవార్త




ఒడిశా పాత్రపురం మండలం సొన్నారెడ్డి గ్రామానికి చెందిన బాలకృష్ణ చిట్టి కేన్సర్ వ్యాధితో బాధ పడుతున్నాడు. విషయం తెలుసుకున్న సన్యాసిపుట్టుగ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ మరియు యువత ఆర్మీ జవాన్లు, ఇతర స్నేహితులు విరాళాలు పోగు చేసి 60వేల రూపాయలను కుటుంబానికి అందజేశారు. ఆ కుటుంబాన్ని దాతలు ఆదుకోవాలని సంస్థ సభ్యులు కోరారు.

## సచివాలయం ఉద్యోగులు విధిగా జాబ్‌చార్ట్ అమలు చేయాలి

ఇచ్ఛాపురం, మార్చి 17 ప్రభాతవార్త



సచివాలయం ఉద్యోగులు విధిగా జాబ్‌చార్ట్ అమలు చేయాలని డివిజనల్ లెవల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఎల్.అలివేలు మంగమ్మ అన్నారు. ఆమె బాలకృష్ణాపురం, కేదారిపురం సచివాలయాలను తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. సచివాలయంలో అందుతున్న సేవలను మెరుగుపర్చాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎంపిడిఓ ఎ.రామారావు పాల్గొన్నారు.

## టిడిపి ఎంఎల్‌సి విజయంపట్ల దేశం పార్టీ సంబరాలు

### పాలకొండలో కోటదుర్గమ్మకు ప్రత్యేక పూజలు





పాలకొండ, మార్చి 17 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి ఘన విజయం సాధించడం పట్ల పాలకొండ నియోజకవర్గం టిడిపి పార్టీ సంబరాలు చేసుకుంది. శుక్రవారం తుది వివరాలు అందేసమయానికి ఇక్కడ నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో దేశం పార్టీ నాయకులు హర్షాతిరేకాలు తెలుపుతూ సంబరాల్లో మునిగిపోయారు. ముందుగా పాలకొండ కోటదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింఇ అనంతరం అందరూ మిఠాయిలు పంపిణీ చేసుకున్నారు. దుర్గగుడి జంక్షన్ వద్ద ఉన్న టిడిపి పార్టీ స్థాపకులు స్వర్గీయ ఎన్‌టి రామారావు విగ్రహానికి పాలాభిషేకం చేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి నిమ్మక జయక్రిష్ణ మాట్లాడుతూ వైసిపి పార్టీకి ఇక చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకు ఇది శుభసూచకమన్నారు. కార్యక్రమంలో ఆయనతో పాటు రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, పాలకొండ టౌన్, మండల అధ్యక్షులు గంటా సంతోష్, గండి రామినాయుడు, నాయకులు సుంకరి అనిల్‌దత్, వంజరాపు ఈశ్వరరావు, అంపోలు శ్రీనివాసరావు, కౌన్సిలర్ ప్రతినిధి రాంబాబు, మహిళా నాయకురాలు కర్నేన యోగిత, వివిధ హోదాలో వున్న నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని సంబరాల్లో భాగస్వామ్యం వహించారు.

## శాసనమండలిలో ప్రభుత్వ వైద్యంపై ఎంఎల్‌సి విక్రాంత్ గళం

పాలకొండ, మార్చి 17 ప్రభాతవార్త



అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా శాసనమండలి వైద్యఆరోగ్యశాఖ ప్రశ్నోత్తర సమయంలో శుక్రవారం 11 గంటలకు ఎంఎల్‌సి పాలవలస విక్రాంత్ పాలకొండ డివిజన్ ప్రాంతంలో అందుతున్న ప్రభుత్వ వైద్యంపై గళం విప్పారు. తనకు కేటాయించని సమయంలో ఆసుపత్రులు, పిహెచ్‌సిలు, సిహెచ్‌సిలు, ఏరియా ఆసుపత్రుల్లో సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించే చర్యలు చేపట్టాలని వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజనీను కోరారు. వైద్యసిబ్బంది ప్రతి నిత్యం విధులకు హాజరయ్యేందుకు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి ఆసుపత్రి క్వార్టర్స్ నిర్మించినట్లయితే ప్రజలకు 24 గంటలు అందుబాటులో వుండగలరని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. పాలకొండ డివిజన్‌కే తలమానికంగా నిలిచిన ఏరియా ఆసుపత్రికి అన్ని మౌళిక సౌకర్యాలు కల్పించి బ్లడ్‌బ్యాంక్‌తో సహా అన్ని సదుపాయాలు కల్పించి డివిజన్‌లో ఆరోగ్యసమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఎంఎల్‌సి చొరవతీసుకోవడం పట్ల స్థానిక నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వేపాడ గెలుపు... వైకాపాకు కావాలి కనువిప్పు

శ్రీకాకుళం, మార్చి 17 ప్రభాతవార్త



పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ బలపర్చిన వేపాడ చిరంజీవి గెలుపు వైకాపాకు, ముఖ్యమంత్రి జగన్‌కు, ప్రజాస్వామ్యానికి మలుపు అని టీడీపీ యువ నాయకుడు జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు గొండు శంకర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. అత్యధిక మెజార్టీతో వైకాపాను గెలిపించి ప్రజలు అధికారం ఇస్తే ప్రజాభిప్రాయాన్ని తుంగలో తొక్కి రాజకీయ కక్ష సాధింపులకు అస్త్రంగా ఉపయోగించుకున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం పోరాడుతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, యువనేత లోకేష్‌కు ఈ తీర్పుతో పట్టభద్రులు, మేధావులు మద్ధతు తెలిపారన్నారు. ఇది ప్రజా విజయమని, రేపటి శాసనసభ ఎన్నికలకు సంకేతంగా పేర్కొన్నారు. టీడీపీని అధికారంలోకి తెచ్చి నారా చంద్రబాబునాయుడును సిఎం చేసే వరకు కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు.

రేఖా నెం.4539 2023/ఎ1/తేది 17-03-2023

పురపాలక సంఘ కార్యాలయం,
ఇచ్ఛాపురం.

### బహిరంగ వేలం నోటీసు

ఇచ్ఛాపురం పురపాలక సంఘంనకు సంబంధించి ఈ దిగువ నుదహరించిన గుత్తలు 2023 -2024 సంవత్సరము అనగా (తే:01.04.2023 నుండి 31.03.2024 ది వరకు) తేది:25.03.2023 శనివారం ఉదయం 11.00 గం.లకు ఈ పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో కమిషనరు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలం జరుపబడును. కావున సదరు వేలం నందు పాల్గొనదలచిన వారు ఈ పురపాలక సంఘం నకు ఎటువంటి బకాయిలు కలిగియుండరాదు. మరియు మోతుబరి ధ్రువపత్రములు సబ్ – రిజిస్టర్, ఇచ్ఛాపురం వారి నుండి తే:01.02.2023ది తరువాత పొందినది ఈ కార్యాలయమునకు అందజేయవలెను, లేదా ఇ.సి. మరియు సోల్వేన్సీ ధ్రువపత్రములును ధరావత్తు తో పాటు వేలం సమయమునకు ముందు కార్యాలయము నకు దాఖలు పరచవలెను. పాటదారులు నోటిఫికేషన్ విధించిన నిబంధనలకు లోబడి (బద్ధులై) యుండవలెను.

| వ. నెం. | గుత్త వివరములు | చెల్లించవలసిన ధరావత్తు రూ.లు | తే:01.02.2023 ది తరువాత మున్సిపల్ కమిషనరు లేక తహాశీల్దారు వారిచే జారీ చేయబడిన సోల్వేన్సీ ధ్రువపత్రము రూ.లు |
|---|---|---|---|
| 1 | రోజువారి మార్కెట్ ఆశీలు వసూలు మరియు వీధి గుత్త వీధులలో తిరిగి అమ్ముకొనుట పై రుసుము వసూలు చేసుకునే హక్కు | 3,50,000/- | 20 ,00,000/- |
| 2 | కమేలా | 15000/- | 50,000/- |
| 3 | పార్కు, లైబ్రరి మున్సిపల్ స్థలంలో ఉన్న కొబ్బరి చెట్ల ఫలసాయము | 1500/- | 5000/- |
| 4 | లైబ్రరి లో వున్నా దినవారి పత్రికలు | 1500/- | 5000/- |

సదరు వేలంను ఏ కారణము చేతనైననూ వాయిదా లేదా రద్దు పరచుటకు కమిషనరు /కౌన్సిల్ వారికి పూర్తి అధికారం కలదు. ఇతర వివరములు కొరకు ఆఫీసు పనిచేయు వేళలలో సంప్రదించవలెను.

సం/- కమీషనరు
ఇచ్ఛాపురం పురపాలక సంఘం

యిందు ప్రతి : అన్ని ప్రభుత్వ కార్యాలయం నోటిసు బోర్డులకు .

18-03Pg10exHMNWJQEV:Layout 1 3/18/23 12:55 AM Page 1





## వాంఖడేలో కోహ్లీ 'నాటు' డ్యాన్స్

**ముంబయి:** ప్రపంచ వ్యాప్తంగా పాపులర్ అయిన డాన్స్ స్టెప్పులను మైదానంలో క్రికెటర్లు వేయడం కొత్తేమీకాదు. టీమిండియా మాజీ కెప్టెన్ స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీసైతం మైదానంలో భాంగ్రా డాన్స్‌చేసాడు. ఇంటర్నేషనల్‌మ్యాచ్ అయినా ఐపిఎల్ మ్యాచ్ అయినా సమయం సందర్భం వస్తే మైదానంలో కాలు కదిపి స్టెప్‌లు వేసేస్తాడు. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో ఆసీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో మ్యాచ్‌లోనూ కోహ్లీ కాలు కదిపాడు. ఆస్కార్ అవార్డుగెలిచిన ట్రిపుల్ ఆర్‌సినిమా నాటునాటు పాటలోని ఐకానిక్ మూవ్‌మెంట్‌ను కోహ్లీ మైదానంలో చూపించాడు. ఇక మ్యాచ్ పరంగాచూస్తే మొదటిమ్యాచ్‌లో టాస్‌గెలిచిన టీమిండియా కెప్టెన్ హార్దిక్ పాండ్యా బౌలింగ్ ఎంచుకున్నాడు. రాత్రికి మంచుకురుస్తుందని అందుకే ఫీల్డింగ్ ఎంచుకున్నట్లు పాండ్యా చెప్పాడు. లక్ష్యఛేదన జట్టుకు సవాల్ అని అన్నాడు. భారత బౌలర్లు చెలరేగడంతో ఆసీస్ 188 పరుగులకే ఆలౌట్ అయింది.



## సత్యానాదెళ్ల జట్టుతో జతకట్టిన ఢిల్లీకేపిటల్స్

**న్యూఢిల్లీ:** ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్‌ను విస్తరించేందుకు భారీ స్థాయిలో లీగ్‌లు జరుగుతున్నాయి. ఐపిఎల్, బిగ్‌బాష్ లీగ్, అబూదాబి టి20 లీగ్, దక్షిణాఫ్రికా లీగ్ ఇలా అనేక లీగ్‌లు వెలుగులోకి వచ్చాయి. ఇక అమెరికాలోనూ క్రికెట్ ఫీవర్ పెరుగుతోంది. కొత్తగా టి20 ఫ్రాంచైజీ లీగ్‌క్రికెట్ సిద్ధం అవుతోంది. మేజర్‌లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ)పేరిట ఈ ఏడాదిజులైలో ప్రారంభించాలని కసరత్తులుజరుగుతున్నాయి. ఈ క్రమంలో ఢిల్లీ కేపిటల్స్ ఫ్రాంచైజీ మైక్రోసాఫ్ట్ సిఇఒ సత్యానాదెళ్లతో జట్టుకడుతున్నట్లుప్రకటించింది. సత్యానాదెళ్లకు భాగస్వామ్యం ఉన్న సియాటెల్ ఫ్రాంచైజీతో ఢిల్లీక్యాపిటల్స్ కలిసి పనిచేస్తోంది. సియాటెల్ ఆర్కాస్‌పేరుతో ఎమ్మెల్సీ లో ఆడుతోంది. ఢిల్లీ కేపిటల్స్ సహయజమాని జిఎంఆర్‌గ్రూప్ త్వరలోనే సియాటెల్ ఆర్కాస్‌తో జట్టుకట్టనుంది. ప్రపంచస్థాయి క్రికెట్‌జట్టును తయారు చేసేందుకు అవసరమైన సహకారం అందించనుందని ఎమ్మెల్సీ ప్రకటించింది. మేజర్‌లీగ్ క్రికెట్ టోర్నీలో ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్‌కింగ్స్, కోల్‌కత్తానైట్‌రైడర్స్ ఫ్రాంచైజీలకు కూడా భాగస్వామ్యాలున్నాయి. ఢిల్లీకేపిటల్స్‌కు ఐపిఎల్‌లోమంచి అనుభవం ఉందని, ఆరుసార్లు ప్లేఆఫ్స్‌కు వచ్చిందని, 2021 సీజన్‌లో పాయింట్లపట్టికలో అగ్రస్థానంలో నిలిచిందని పసిఫిక్ నార్త్‌వెస్ట్‌ప్రాంతంలోక్రికెట్ విస్తరించేందుకు ఉత్సాహంగా ఉన్నట్లు ఆర్కాస్ ఇన్వెస్టర్‌ప్రకటించారు. స్థానిక కమ్యూనిటీని ప్రతిబింబించేలా ఆర్కాస్‌పేరుపెట్టామని ఇన్వెస్టర్‌గ్రూప్‌వెల్లడించింది. ఈ గ్రూప్‌లో సత్యానాదెళ్లతోపాటు మద్రోనా వెంచర్స్ ఎండి సోమా సోమసెగర్, ఐసెర్టిస్ సిఇఒ సమీర్‌బోడాస్, గ్రేట్ పాయింట్ వెంచర్స్ భాగస్వామి అశోక్‌కృష్ణమూర్తి, మైక్రోసాఫ్ట్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ సంజయ్ పారథసారథిలున్నారు. ఆర్కాస్‌తో జట్టుకట్టడంపై ఢిల్లీ కేపిటల్స్ సహయజమాని గ్రంధి కిరణ్‌కుమార్ ఆనందం వ్యక్తంచేసారు. సీయాటెల్ ఆర్కాస్‌తోకలిసి పనిచేయడంవల్ల మెరుగైన ఫలితాలు సాధిస్తామన్న నమ్మకం ఉన్నదన్నారు.

# తొలి వన్డేలో భారత్ ఘనవిజయం

## ఐదు వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా ఓటమి



**ముంబయి:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ప్రారంభం అయిన తొలి వన్డే మ్యాచ్‌లో భారత్ సులువుగా ఆసీస్‌జట్టుపై నెగ్గింది. ఐదు వికెట్ల తేడాతో 61 బంతులు మిగిలి ఉండగానే

### కెఎల్ రాహుల్ 75 పరుగులు, రవీంద్ర జడేజా 45 పరుగులు

టీమిండియా లక్ష్యం ఛేదించింది. మ్యాచ్‌లో ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా 45 పరుగులుచేయగా కెఎల్‌రాహుల్ 75 పరుగులుచేసాడు. నాలుగు వికెట్లనష్టానికి 39 పరుగులుచేసిన తరుణంలో కెప్టెన్ హార్దిక్ పాండ్యా క్రీజులో ఉన్న కెఎల్‌రాహుల్‌తో జతకలిసి మ్యాచ్‌ను నిలకడగా ఆడారు. దీనితో 44 పరుగులవద్దనే మార్కస్ స్టొయినిస్ ఇద్దరినీ విడదీసాడు. అటు బౌలింగ్‌పరంగా చెలరేగిన భారత బౌలర్లు బ్యాటింగ్‌లో కూడా అదరగొట్టారు. ఆసీస్‌ను బౌలింగ్‌పరంగా తక్కువ స్కోరుకే పరిమితంచేసారు. షమీ సిరాజ్‌లు కీలక వికెట్లు తీసి ఆసీస్‌ను దెబ్బకొట్టారు. మొదట బ్యాటింగ్ చేసిన ఆసీస్ జట్టు 188 పరుగులకే ఆలౌట్ అయింది. మహ్మద్‌షమీ 17 పరుగులిచ్చి మూడు వికెట్లు తీస్తే 29 పరుగులిచ్చి సిరాజ్ మరో మూడు వికెట్లు తీసాడు. జడేజా రెండు హార్దిక్‌పాండ్య, కుల్దీప్‌యాదవ్ చెరో వికెట్‌తీసారు.

తొలుత బ్యాటింగ్‌కు అనుకూలించిందని భావించినపిచ్ మ్యాచ్ కొనసాగే కొద్దీ బౌలింగ్‌కు అనుకూలంగా మారింది. బౌలింగ్ ప్రారంభించిన భారత్‌కు రెండో ఓవర్‌లోనే వికెట్ పడింది. ఆసీస్ కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 22పరుగులతోకలిసి మిచెల్ మార్ష్ 81 పరుగులు చేసి దూకుడుగా ఆడాడు. ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 72 పరుగులు జోడించారు. స్మిత్ ఔట్ అయినా లబుషేన్15, జోష్ ఇంగ్లీస్ 27 పరుగులతోకలిసి మార్ష్ ఇన్నింగ్స్‌నడిపించాడు. అయితే 128/2 స్కోరుతో ఉన్న ఆసిస్ భారత బౌలర్ల దెబ్బకు 60 పరుగులకే చివరి ఎనిమిది వికెట్లు నష్టపోయింది.

సిరాజ్, షమీ తమరెండో స్పెల్‌లో నిలకడగా వికెట్లుతీసి ఆసీస్‌పై వత్తిడిపెంచారు. ఆసీస్‌జట్టు ఓపెనర్ ట్రావిస్ హెడ్‌ఆరంభంలోనే సిరాజ్ బౌలింగ్‌లో ఐదు పరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన స్టీవ్‌స్మిత్ 22, మార్కస్ లబుషేన్15కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. మార్ష్‌మాత్రం 81 పరుగులతో దూకుడుగా ఆడాడు. కాగా గాయం కారణంగా ఈ మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ ఆడలేదు.



## వన్డేలకు పనికిరాని ఎస్కేవై, ఇషాన్‌కిషన్

### వైఫల్యంపై నెటిజన్ల మండిపాటు

**ముంబయి:** వన్డే ఫార్మాట్‌లో టీమిండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ ఇంకా తడబడుతున్నాడు. టి20 నెంబర్‌వన్ బ్యాటర్ అయిన సూర్య వన్డేల్లో మాత్రం రాణించలేకపోతున్నాడు. ఆసీస్‌తో జరిగిన తొలివన్డేలోనూ సూర్య దారుణంగా విఫలం అయ్యాడు. తొలి బంతికే గోల్డెన్‌డక్‌గా వెనుదిరిగాడు. వెన్నుగాయంతో శ్రేయస్ అయ్యర్‌దూరం అయిన నేపథ్యంలో తుదిజట్టులో చోటుదక్కించుకున్న సూర్య ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోలేకపోయాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. మరో ప్లేయర్ ఇషాన్‌కిషన్‌కూడా గోల్డెన్‌ఛాన్స్ మిస్‌చేసాడు. బావమరిది పెళ్లికోసం రెగ్యులర్‌కెప్టెన్ రోహిత్‌శర్మ మ్యాచ్‌కు దూరం కాగా ఆతనిస్థానంలో వచ్చిన ఇషాన్ దారుణంగా విఫలం అయ్యాడు. మార్కస్ స్టొయినిస్‌వేసిన రెండో ఓవర్‌లోనే ఎల్బీగా వెనుదిరిగాడు. తర్వాతక్రీజులోకి వచ్చిన కోహ్లీ నాలుగుపరుగులతో నిరాశపరిచాడు. మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో విరాట్‌కోహ్లీ ఎల్బీగా వెనుదిరిగితే ఆ మరుసటి బంతికే యాదవ్‌కూడా ఔట్ అయ్యాడు. 16 పరుగులకే భారత్‌మూడు వికెట్లునష్టపోయింది. క్రీజులోకి వచ్చిన రాహుల్‌తో శుభ్‌మన్‌గిల్ ఇన్నింగ్స్ చక్కబెట్టేప్రయత్నంచేసాడు. ఇక సూర్య, ఇషాన్‌కిషన్‌లపై అభిమానులు ఆగ్రహంతో ఉన్నారు. కిషన్ ఇక బెంచ్‌కే పరిమితం కావాలని, సూర్యకుమార్ వన్డేలకు పనికిరాడని ఘాటుగా విమర్శలు వెల్లువెత్తించారు.

## ముంబయి వన్డేకు సూపర్‌స్టార్ రజనీకాంత్

**ముంబయి:** ఆస్ట్రేలియా భారత్‌లమధ్య జరుగుతున్న తొలి వన్డేకు సూపర్‌స్టార్ రజనీకాంత్ హాజరయ్యాడు. ఎంసిఎ అధ్యక్షుడు అమోల్ కాలేతో కలిసి రజనీకాంత్ ఈమ్యాచ్‌చూస్తూ కనిపించాడు. ఇద్దరూ కలిసి ఉన్న ఫోటోను ఎంసిఎ షేర్‌చేసింది. తలైవా ఇన్‌ది హౌస్ అని ట్యాగ్‌చేసింది. సూపర్‌స్టార్ రజనీకాంత్‌తో ముంబయి క్రికెట్ అసోసియేసన్ అధ్యక్షుడు అమోల్‌కాలే మాట్లాడుతూ వాంఖడే స్టేడియంలో భారత్ ఆసీస్ తొలి వన్డే చూస్తున్నారు అని క్యాప్షన్‌కూడా జోడించింది. ఈ ఫోటోచూసిన ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు.

# ఈ ఐపిఎల్‌నుంచే ఇంపాక్ట్‌ప్లేయర్!

## వైడ్, నోబాల్స్‌కు సైతం రివ్యూ ఓకే

## మారుతున్న ఐపిఎల్ నిబంధనలు



**న్యూఢిల్లీ:** క్రికెట్‌ఫ్యాన్స్‌ను అలరించేందుకు త్వరలోప్రారంభం కానున్న ఐపిఎల్ 2023కొత్తరూల్స్‌తో వస్తోంది. పదిజట్లు నువ్వానేనా అని తలపడుతున్న ఈ లీగ్‌లో సీజన్‌సీజన్‌కు కొత్త నిబంధనలు అమలవుతున్నాయి. ఈసారికూడా కొత్తరూల్స్‌తో బిసిసిఐ ఐపిఎల్‌ను అమలుకు తెస్తోంది. కరోనాకారణంగా గతమూడుసీజన్లు బయోబబుల్‌వేదికగా పరిమితమైన వేదికల్లోనే జరిగాయి. దుబాయ్ వేదికగా ఐపిఎల్ 2020, 21 సీజన్లు జరిగితే 2022 మాత్రం ముంబయిలోని నాలుగు వేదికలుగా నిర్వహించారు. ప్లే ఆఫ్స్ కోల్‌కత్తా, ఫైనల్ మ్యాచ్‌అహ్మదాబాద్ వేదికగాజరిగింది. కానీ ఈసారి పాతపద్ధతిలో హోండ్ అండ్ అవే ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ప్రతిజట్టు సొంతమైదానంలో ఏడు మ్యాచ్‌లు, అవే వేదికల్లో మరో ఏడు మ్యాచ్‌లు ఆడతాయి. ప్రతిజట్టుకు మూడు రివ్యూలు కేటాయించారు. వైడ్, నోబాల్‌కు కూడా రివ్యూతీసుకోవచ్చు. ఇప్పటికే ఈ రూల్ మహిళా ప్రీమియర్‌లీగ్‌లో అమలవుతోంది. గతంలో వైడ్,నోబాల్స్‌కు అంపైర్ల నిర్ణయాలే మ్యాచ్‌ఫలితాలను శాసించేవి. తీవ్ర విమర్శలు కూడా వచ్చాయి. అందువల్లనే వీటికిసైతం ఇపుడు రివ్యూకు ఛాన్స్‌ఇచ్చారు. ఇకఈసారి ఇంపాక్ట్ ప్లేయర్ రూల్‌ను ప్రవేశపెడుతున్నారు.

ఈ రూల్‌ప్రకారం తుదిజట్టులో లేని ఓ ఆటగాడిని మ్యాచ్‌ప్రారంభం అయ్యాక బరిలోకి దించుకోవచ్చు. ఆతడు బ్యాటింగ్‌తోపాటు బౌలింగ్‌కూడా చేయవచ్చు. మ్యాచ్ పరిస్థితులను బట్టి ఈనిర్ణయం తీసుకోవచ్చు. అయితే మ్యాచ్‌కు ముందే ఈ ప్లేయర్‌పేరును అంపైర్లకు వెల్లడించాలి. అంతేకాకుండా ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లోనే ఉపయోగించాలి. ఇంపాక్ట్‌ప్లేయర్ వస్తే జట్టునుంచి బయటకు వెళ్లిన ప్లేయర్ మళ్లీ ఆడటానికి వీలుండదు. ఈ రూల్‌తో ఆట రసవత్తరంగా మారుతోంది. ఇక టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్‌కింగ్స్ సారధి మహేంద్రసింగ్ ధోనికి ఇదే చివరిసీజన్‌కానుంది. సొంత అభిమానులమధ్య వీడ్కోలు పలుకుతానని గతసీజన్‌లోనే ధోనీ వెల్లడించాడు చెన్నైలో చేపాక్ వేదికగా జరిగే చివరి మ్యాచ్‌తో ధోనీ ఆటకు వీడ్కోలు చెప్పనున్నాడని అంచనా. ఈసీజన్ మ్యాచ్‌లన్నీ ఉచితంగా వీక్షించవచ్చు. రిలయన్స్ సంస్థ వయోకామ్ జియో సినిమా యాప్‌ద్వారా జియో యూజర్లకు ఉచితప్రసారాలు ఇస్తోంది. ఇప్పటికే మహిళా ఐపిఎల్‌మ్యాచ్‌లను సరికొత్త టెక్నాలజీతో ఇస్తోంది ఇక ఐపిఎల్‌కు మరిన్ని సేవలు అందిస్తోంది.

# ఎయిరిండియాలో మళ్లీ విఆర్ఎస్

**ముంబై, మార్చి 17:** టాటాల నేతృత్వంలోని ఎయిరిండియా మరోసారి స్వచ్ఛంద విరమణ పథకాన్ని (విఆర్ఎస్) ప్రకటించింది. టాటాల చేతికి వచ్చిన తర్వాత ఇది వరకే విఆర్ఎస్‌ను ప్రకటించిన ఆ సంస్థ తాజాగా నాన్-ఫ్లయింగ్ స్టాఫ్‌కు ఈ పథకాన్ని ఎంచుకునే అవకాశం కల్పించింది. ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసుకుని 40 యేళ్లు దాటిని పర్మినెంట్ జనరల్ కేడర్‌కు చెందిన ఉద్యోగులతో పాటు క్లరికల్, నైపుణ్యం లేని కేటగిరీలకు చెందిన ఉద్యోగులకూ ఈ పథకాన్ని వర్తించేస్తున్నట్లు ఎయిరిండియా తన ఇంటర్నల్ మెమోలో తెలియచేసింది. మార్చి 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొంది. వీరికి ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని ఒకేసారి చెల్లిస్తారు. మార్చి 31లోపు విఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకునే వారికి ఎక్స్‌గ్రేషియా మొత్తంపై రూ.లక్ష అదనంగా చెల్లిస్తామని తెలిపింది. తాజాగా స్వచ్ఛంద విరమణ పథకానికి దాదాపు 2,100 ఉద్యోగులు అర్హులుగా



ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గతేడాది ప్రభుత్వం నుంచి ఎయిరిండియాను కొనుగోలు చేసిన టాటా గ్రూప్, ఆ సంస్థను లాభాల్లోకి తీసుకొచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పాతతరానికి చెందిన ఉద్యోగులకు విఆర్ఎస్ ఇచ్చి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా గతేడాది జూన్‌లో తొలి విడత విఆర్ఎస్ పథకాన్ని ప్రకటించింది. ఫ్లయింగ్, నాన్ ఫ్లయింగ్ సిబ్బందికి ఈ పథకాన్ని వర్తింపచేసింది. మొత్తం 4,200 మంది ఈ పథకానికి అర్హులు కాగా, అందులో 1500 మంది విఆర్ఎస్‌ను ఎంచుకున్నా రు. ఇతరులకు విఆర్ఎస్ వర్తించచేయాలన్న ఉద్యోగుల కోరిక మేరకు రెండో విడత ఈ పథకాన్ని ప్రకటిస్తున్నట్లు ఎయిరిండియా చీఫ్ హెచ్‌ఆర్ సురేశ్ దత్ త్రిపాఠి తెలిపారు. మరోవైపు భారీ సంఖ్యలో ఇటీవల విమానాలకు ఆర్డర్ పెట్టిన ఎయిరిండియా ఈ యేడాది దాదాపు 5వేల మందిని నియమించుకోనున్నట్లు ఇటీవలే ప్రకటించింది.

## ఐసిఐసిఐ సిఇఒ వార్షిక వేతనం రూ.7.98 కోట్లు

**ముంబై, మార్చి 17:** ఐసిఐసిఐ బ్యాంకు ఎండి, సిఇఒ సందీప్ భక్షి దేశంలో అత్యధికంగా వేతనాలు పొందే బ్యాంకర్లలో ఒకరు. ఐసిఐసిఐ బ్యాంకును సంక్షోభాల నుంచి బయటకు తీసిన ఘనత ఆయనది. ఆయనకు ముందున్న చందా కొచ్చర్ ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణలతో రాజీనామా చేయడం విదితమే. 2018లో బ్యాంకు పగ్గాలు చేపట్టిన సందీప్ భక్షి, ఐదేళ్లలోనే మళ్లీ వృద్ధి పథంలోకి తీసుకొచ్చారు. 2022 ఆర్థిక సంవత్సరంలో సందీప్ భక్షి వార్షిక వేతనం రూ.7.98 కోట్లు. అంటే నెలకు దాదాపు రూ.65 లక్షలు. అయితే సందీప్‌లోని మరో కోణం అందరినీ ఆకట్టుకుంది. కరోనా మహమ్మారి కారణంగా ఆర్థిక సంక్షోభం తలెత్తిన సమయంలో ఆయన 2021 వార్షిక జీతాన్ని ఆయన వదులుకున్నారు. ఆర్భాటాలకు దూరంగా ఉండే ఆయన చాలా లోప్రొఫైల్ మెయింటైన్ చేస్తారు. సందీప్ భక్షి బాధ్యతలు స్వీకరించినప్పుడు బిఎస్ఇలో ఐసిఐసిఐ బ్యాంకు షేరు విలువ రూ.313.35. అది ఇప్పుడగు రూ.825 వద్ద ఉంది. దీంతో ఇన్వెస్టర్లు బ్యాంకు మేనేజ్‌మెంట్‌పై విశ్వాసం చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన హయాంలో ఐసిఐసిఐ బ్యాంకు మార్కెట్ కేపిటలైజేషన్ సుమారు రూ.5.74 లక్షల కోట్లకు పెరిగింది. కంపెనీ పబ్లిక్‌గా ట్రేడ్ చేసిన అన్ని షేర్లు మొత్తం మార్కెట్ విలువను మార్కెట్ క్యాప్‌గా వర్ణిస్తారు. సందీప్‌కు దాదాపు నాలుగు దశాబ్దాల కార్పొరేట్ అనుభవం ఉంది. చండీగఢ్ పంజాబ్ ఇంజినీరింగ్ కాలేజీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదివిన ఆయన జంషెడ్‌పూర్‌లోని ప్రతిష్టాత్మక జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. 1986లో ఐసిఐసిఐలో చేరిన సందీప్ భక్షి 2018లో ఆ బ్యాంకుకు ఎండి, సిఇఒగా నియమితులయ్యారు. అంతకుముదు ఆయన బ్యాంకు హోల్‌టైమ్ డైరెక్టర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా ఉన్నారు. ఎనిమిదేళ్లపాటు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒగా పని చేశారు.



## సెన్సెక్స్, నిఫ్టీలకు లాభాలు

**ముంబై, మార్చి 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజూ లాభాల్లో ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నం పూర్తిగా నష్టాల్లోకి మళ్లాయి. తర్వాత కొనుగోళ్ల మద్దతుతో తిరిగి పుంజుకొని భారీ లాభాలతో ముగిసాయా. బ్యాంకింగ్ రంగంలో వస్తున్న సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కోవడానికి అమెరికాలో బడా బ్యాంకులు చేస్తున్న యోచనలు అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూలతలు నింపాయి. మరోవైపు గత కొన్ని రోజుల భారీ నష్టాల



నేపథ్యంలో కీలక కౌంటర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపడం కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 355.06 పాయింట్లు లాభపడి 58,989.90 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 114.45 పాయింట్లు పెరిగి 17,100.05 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సిఎల్ టెక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, నెస్లే ఇండియా, టాటా స్టీల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీఎయిర్ టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఐటిసి, మారుతి సుజుకీ, ఎన్‌టిపిసి, ఏసియన్ పెయింట్స్, సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టిసిఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఈస్ట్‌కోస్ట్ రైల్వే నుంచి జిఆర్ ఇన్‌ఫ్రాప్రాజెక్ట్స్ రూ.587.59 కోట్లు విలువ చేసే ప్రాజెక్టును సొంతం చేసుకుంది. అయినప్పటికీ, కంపెనీ షేరు శుక్రవారం 0.25శాతం క్షీణించి రూ.1,027 వద్ద నిలిచింది.

## ఇంకా ఏదో చేయాలనే రాజీనామా: టిసిఎస్ మాజీ సిఇఒ

**వాణిజ్యం**

**ముంబై, మార్చి 17:** ఇంకా ఏదో చేయాలనే ఆలోచనలు తన మదిలో గత కొంత కాలంగా మెదులుతున్నాయని తాజాగా రాజీనామా చేసిన టిసిఎస్ సిఇఒ రాజేశ్ గోపీనాథన్ తెలిపారు. ఇదే విషయాన్ని టాటా సన్స్ చైర్మన్, తన మెంటార్ ఎన్.చంద్రశేఖరన్‌తో చర్చించినట్లు వెల్లడించారు. అయితే కంపెనీని ఇంకా కొంత కాలం నడపడాన్నే ఇప్పటి వరకు ప్రాధాన్యంగా పెట్టుకున్నానని తెలిపారు. ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకోవడం, వాటిని చేరుకోవడం కంటే సవాళ్లతో కూడుకున్న పని మరొకటి ఉండదని గోపీనాథన్ అన్నారు. గత పదేళ్లుగా తాను అదే పనిచేస్తున్నానని తెలిపారు. అది తనకు ఆనందాన్నిచ్చిందన్నారు. చేసే పనిపై ఎప్పుడైతే తన మనసు పూర్తిగా కేంద్రీకృతం కాలేదో, అప్పుడే ఆ బాధ్యతల నుంచి వైదొలగాలని నిశ్చయించుకున్నానని గోపీనాథన్ తెలిపారు. ఆ నిర్ణయమే తాను రాజీనామా చేయడానికి దారితీసిందన్నారు. తాను ఇప్పటి వరకు అలంకరించిన పదవి చాలా బాధ్యతతో కూడుకున్నదని పేర్కొన్నారు. అత్యంత నమ్మకంతో తాను ఆ బాధ్యల్ని నిర్వర్తించానన్నారు. ఇక్కడ కూర్చొని భవిష్యత్తు ప్రణాళికల్ని రచించడం సరికాదని తాను భావించానన్నారు. గత 22 యేళ్లుగా ఆలోచన లేకుండా టిసిఎస్ కోసం పని చేశానని తెలిపారు. తనలో కంపెనీ ఓ భాగమైపోయిందంటూ టిసిఎస్‌తో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. తర్వాత ఏం చేయాలో తాను ఇంకా నిర్ణయించుకోలేదని గోపీనాథన్ తెలిపారు. అయితే కొత్తగా ఎన్నికైన సిఇఒ కృతివాసన్‌కు బాధ్యతల్ని సాఫీగా బదలీ చేయడమే తన తక్షణ కర్తవ్యమని తెలిపారు. కావాల్సినప్పుడు తాను కంపెనీకి కచ్చితంగా అందుబాటులో ఉంటానన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో అస్థిర పరిస్థితులు నెలకొన్న సమయంలో వైదొలగుతుండడంపై స్పందిస్తూ, గత పదేళ్లలో తనకు ఇదే అత్యంత స్థిరమైన కాలంగా కనిపిస్తోందన్నారు.




## ఎస్‌విబిలో భారత్ స్టార్టప్‌ల బిలియన్ డాలర్ల డిపాజిట్లు!

**ముంబై, మార్చి 17:** ఇటీవల దివాలా తీసిన అమెరికన్ బ్యాంకు సిలికాన్ వ్యాలీ బ్యాంకులో భారత అంకుర సంస్థలకు ఒక బిలియన్ డాలర్ల వరకు డిపాజిట్లు ఉన్నాయని కేంద్ర ఐటి శాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖరన్ తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక బ్యాంకులు ఆయా సంస్థలకు రుణాలిచ్చేందుకు ముందుకు రావాలని సూచించినట్లు పేర్కొన్నారు. ట్విట్టర్ స్పేసెస్‌లో చాట్ చేస్తూ ఆయన ఈ విషయాలు వెల్లడించారు. ఆయా అంకుర సంస్థల్నీ భారత బ్యాంకింగ్ వ్యవస్థకు ఎలా మారతాయన్నదే ఇప్పుడు అందరి ముందున్న ప్రశ్న అని రాజీవ్ అన్నారు. అనేక సవాళ్ల మధ్య అమెరికా బ్యాంకింగ్ వ్యవస్థ అస్థిర పరిస్థితుల్లో కొనసాగుతోందన్నారు. ఈ తరుణంలో మార్పు చాలా కీలకమన్నారు. ఎస్‌విబిలో ఉన్న డిపాజిట్ల ఆధారంగా భారత బ్యాంకులు ఆయా స్టార్టప్‌లకు రుణాలను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే విషయాన్ని తాను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎస్‌విబి మూసివేత తర్వాత రాజీవ్ ఇప్పటి వరకు స్టార్టప్ రంగంలోని దాదాపు 460 మందని కలిశారు. వారి నుంచి సేకరించిన సూచనలను సీతారామన్‌కు తెలియచేశారు. డిపాజిటర్లు పెద్ద ఎత్తున నిధులను ఉపసంహరించుకోవడంతో ఎస్‌విబి దివాలా తీసిన విషయం విదితమే. ఇది ప్రధానంగా టెక్నాలజీ, అంకుర సంస్థలకు రుణాలిచ్చేంది. దీంతో ఈ బ్యాంకుపై ఆధారపడిన స్టార్టప్‌ల మనుగడం ప్రశ్నార్థకంగా మారింది.



## ఐడిబిఐ ప్రైవేటీకరణ బిడ్ల పరిశీలన: దీపమ్ కార్యదర్శి

**న్యూఢిల్లీ, మార్చి 17:** ప్రభుత్వ రంగానికి చెందిన ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీ కరణకు సంబంధించిన ప్రక్రియ సరైన ట్రాక్‌లో ఉందని ప్రభుత్వం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) తర్వాత దశలో ఉందని, అనంతరం జరగాల్సిన ప్రక్రియ కొనసాగుతోందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి తుహిన్ కాంత పాండె అన్నారు. ఇటీవల ఐడిబిఐ బ్యాంకు ప్రైవేటీకరణను వాయిదా వేసే అవకాశం ఉందని వస్తున్న కథనాలపై స్పందించిన దీపమ్ అలాంటిదేమీ లేదని స్పష్టత ఇచ్చింది. ఐడిబిఐలో ప్రభుత్వానికి, ఎల్ఐసిలకు సంయు క్తంగా 94.71 శాతం వాటా ఉంది. అందులో 60.72 శాతం వాటాను విక్రయించడం కోసం అక్టోబర్‌లో ఆసక్తి వ్యక్తీకరణలను ఆహ్వానించింది. ఈ యేడాది జనవరిలో దేశీయ, విదేశీ సంస్థలు ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లలను దీపమ్ స్వీకరించింది. ఆ ప్రాథమిక బిడ్ల ప్రక్రియ జనవరి 7వ తేదీతో ముగిసింది. ప్రస్తుతానికి ప్రభుత్వం, ఆర్‌బిఐ బిడ్లను పరిశీలిస్తున్నాయి. దీని తర్వాత బిడ్డర్‌లు రెండవ దశ బిడ్డింగ్ ప్రక్రియకు వెళ్లేందుకు ప్రభుత్వం, ఆర్‌బిఐ నుంచి క్లియరెన్స్ రావాల్సి ఉంది. ఇఒఐలు సమర్పించిన పెట్టుబడిదారులు అవసరమైన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించారు. అనంతరం సెప్టెంబరుకల్లా ఆర్థిక బిడ్లు అందే అవకాశం ఉందని తుహిన్ కాంత పాండె తెలిపారు. వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో లావాదేవీ పూర్తవుతుందని పేర్కొన్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.